Volume IV

No. 3

20th March, 1963

(Wednesday)

29th Phalgun, 1884, S E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS.

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. ... | 353-417 |
| Annual Financial Statement (Budget) for the year, 1963-64: | |
| Voting of Demands for Grants : | |
| Demand No. XXIV — Industries — Rs. 1,72,48,100/- | 417-448 |
| Demand No. XLV — Capital Outlay on Industrial Development — Rs. 3,66,57,700/- ... (Passed) ... | |
| Demand No. III — Taxes on Vehicles — Rs. 1,06,99,100/- | 448-494 |
| Demand No. XXVI — Labour and Employment — Rs. 31,76,000/- (Not concluded) | |
| Appendix ... | 495-538 |

PRINTED AT SWAARAJYA PRINTING WORKS, SECUNDERABAD. FOR THE DIRECTOR. GOVT. PRINTING PRESS. HYDERABAD-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

*Thirty-fifth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.*

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 20th March, 1963.*

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS

*LICENCE TO THE ADDITIONAL RICKSHAWS IN VIJAYAWADA TOWN.*

1443—

* 2826 (F) Q.—*Sri T. V. S. Chalapathi Rao* :—Will the hon. Chief Minister be pleased to state:

(a) whether the Collector, Krishna district fixed the number of additional rickshaws to be licensed in the town of Vijayawada, under G. O. No. (Coms) No. 1311, Home (General-A) Department, dated 17th July 1962;

(b) if so, how many are going to be licensed;

(c) if not, when the number will be fixed;

(d) when the new licences will be granted; and

(e) the various categories to whom the licences will be issued?

*The Chief Minister (Sri N. Sanjiva Reddy)* :—

(a) No, Sir.

(b) Does not arise.

(c), (d) and (e) :—This will be considered after the writ petitions now pending in the High Court are disposed of.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు : అధ్యక్షా, ఇటీవల సహకార సంఘాలు ఏర్పాటు చేస్తాము అని ఒక్కొక్కరిదగ్గర రు 50/- లు వసూలుచేసి దాదాపు 10 వేలు deposit చేయడము జరిగినది. ఆ సంఘాలను register చేశారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : Register చేశారో లేదో కో-ఆపరేషన్ మినిస్టరు గారికి ప్రశ్నవేస్తే తెలుస్తుంది. Court లో writ petition వేసినప్పుడు ఇప్పుడు ఎందుకు ఇవ్వడము, అది తేలినతరువాత ఇద్దాము అని అనుకొన్నాము.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-నార్త్) : అధ్యక్షా, రిక్షా ఖరీదు రు 500/- లోపు వుంటుంది. లైసెన్సుతో సహా కొంటే రు 1500/- లు వుంటుంది, అంటే లైసెన్సు విలువ రు 1000/- అయినది. దీనినిబట్టి workers ని exploit చేయడము ఎంత తీవ్రముగా వుంటుందో అర్థమవుతున్నది. ఈ గందరగోళము లేకుండా ఎంత మంది అడిగితే అంతమందికి free గా లైసెన్సులు ఇస్తే రిక్షాల పరిమితికి సర్దుబాటు పరిస్థితి ఏర్పడుతుందనే ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఒక వెయ్యో, 2 వేలో ఒక హద్దు పెట్టుకొనడము మంచిది. Traffic ఇబ్బంది, ఇంకా ఎన్నో రకాలయిన ఇబ్బందులు వస్తాయి కాబట్టి ఏదో ఒకహద్దు ఏర్పాటు చేసుకొనడము మంచిది.

శ్రీ కె. నాగయ్య (గుంటూరు) : రిక్షా లాగేవారిలో వాటిని కొనుక్కొనే శక్తిగలవారున్నారు. లైసెన్సులు రిక్షా లాగేవారికే ఇవ్వాలని applications పెట్టుకొన్నారు. వారికి preference ఇవ్వడానికి ఉద్దేశము వున్నదా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : Writ petition విషయము తేలినతరువాత అలాంటి సమస్యలన్నీ ఆలోచించి ఎవరికి లైసెన్సులు ఇవ్వాలనేది ఆలోచిస్తాము.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి) : గుంటూరులో ఒక వ్యక్తి పేరుతో 50 రిక్షాలకు లైసెన్సు ఇచ్చినట్లు తెలుస్తున్నది, అలా ఏమైనా జరుగుతున్నదా ? జరిగితే దానిని నివారించడానికి చర్యలు తీసుకొంటున్నారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఈ ప్రశ్న కృష్ణాజిల్లాకు సంబంధించినది, గుంటూరు జిల్లాకు ప్రత్యేక ప్రశ్న వేస్తే చెపుతాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు): అధ్యక్షా, బెజవాడలో writ వేయక పూర్వము ఏలూరు, గుడివాడ, గుంటూరులలో గాని అదనముగా లైసెన్సులు ఇచ్చినవి వున్నవా ?

శ్రీ యన్ సంజీవరెడ్డి: ఆ ప్రశ్న అదనముగా వేస్తే మరల జవాబు చెప్పి స్తాను. బెజవాడ గురించి ప్రశ్న వేశారు. బెజవాడ గురించి మాత్రమే ఇబ్బంది వున్నదని తెలియచేశాను.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ): Restriction వుండాలని ముఖ్య మంత్రిగారు చెప్పారు. అంతమందికి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇప్పటివరకు జనసంఖ్య basis పైన ఇస్తున్నారా లేక applications పైన ఇస్తున్నారా? ఏ basis పైన ఇస్తున్నారో తెలియచేస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి: దీనిపైన ప్రభుత్వము బాధ్యత పెట్టుకోలేదు. ఇది కలెక్టర్లకే వదలిపెట్టాము. అక్కడ traffic ని బట్టి ఎన్ని ఇవ్వవచ్చుననేది నిర్ణయించే అధికారము కలెక్టర్లకే వదిలిపెట్టాము. ఇక్కడనుంచి ప్రతి టౌనుకు ఇన్ని పెంచాలనే బాధ్యత పెట్టుకొంటే it becomes impossible. Therefore we have left this action to the Collector.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు): బెజవాడలో ఒకే వ్యక్తికి చాల రిక్షాలకు లైసెన్సులు ఇచ్చినట్లు వుంది. అట్లావుంటే ఒకవ్యక్తికి ఒక రిక్షాకు లైసెన్సు ఇచ్చే పద్ధతి ప్రవేశ పెడతారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి: ఇంతకుముందు ఏమి వున్నదో ఏమోకాని ఇప్పుడు ఇంకా కొత్తగా ఇవ్వలేదు. కొన్ని సంవత్సరాలపాటు లైసెన్సులు ఎక్కువ చేయ కూడదని అనుకొన్నాము. ఈ సైకిలురిక్షాలు తగ్గిస్తే బాగుంటుందనే భావముతో కొంతకాలము కొత్త లైసెన్సులు ఇవ్వలేదు. ఇకమీదట ఇవ్వాలని అనుకొన్నపుడు ఈ writ petition వచ్చింది. ఇంతకుముందు వున్నవేవో వున్నాయి. ఇకముందు కొత్తగా ఆలోచించాలి.

శ్రీ టి. పోతరాజు: Writ petition dispose off అయినతరువాత exploit చేసేవారి చేతులలోకి ఈ లైసెన్సులు పోకుండా కాపాడడముకోసము registered trade union ద్వారా workers కు అందేలాగున guidance కలెక్టర్లకు ఇస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి: Trade unions కు rival unions వున్నవి. తగాదాలున్నవి. Trade union ఒక్కటే వుంటుందని అనుకొనడానికి వీలులేదు, ఈ జరిగే

వ్యవహారాలన్నీ workers పేరుతోనే జరుగుతున్నవి. 10, 25 రిక్షాల లైసెన్సులు తీసుకొన్నవారుకూడ workers పేరుతోనే వ్యవహరిస్తున్నారు.

శ్రీ కె. నాగయ్య : అధ్యక్షా, గుంటూరులో 200 రిక్షాలకు లైసెన్సులు ఇవ్వాలని fix up చేశారు రిక్షా లాగేవాళ్లు D. S. P. కి, కలెక్టరుకు represent చేసుకొని రిక్షా లాగేవారికే ఇవ్వాలని మనవిచేశారు. కాబట్టి లైసెన్సులు రిక్షా లాగేవారికే ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : అక్కడ ఏమిచేశారో వివరాలు తెలియవు. ఏమి జరిగినదో కావలసివస్తే రిపోర్టు తెప్పిస్తాను. Surprising గా అడిగితే నేను చెప్పలేను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : 10, 15 రిక్షాలు పెట్టుకొని రిక్షా ఓనర్సు కూడ workers గానే చలామణి అవుతున్నారని అంటున్నారు. రిక్షా ఓనర్సు అసోసియేషన్ వేరుగా వుంది. రిక్షా పుల్లర్సు అసోసియేషన్ వేరుగా వుంది. Distinction ఆలోచించి ప్రభుత్వము చర్య తీసుకొంటుందా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : Workers unions కూడ ఒకటి లేదు అని చెప్పాను కదా. ఒకరికి 10, 25, 100 మంది ఇట్లా వున్నది. కొంత confusion వుంది. అయినా ఈ writ petition పోయినతరువాత ఈ సమస్యలన్నీ ఆలోచించవచ్చు.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) : లైసెన్సులు ఒక వ్యక్తికి ఒక రిక్షా కంటె ఎక్కువ ఇవ్వకూడదని నిబంధన ప్రవేశపెడతారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఒకరికే లైసెన్సులు ఇవ్వడము మంచిదికాదు. ఆ principle ను నేను అంగీకరిస్తున్నాను. ఒకరే డబ్బుపెట్టి 10 మంది పేర్లతో సంపాదించుకొంటున్నారనేది వుంది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : రిక్షా లాగేవారు తినడానికి కావలసినదికూడ సంపాదించుకోలేకపోతున్నారు. కాబట్టి దీనిని Co-operative field లోకి తీసుకొనివచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఉరవకొండలో రిక్షాలు లేవు. అక్కడ రిక్షాలు వచ్చిన తరువాత కో-ఆపరేటివనా, నాన్-కోఆపరేటివనా ఏమి అనేది తెలుస్తుంది.

శ్రీ వి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అసలు రిక్షాలు తగ్గించవలెననే ఉద్దేశము వుంఢేదికదా, అది మార్పు చేయడము జరిగినదా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : అవును. Phased programme వేసి కొన్నాళ్ళకు రిక్షాలు లేకుండా చేయాలని ఢిల్లీనుంచి ఒక ఆదేశము రావడము, మనము అంగీకరించడము జరిగినది. Cars, Taxies చాల ఖరీదు అవడముచేత middle class, lower middle class people కి transport సైకిలు రిక్షాలే అని అవి పెంచితే బాగుంటుందని చాలమంది represent చేయడమువల్ల busy towns లో వీటి సంఖ్య హెచ్చిస్తే బాగుంటుందని భావిస్తున్నాము.

శ్రీ పి. బాపనయ్యా (తిరువూరు) : అధ్యక్షా, విజయవాడలో సిటీ బస్సు సర్వీసుకూడ వుంది. రిక్షాల crowd ఎక్కువగా వున్నందువల్ల రాకపోకలకు ఇబ్బందిగా వుంది. కాబట్టి లైసెన్సులు ఎక్కువ ఇవ్వకుండా వుండేదానికి ఆలోచిస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : నా స్వంత అభిప్రాయము కూడ అలాగే వుండేది. Different opinions వున్నవి. రిక్షాల సంఖ్య తగ్గించాలని కొందరు, హెచ్చించాలని కొందరు అంటున్నారు. Different opinions వుండడమువల్ల decision ను కొత్తగా మార్చుకొనడము జరిగింది.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం) : అధ్యక్షా, రిక్షాలు లాగేవారి ఆరోగ్యము చెడిపోతున్నదని పరిశీలన చేసి ఎటువంటి ప్రమాదము వస్తుందో తెలియ చేస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఒకతూరి చేసినారు అనుకొంటాను. వారి ఆరోగ్యము చెడిపోతుందనేది నిస్సందేహము. ఎత్తుప్రదేశాలు ఎక్కవలసినపుడు, బరువు మోసుకొని పోయేటప్పుడు కొంత శ్రమ ఎక్కువగా వుంటుంది. కాని వారికి alternative employment, middle class people కి alternative conveyance లేకపోవడమువల్ల ఇది continue చేయవలసివస్తున్నది. ఇది గౌరవప్రదమైన వృత్తి కాదు. ఆరోగ్యము చెడిపోతుంది. కాని పై రెండు కారణాలవల్ల allow చేయవలసివస్తున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) : రిట్ పిటీషన్‌లో పాయింట్ ఏమిటి?

శ్రీ యన్. సంజీవరెడ్డి : లైసెన్స్ ఇవ్వకూడదనో ఏదో నాకు డిటైల్డ్‌గా తెలియదు. బహుశా కొత్తవారిని రానీయకూడదనుకొని అంత హెచ్చుగా ఇవ్వకూడదని వేశారనుకొంటాను.

శ్రీ టి. పోతరాజు : ముఖ్యమంత్రిగారు చెబుతూ రిజిష్టర్డ్ ట్రేడ్ యూనియన్స్‌ద్వారా లైసెన్స్ పొందే సంఖ్య పెంచితేనే నేరుగా వర్కర్స్‌కు అందు

తుందనే ప్రతిపాదన చేశారు. ఇది బెజవాడకు సంబంధించింది. బెజవాడలో ఒకటే రిజిష్టర్డ్ ట్రేడ్ యూనియను వుంది. అక్కడ సంఖ్య పెంచినప్పుడు వర్కర్స్ పేరు పెట్టుకొని యజమానులే కొన్ని రిక్షాలు కాజేసే ప్రమాదం వుంది కాబట్టి అది జరుగకుండా బాగా స్క్రూటినైజ్ చేసి ఒకే ఒక రిజిష్టర్డ్ యూనియన్ వుంది కాబట్టి దానిద్వారానే వర్కర్స్‌కు అందేటట్లుగా చేసేవిషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్ సంజీవరెడ్డి : ఆలోచించటానికి వీలులేదు అని చెబుతున్నాను,

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : పార్లమెంటు సభ్యులకు మోటారుకార్లు ఇచ్చే విషయంలో ప్రయారిటి వుంది. అదేవిధంగా మోటారుకార్లు లేని శాసన సభ్యులకు ఒక్కొక్క రిక్షా ఇచ్చే ప్రతిపాదన వున్నదా ?

(No Answer)

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు : భారతప్రభుత్వము, మన ప్రభుత్వము కూడా 1959 వ సంవత్సరం అక్టోబరు, నవంబర్ నెలలనుండి భవిష్యత్తులో ఇచ్చే రిక్షాలు రిక్షా పుల్లర్స్‌చే ఏర్పడిన కోఆపరేటివ్ సొసైటీల ద్వారానే వేడ్‌గా ఇవ్వాలనే పాలసీకి వచ్చారు. ఆ పాలసీ అమలులో వున్నదో లేదో సెలవిస్తారా ?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి : ఎప్పుడు రిజిష్టర్ అయిందో, అమలులో వుందో లేదో తెలియదండి. అది విచారిస్తాను. ఆ రకంగా వుంటే తప్పకుండా దానిని అనుసరిస్తాము.

*DEPUTY SECRETARIES TO GOVERNMENT.*

1444—

*2906 Q.–*Sri G. Sanjeevareddy* (*Put by Sri S. Vemayya*): Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are Deputy Secretaries to Government working in the Andhra Pradesh Secretariat for over 3 years in one particular department; and

(b) the reasons for allowing these officers in particular department of the Secretariat for over three years?

*Sri N. Sanjiva Reddy* :—

(a) Yes, Sir. Five, of whom one is nearing retirement, out of 15 have exceeded the tenure of three years.

(b) The tenure system is enforced subject to exigencies of service.

శ్రీ ఎస్. వేమయ్య : ఒక డిపార్టుమెంటులో మూడు సంవత్సరాలకంటె ఎక్కువ వుండకూడదనే నిబంధన వున్నదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నిబంధన కాదు. మంచిదని గవర్నమెంటు ఈ సిస్టమ్‌ను ఫాలో అవుతున్నది. ఏ ఉద్యోగస్థుడు అయనా ఎక్కడైనా మూడు సంవత్సరములకంటె ఎక్కువ వుంటే బాగుండదేమోనని ఉద్దేశం. నిబంధనగా అలా చేసి తీరాలని లేదు. ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియంట్‌గా బాగా వుంటుంది,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఈమధ్య ఎడిషనల్‌గా కొంత మంది డెప్యూటి సెక్రటరీలను వేశారని తెలుస్తున్నది. రిట్రెంచ్ చేయాలనే ఉద్దేశం వున్నప్పుడు ఇలా చేయటంవల్ల ఎక్స్‌పెన్డిచర్ ఎక్కువ అవుతుందని ప్రభుత్వానికి గుర్తు వున్నప్పుడు అలా చేయకుండా ఆపేస్తారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : వారికి ఎట్లా తెలిసిందో నాకు తెలియటంలేదు. కానీ కొత్తగా వేసిన డెప్యూటి సెక్రటరీలు ఎవరూ లేరు. వార్ ఎఫర్ట్‌కుగాను, డిఫెన్స్ కమిటీకిగాను ఒక డెప్యూటి సెక్రటరీని కొత్తగా పెంచాము-అది ఎమర్జన్సికి. అంతే తప్ప ఎడిషినల్ సెక్రటరీలను, జాయింట్ సెక్రటరీలను తగ్గించాము. మరి గోపాల కృష్ణయ్యగారి ఇన్ఫర్మేషన్ చాలా విచిత్రంగా వుంటుంది.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) : ఒక శాఖలో వుండవద్దనా లేక ఒక చోట వుండవద్దనా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఒక జాబ్ లో. కలెక్టరుగా వున్నవారిని మూడు సంవత్సరముల తరువాత మారుస్తారు. డెప్యూటి సెక్రటరిగా వున్నవారిని మూడు సంవత్సరముల తరువాత అక్కడనుండి మారుస్తారు. కాని పర్టికులర్‌గా ఫలానా చోట వుండకూడదని లేదు. సెక్రటరిగా వున్నవారు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ కావచ్చు. ఈరకంగా వుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గోపాలకృష్ణయ్యగారికి ఎట్లా తెలిసిందోనని ముఖ్యమంత్రిగారు అన్నారు. వారే ఒక్కరిని మాత్రం ఎమర్జన్సిలో అర్జెంట్‌గా ఆ ఎమర్జన్సి పని కోసం వేశామని చెప్పారు. అంత ఎమర్జన్సి ఏమి వచ్చింది ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: వారికి అర్థం కాదు దేశానికి వచ్చిన ఎమర్జన్సి వావిలాల గోపాలకృష్ణయ్యగారికి అర్థం అయ్యే పరిస్థితిలో లేరు వారి సన్నిహితాన్ని, స్నేహాన్ని బట్టి అయినా తగ్గించామని చెప్పాను; జాయింట్ సెక్రటరీస్‌ను, ఎసిస్టెంట్ సెక్రటరీస్‌ను. అది గుర్తుంచుకోరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: నాకు అర్థం కాకపోలేదు. ఎమర్జన్సిలో ఒకరిని వేశామన్నారు. ఆయన్ని వేయటానికి ఎమర్జన్సి ఏమిటి అని ?—

(No Answer)

*TAX ON TURNOVER OF THE DEALERS*

1445—

* 1497 (504) Q.—*Sri V. Visweswara Rao (Put by Sri S. Vemayya)* :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(a) the number of dealers whose turnover is up to Rs. 10,000 and between Rs. 10,000 and Rs. 15,000 during the years 1960-61 and 1961-62; and

(b) how much tax is being realised from them ;

(c) the number of dealers whose turnover was Rs. 5 lakhs and above in 1960-61 and 1961-62; and

(d) how much tax is being realised from them ?

*The Minister for Finance and Co-operation (Sri K. Brahmananda Reddy)* :—A statement showing the particulars is placed on the Table of the House.

*Statement Placed on the Table of the House.*

| | 1960-61 | | 1961-62 | |
|---|---|---|---|---|
| | Number of dealers | Tax realised. | Number of dealers. | Tax realised |
| | | Rs. | | Rs. |
| 1. Dealers with turnover upto Rs. 10,000/- | 15,189 | 12,41,983 | 15,016 | 12,91,047 |
| 2. Dealers with turnover between Rs. 10,000/- and Rs. 15,000/-. | 8,912 | 18,94,291 | 5,752 | 12,13,658 |
| 3. Dealers with turnover of Rs. 5 lakhs and above. | 2,743 | 5,83,44,187 | 2,731 | 6,40,40,068 |

శ్రీ ఎస్. వేమయ్య: టేబుల్ మీద పెట్టిన దానిలో రెండో అంశంలో 18 లక్షల 94 వేల నుండి 12 లక్షల 13 వేలకు పడిపోవటానికి కారణం ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నంబర్ ఆఫ్ డీలర్స్ 8,900 నుండి 5,700 వరకు తగ్గారన్న విషయం గౌరవసభ్యులు గమనించాలి.

శ్రీ యం. పిచ్చయ్య (వేశారావుపేట): మూడు రకాలైన డీలర్స్‌నుండి 1960-61 లో, 1961-62 లో రియలైజ్డ్ ఎమౌంట్‌ను మాత్రమే మనవి చేశారు. ఎరియర్స్‌లో అన్‌రియలైజ్డ్ ఎమౌంట్ ఏమైనా వున్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : స్మాల్ పర్సంటేజ్ వుంటే వుండవచ్చును.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండపాలెం) : రెండవ కేటగిరిలో 8,198 డీలర్స్ తగ్గారు. వారు తగ్గటానికి కారణం లెక్కలలో పదివేలకు లోపు ఆదాయం చూపించటమా లేక వారు వ్యాపారాన్ని మానుకొన్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారిలో కొంతమంది మానుకోవచ్చు. కొంత మంది 1౫ వేలకు దాటి పైకి పోయి వుండవచ్చును.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : ఎరియర్స్ కొద్ది పర్సెంట్ వుండవచ్చునన్నారు. అది ఎంతో చెప్పగలరా ?

*Sri K. Brahmananda Reddy* : Last time I mentioned to the House that the total arrears under sales-tax is about 2·5 crores out which the collectable arrears is 1½ crores. The rest is under several orders of stay by the High Court and other Tribunals.

శ్రీ వి. శ్రీకృష్ణ : అన్డర్ ఎసెస్‌మెంట్ జరిగిందని ఈమధ్య కొన్ని కమిటీలు రిపోర్టులు ఇచ్చాయి. మన సేల్స్‌టాక్స్ విషయంలో ఎసెస్‌మెంట్స్‌నుండి తప్పుకు పోయారని ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అన్డర్ ఎసెస్‌మెంట్ జరుగుతున్నదని మాకు నోటీసు రాలేదు. డిటెక్ట్ చేస్తున్నారు. లోయర్ ఆఫీసర్స్ అన్డర్ ఎసెస్‌మెంట్ చేశారని తెలుస్తే పై ఆఫీసర్లు రివైజ్ చేస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : పది నుండి పదిహేను వేలవరకు ఇచ్చారు. తరువాత ౫ లక్షలకు పైన ఇచ్చారు. ఈమధ్య ఎంతమంది వున్నారు ? ఎన్ని కేటగిరిస్ వున్నాయి ? వారినుండి ఎంత సేల్స్‌టాక్స్ వసూలు అవుతుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : పది, పదిహేను మధ్య అడిగారు, తరువాత ౫ లక్షలకు పైన అడిగారు, 1౫ వేలు, ౫ లక్షల మధ్య ఇన్ఫర్మేషన్ అడగలేదు. ఒక్క కేటగిరి ఇన్ఫర్మేషన్ నావద్ద వుంది. ౫0 వేలు, ౫ లక్షలకు పైన వున్న టాక్స్ 8 కోట్ల ౫6 లక్షల 44 వేల 69 రూపాయలు.

*EXPORT TRADE OF ONIONS AND CHILLIES TO CEYLON.*

1446—

*1991 (2262-W) Q. *Sarvasri T. Nagi Reddy and V.K. Audinarayana Reddy (Put by Sri S. Vemayya.* —Will the hon. Minister for Finance and Co-operation be pleased to state:

(a) whether any representation has been received from the President, Crop and Loan Co-operative Society Ltd, Anantapur, regarding the bogus transactions taken place as long as the year 1957-58 by the ex-management of the society in the export trade of onions and chillies to Ceylon;

(b) whether the commercial authorities have taxed the society to the extent of Rs. 7,354 on the basis of the turnover of Rs. 3,67,000; and

(c) if so, what action has been taken on both these counts?

*Sri K. Brahmananda Reddy:*

(a) The answer is in the negative.

(b) The answer is in the affirmative.

(c) The assessment order has been served on the Society and action is being taken to collect the tax amount.

*ASSESSMENT VALUE OF THE GOODS PASSING THROUGH CHECK-POSTS.*

1447—

*2037 Q.-*Sri P. Rajagopal Naidu: [Put by Sri C.D. Naidu (Chittoor)]* :— Will the hon. Minister for Finance and Co-operation be pleased to state:

(a) whether the Government introduced any new procedure to assess the value of the goods passing through check posts;

(b) whether the Government be pleased to place a copy of the above procedure on the Table of the House; and

(c) the reasons for variations in assessing the values of same category of goods in different check-posts?

*Sri K. Brahmananda Reddy* :

(a) No, please.

(b) and (c) Do not arise.

శ్రీ సి. డి. నాయుడు : ఈ check posts abolish చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అటువంటి proposal ఏమీ లేదండి.

*BASIC EDUCATION COMMITTEE.*

1448—

* 70 (868) Q.—*Sri Vavilala Gopalakrishnayya*: Will the hon. Minister for Education be pleased to state:

(a) at what stage the implementation of the report of the Basic Education Comittee headed by Sri Gopal Rao Ekbote stands;

(b) the recommendations accepted;

(c) whether the Government considered the report together with the Kuppuswamy Committee report on Elementary Education; and

(d) if so, how far the two reports were implemented?

*The Minister for Education (Sri P. V. G. Raju)* :— (a) and (b), Out of the 77 recommendations made by the

Special Committee for Basic Education constituted by Government 30 recommendations have been accepted by Government, 15 reeommendations are already under implementation and 10 recommendations are rejected by the Government and 5 recommendations are deferred by Government and 14 recommendations are still under consideration of Government.

A statement showing the recommendations accepted by Government and already under implementation is laid on the Table of the House.

(c) The special Committee for Basic Education constituted by Government during 1960 and the Elementary Education Committee (Kuppuswamy Committee) constituted by Government during 1954 cannot be combined together for purposes of comparative study since each committee dealt with different subjects entirely. The Elementary Education Committee did not deal with Basic Education while the special committee on Basic Education has concentrated only on Basic Education.

(d) As orders have been issued only recently on the recommendations made by the Special Committee on Basic Education, it is too early to furnish an account regarding thc extent of implementation.

*STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE*

(a) Recommendations of the special committee for Bgsic Education which have been accepted by Government:

*I. Recommendations accepted by Government*:

1. With a veiw to realisation of the educational aims the teachers in Training Schools should be made as efficient in the matter of staff equipment and other necessary materials.

2. The Government should work out a detailed plan for training teachers and so phase out the programme that at least by the end of the Fifth plan, it wonld be possible to provide total number of trained teachers required for free, compulsory and universal primary (Basic) education;

3. A determined effort should be made at the social, economic and educational levels to secure more women teachers to maintain the health of our edueational system;

4. Government should make continuous efferts to select and prepare right type of teachers and also to adopt certain positive methods to encourage promising youth to join the teaching profession.

5. Minimum general educational qualification for admission to training institutions should be Matriculation or its equivalent..

6. Those who are matriculates and have completed the two years training of basic type should be appointed as teachers;

7. In all the co-educational training institutions some women teachers should be appointed on the staff.

8. There should be provision for other minor crafts like wood work etc., on all basic schools;

9. Any basic craft in the training institution must be taught as a whole craft but it should not be split up.

10. Along with spinning and weaving there should be provision for bleaching, dyeing, printing and tailoring in all basic training schools;

11. Basic Training Institutions should lay emphasis on correlation teaching method and the study of psychology shonld be encouraged.

12. In order to develop interest in progressive education amongst teachers the following measures are suggested:

    (a) Holding of periodical teachers seminar for exchange of mutual experience and views;

    (b) publication of departmental journals and magazines.

13. The Government should have a programme of starting pre-basic schools and institutions for training tearchers for pre-basic schools and the entire pre-basic education should be handled by women teachers;

14. The programme of conversion of such oriental basic schools to that of fullfledged basic schools should carefully be prepared and implemented within the shortest possible time limit;

15. Elementary education being integrated of 8 years course the division into junior and senior is artificial and harmful. Not only the syllabus must maintain this integration but it is advisable to establish 8 grades schools wherever possible. In order to achieve this, the middle schools now attached to the High schools should be separated from the High Schools and should be attached to the primary schools or junior basic schools as the case may be. Wherever necessary junior basic schools should be upgraded to 8 grades basic schools. In case some 5 grade schools are necessary, they should be connected to a senior basic school stituated near to that school.

16. The Government should take up the survey of differnnt crafts available in different areas and make a comprehensive list of crafts available in the different parts of the State;

17. The ideal teacher-pupil ratio should be 1 : 30.

18. Productive aspect of basic education -

    (a) Emphasis on productive aspect of basic education is necessary not merely because of its economic aspect but because the efficiency of merely craft work is educationally and socially a very desirable objective.

    (b) Mid-day meal and other schemes of school improvement could be provided to deserving children out of the proceeds of the craft product.

    (c) Instead of making annual provision in the budget for craft, provision should de made for revolving capital in each school. This will facilitate the devolopment of craft work.

    (d) Raw materials and other requirement such as seeds, seedlings, plants and manure, etc., should be made available to the schools through regional co-operative stores established for the purpose of groups of neighbouring schools.

    (e) An effective check of the stocks and stores in basic schools, and training institutions can be ensured by inspecting the same twice a year in order to avoid wastage and also to guide the institution for producing such articles which are marketable.

(f) Raw materials etc., required for the year should be indented in advance. They should be collected and stored at the beginning of each year.

(g) The present practice of supply of raw materials through a Central Stores is full of difficulties. It should be substituted by the above said methods and in each School if storekeepers cannot be appointed, a teacher who looks after the stores should be paid a reasonable allowance for that work and for maintaining accounts thereof.

(h) Government should arrange with the Khadi Village Industries Commission and Khadi Boards for the sale of cotton hanks and cloth from the basic institutions. Arrangements should also be made to supply cloth to hospitals, municipalities and other offices.

(i) In view of the decentralisation of administration possibility of securing raw materials as far as practicable locally may be considered. Gram Panchayats may be encouraged to store raw meterials equipment and appliances needed by basic schools. Gram Panchayats may also help in the disposal of the articles produced.

19. Study of languages – (a) Improvement of Telugu institutions by adopting various devices which will develop the pupils; power of expression both oral and written.

(b) In all senior basic schools the instruction of English language should be arranged as compulsory subject from the 5th grade.

(c) Instruction in Hindi language should also be arranged at the senior basic stage from sixth grade.

20. Every basic training school and every basic schools should have an efficient and well organised library service.

21. Basic Training Institutions and basic schools should enforce the basic principles of character training.

22. Character building is the responsibility of all the teachers.

23. Close contact between the teachers and the taught should be maintained in order to promote discipline amongst the students ;

24. The Government should take suitable steps to effect a radical change in the minds of educational officials, specially at the higher level.

25. Top ranking administrators such as Director of Public Instruction or Deputy Directors and other administrative officers should undergo a re-orientation training course organised by the Ministry of Education.

26. The new role of an Inspector is to study the problem of each school and view them comprehensively in the context of educational objectives, to fomulate suggestions for improvement and to help the teachers to carry out his advice and recommendations. He carries the problems of the schools to those who lay down the polices and interpret the policies to the schools.

27. A uniform system of inspection will have to be established in the State. All the inspectors must be fully qualified in Basic Education.

28. Successful and experienced teachers should be occasionally transferred to the Inspecting Branch and Inspecting officers similarly transferred to the training centres.

29. The management of aided educational institutions should be in the hands of competent public authority or properly constituted and well organised private bodies ;

30. The buildings of the Basic and Elementary Schools should be as inexpensive as possible with due regard to the requirements of functional utility.

*RECOMMENDATIONS OF THE SPECIAL COMMITTEE FOR BASIC EDUCATION WHICH ARE ALREADY BEING IMPLEMENTED BY GOVERNMENT.*

1. Government should carry out a survey of the personnel needs of the schools and plan admission policy in training institutions.

2. Minimum period of teachers' training should be two years of basic pattern.

3. All non-basic training institutions should be converted into basic training institutions within the period of third Five Year Plan. All new training institutions opened hereafter should be of basic type only.

4. The training of teachers for the purposes of reorienting of primary schools towards basic pattern should be of two weeks' duration.

5. The training institutions should provide refresher courses, short intensive courses in special subjects, practical training in crafts, organise seminars and professional conferences summer camps and study groups.

6. It is better to have separate training institutions for women teachers.

7. Adequate residential arrangements should be made for all trainees, men and women in all basic training institutions.

8. All the training institutions should be headed by basic trained personnel and similarly the staff of the training institutions should exclusively be basic-trained.

9. There should be a free exchange between professors in training institutions, headmasters and headmistresses of schools and inspecting officers.

10. Re-training and in-service training should regularly be organised by the basic teachers training institutions;

11. Minimum general educational qualifications for admission to the training institutions should be matriculation or its equivalent ;

    Minimum general educational qualifications for teachers in pre-basic training should be matric or its equivalent.

12. The age of admission to pre-basic schools should be 3 to 6 years.

13. The Government should draw a total plan for the age group 6-11 and ensure its implementation within the stipulated period.

14. The Government should re-orient all the traditional primary schools towards basic pattern under a programme of orientation simultaneously in the whole State.

15. Private agencies working in the field of elementry education should be allowed to continue to take interest and they should be suitably encouraged.

16. Care should be taken to see that in first and second grades of basic schools crafts should be as simple and easy. From grade 3 onwards also the process should be arranged according to the age level.

17. Correlation in basic school should take place not only with processes of craft workc but also with the physical environment and social envioronment of the pupils ;

18. While High Schools of all kinds shall be under the control of Zilla Parishad all elementary schools of 8 grades of all kinds should be placed under the administrative control of Panchayat Samithis.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ Basic Education Committe వారు ఇచ్చినదాంట్లో "The ideal teacher-pupil ratio should be 1-30" అని చెప్పారు. అది ఎంతవరకు అమలు జరుపుతున్నాము. ఆ తరువాత "The Government should take up the survey of different crafts available in different areas and make a comprehensive list of crafts available in the different parts of State" అని అన్నారు. ఈ రెండు ఎంతవరకు అమలు జరుపుతున్నారో చెప్పగలరా ?

*Sri P. V. G. Raju*: I have already answered, Sir. As orders have been issued only recently on the recommendations made by the Special Committee on Basic Education, it is too early to furnish an account regarding the extent of implementation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : కుప్పుస్వామి కమిటీ Report లోని 60 వ recommendation లో ఈ విధంగా ఉన్నది. There should be only one language text-book for children of standards of I and II, and three text-books, one in language, one in arithmatic and one in general knowledge for children of the other three Standards. దీనిని ఏమైనా అమలు జరపాలనే ఉద్దేశం ఉన్నదా ?

*Sri P. V. G. Raju*: The question does not deal with Kuppuswami Committee Report. The hon. Member may give notice of another question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీంట్లో ఉన్నదండి. పుస్తకాలకు సంబంధించి రెండిటిని కలిపి చదవండి. Craft పెట్టడం అంటే elementary education కు లేదు కాని text books పెట్టే విషయంలో ఈ రెండింటికి సంబంధం ఉన్నది.

*Sri P. V. G. Raju :* I am Sorry, Sir, the hon. Member may read his own question any number of times. But the meaning he is trying to interpret is not there. The question is, whether the Government considered the report together with the Kuppuswami Committee Report on Elementary Education; ond if so, how far the two reports were implemented ? I have said that the two committees have no connection to one another. I have answered the question regarding basic education.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దాంట్లో ఉన్న చిక్కు అదేనండి. ఒకటి Basic Education, ఒకటి Elementary Education. కాని text books ఎట్లా ఉండాలనేదాంట్లో రెండూ ఒకటే. అందుచేత ఈ రెండిటిని సమన్వయం చేసేటటువంటి కొన్ని Central principles ఉన్నాయి. వాటిని ఇది cover up చేయలేదు. Elementary schools పుస్తకాలు ఏవి ఉండాలా అనేది question, పుస్తకాలు 5, 6 ఎక్కువగా, cumbersome గా ఉండకుండా ఉండాలనే అభిప్రాయం ఉన్నది. 'There should be only one language text-book for children of standards I and II, and three text-books, one in language, one in arithmatic and one in general knowledge for children of the other three standards'.

*Mr. Speaker*: The point is this. You are asking whether a particular recommendation made by the Kuppuswami Committee has been implemented or not. Several recommendations might have been made by the Kuppuswami Committee and you are asking about that particular recommendation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : There is a bearing for these two committees. ఇద్దరికి అది common subject. నేనుకూడా రెండు కమిటీలలో ఉండినాను. Second Committee లో ఇది వచ్చేటప్పటికి. ఈ కమిటీలో వచ్చిన recommendation దాంట్లో ఉన్నది కాబట్టి దీంట్లో వ్రాయనక్కరలేదు అని వదలిపెట్టాము. ఈ రెండు సమన్వయం చేసి ఆలోచించుకొన్నప్పుడు ఇది common factor గా ఉన్నది. అందువల్ల అడుగుతున్నాను. లేకపోతే అడగను.

*Sri P. V. G. Raju* : The Member may put a separate question, Sir.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : గోపాలకృష్ణయ్యగారు చెప్పింది అది. Elementary stage లో education common కాబట్టి ఈ రెండిటిని సమన్వయపరచడానికి ప్రభుత్వానికేమైనా ఉద్దేశం ఉన్నదా ?

*Sri P. V. G. Raju*: I will read my answer. The hon. Member puts the question on the basis that it pertains to one department; it does not necessarily follow that both the issues are clubbed together. The question is whether the Government considered the report together with the Kuppuswamy Committee Report on elementary education. Two it the answer is categorical that Government did not consider the two reports together. I will read the answer: "The Special Committee for Basic Education constituted by Covernment during 1960 and the Elementary Education Committee (Kuppuswami Committee) constituted by Government during 1954 cannot be combined together for purposes of comparative study since each committee dealt with different subjects entirely." That is the answer. Merely because the hon. Member thinks that they can be clubbed together it does not necessarily mean they are clubbed together.

*Sri Tenneti Viswanatham* : Simply because the answer says that they cannot be combined, the hon. Minister cannot compel an hon. Member to take that answer. The question is with regard to education at the elementary stages. Two committees have gone into it. And Sri Vavilala Gopalakrishnayya's question is whether the two recommendations which have been made with a common purpose cannot be considered together. If the Government feels that they cannot be considered together, they are at perfect liberty to say so. There is no use of saying 'I have not understood the question.'

*Sri P. V. G. Raju* : I do not think the hon. Member can correct me on behalf of somebody else. After all it is a question based on assumptions and presumptions.

శ్రీ వి. శ్రీకృష్ణ : ఈ కుప్పుశ్వామి కమిటిని ఆంధ్రప్రదేశ్ ఏర్పరచకముందు ఆంధ్ర area కు సంబంధించి వేశారు. తరువాత ఎక్స్పెర్టు కమిటిని తెలంగాణాను

cover చేయడానికి వేళారు. Question లో ఈవిధంగా ఉన్నది. "If so, how for the two reports were implemented. ఆ రెండు reports గురించి వేసిన ప్రశ్నకు సమాధానం వస్తే, కుప్పుస్వామి కమిటీ రిపోర్టులో ఉన్న recommendation implement చేసింరా అనేది ఈ ప్రశ్నలోనే ఉన్నది. దానికికూడా తప్పనిసరిగా సమాధానము ఇచ్చినట్లయితే supplementary questions మేము వేయడానికి అవకాశం ఉండేదికాదు.

*Sri P. V. G. Raju :* I want notice, Sir.

*ACCOMMODATION TO GIRLS HIGH SCHOOL, NIZAMABAD*

1449—

*953 Q.—*Sri Hari Narayan* (*Nizamabad*) *:* Will the hon. Minister for Education be pleased to state :

what steps the Government are taking to provide suitable accommodation for the Girls High School, Nizamabad ;

(b) whether the Government are aware that in each class room 60 to 70 students are being accommodated in the school ;

(c) the steps taken to appoint the minimum staff in this school ?

*Sri P. V. G. Raju :*

(a) and (b) : Government are aware about the insufficiency of accommodation in the building in which Girls High School, Nizamabad is situated. Inspite of best efforts not even a single suitable private building could be secured for rent because of several Beedi factories running in private buildings on very high rents. Two sites have no doubt been allotted by the town Municipality for the construction of a school building and it is proposed to construct a suitable building as and when funds are available. It is brought to the notice of Government that th e Town Hall is vacant and the building in which the *Zilla*

Parishad office is presently functioning will also fall vacant. The Chairman, Town Municipality and the Chairman, Zilla Parishad were addressed to spare the respective buildings. Both of them have recently expressed their inability to spare their buildings.

(c) Only one teacher's post is vacant in the school and outsiders appointed in the post have not so far joined duty. Necessary further action is being taken to appoint another Science Trained Graduate who can teach through Telugu Medium.

శ్రీ హరినారాయణ: అక్కడ రాజాసాహేబ్‌ది ఒక కాళీ building ఉన్నది. అది కొనుక్కొని మళ్ళా building కట్టగలుగుతారా ?

*Sri P. V. Raju*: I have answerd the question. I am saying that there is no building. Two buildings are available, the Zilla Parishad Office and the Town Hall. But the Chairman of the Municipality and the Chairman of the Zilla Parishad have not agreed to give the buildings. I have also said that there are two vacant sites and the Government is prepared to construct a suitable building as and when funds are available. That is the position. We are making all efforts.

శ్రీ జె. మల్లారెడ్డి: ఇప్పుడు తరగతివారి సంఖ్యను, ఉపాధ్యాయుల సంఖ్యను కలుపుతారా ?

*Sri P. V. G. Raju*: I am sorry, Sir, I do not have the information. I can get it if the hon. Member wants.

*MIDDLE SCHOOL AT SHAKKARNAGAR.*

1450—

*375 (1942-A) Q.—*Sri G. C. Kondaiah*: Will the hon. Minister for Education be pleased to state.

(a) whether there is any proposal to upgrade Middle School at Shakkarnagar, Nizamabad district and to open Class IX ; and

(b) if so, when ?

*Sri P. V. G. Raju* : (a) There are two Government High Schools at Shakkarnagar viz. (1) Government High School for boys and (2) Government High School for Girls. These two schools have been upgraded into High Schools already. Class IX has already been opened.

(b) Does not arise.

*AERONAUTICAL ENGINEERING.*

1451—

*2728 Q.—*Sri P. O. Satyanarayana Raju* [*Put by Sri Vavilala Gopalakrishnayya*] : Will the hon. Minister for Education be pleased to state :

(a) the Engineering colleges in the State in which aeronautical engineering is taught ;

(b) the number of students selected this year for the subject ; and

(c) how they will be absorbed in Government after their completion of the course ?

*Sri. P. V. G. Raju* : (a) Aeronautical Engineering course is not being taught at present in any of the Engineering Colleges in the State;

(b) Does not arise ;

(c) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ప్రస్తుత అత్యావసర పరిస్థితిలో ఆ సబ్‌జక్ట్ కాలేజీలలో పెట్టే ప్రయత్నం చేస్తారా ?

*Sri P. V. G, Raju :* Certainly, Sir, we have thought in terms of having this particular subject. We have even appointed a committee to go into the question and recommend to the Gorernment whether such a course can be taught in our college.

SABBATICAL LEAVE TO THE COLLEGE TEACHERS.

1452—

* 2748 Q. — *Sri S. Vemmayya:* Will the hon. Minister for Education be pleased to state:

(a) whethere ther are proposals with the Government to sanction sabbatical leave to the college teachers now; and.

(b) if so, when it will be enforced?

*Sri P. V. G. Raju:* (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య: ఈ ప్రాక్టీసు ఇంకా ఎక్కడైనా ఉన్నట్లు మంత్రిగారికి తెలుసా? అది పరిశీలిస్తారా?

*Sri P. V. G. Raju:* The question is about sabbatical leave. In the country, there are various religious groups; some groups like to work on some days and some groups do not work on some days. I think Friday is a good day for Muslims and Sunday for Christians, and so on. I do not think the hon. Member knows these things as well as I do. Such a position is not there in our Government.

PROMOTIONS OF JUNIOR INSPECTORS OF SCHOOLS.

1453—

* 2805 Q. — *Sri G. C. Kondaiah:-* Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that Junior Inspectors of Schools have been promoted as Superior Officers in the Education Department over-looking several seniors; and

(b) if so, what are the rules of the promotions and the reasons for such promotions?

*Sri P. V. G. Raju:* (a) No, Sir,

(b) The Junior Deputy Inspectors of School swho are trained graduates will be promoted to the combined cadre of School Assistants and Deputy Inspectors of Schools according to their seniority and communal rotation, provided their work and conduct are satisfactory.

శ్రీ జి. సి. కొండయ్య : నెల్లూరు జిల్లాలో యీమధ్య ఆ రూల్సుబట్టి చేయకుండా క్రిందవారిని తీసుకువెళ్ళి ప్రమోట్ చేశారని కంప్లయింట్ వచ్చింది. అది గవర్నమెంట్‌కు తెలుసా ?

*Sri P. V. G. Raju*: I have not received such complaints before. If the hon. Member forwards them to me, I will look into them.

శ్రీ ఎస్. వేమయ్య : ఆ సీనియారిటీ లిస్టు ఏదైనా తయారుచేశారా ? చాలా కాలంనుండి ఆ లిస్టు తయారు కానట్లు తెలుస్తున్నది.

*Sri P. V. G. Raju :* There is always a seniority list with the Government. There is nothing to feel that there is no list.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్): ఇదివరకు హైదరాబాదు స్టేటులో D.P.I. ఆఫీసులో పనిచేసే సభ్యులకు, ఇతర హైస్కూల్సులో పనిచేసే టీచర్సుకు కలిపి కామన్ సీనియారిటీ తీసి ప్రమోషన్ ఇచ్చేవారు. ఇప్పుడు D.P.I. ఆఫీసులో ఉన్నవారికే పై పోస్టులకు – ఎగ్జిక్యూటివ్ పోస్టులకు - ప్రమోషన్ ఇస్తున్నారు. సీనియారిటీ ఉన్న హైస్కూలు హెడ్‌మాస్టర్సునుకూడా ప్రమోట్ చేసే విషయం ఆలోచిస్తారా ?

*Sri P. V. G. Raju*: It is completely a different question. I cannot say anything without collecting the information.

*RURAL HELTH CENTRE AT SIMHACHALAM.*

1454--

* 2017 (2667-C) Q.— *Sri B. Sri Ramamurthy*:- Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that in Rural Health Centre at Simhachalam, Vishakapatnam district, the posts of Health Officer, Woman Medical Officer and Health Visitor have been vacant for the last three months;

(b) if so, the reasons; and

(c) whether any steps have been taken to fill up the posts ?

*The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad)*: (a) Yes, Sir.

(b) Dearth of qualified hands.

(c) The Director of Medical Services and Director of Public Health have since issued orders for filling up the posts in question.

శ్రీ బి. శ్రీరామమూర్తి : ప్రస్తుతం ఆ పోస్టులన్నీ ఫిలప్ చేసినట్లు భావించవచ్చునా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : ఆ 3 పోస్టులు ఫిలప్ చేశారు. మెడికల్ ఆఫీసర్ 28-10-1962 న చార్జి తీసుకొన్నారు. ఉమెన్ మెడికల్ ఆఫీసర్ 7-12-1962 న చార్జి తీసుకొన్నారు. హెల్త్ విజిటర్ 1-9-1962 నుండి వర్క్ చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : ఈ మూడు మాసాలనుండి ఆ హెల్త్ సెంటర్ లో జరుగుతున్న పనేమిటి ?

మిస్టర్ స్పీకర్ : ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ వి. సత్యనారాయణ : ప్రభుత్వ హెల్త్ సెంటర్స్‌కు, హాస్పటల్స్‌కు కావలసిన క్వాలిఫైడ్ డాక్టర్స్ సరిగా దొరకటంలేదు. ప్రయివేట్ ప్రాక్టీసు పెట్టుకొంటే ఎక్కువ డబ్బు వస్తున్నందువల్ల ప్రతి డాక్టర్ ప్రయివేట్ ప్రాక్టీస్ పెట్టుకొంటున్నారు. కాలేజీలలో పాస్ అయిన ప్రతి ఎం.బి.బి ఎస్. విద్యార్థి కంపల్సరీగా రెండు మూడు సంవత్సరాలు ప్రభుత్వ ప్రాథమిక హాస్పటల్స్‌లో పనిచేస్తేగాని ఫైనల్ డిగ్రీ ఇవ్వము-అని నిబంధన పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : అది జనరల్ క్వశ్చన్. దానినిగురించి ఆలోచిస్తున్నాము. ప్రస్తుతం ఆ మాదిరి నిబంధన పెట్టాలని నిర్ణయించలేదు.

శ్రీ సి. డి. నాయుడు : విశాఖపట్నంలోని జనరల్ కె. జి. హాస్పటల్ అనే పేరుతో ఉంది. ఆ పేరు మార్చి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ హాస్పటల్ అని పేరు పెట్టవలసిందిగా సూచన చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : అది సజషన్. కన్‌సిడర్ చేయబడుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న : ఆ పోస్టులలో కొత్తవారిని వేసి భర్తీచేశారా? లేక ఎక్కడైనా ఉన్నవారిని — అక్కడ లేకుండా చేసి — ఇక్కడ వేసి, ఆ ఖాళీలు భర్తీ చేశారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : కొన్నిచోట్ల కొత్తవారిని వేయటం ఉంటుంది. కొన్నిచోట్ల కొత్తవారు దొరకకపోతే, ఐదారుగురు డాక్టర్స్ ఉన్నచోటునుండి ఒకరిని తీసుకువచ్చి ఇట్లాంటిచోట వేయటం జరుగుతుంది.

*INDENT FOR CHOLERA VACCINE FROM CUDDAPAH DISTRICT*

1455—

* 2110 Q.—*Sri C. BaliReddy* (Pulivendala): Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the quantity of cholera vaccine indented from Cuddapah disrict during August and September, 1962;

(b) the quantity supplied; and

(c) When it was supplied?

*Sri Y. Sivarama Prasad:* (a) 5,43,200 c. c.

(b) 2,98,200 c. c.

(c) The information is placed on the Table of House.

*PAPER LAID ON THE TABLE OF THE HOUSE.*

Statement showing the Cholera vaccine supplied to Cuddapah District Health Officer & Municipal Health Officer, for the month of August, 1962.

| Name of the Indenting Officer | Date of supply | No. of doses supplied |
|---|---|---|
| 1. District Health Officer | 18-8-62 | 10,000 |
| 2. do. | 18-8-62 | 5,000 |
| 3. do. | 18-8-62 | 15,000 |
| 4. Municipal Health Officer | 29-8-62 | 5,000 |
| 5. Dist. Heath Officer | 29-8-62 | 16,500 |
| 6. Municipal Health Officer | 30-8-62 | 5,000 |
| 7. do. | 31-8-62 | 5,000 |
| | | 61,5000 |

Statement showing the Cholera vaccine supplied to the Moffusal Stations of Cuddapah District during August, 1962.

| Name of the Indenting Officer | Date of supply | No. of doses supplied. |
|---|---|---|
| 1. Health Inspector. P. H. C. Narasapur | 18-8-62 | 1,000 |
| 2. Sanitary Inspector, Kazipet | 21-8-62 | 1,000 |
| 3. Health Inspector, Cuddapah | 22-8-62 | 3,000 |
| 4. Sanitary Exetension Officer | 22-8-62 | 3,000 |
| 5. do. Vaddirala | 24-8-62 | 3,000 |
| 6. Health Inspector Proddaturu | 25-8-62 | 2,000 |

| | | | |
|---|---|---|---|
| 7. | Commissioner incharge Produtruru | 25-8-62 | 2,000 |
| 8. | Health Inspector, Mamala-puram | 29-8-62 | 3,000 |
| 9. | Health Inspector, Payasam palli | 29-8-62 | 2,000 |
| 10. | Samithi Extension Officer, Mathavaram | 30-8-62 | 1,000 |
| 11. | Block Development Officer Siddavattam | 30-8-62 | 1,500 |
| 12. | Rajampet Health Inspector | 31-8-62 | 1,500 |
| | Supplies made as above | | 24,000 |

Statement showing the supplies made to District Health Officer & Municipal Health Officer, etc. for the month of September 1962.

| | Name of the Indenting Officer | Date of supply | No. of doses supplied |
|---|---|---|---|
| 1. | Municipal Commissioner | 1-9-62 | 5,000 |
| 2. | do. | 2-9-62 | 25,000 |
| 3. | Commissioner & Health Officer, | 5-9-62 | 5,000 |
| 4. | District Health Officer, | 7-9-62 | 20,000 |
| 5. | do. | 13-9-62 | 10,000 |
| 6. | do. | 14-9-62 | 10,000 |
| 7. | do. | 16-9-62 | 25,000 |
| 8. | do. | 20-9-62 | 5,000 |
| 9. | do. | 29-9-62 | 30,000 |
| 10. | do. | 30-9-62 | 13,000 |
| 11. | Municipal Health Officer | 30-9-62 | 5,000 |
| | | | 1,53,000 |

Statement showing the Cholera vaccine supplied to the Moffusil stations of Cuddapah District during September, 1962.

| | Name of the Indenting Officer | Date of supply | No. of doses supplied |
|---|---|---|---|
| 1. | Health Inspector, Chittival | 5-9-62 | 1,500 |
| 2. | Health Inspector, Proddutur | 6-9-62 | 3,000 |
| 3. | Health Inspector, Rajempet | 7-9-62 | 2,000 |
| 4. | Health Inspector, Cuddapah range | 6-9-62 | 5,000 |
| 5. | Healtn Inspector, Eodur | 6-9-62 | 2,000 |
| 6. | Municipal Commissioner, Proddurtur | 6-9-62 | 1,500 |
| 7. | Health Inspector, Pulivendla | 7-9-62 | 200 |
| 8. | do. Narasapur | 11-9-62 | 4,000 |
| 9. | do. Payasampalli | 8-9-62 | 6,000 |
| 10. | Municipal Commissioner, Proddutur | 8-9-62 | 5,000 |
| 11. | Health Inspector, Pulivendla | 11-9-62 | 2.000 |
| 12. | do. Kamalapuram | 11-9-62 | 5,000 |
| 13. | do. Kondapuram | 12-9-62 | 1,000 |
| 14. | S. E. O. Madikur | 12-9-62 | 2,500 |
| 15. | Health Inspector Badvel | 12-9-62 | 5,000 |
| 16. | Extention Officer, Pulivedla | 13-9-62 | 5,000 |
| 17. | Municipal Commissioner, Proddutur | 16-9-62 | 5,000 |
| 18. | Health Inspector. Vempalli | 27-9-62 | 2,000 |
| 19. | Extension Officer, Rajempet | 30-9-62 | 2,000 |
| | | | 59,700 |
| | Statment No. I Total : | | 1.53,000 |
| | | | 2,12,700 |

శ్రీ సి. బాలిరెడ్డి : కడపజిల్లాలో ఎక్కువగా కలరా వ్యాపించినట్లు మంత్రిగారు ఇంతకుముందు చెప్పివున్నారు కాబట్టి అక్కడ వారికి కావలసినంత వేక్సిన్ పంపించకుండా ఉంటే, అందరికి ఇనాక్యులేషన్ ఇవ్వటం కష్టంగా ఉంటుందని మంత్రిగారు భావిస్తున్నారా ?

*Mr Speaker*: The point is, out of 5 lakhs c.c. indented only about 2 lakhs c.c. has been supplied.

*Sri Y. Sivaram Prasad:* In view of the incidence, supplies were made as far as possible. The short-supply was due to the fact that cholera has broken out in several districts and we have to distribute cholera vaccine in several districts and there might have been shortage in some districts.

శ్రీ వి. సత్యనారాయణ : కడపజిల్లాలో కలరా తీవ్రంగా ఎఫెక్ట్ అయినట్లు తెలుస్తున్నది. ప్రథమంలో – ఎక్కడైతే కలరా బాగా ఎటాక్ అయినదో, అక్కడ అదనంగా వేక్సిన్ పంపించటానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : ఇదంతా అదనంగా పంపించినదే. కడపజిల్లాలో ఎంత ఉన్నదో, ఇతర జిల్లాలలోకూడ అట్లాగే ఉన్నది. ఎక్కడైనా కొద్దిగా తక్కువైతే కావచ్చును. తక్కువైనప్పుడు–బొంబాయి అఫ్ కైన్ ఇన్స్టిట్యూషన్, కింగ్ ఇన్స్టిట్యూషన్ గిండి నుండి కొని, తెప్పించి సరఫరా చేయటం జరుగుతున్నది.

శ్రీ ఎం. పిచ్చయ్య : ఒక జిల్లాలో 5 లక్షలు వేక్సిన్ కావాలంటే రెండు లక్షలే పంపించారు. కలరా తీవ్రంగా వ్యాపించి, వేలసంఖ్యలో ప్రజలు చనిపోతున్నారని ప్రభుత్వానికి తెలిసినప్పటికి, ఈ వేక్సిన్ లోటును భర్తీ చేయటంలో ప్రభుత్వం ఎందుకింత అశ్రద్ధ చేసిందని నేను అడుగుతున్నాను.

శ్రీ వై. శివరామ ప్రసాద్ : ప్రభుత్వం అశ్రద్ధ చేయలేదు, కెపాసిటీ ఉన్నంతవరకు సప్లయి చేస్తున్నారు. ఇంకా అవసరమైంది బయటనుండి తెప్పిస్తున్నారు. అశ్రద్ధ ఏమీ చేయటంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : కలరా కడపజిల్లాలో తీవ్రంగా ఉందంటున్నారు. దీనిని అరికట్టటానికి ప్రభుత్వంయొక్క నార్మల్ డిపార్ట్మెంట్ ఒకటి ఉన్నది. అది గాక, జిల్లా పరిషత్, పంచాయితీ సమితులకు చెందిన హెల్త్ డిపార్ట్మెంట్ ఉంది. అది చేస్తుందని ఇది, ఇది చేస్తుందని అది–ఈ రెండు డిపార్ట్మెంట్స్ సరిగా పనిచేయకుండా ఉండటంవల్ల అక్కడ కలరా ఎక్కువైనదా ? లేక, ఆ నార్మల్ డిపార్

మెంట్, పంచాయితీసమితికి సంబంధించిన హెల్త్ డిపార్ట్ మెంట్—ఈ రెండూకూడ పనిచేశాయా? లేక, ఏదైనా ఒకటి పనిచేయకుండాపోయిందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : దానికి సంబంధించిన అన్ని డిపార్ట్ మెంట్స్ పనిచేశాయి. అన్ని డిపార్ట్ మెంట్స్ పనిచేయటంవల్లనే ఉధృతంగా వచ్చిన కలరా, కొంతవరకు తగ్గిందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి : ఈ వేక్సిన్ హైదరాబాదునుండి సప్లయి చేసుకోవటంలో మనకు తక్కువగా వస్తున్నదని చెబుతున్నారు. అటువంటప్పుడు - ఇతర రాష్ట్రాల నుండి వేక్సిన్ తెప్పించి మన రాష్ట్రంలో విరివిగా సరఫరా చేయిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : మద్రాసు, బొంబాయినుండి తెప్పించామని చెప్పారు.

శ్రీ ఎం రాంగోపాల్ రెడ్డి : మీరు పంపించిన వేక్సిన్ తక్కువ అయినట్లు ఎక్కడనుండైనా రిపోర్టు వచ్చిందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : పంపించమని టెలిగ్రామ్స్ వస్తూనే ఉన్నవి. వేక్సిన్ ఉన్నంతవరకు పంపిస్తూనేవున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : కలరాకు యీ వేక్సిన్ 50 పర్సెంట్ కంటె ప్రయోజనం ఉండదని ఒకసారి మంత్రిగారు అన్నారు. 50 పర్సెంట్ కన్నా ఇమ్యూనటీ ఇవ్వదు గనుక, వారు అడిగినదాంట్లో 50 పర్సెంట్ యే పంపిస్తున్నారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : 50 పర్సెంట్ కంటె ఎక్కువ ఇమ్యూనటీ ఇవ్వ లేదని నేను ఎప్పుడూ చెప్పలేదు. నాలుగు నెలలవరకే యీూనిటీ ఉంటుందని చెప్ప టం జరిగింది. స్మాల్ పాక్స్ మోస్తరు కంప్లీట్ గా ఇరాడికేషన్ కు పర్మనెంట్ ఇమ్యూనటీ లేదని చెప్పాను.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు : కలరా వేక్సిన్ కు డిమాండ్ హెచ్చుతున్నది గనుక, ఉత్పత్తి ఏదన్నా పెంచే ఆలోచన చేస్తున్నారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : చేస్తున్నాము.

CHOLERA IN NELLORE DISTRICT,

1456—

* 3124 Q.— *Sri G. C. Kondaiah* :— Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a)whether it is a fact that cholera was prevalent in Nellore district during November and December 1962;

(b) the places of its attacks and the number of deaths on account of cholera; and

(c) the steps taken by Government to prevent the same?

*Sri Y. Sivarama Prasad:* (a) Yes.

| (b) Name of taluk | Attacks | Deaths |
|---|---|---|
| 1. Kovur | 31 | 9 |
| 2. Kavali | 15 | 7 |
| 3. Nellore | 21 | 8 |
| 4. Pemmareddypalem | 1 | Nil |
| 5. Arundhatipalem | 1 | Nil |
| 6. Podili | 20 | 10 |
| 7. Kandukuru | 5 | 1 |
| 8. Nellore Municipality | 62 | 10 |
| | 156 | 45 |

(c) All possible preventive measures were adopted like protecting the water sources, inoculation of people and all the staff including the special Reserve and Epidemic Reserve staff have been diverted for Epidemic control work. Infected places have been supervised by the District Health Officer, and Regional Assistant Director of Public Health. In Hospitals necessary arrangements have been made to isolate and treat the cases. Panchayat Samithi vehicles where Cholera was prevalent were kept at the disposal of Health staff for immediate movement of personnel and drugs to the infected places for taking brisk control of epidemic-

శ్రీ జి. సి. కొండయ్య : కలరా వచ్చినతరువాత కలరా తగిలినవాళ్ళను చేర్చడంకొరకు vehicles లేక ఎక్కడపడితే అక్కడ వదలివేశారని, రిక్షాలు మొదలైన private vehicles కలరా patient కాబట్టి యివ్వలేదని, Health department లో ఒక vehicle ఉంటే 1½ సంవత్సరంనుంచి అది repairs లో ఉన్నదని ఇంతవరకు పూర్తిగా repair కాలేదని ప్రభుత్వ notice కు వచ్చిందా? నేనుకూడ Health Director ను personal గా కలుసుకొని ఈ విషయం represent చేశాను. ఇప్పుడైనా ఆ vehicle ను repair చేసి అవసరంవస్తే పని చేయడంకొరకు ప్రభుత్వం చర్య తీసుకున్నదా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : Vehicle చెడిపోతే తప్పకుండా repair చేస్తారు. parts దొరకకపోతే క్రొత్తది వచ్చేవరకు అట్లాగే వుంటుంది. వీలు ఉన్నంతవరకు బాగుచేయడానికి ఏర్పాటు జరుగుతుంది.

శ్రీ జి. సి. కొండయ్య : 1½ సంవత్సరం బాగుచేయడం ఏమిటి? ఈదేశంలో 1½ సంవత్సరం vehicle ను బాగుచేయడంకొరకు Spare parts తక్కువా? కలరా emergency వచ్చినప్పుడు దానిని ఉపయోగించుకోడానికి లేకపోవడమా? దానికి చర్యలు తీసుకున్నారా? ప్రభుత్వ notice కు వచ్చిందా?

శ్రీ వై. శివరామ ప్రసాద్. దానిని గురించి దర్యాప్తు చేస్తాము.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు. ఇదివరకు వచ్చే కలరాకు యిప్పుడు వచ్చే కలరాకు వ్యత్యాసం ఉన్నదని వైద్యులు చెపుతున్నారు. కలరా సోకినతరువాత hospital లో treatment ప్రారంభించిన తరువాత కలరా సోకిన ఒక వ్యక్తికి నయం చేయడానికి ఎంత ఖరీదు అవుతుందో చెప్పగలుగుదురా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : అది వేరేప్రశ్న వేయండి. కలరా అంతా ఒకే మోస్తరుగా ఉంటుంది. ఇదివరకు వచ్చిన కలరాకు, యిప్పుడు వచ్చే కలరాకు భేదం ఉన్నదని నాకు ఎవరు చెప్పలేదు.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) : ఆంధ్రప్రదేశ్ కు కావలసిన vaccine అంతా ఆంధ్రప్రదేశ్ లో self-sufficient కావడానికి ఏర్పాట్లు చేస్తున్నాము అన్నారు. అవి ఏండ్లు పూండ్లు గడుస్తాయి. త్వరలో ఈ సంవత్సరం 1963-64 లో ఏదైనా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : స[illegible]డ చేయడానికి ఏర్పాట్లు జరుగుతూనే ఉన్నాయని చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ : మంత్రిగారు యిచ్చిన information లో attacks కు deaths కు proportion లో death proportion చాల ఎక్కువగా ఉన్నది. Villages లో isolation ఏర్పాట్లు లేకుండా పోవడమే ఎక్కువ కావడానికి కారణం. Villages లో attack ఉన్నప్పుడు patients ను isolate చేయడానికి వీలువుండదు. అందుచేత isolation ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నది ?

శ్రీ వై. శివరామప్రసాద్ : సాధ్యమైనంతవరకు చేస్తున్నాము. Villages లో isolation sheds వేయాలంటే మన budget అంతా దానికే అవుతుంది. అనేక వేల గ్రామాలు ఉన్నాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ : కలరా విషయంలో budget ను ఆలోచించడం అంటేచాల ప్రమాదకరమైన సంగతి. కలరా, అంటే దాదాపు ప్రాణాలుపోయేటంత ప్రమాదకరమైన జబ్బు. దానిని check చేయాలి. కలరాను check చేయడానికి తీసుకోవలసిన steps లో isolation చాల ప్రధానమైనది. కాబట్టి isolation ఏర్పాట్లు చేయడానికి Department ప్రయత్నం చేస్తుందా ? West Godavari District లో 1207 మందికి కలరావస్తే 643 మంది చనిపోయారు. More than 50% deaths అవుతున్నటువంటి పరిస్థితిలో villages లో isolation arrangements చేస్తుందా ?

శ్రీ వై. శివరామప్రసాద్ : కలరా attacks కాగానే వెంటనే దానికి కావలసిన చర్య తీసుకోబడుతుంది. ప్రతి village లో isolation sheds వేయాలంటే ముందు స్థలం acquire చేయాలి, sheds వేయాలి ఇదంతా ఒక్కసారి జరిగే పని కాదు. వీలు ఉన్నంతవరకు immediate action తీసుకొని కలరాను check చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ వి. సత్యనారాయణ : Vaccine sufficient ఉత్పత్తి చేసుకోడానికి ప్రయత్నం చేస్తారా అంటే మంత్రిగారు అదే చేస్తున్నాము అంటున్నారు. గ్రామాలలో కలరా attacks జరిగినప్పుడు isolation wards వంటివి ఏర్పాటు చేయించమంటే budget లోటు వస్తుంది అంటున్నారు. ప్రభుత్వము, ప్రణాళికలు, డబ్బు యివన్నీ ప్రజలను బ్రతికించడంకోసంగాని కలరాతో చంపేదానికోసం కాదని మనం అందరము ఆమోదిస్తాము. అనేక గ్రామాలలో మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. అయినప్పటికి వారు సామాన్యవిషయంగా తీసుకుంటున్నారు, ఇది serious గాను, ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే సమస్యగా దృష్టిలో పెట్టుకొని, ఇటువంటి వాటికి priority యిచ్చి vaccine ఉత్పత్తి ఎక్కువ చేయడంకోసం, attack అయినప్పుడు ఎక్కువ vaccine supply చేయడంకోసం, special staff ను పంపడంకోసం ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : ప్రయత్నం చేస్తున్నామనే మనవి చేస్తున్నాను. ప్రతి village లో isolation sheds వేయమంటే సాధ్యమయ్యే పని కాదు. నెమ్మదిగా చూడాల్సిందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. వీరరాజు : కలరా attacks ఒక్క జిల్లాయే కాదు, మొత్తం రాష్ట్రమంతటా వ్యాపించినట్లు కనబడుతున్నది. అంత తీవ్రమైన పరిస్థితి ఉన్నప్పుడు దీనికి మూలకారణం ఏమిటి అనేది Health Department ఏమైనా పరిశీలన జరిపిందా ? అలా జరిపినట్లయితే ఏమిటి మూలకారణం ? ప్రభుత్వం అదుపు చేయలేనంత విస్తృతంగా వ్యాపించింది ? దానికి కారణాలు ఏమిటి ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : దానికి అనేక కారణాలు ఉంటాయి. ఒక్కొక్కసారి క్రొత్తబియ్యం తింటే కడుపులో సరిగా ఉండకపోవడంమూలంగా అదే కలరాక్రింద వ్యాపిస్తుంది. ఇంకా అనేక కారణాలు ఉంటాయి. ఆ కారణాలు అన్నీ యిక్కడ చెప్పడానికి వీలులేదు. కలరాకు మూలకారణం నిర్మూలన చేయడం చాల కష్టసాధ్యం అనుకుంటాను. అది వచ్చినప్పుడు గాని, ముందుగాని జాగ్రత్తపడి దానిని అరికట్టవలసి యుంటుంది.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లె) : కలరా vaccine ను అధికంగా ఉత్పత్తి చేసేదానికి ప్రయత్నం చేస్తున్నాము అని చెప్పారు. ఏవిధమైన ఏర్పాట్లు చేస్తున్నారో తెలవిస్తే మాకు సంతృప్తి కలుగుతుంది.

శ్రీ వై. శివరామ ప్రసాద్ : దానికి కావలసిన apparatus వగైరా చేయడం, officers కూడ శ్రద్ధగా ఉండి దానిని తయారుచేయడం మొదలైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏవిధమైన ఏర్పాట్లు అంటే ఒకసారిగా యిక్కడ చెప్పడానికి వీలులేదు. Working లో చూసి ఏది కావాలంటే అది ఎక్కువ చేసే ఏర్పాటు జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు : Incidents దృష్టిలో పెట్టుకున్నప్పుడు మన రాష్ట్రానికి ఎంత vaccine అవసరం ఉంటుంది ? మనకు యిప్పుడు ఉన్నటువంటి vaccine ఏమాత్రం ఉంటుంది ? సామాన్యంగా పైరాష్ట్రాలనుంచి తెప్పించేది ఏమాత్రం ఉంటుంది ? ఇప్పుడు ఎక్కువ చేయడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారో చెప్పగలరా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : వేరే ప్రశ్న వేస్తే ఆ calculations correct గా చెపుతాను.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (ఆత్తిలి) : కలరాకు సంబంధించినంతవరకు అవసరానికి తగినట్లుగా ప్రభుత్వం చేయలేకపోతున్నదని తెలుస్తున్నది. ఎక్కువమంది private hospitals కు వచ్చి పడిపోవడం, అది అక్కడ అంటుకోవడం జరుగుతోంది. ఇటువంటి time లో పంచాయితీలద్వారానైనా కనీసం తాటాకు పాకలు వేయించి separate చేసినట్లయితే local doctors చేత చేయించడానికి అవకాశం ఉంటుంది. అది ఆయినా ఆలోచిస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : పంచాయితీలకు isolation sheds వేయడానికి సలహా యిస్తాము.

శ్రీ ఎస్. వేమయ్య : కలరా అరికట్టడానికి ప్రధానమైన సాధనాలలో vaccine కంటె ambulance vans అవసరం. నెల్లూరు జిల్లాలో వేల సంఖ్యలో డబ్బుపెట్టి కొన్న ఆ vans వృధాగా ఉన్నందువల్లనే అక్కడ కలరా attacks prevent చేయడానికి సాధ్యపడకుండా పోయింది అని ప్రభుత్వానికి తెలుసా ? ఇన్ని సంవత్సరాలనుంచి అవి repair చేయకుండా ఉండడానికి కారణం ఏమిటి ? దానికి బాధ్యులు ఎవరు ? దానిమీద చర్య తీసుకొని వెంటనే order లోకి తీసుకువచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : దానిని గురించి యింతకుముందు కొండయ్యగారు question వేస్తే answer చేశాను. ఎందుకు చెడిపోయిందో దర్యాప్తు చేస్తాను అని చెపుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : ఏర్పాట్లు చేస్తాము చేస్తాము అంటే లాభంలేదు. ఉరవకొండ సబ్-తాలూకాలో కూడ మేజర్ పంచాయితీవాళ్ళు isolation sheds వేసేదానికి నెల్లాళ్ళు ఆలస్యం చేసినారు. తీసుకొనిపోయి Park లో, reading room లో పెట్టాల్సిన అవసరం వచ్చింది. మేజర్ పంచాయితీ బోర్డువాళ్ళైనా isolation sheds కొరకు temporary arrangement చేయకపోతే చాల యిబ్బందికి గురి అవుతారు కాబట్టి మేజరు పంచాయితీలో అయినా ఏర్పాటు చేసేదానికి ప్రయత్నం చేయాలి. ఇవ్వాళ్ళు కలరా అంటే చాలమందికి తెలియకుండాపోయింది. కలరా రాకుండా పోతూవుంది. ఈ సంవత్సరం ఎక్కువగా కలరా రావడానికి కారణాలు ఏమిటో ప్రభుత్వం ఆలోచించిందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ · కారణాలు దైవికంగా ఉంటున్నాయి. అనేక కారణాలు ఉంటాయి. ప్రతి 4 సంవత్సరాలకు ఒకసారి వస్తూనేవున్నది. అది cycle గా 4 సంవత్సరాలు, 6 సంవత్సరాలకొకసారి ఉధృతంగా వస్తున్నది. సభ్యులు చెప్పిన ఏర్పాట్లు చేస్తాము అని యివ్వాళ నాలుగైదుసార్లు చెప్పాను.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి (మైదారం): ఈ సంవత్సరం కలరా ఎక్కువ రావడానికి వర్షాలు కారణం అనుకుంటాను. Preventive side లో ఎక్కువ పని కావలసి యున్నది. హోమాలు చేస్తే కొంత తక్కువ అవుతుంది అంటారు. గవర్నమెంటు దాని విషయం విచారణ చేస్తారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్: హోమాలుచేస్తే తగ్గుతుందని కొందరు చెపుతారు. నమాజుచేస్తే తగ్గుతుందని కొందరు చెపుతారు. అది ప్రభుత్వంచేసే పనికాదు. ప్రజలు చేయాల్సిన పని.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: కలరా రావడానికి కూడ cycles ఉంటాయని చెప్పారు: కాబట్టి anticipation చేయవచ్చునన్నమాట. అందుకోసం production హెచ్చు చేయడానికి special steps తీసుకొని, qualified doctors ను వేసి వాళ్లకు assistance యింకా హెచ్చుచేయడానికి గవర్నమెంటు ఆలోచిస్తుందా?

శ్రీ వై. శివరామ ప్రసాద్: ఇదివరకు జరుగుతున్నదానినిబట్టి చెప్పాను. ముందు వస్తుందని నేను ఎలా చెప్పగలను. చెప్పడం కష్టం.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడ్జూర్): శ్రీ జి. సి. కొండయ్యగారి ప్రశ్నకు జవాబు చెపుతూ ఒకటిన్నర సంవత్సరంనుండి గవర్నమెంటు వెహికిల్ యాక్ లో లేదన్నారు. 158 వ ప్రశ్నకు జవాబు చెబుతూ 1961-62 సంవత్సరములో ప్రభుత్వం 75 లక్షలు ఖర్చుపెట్టి వెహికిల్స్ కొన్నట్లు, 85 లక్షల రూపాయిలు వాటి మెయిన్ టెనెన్స్, రిపేర్సు మొదలగువాటికి ఖర్చుపెడుతున్నట్లు చెప్పారు. దీనినిబట్టి గవర్నమెంటు వెహికిల్స్ కు కూడ బ్రహ్మాండంగా కలరా వస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ విధంగా కలరా రాకుండా చూస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్: చెప్పానండి. తప్పకుండా వెంటవెంటనే రిపేర్సు చేయించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు: ఇంప్రూవ్డ్ ట్రీట్ మెంటువలన కలరా మరణాలు అయిదు నుండి పది శాతం వరకు తగ్గిపోయినట్లుగా అంతర్జాతీయ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఇక్కడ మన ప్రాంతములో కూడ ఏమేరకు తగ్గినవో అంకెలేమైనా సేకరించారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్: ఈసంవత్సరం కొంచెం ఎటాక్స్ ఎక్కువగానే వున్నవి, డెత్స్ కూడ ఎక్కువగానే వున్నాయి.

శ్రీ సి హెచ్. యస్. ఆర్. సి. మూర్తిరాజు: (పెంటపాడు) ఈ సంవత్సరం కలరావలన ఎంతో ఎక్కువ శాతంలో మరణాలు సంభవించాయి, దానిచేమీ అల్లోపతి

వైద్యం అరికట్టలేకపోయినది. ఇప్పటికైనా ప్రకృతి సిద్ధాంతాన్ని గుర్తించి దానిని అమలుజరపడం ద్వారా మరణాల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: ప్రకృతి చికిత్సలో యింకా ప్రయోగాలు జరుగుతున్నాయనుకుంటాను. ఇప్పుడు అలోపతిలో బ్రతుకుతున్నవారు కూడ దీనిని అమలు జరిపితే బ్రతికే అవకాశముండదేమో. ఏమైనా శ్రీ మూర్తిరాజుగారు యీ ప్రయోగాన్ని చేసే విధానమేమైనా వుంటే బాగుంటుంది.

శ్రీ పి హెచ్. యస్. ఆర్. సి. మూర్తిరాజు : ఇదివరకే దీనిలో ప్రయోగాలు జరిగాయి. గాంధీగారు కూడ చేశారు. ప్రకృతి ఆశ్రమంలో వారు చేస్తుండేవారు. ఆరోగ్యశాఖా మంత్రిగారు దీని గొప్పతనాన్ని గుర్తించి యికనుండి అయినా అమలుజరపడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: దానిని గురించి యిప్పుడు చెప్పలేను. అది ఎంత వరకు పనిచేస్తుందో నాకు తెలియదు.

శ్రీ డి. శీతారామయ్య : ప్రివెంటివ్‌గా కలరా వాక్సిన్ ఉపయోగించలేకపోయినట్లు తెలుస్తున్నది. లూకోసెలైట్‌వంటి మందులు సరఫరాచేస్తే దీనిని అరికట్టవచ్చును. కడపజిల్లాలో 600 ఎటాక్స్‌వస్తే 800 మంది మరణించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగు జాగ్రత్తతీసుకుని యిటువంటి ఉపయోగకరమైన మందులను విరివిగా సరఫరాచేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: గౌరవసభ్యులు వైద్యులులాగ కనబడుతున్నది. ఆ మందులు ఏవో తెలిపితే పరిశీలన చేయిస్తాను. అవి ఎంతవరకు పనిచేస్తవో ఆలోచిస్తాము.

## CHOLERA IN WEST GODAVARI DISTRICT.

1457—

*2856 (V) Q.—*Sri V. Satyanarayana*:—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the number of persons attacked by cholera from the beginning of September, 1962 till today in West Godavari district;

(b) the village-wise number of deaths therefrom ;

(c) the number of persons to whom preventive inoculation was given so far ; and

(d) whether it is a fact that adequate quantity of medicine is not available with the Government to give inoculations in the area where there is outbreak of cholera ?

*Sri Y. Sivarama Prasad:—*

| | | |
|---|---|---|
| (a) | From 1-9-1962 to 29-12-1962 | 1307 |
| | From 30-12-1962 to 5-1-1963. | 4 |
| | (Provisional) Total : | 1311 |

(b) A statement is placed on the Table of the House.

(c) 2,10,013.

(d) Yes. As the vaccine produced in the Institute of Preventive Medicine was found to be inadequate, vaccine was purchased from Haffkine Institute, Bombay and Guindy, Madras.

*Papers laid on the Table of the House*

*Statement showing Village Wise Attacks and Deaths from Cholera in West Godavari District.*

| S. No. | Name of Village | October | | November | | December | |
|---|---|---|---|---|---|---|---|
| | | As. | Ds. | As. | Ds. | As. | Ds. |
| (1) | (2) | (3) | | (4) | | (5) | |
| 1. | Gudipadu | 5 | 1 | 1 | 1 | – | – |
| 2. | Gundugolur | 6 | 3 | 13 | 5 | – | – |
| 3. | Thotagudemu | 4 | 3 | – | 1 | – | – |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 4. | Kaivakaram | 4 | 4 | 2 | 2 | – | – |
| 5. | Poduru | 18 | 2 | 5 | – | – | – |
| 6. | Kaitam | 1 | – | 1 | 1 | – | – |
| 7. | Kesaram | 2 | 1 | · | – | – | – |
| 8. | Narasapur Municipality | 48 | 32 | 35 | 15 | 10 | 6 |
| 9. | Penugonda P. S. | 25 | 9 | 18 | 11 | – | – |
| 10. | Ponangi | 1 | 1 | – | – | – | – |
| 11. | Malakapuram | 1 | – | – | – | – | – |
| 12. | Yaragudem | 3 | 2 | – | – | – | – |
| 13. | Yendagandi | 9 | 6 | – | 1 | – | – |
| 14. | Undrajavaram | 21 | 4 | 9 | 4 | – | – |
| 15. | Duvva | 13 | 7 | 67 | 29 | 4 | 6 |
| 16. | Dammena | 14 | 5 | 2 | 1 | – | – |
| 17. | Vadlur | 5 | 3 | 14 | 9 | – | – |
| 18. | Tallapuram | 3 | 3 | – | – | – | – |
| 19. | Marampalli | 6 | – | – | – | – | – |
| 20. | Vungatur | 2 | – | 3 | – | – | – |
| 21. | Pandithavallam | 2 | 1 | – | – | – | – |
| 22. | Gummalur | 1 | 1 | – | – | – | – |
| 23. | Penumancheli | 3 | 1 | – | – | – | – |
| 24. | Bheemavaram Municipality | 9 | 3 | – | – | – | – |
| 25. | Palakollu Municipality | 3 | 2 | – | – | – | – |
| 26. | Eluru Municipality | 6 | 2 | – | – | – | – |
| 27. | Thanuku Panchayat | 7 | 3 | – | – | 7 | 2 |
| 28. | Jagannadhapuram | – | – | 3 | 2 | – | – |
| 29. | Gollakondam | – | – | 5 | 3 | 1 | – |
| 30 | Gamgapuram | – | – | 6 | 4 | 5 | 3 |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 31. | Gorugontamudi | – | – | 5 | 4 | – | – |
| 32. | Vendra | – | – | 3 | – | – | – |
| 33. | Thokalapalli | – | – | 7 | 5 | – | – |
| 34. | Kunchistambapalem | – | – | 2 | – | – | – |
| 35. | Muttalapalem | – | – | 1 | 1 | – | – |
| 36. | Yelamanchali | – | – | 4 | 1 | – | – |
| 37. | Pulla | – | – | 4 | 1 | – | – |
| 38. | Sivapuram | – | – | 5 | 3 | – | – |
| 39. | Manchili | – | – | 8 | 7 | 1 | 1 |
| 40. | N. Rameswaram | – | – | 5 | 1 | – | – |
| 41. | Kottalapadu | – | – | 1 | – | – | – |
| 42. | Pyadiparru | – | – | 7 | – | – | – |
| 43. | Thethali | – | – | 23 | 15 | – | – |
| 44. | Pervali | – | – | 5 | 2 | – | – |
| 45. | Satyavada | – | – | 8 | 1 | 8 | 3 |
| 46. | Chilakalapudy | – | – | 7 | 5 | – | – |
| 47. | Neggipudi | – | – | 9 | 2 | – | – |
| 48. | Yelagalem | – | – | 4 | 2 | – | – |
| 49. | Mota | – | – | 6 | 3 | – | – |
| 50. | Almur | – | – | 4 | 4 | – | – |
| 51 | Vadali | – | – | 10 | 4 | – | – |
| 52. | Siddamtam | – | – | 9 | 7 | – | – |
| 53. | Mandapaka | – | – | 12 | 2 | – | – |
| 54. | Yelivennu | – | – | 1 | 1 | – | – |
| 55. | Nadimpalli | – | – | 3 | 3 | – | – |
| 56. | Komaravaram | – | – | 4 | 1 | – | – |
| 57. | Voluru | – | – | 5 | 4 | – | – |
| 58. | Mariteru | – | – | 5 | 3 | – | – |
| 59. | Nidudavulu | – | – | 21 | 13 | – | – |
| 60. | Ganapavaram | – | – | 26 | 9 | – | – |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 61. | Chebrolu | – | – | 4 | 2 | – | – |
| 62. | Pipparan | – | – | 2 | 1 | – | – |
| 63. | Ravipadu | – | – | 4 | 2 | – | – |
| 64. | Tadepalligudem Municipality | – | – | 8 | 2 | – | – |
| 65. | Muggalla | – | – | 2 | 2 | – | – |
| 66. | Chinamallam. | – | – | 4 | 2 | – | – |
| 67. | Mogalpur | – | – | 2 | 2 | 1 | - |
| 68. | Dirusumarru | – | – | 11 | 5 | 1 | 1 |
| 69. | Viskondem | – | – | 6 | 2 | – | – |
| 70. | Toleru | – | – | 1 | 1 | – | – |
| 71. | Kolamarru | – | – | 7 | 3 | – | – |
| 72. | Yerramilli | – | – | 1 | 1 | – | – |
| 73. | Bodapadu | – | – | 4 | 2 | – | – |
| 74. | Chinandrakota | – | – | 1 | – | – | – |
| 75. | Darisiparru | – | – | 6 | 6 | – | – |
| 76. | Attili Panchayat | – | – | 20 | 8 | – | – |
| 77. | Moyyuru | – | – | 8 | 4 | – | – |
| 78. | Yelpanur Panchayat | – | – | 26 | 7 | – | – |
| 79. | Vadangi | – | – | 2 | 1 | – | – |
| 80. | Bollipadu | – | – | 1 | 1 | – | – |
| 81. | Daggulur | – | – | 5 | 4 | – | – |
| 82. | Akivedu Panchayat | – | – | 19 | 5 | – | – |
| 83. | Pidiparru | – | – | 5 | 2 | – | – |
| 84. | Surampudy | – | – | 3 | 3 | – | – |
| 85. | Tiviparru | – | – | 4 | 2 | – | – |
| 86. | Kappavakam | – | – | 7 | 4 | – | – |
| 87. | Kakaraparru | – | – | 5 | 5 | 1 | 1 |
| 88. | Inaparem | – | – | 5 | 5 | – | – |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 89. | Venkataramapuram | – | – | 9 | 5 | – | – |
| 90. | Palangi | – | – | 2 | – | – | – |
| 91. | Kaladhari | – | – | 1 | 1 | – | – |
| 92. | Vasantharedu | – | – | 1 | 1 | – | – |
| 93. | Gungatur | – | – | 1 | 1 | – | – |
| 94. | Padapadu | – | – | 23 | 7 | 4 | 1 |
| 95. | Vaddigudem | – | – | 2 | 2 | – | – |
| 96. | Vatluru | – | – | 2 | 1 | 2 | 1 |
| 97. | Thirumallai | – | – | 4 | 2 | – | – |
| 98. | S. Chikkala | – | – | 2 | – | – | – |
| 99. | Digamarru | – | – | 1 | 1 | – | – |
| 100. | AdaviPalem | – | – | 1 | – | – | – |
| 101. | Valluru | – | – | 2 | 2 | 1 | 1 |
| 102. | Koduru | – | – | 3 | 2 | – | – |
| 103. | Beniperu | – | – | 7 | 2 | – | – |
| 104. | Konigonimalli | – | – | 2 | – | – | – |
| 105. | Kontevada | – | – | 6 | 3 | – | – |
| 106. | Yenumandra | – | – | 1 | 1 | – | – |
| 107. | Paladeru | – | – | 2 | 1 | – | – |
| 108. | Agraharam | – | – | 2 | 2 | – | – |
| 109. | | | | | | | |
| 110. | Kaligusula | – | – | 2 | 2 | – | – |
| 111. | Mukkaleru | – | – | 3 | 1 | – | – |
| 112. | Konikolu | – | – | 2 | 1 | – | – |
| 113. | Veeravasaram P. S. | – | – | 5 | 5 | – | – |
| 114. | Koppali | – | – | 1 | – | – | – |
| 115. | Vempadu | – | – | 2 | 2 | – | – |
| 116. | Parinulla | – | – | 1 | 1 | – | – |
| 117. | Alampura | – | – | 7 | 3 | – | – |
| 118. | Vipparru | – | – | 2 | 1 | – | – |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 119. | Nawabpalem | – | – | 1 | 1 | – | – |
| 120. | Chilakampudy | – | – | 1 | – | – | – |
| 121. | Prathipadu | – | – | 4 | – | – | – |
| 122. | Yellamilli | – | – | 1 | 1 | – | – |
| 123. | Kommeru | – | – | 6 | 2 | – | – |
| 124. | Kakaramudi | – | – | 1 | 1 | 1 | – |
| 125. | A. Gopavaram | – | – | 1 | 1 | – | – |
| 126. | Adivikolam | – | – | 2 | 1 | – | – |
| 127. | Kapavaram | – | – | 2 | 1 | – | – |
| 128. | Ganaparru | – | – | 1 | 1 | – | – |
| 129. | Kesavaram | – | – | 1 | 1 | – | – |
| 130. | Pekana | – | – | 4 | 4 | – | – |
| 131. | Palli | – | – | 3 | 2 | – | – |
| 132. | Polameru | – | – | 3 | 1 | – | – |
| 133. | Mamderu | – | – | 7 | 3 | – | – |
| 134. | Lakshminarayana-puram | – | – | 3 | 2 | – | – |
| 135. | Anavathi | – | – | 6 | 4 | – | – |
| 136. | Kommara | – | – | 5 | 2 | – | – |
| 137. | Kapileru | – | – | 5 | 2 | – | – |
| 138. | Annavarapupadu. | – | – | 1 | 1 | – | – |
| 139. | Thirumulapuram | – | – | 2 | 2 | 2 | 2 |
| 140. | Kovvali | – | – | 9 | 1 | – | – |
| 141. | Gilipudy | – | – | 1 | 1 | – | – |
| 142. | Yerramillipadu | – | – | 2 | 2 | – | – |
| 143. | Pidinindrapudi | – | – | 7 | 2 | – | – |
| 144. | Ardhavaram | – | – | 3 | 2 | – | – |
| 145. | Kakanapudy | – | – | 7 | 1 | – | – |
| 146. | Kagapadu | – | – | 4 | 3 | – | – |
| 147. | Madhavaram | – | – | 4 | – | 6 | 4 |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 148. | Muddapuram | – | – | 2 | 3 | – | – |
| 149. | Pongala | – | – | 1 | 1 | – | – |
| 150. | Korumilli | – | – | 3 | 1 | – | – |
| 151. | Muttalapalem | – | – | 1 | 1 | – | – |
| 152. | Garavu | – | – | 2 | 2 | – | – |
| 153. | Harikanavada | – | – | 2 | 2 | – | – |
| 154. | Chinagouru | – | – | 2 | 1 | – | – |
| 155. | Gudleru | – | – | 2 | 1 | – | – |
| 156. | Konukottala | – | – | 6 | 3 | – | – |
| 157. | Myapa | – | – | 2 | 2 | – | – |
| 158 | Mahadevapalem | – | – | 8 | 2 | – | – |
| 159. | Vuppaluru | – | – | 3 | 2 | – | – |
| 160. | Pragadavaram | – | – | 3 | 2 | 3 | 3 |
| 161. | Lingapuram | – | – | – | – | 3 | 2 |
| 162. | Arugolem | – | – | – | – | 1 | 1 |
| 163. | Jatlapalem | – | – | – | – | 1 | 1 |
| 164. | B. Kondapadu | – | – | – | – | 1 | 1 |
| 165. | Khandavalli | – | – | – | – | 9 | 7 |
| 166. | Suryasapatnam | – | – | – | – | 3 | 2 |
| 167. | Kodamanchali | – | – | – | – | 2 | 2 |
| 168. | Ravipadu | – | – | – | – | 3 | 1 |
| 169. | Deva | – | – | – | – | 4 | 2 |
| 170. | Lsaragukkapadu | – | – | – | – | 25 | 13 |
| 171. | Annavaram | – | – | – | – | 1 | 1 |
| 172. | Tadem | – | – | – | – | 6 | 1 |
| 173. | Rayalem | – | – | – | – | 8 | 6 |
| 174. | Thirumampuram | – | – | – | – | 1 | 1 |
| 175. | Kakilam | – | – | – | – | – | – |
| 176. | Pradavaram | – | – | – | – | 6 | 4 |
| 177. | Kodamala | – | – | – | – | 2 | 2 |

| (1) | (2) | (3) | | (4) | | (5) | |
|---|---|---|---|---|---|---|---|
| 178. | Atukugakapadu | – | – | – | – | 1 | 1 |
| 179. | K. Savaram | – | – | – | – | 4 | 1 |
| 180. | Velpuru | – | – | – | – | 1 | – |
| 181. | Vaddiparru | – | – | – | – | 4 | 1 |
| 182. | A. Veemavaram | – | – | – | – | 3 | 1 |
| 183. | Matyasapar | – | – | – | – | 1 | 1 |
| 184. | Vemuladara | – | – | – | – | 9 | 4 |
| 185. | Seshali | – | – | – | – | 5 | – |
| 186. | Duvvalapalem | – | – | – | – | 8 | 3 |
| 187. | Velempadu | – | – | – | – | 21 | 5 |
| 188. | Chinnapulleru | – | – | – | – | 7 | 3 |
| 189. | Krovvidi | – | – | – | – | 9 | 5 |
| 190. | Vemunipalli | – | – | – | – | 4 | 2 |
| 191. | Kolamuru | – | – | – | – | 3 | 2 |
| 192. | Kamarapukota | – | – | – | – | 3 | – |
| 193. | Bheemadolu | – | – | – | – | 5 | 2 |
| 194. | Venuladem | – | – | – | – | 1 | 1 |
| 195. | K. Yllandapuram | – | – | – | – | 4 | 3 |
| 196. | Veeraseethaguda | – | – | – | – | 7 | 4 |
| 197. | Gorlamudy | – | – | – | – | 7 | 2 |
| 198. | Komada | – | – | – | – | 1 | 1 |
| 199. | Kalinaperpeta | – | – | – | – | 13 | 7 |
| 200. | Ganaparru | – | – | – | – | 2 | 2 |
| 201. | Vippam | – | – | – | – | 3 | 1 |
| 202. | Korukam. | – | – | – | – | 5 | 3 |
| 203. | Kalingapet | – | – | – | – | 3 | 2 |
| 204. | Chirukumetti | – | – | – | – | 3 | 1 |
| 205. | I. Bhemavaram | – | – | – | – | 2 | – |
| 206. | Palakollu Block | – | – | – | – | 2 | 2 |
| 207. | Raonlapuram | – | – | – | – | 4 | 4 |
| Total upto 30.12.1962 | | 222 | 99 | 795 | 395 | 290 | 149 |

శ్రీ వి. సత్యనారాయణ : మంత్రిగారు యిచ్చిన లెక్కప్రకారం యీ జిల్లాలో 1200 పైగా ఎటాక్స్ వచ్చాయి. మూడు మాసాలలో 600 మందివరకు చనిపోయారు. అంటే యాభై శాతం చనిపోయారన్నమాట. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌వారు ఇంప్రూవ్డ్ ట్రీట్‌మెంట్ వలన అయిదునుండి పది శాతంవరకు మరణాల సంఖ్య తగ్గినట్లు చెబుతున్నారు. కాని, సకాలంలో అదనపు సిబ్బందిని పంపించకపోవడంవలన, సరియైన మందులు చాలినంత పంపకపోవడంవల్ల యీవిధంగా చనిపోవడం జరుగుతున్నదనేవిషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: అదనపు సిబ్బందిని పంపించకపోవడంవలన కాదండి. హెల్త్‌కు సంబంధించి అన్ని శాఖలలో వున్న వారినీ దీనిపైపు డైవర్ట్ చేయడం జరిగింది. ఎక్కువమంది చనిపోయారంటే — దానికి యింతాకనే నేను సమాధానం చెప్పాను. ఈ సంవత్సరం ఎక్కువ ఎటాక్స్, ఎక్కువ డెత్స్ ఉన్నాయని మనవిచేశాను.

శ్రీ యం. పిచ్చయ్య (పాయికారావు పేట): కలరా ఎటాక్స్, నివారణ చూస్తే హెల్తు డిపార్టుమెంటు దీనిని నివారించడములో అతి దారుణంగా విఫలమైనట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని మంత్రిగారు అంగీకరించి ఎందువలన యిది జరిగినదో విచారణ జరుపుతారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: అతి దారుణంగా ఏమీలేదండి. వారు చేతనైనంత వరకు చేశారు. ఇంకా ఎక్కువగా పని చేయడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ : ప్రివెంటివ్ ఇనాక్యులేషన్స్‌కు కావలసినంత మందు సప్లయ్ చేయలేక యిది జరిగింది అన్నారు. హోమ్యోపతిలో ఇటువంటి ప్రివెంటివ్ మెడిసిన్స్ అతి తక్కువ ఖరీదులో దొరికేవి వున్నాయి. ప్రభుత్వం వాటినికూడా గమనించి, సరఫరా చేయడానికి ఆలోచిస్తుందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్: హోమ్యోపతియందు అభిమానంగలవారు కొన్నిచోట్ల యీ వాక్సిన్‌ను తీసుకోవద్దని ప్రచారం చేయడంవలన కూడ యిటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా, దీనినిగూర్చి పండితులను విచారించమని చెబుతాము.

శ్రీ పి. శేషావతారం (నరసాపురం): పశ్చిమగోదావరి జిల్లాలో యీ వ్యాధి సోకినవారిని ప్రభుత్వ హాస్పిటల్స్‌లోను, ప్రైవేటు హాస్పిటల్స్‌లోను చేర్చడం జరిగింది. ప్రైవేటు హాస్పిటల్సులోకంటే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చాలా ఎక్కువ

మంది చనిపోయినారనే విషయం గమనించవలసినది. ఎందువలన ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఫెయిల్ అయినారో ప్రభుత్వం విచారించినదా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకుంటున్నాను. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఎక్కువమంది చేరుతారు. ఆ ప్రపోర్షన్‌లోనే డెత్స్‌కూడ వుంటాయి. ప్రైవేటు హాస్పిటల్సులో తక్కువమంది, నలుగురైదుగురు చేరుతారు. అందువలన అక్కడ తక్కువ డెత్స్ వుండివుండవచ్చును.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు : రెసిస్టెన్స్ పవర్ తక్కువగా వున్నందువలన కలరావలన మరణిస్తున్నారని, మందులు సరిగా లేక కాదనే విషయంతో ప్రభుత్వం ఏకీభవిస్తుందా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ : న్యూట్రిషన్ సరిగావుంటే ఏ జబ్బు వచ్చినా రెసిస్ట్ చేసుకోనడానికి వీలు వుంటుంది. అది సాధారణంగా ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితులపై ఆధారపడివుంటుంది. కనుకనే ప్రజలయొక్క జీవన ప్రమాణాన్ని పెంచడానికి ప్రభుత్వం తగు ప్రయత్నాలు చేస్తున్నదని మనవిజేస్తున్నాను.

*STAINLESS STEEL INDUSTRY IN NELLORE DISTRICT*

1458—

*1631 (1925) Q—*Sri R. Dasaratharama Reddy (Put by Sri S. Vemayya)*:—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether there are small scale industries for stainless steel in Nellore district and if so, how many ;

(b) what are the quantities of stainless steel granted to each industry or individual during 1961-62 and 62-63?

(c) what is the basis for granting of quota ; and

(d) whether the quotas granted were utilised for manufacture of goods and, if so, the quantities of manufactured goods ?

*The Minister for Industries (Sri M. N. Lakshminarasayya* :

(a) Yes. There are eight Small Scale Industrial Units for the manufacture of Stainless Steelware in Nellore District.

(b) The quantities of Stainless steel sheets allotted to each Unit is given below:

| S. No. | Name of Factory Unit and address | Quantity of stainless steel sheets allotted during 1961-62 | |
|---|---|---|---|
| | | Direct import (in tons) | Barter import (in tons) |
| 1. | Deccan Industrial Works, Nellore. | 5.00 | 1.55 |
| 2. | Nellore Stainless Steel Industries, Nellore. | 1.50 | 1.35 |
| 3. | Mukund Steel Combines Nellore. | 3.00 | 2.30 |
| 4. | Sainath Stainless Steel Industries, Nellore. | 1.12 | 0.80 |
| 5. | Ravi Iron & Steel Works, Kavali. | ... | 0.50 |
| 6. | Hindustan Metal Works, Nellore. | ... | 0.50 |
| 7. | Satyanarayana Iron & Steel Works, Kavali. | ... | 0.50 |
| 8. | Kodandarama Industries Buchireddypalem | ... | 0.50 |

There has been no imports of Stainless Steel in 1962-63 owing to the emergency.

(c) The basis is the possession of the required machinery, premises and power.

(d) Only the Nellore Stainless Steel Industries, Nellore and the Deccan Industrial Works, Nellore have produced goods to the extent of 17 tons and 6.095 tons, respectively, purchasing material from open market in addition to the quota allotted. No other firm has received the quots alloted.

*ANDHRA PRADESH TANNING INDUSTRY ENQUIRY COMMITTEE.*

1459--

* 1798 Q.—*Sri G. Suryanarayana (Ramathirtham)*:— Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether the Andhra Pradesh Tanning Industry Enquiry Committee appointed by the Government during 1960 submitted its report;

(b) if so the recommendations made by the said Committee;

(c) whether any reports from the District Advisory Committees have been received by Government;

(d) if so, the suggestions made by them;

(e) whether the Government have accepted the suggestions made by the members;

(f) whether any suggestions accepted by the Government are being taken up for implementation;

(g) if so, the area in which they are being implemented?

*Sri. M. N. Lakshminarasayya*:-(a) Yes. The High Power Committee on Leather submitted a report in the form of a Master Plan.

(b) In order to systematically develop the Leather Industry in this State on sound and scientific lines, the

High Power Committee constituted by the Government in March, 1960, submitted a Master Plan containing standard schemes pertaining to the establishment of different types of leather units throughout Andhra Pradesh and some specific general recommendations.

(c) & (d) The High Power Committee, for undertaking survey of the Potentialities of the Leather Industry in Andhra Pradesh, constituted 7 Regional Committees and few Sub-Committees. These Committees have submitted reports on the Districts allotted to them. On the basis of the recommendations made therein, the Master Plan was drafted.

(e) The Master Plan was prepared by the High Power Committee basing on the date and information collected by the 7 Regional and Sub-Committees. Government upproved this Master Plan as a blue print for the Development of Leather Industry in Andhra Pradesh and as suggested therein constituted an Ad-hoc Leather Board in October, 1961. The Ad-hoc Leather Board has since been replaced by the Advisory Leather Board.

(f) The Master Plan has been entrusted to the above Board for examination of the Schemes given therein. The implementation of the Schemes approved by Advisory Board will be undertaken by the Department after obtaining due sanction from the Government.

(g) The Ad-hoc Leather Board prepared programme for starting Units (leather) on a priority basis and submitted the same to the Government for approval. The Advisory Leather Board which has since been constituted in place of the Ad-hoc Leather Board in October, 1962 is recommending the Schemes formulated by the former Ad-hoc Leather Board after formal approval, and these schemes are under active consideration of Government, The Master Plan envisages implementation of different types of units for development of various branches of the

composite Leather Industry in the entire State of Andhra Pradesh but not in any particular area.

*TELUGU TYPEWRITERS.*

1460—

* 2467 Q.—*Sri N. Amarnath Reddy (Put by Sri Bh Nagabushana Rao)*:—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether the State Government are encouraging indigenous industries in the manufacture of Telugu Typewriters ;

(b) the names of firms which are manufacturing Telugu. Tyepwriters in the State; and

(c) if so, the number of Telugu Typewriters purchased by the Government from the firms together with the number of each variety ?

*Sri M. N. Lakshminarasayya* :

(a) Yes, Sir.

(b) M/s Prakash Mechanical Works, Rajahmundry is the only firm manufacturing Telugu Typewriters.

(c) Two Telugu Typewriters by name "Prakash Mudra Lekhini" were purchased from M/s Prakash Mechanical Works, Rajahmundry.

*FINANCIAL AID TO YERUKULA COMMUNITY IN VISAKHAPATNAM DISTRICT.*

1461—

*803 (2793) Q.-*Sri G. Suryanarayana* :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(a) whether it is a fact that an amount of Rs. 50 towards financial aid, has been paid through Samithes to

each family of "Yerukula Community" in Visakhapatnam district during 1960-61 ;

(b) if so, the Samithi-wise number of families that received such aid; and

(c) the Samithi-wise amount of money allotted for the said purpose ?

*The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao)* :—

(a) An amount of Rs. 50/- towards financial aid was paid to each family of Yerukula community in Visakhapatnam District during 1960-61 except to one individual who was paid Rs. 30/-. The amount was not paid through Samithies but distributed by the District Social Wefare Officer, Visakhapatnam.

(b) and (c) .

| Name of the Block | Name of the Village | No. of persons | Amount Rs. |
|---|---|---|---|
| Gajepathinagaram. | Patabaggam | 32 | 1600 |
| | Budathamapalli | 34 | 1700 |
| S. Kota. | Revallapalem H/O Kottam. | 17 | 850 |
| | Potnapalli. | 17 | 850 |
| | Dharmaxaram. | 27 | 1330 |
| Gantyada | Budathanapalli Rajeru | 9 | 450 |
| | Ramavaram. | 22 | 1100 |

*HOUSE BUILDING CO-OPERATIVE SOCIETY IN NELLORE DISTRICT.*

1462—

*2635 Q.—*Sri S. Vemayya*:-Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government are in receipt of a representation, dated 22nd August 1962 from the Chief Promoter of Bitragunta House Building Co-operative Society in Nellore district regarding the organisation of the Co-operative Society; and

(b) if so, the action taken thereon?

*The Minister for Municipal Administration (Sri A. Venkataramayya)*:-

(a) The answer is in the affirmative.

(b) It was forwarded to the Registrar of Cooperative Societies and he is taking necessary action in the matter.

(ఎ) అందినది.

(బి) ఆ విజ్ఞప్తి సహకార సంఘాల రిజిష్ట్రారుకు పంపడం అయినది. వారు ఆ విషయంలో తగు చర్య తీసుకుంటున్నారు.

*EVENING CLASSES IN THE COLLEGES AFFILIATED TO OSMANIA UNIVERSITY.*

1647—

*143 (1334)—*Sri B. Dharma Bhiksham*: (*Put by Smt. A. Kamala Devi*): Will the hon. Minister for Education be pleased to state:

(a) the steps taken by the Government to start evening Classes (from the commencement of this academic year) in all the colleges affiliated to the Osmania University with special reference to the Nagarjuna College, Nalgonda;

(b) whether any decision has been taken to conduct evening Classes in Andhra and Venkateswara Universities on the lines of the Osmania University: and

(c) If not, whether the Government will recommend to the said Universities to take steps for starting the evening classes?

*Sri P. V. G. Raju* :

(a) Generally the Osmania University is not in favour of Starting evening Classes at District Centres. The case of the Nagarjuna College, Nalgonda will be examined on its merits, as and when the proposals are received by the Government.

(b) Yes, Sir.

The Andhra and S.V. Universities have taken decision to conduct evening Classes under their jurisdictions Accordingly S.V. University has granted affiliation for evening Classes in Govt. Arts College, Ananthapur and Andhra University has agreed to give permission to open evening classes in SRR & CVR Govt. College, Vijayawada, Mrs. A.V.N. College, Visakhapatnam and A.C. College, Guntur.

(c) In view of the above, no further action seems necessary in this direction by Government.

*SENIOR BASIC TRAINING SCHOOL, RELLEPADU.*

1648-

**Q*: 1097-*Sri G.C. Kondaiah*:-Will the Hon'ble Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the certificates of the students of Senior Basic Training School, Rellepadu, Nellore district were not issued although the examination were held in March 1962 and the results were announced in June 1962; and

(b) if so, the reasons for delay?

*Sri P. V. G. Raju:*

(a) Yes, Sir.

(b) The internal test of the 'subsidiary craft' which is a compulsory subject for Basic Training was not conducted at the school. Therefore the certificates could not be issued to the candidates earlier.

*NON MATRICULATE TEACHERS IN MEDAK DISTRICT.*

1649—

* 1956 (381) Q.—*Sri Ramachandra Rao Deshpande. (Narayankhed) Sri Vavilala Gopala Krishnayya:* : Will the hon. Minister for Education be pleased to State :-

(a) the total number of non-matriculate teachers that were given training and the amount of money expended over them towards stipends during 1960-61 and 61-62 in Medak District.

(b) the total number of teachers apart from the non-matriculates in Medak District who were given training during 60-61 and 61-62;

(c) whether the Government provided jobs to these trained;

(d) if so, how many of them were employed and how many are still to be unemployed; and

(e) is it a fact that the Government obtained agreements from the trainees to the effect that they should not try for jobs in any other departments for five years from the date of agreement?

*Sri P.V.G. Raju:-*

| (a) | Number of non-Matriculate teachers trained. | Amount spent. |
|---|---|---|
| During 1960-61 | 232 | Rs. 80,751-33 |
| During 1961-62 | 225 | 70,755-52 |

(b) (i) 30 Matriculates were trained during 60-61 and

(ii) 69 Matriculates were trained during 1961-62.

(c) Yes, Sir, with the exception of a few.

(d) 267 Secondary and Higher Elementary grade trained candidates have been provided jobs during 61-62.

(e) Yes, Sir.

*GOVERNMENT AYURVEDIC COLLEGE, HYDERABAD.*

1650-

*2867 Q.—*Sri Vavilala Gopala Krishnayya*: Will the hon. Minister for Health and Medical be pleased to State.

(a) Whether applications were called for from the candidates to the Government Ayurvadic college, Hyderabad for admissions during 1962-63 and selections were made; and

(b) whether the classes were conducted or informed to the students?

*Sri Y. Sivarama Prasad.*

(a) & (b):- The applications for admission to the Pre-Professional Course (Ayurveda) were called for and a provisional list of selected candidates was prepared by the Principal of the Government Ayurvedic College, Hyderabad, when the students of the Suddha Ayurvedic Course

went on a strike and the Government after examining the several grievances of the students, decided that admissions to the Course should be deferred till a uniform syllabus was drawn up by the Government of India on an All India basis. A Govt. press Note was issued accordingly and the College authorities also notified it on the College Notice Board.

*RURAL DISPENSARIES IN WEST GODAVARI DISTRICT*

1651—

* 3322 Q.-*Sri A. Sarveswarao :* Will the hon. Minister for Health and Medical be pleased to state:

the number of subsidised rural dispensaries that were established in the rural areas to provide medical relief to the rural population in the West Godavari district for the years 1961-62 and 1962-63 ?

*Sri Y. Sivarama Prasad :*—The answer is in the negative.

*ELURU INDUSTRIAL ESTATES.*

1652—

* 2474 Q : *Sri A. Sarweswararao* :—Will the hon. Minister for Industries be pleased to state ;

(a) is it a fact that majority of units in the Industrial Estates have not been working satisfactorily with special reference to Eluru Estate, West Godavari district; and

(b) if so, the reaons therefor ?

*Sri M. N. Lakshminarasayya :*—

(a) No, Sir.

(b) Does not arise.

*INTEGRATION OF EXISTING TWO ACTS (STATE AID TO INDUSTRIES)*

1653—

* 3451 Q :—*Sri A. Sarveswrarao* :—Will the hon. Minister for Industries be pleases to state :

when the Government propose to integrate the existing two Acts (State Aid to Industries ) ?

*Sri M. N. Lakshminarasayya* :— The question of integrating the existing two Acts (State Aid to Industries) is under consideration of the Government.

*HOUSE SITES TO THE HARIJANS OF MULAPADU*

1654—

*291 (1702) Q.—*Sri V. Vesweswrarao*:—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

whether the Government propose to provide house sites on top priority to Harijans of Mulapadu, Kotikalapudi of Vijayawada taluk Krishna district, as the villages are being submerged by Krishna River floods ?

*Sri M. V. Appa Rao* :—No, Sir. Since the Harijans of both the villages are not prepared to relinquish their present house sites in favour of Government, no action could be taken.

† Q. No. 1655 (* 1089)

*BYE-ELECTION TO MUNICIPAL COUNCILS.*

1656—

* 3360 Q.—*Sri A. Sarveswararao* :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

---

† Not put and not answered in the House. Hence the question and answer are included in the proceedings at the end of the question hour.

(a) whether the decision to post-pone bye-elections to the Legislature in view of the emergency will also apply to the bye-elections to the Municipal councils ; and

(b) if so, whether the decision of the Government in the matter was communicated to all the Municipalities ?

*Sri A. Venkataramayya :*

(a) and (b) :–In the first instance Government decided to postpone elections including bye-elections to Municipalities and the Municipal Corporation, Hyderabad in view of the National Emergency: and the decision was communicated to all the municipalities and the Municipal Corporation, Hyderabad. It has since been decided to conduct elections including bye-elections in the Municipalities and the Municipal Corporation Hyderabad whenever they are due. The revised decision is being communicated to all concerned.

ఎ, బి. జాతీయ అత్యవసరపరిస్థితి దృష్ట్యా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషనుకు,మునిసిపాలిటీలకు ఎన్నికలతోపాటు ఉప ఎన్నికలనుకూడ వాయిదా వేయుటకు మొదటలో ప్రభుత్వంవారు నిశ్చయించినారు. ఆ నిర్ణయము అన్ని మునిసిపాలిటీలకు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకుకూడ తెలియ జేయబడింది. దరిమిలా మునిసిపాలిటీలలోను, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులోను ఎన్నికలతోపాటు ఉప ఎన్నికలుకూడ ఎప్పుడు వస్తే అప్పుడు జరిపించడానికి నిర్ణయించడం జరిగినది. ఇందుకు సంబంధించినవారందరికీ తిరిగి తీసుకొనబడిన నిర్ణయం తెలియ జేయుబడుతున్నది.

*BEAUTIFYING HYDERABAD CITY.*

1655—

*1089 Q:—*Sri K. Rajamallu* :—Will the hon. Minister for Municipal Administration and be pleased to state :

(a) whether it is a fact that some experts from Delhi who were at Hyderabad just a few days ago had given some suggestions in connection with beautifying Hyderabad City ;

(b) if so, what are those suggestions ;

(c) whether a copy of the Master plan of Greater Hyderabad will be placed on the Table of the House ?

*A* :—

(a) No, Sir.

(b) There was exchange of views on Master Plans for greater Hyderabad, Visakhapatnam, Vijayawada and Guntur and also for preparation of Master Plans for Warangal and Kothagudem.

(c) The Master Plan of Greater Hyderabad is under consideration of the Municipal Corporation of Hyderabad. A copy of it will be supplied to the Legislature Secretariat, as soon as it is approved by the Government.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.

## VOTING OF DEMANDS FOR GRANTS.

*Demand No. XXIV - Industries - Rs. 1,72,48,100/-,*

*Demand No. XLV - Capital Outlay on Industrial Development - Rs. 3,66,57,700/-*

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) : అధ్యక్షా, ఈ డిమాండు విషయంలో వీరు వారు అనకుండా శాసనసభ్యులు ఎక్కువమంది ఒకే అభిప్రాయం వ్యక్తపరుస్తూ వచ్చారు. ఆంధ్రరాష్ట్రం పరిశ్రమల విషయంలో ముందుకు పోలేదని అందుకు కావలసిన adequate funds బడ్జెటులో allot చేయలేదని funds meagre గా ఉన్నవని పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నదని శాసనసభ్యులతోపాటు మంత్రిగారుకూడా తమ రిపోర్టులో పకీభవించారు. ఈబడ్జెటులో మన పరిశ్రమల పరిస్థితి స్పష్టపడిపోయింది.

*(Mr. Deputy Speaker in the Chair.)*

It is a demand concerning men and machines. మనుష్యులు ఎక్కువ పాత్ర వహించే ఒక చిన్నపరిశ్రమ గురించి తమ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆంధ్ర

ప్రదేశ్‌లో 25 లక్షలమంది ప్రజలకు సంబంధించిన పరిశ్రమ అది. ఆ పరిశ్రమ foreign exchange లేదనే ఈ సమయంలో ఆ కొరతను పూర్తిగా తీర్చకపోయినా దానిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. 85 కోట్లవరకు రావడానికి అవకాశం ఉందని చెప్పబడ్డ పరిశ్రమ ఇది. అదే తోళ్ళ పరిశ్రమ. పారిశ్రామిక దృష్ట్యానే కాకుండా అందులోని మనుష్యుల స్థితిగతుల దృష్ట్యా చూస్తే హరిజనులు, అధమాధమమైన జీవిత పరిస్థితులలో ఉన్న 25 లక్షలమందికి సంబంధించిన ఈ పరిశ్రమ విషయంలో గత పదిహేను సంవత్సరాలలో ఏమిచేశారంటే ప్రభుత్వాన్నికాని, అందుకు సంబంధించిన యంత్రాంగాన్నికాని క్షమించడానికి ఏమాత్రం వీలు కన్పించదు. ఏదో మాస్టర్ ప్లాన్ వేయవచ్చును; High Power Commission వేయవచ్చును; Statutory Boards వేయవచ్చును. అయినప్పటికి ఈ 25 లక్షల మందిని ఉద్ధరించడానికి తీసుకున్న చర్యలు చూస్తే రెండు ఎపెక్సు – ఎపెక్సో కొాపెక్సో కాని–సొసైటీలను రిజిష్టరు చేశారు. హైదరాబాదులో tanneries establish చేయడం జరిగింది. ఇంతమాత్రంచేత ఈ పరిశ్రమ ఉద్ధరించబడిందా అంటే అట్లా అనుకోవడానికి ఏమాత్రం అవకాశం కనిపించదు. ఈ tanneries మరొక పేరుపెట్టి గౌరవంగా పిలుస్తున్నారు – చర్మమందిరాలట ! ఈ చర్మమందిరాలు శిథిలావస్థలో వున్నాయి. వాటి యజమానులు, ఆ చర్మమందిరపు పూజారులు పతనమయే స్థితిలో ఉన్నారు. ఇక చర్మోపాసకుల సంగతి చెప్పనక్కరలేదు. వారు గొడ్లను ఇంటివద్దనే కోసి చర్మములను ఎండవేసి పరమ అసహ్యాకరమైన పరిస్థితిలో జీవిస్తున్నారు. చర్మములను ఎండవేయడానికి, గొడ్లను కోయడానికి sheds కూడా లేని పరిస్థితి మనకు గోచరమవుతుంది. వారికి కావలసిన కనీస అవసరాలుకూడా తీరడం లేదు. ఈ పరిశ్రమవల్ల బోలెడు foreign exchange రావడానికి అవకాశం ఉంది. ఈ బడ్జెటులో కేటాయించినది 11 లక్షలు మాత్రమే ఉంది. మాస్టర్ ప్లాన్ తయారుచేసి కోటి రూపాయిలు ఉందని చెప్పారు. బడ్జెటును దృష్టిలో పెట్టుకున్నా, మూడు సంవత్సరాలు ఖర్చుపెట్టినది దృష్టిలో పెట్టుకున్నా కోటి రూపాయిలు ఎట్లా ఖర్చు అవుతాయో బోధపడదు. ఆంధ్రలో ఈ పరిశ్రమ మూలంగా 80 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చునని లెక్కలు చెప్పారు. ఈ అంకెలుచూసి, provisions చూసి సంతోషించవలసిందే కాని వాస్తవంగా చూస్తే ఎక్కడా ఏమీ ఉద్ధరించే అవకాశం కన్పించడంలేదు. ఏలూరుకు సంబంధించి చెబుతాను. అక్కడ 16 tanneries establish అయి ఉన్నాయి. 16 వందలమందివరకు actual గా workers ఉండేవారు. కుటుంబాలను లెక్కవేస్తే, అయిదారు వేలవరకు తేలుతాయి, ఈనాడు రెండు మూడే ఉన్నాయి, వాటిలో 40 మందివరకు మాత్రమే పని చేస్తున్నారు. ఈ స్థితిగతులన్నీ చూస్తే tanneries కు సంబంధించి గత 15 సంవత్సరాలలోను

ప్రభుత్వం ఒక్క చర్యకూడా తీసుకోలేదు, తీసుకోలేదు, తీసుకోలేదు అని చెప్పవలసి ఉంది. ప్రభుత్వవైఖరి ఏమాత్రం కరుణ, దయలేని గాఠిన్యహృదయం ప్రదర్శించారని ఒక్కమాటలో స్పష్టీకరించదలచాను. మరొక పరిశ్రమ ఉంది. అది చేనేత పరిశ్రమ చాలా ప్రధానమైన పరిశ్రమ. భారతదేశంలో లెక్కవేస్తే రెండు కోట్ల మంది ఉన్నారు. వారికి means of livelihood మగ్గాలు మాత్రమే. వాటి సంఖ్య 30 లక్షలని లెక్కవేశారు. బంగారు పనివారల జీవనం అర్థరాత్రి ఎట్లా పోయిందో వారి బ్రతుకు అట్లాగే పోతుందనే పరిస్థితులు వస్తున్నాయి. ఒకప్రక్క ఎక్సైజ్ సుంకాలు, మరొకప్రక్క power looms తో పోటీ. దానితోపాటు క్రొత్తగా విధిస్తున్న నూలు రేట్లు. ఇవన్నీచూస్తే వారి స్థితిగతులు ఎట్లా ఉంటాయనే ప్రశ్న వస్తుంది ప్రభుత్వం ఏదో రిబేటు ఇస్తున్నారు. దానివల్లనే మొత్తం పరిశ్రమ బాగుపడుతుందా అంటే అటువంటిదేమీ కనిపించడంలేదు. లెక్కలు చెప్పారు. లెక్కల సంగతి మనకు తెలుసు. రివెన్యూ డిపార్టుమెంటువారి కరణాల మునసబుల లెక్కలు, కాకుల గ్రద్దల లెక్కలుకంటె అన్యాయంగా ఉంటాయి. 410 వేల మగ్గాలు రిజిష్టర్ అయినట్లు కనిపిస్తుంది. నిజానికి అంతకంటె ఎక్కువే ఉన్నాయి. ఎందుకు రిజిష్టర్ చేయలేదో అర్థంకాదు. సహకార సంఘాలలో చేరిన మగ్గాలు 250 వేలే కన్పిస్తున్నాయి. మిగతా మగ్గాలను సహకార సంఘాలలో ఎందుకు చేర్పలేదు, వాటినికూడా చేర్పడానికి ఏమిప్రయత్నం చేశారని ఆలోచిస్తే సున్న అని చెప్పవచ్చును. ప్లాన్ పిరీడ్‌లో 85 వేలమందిని సహకార సంఘాలలో చేరిపిస్తామని అన్నారు. రెండు సంవత్సరాలలో ఎంతమందిని చేర్చినారో రిపోర్టులో స్పష్టం చేయలేదు. అంకెలు లేకకాదు, చేసినదిలేక అని అనుకుంటాను. మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెబితే చెప్పవచ్చును. సహకార సంఘాలలో అదనంగా చేరిన మగ్గాలు ఏమీ కనిపించడంలేదు. వారి స్థితిగతులు మరీ అధ్వాన్నంగా ఉంటాయి. వారికి ఈ సదుపాయాలుకూడా ఉండవు. ఎక్కువ మగ్గాలను సహకార సంఘాలలో తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. Allotments చూస్తే మొత్తంమీద ఒక feature కనిపిస్తుంది. Allotment చాలా బ్రహ్మాండంగా చేయడం. చూస్తే నోరు ఊరుతుంది, పరిశ్రమ ఉద్ధరణ జరుగుతుందని అనుకుంటాము. బడ్జెట్ ఎస్టిమేట్స్, revised estimates, మరల బడ్జెటు వచ్చేసరికి అంతా jugglery తప్ప ఫలితం మాత్రం సున్న. కొన్నిచోట్ల అలాట్‌మెంటును తగ్గించడం, తీసివేయడం కూడా జరుగుతుంది. చేనేత పరిశ్రమకు 540 లక్షలు కేటాయించారు. దానిని 513 లక్షలకు తగ్గించారు. సగటున లెక్కవేస్తే సంవత్సరానికి చేనేత పరిశ్రమకు 108 లక్షలు ఖర్చు చేయాలి. ఈ మూడవ సంవత్సరం బడ్జెటుతో సహా లెక్కవేస్తే మూడు సంవత్సరాలకు 180 లక్షలు ఖర్చు కనిపిస్తున్నది. కాని 300 లక్షలకు పైగా ఖర్చు

చేయవలసి ఉన్నది. మిగతా సంవత్సరాలలో allotments ఏవిధంగా చేస్తారో, ఫలితాలు ఏవిధంగా వస్తాయని ఆలోచిస్తే it is a plan, with no plan, it is a policy with no policy అని తెలుతుంది. డబ్బు దండుగ అవుతుందే తప్ప పరిశ్రమను ఉద్ధరించడం ఎక్కడా కనిపించదు. Allotment లో అన్యాయం జరిగింది. మగ్గాల లెక్కను వేసినపుడు సవ్యంగా వేయకపోవడంవల్లను, కేంద్ర ప్రభుత్వం డబ్బును మగ్గాల లెక్కలనుబట్టే ఇవ్వడంవల్లను, మనకు చాలా తక్కువ allotment వచ్చింది. మనకంటె తక్కువ సంఖ్యలోనే మగ్గాలు ఉన్నను, మద్రాసు రాష్ట్రానికి 8 కోట్లు కేటాయించారు. మగ్గాలు తక్కువ, వ్యాపారం తక్కువ, సహకార సంఘాలలో చేరినవి తక్కువ అయినా 8 కోట్లు వారు సంపాదించుకుంటే మనకు 5 కోట్లే ఇచ్చారంటే ఎంతటి అశక్తత మనలో ఉందో అర్థం అవుతుంది. ఆ తక్కువ allotment ను కూడా ఖర్చుపెట్టలేని స్థితిలో మనం ఉంటే మనం చేయవలసిందేమిటో బోధపడకుండా ఉంది. చేనేత పరిశ్రమను ఉద్ధరిస్తామని గంభీరమైన మాటలు చెప్పడమే తప్ప ఇచ్చిన allotment ఖర్చు చేయలేని స్థితిలో ఉన్నాము. మద్రాసు రాష్ట్రంలో ఇచ్చిన allotment ను ఖర్చుచేయడమేకాక సంవత్సరానికి 15, 16 లక్షలు State funds లోనుంచి కూడా ఖర్చు చేస్తున్నారంటే చేనేత పరిశ్రమపై వారి భక్తిశ్రద్ధలు ఎట్టివో, కార్మికులయెడల వారి వైఖరి ఎట్టిదో అర్థమతువుంది. అందుచేత కొన్ని విషయాలలో అలసత్వం వహించినా యితర రాష్ట్రాలనుంచి నేర్చుకొని ప్రజలను దృష్టిలో పెట్టుకొని పరిశ్రమలను ఉద్ధరించడానికి ముందుకు వెళ్ళవలసిన అవసరముంది. ఈమధ్య విన్నాం. నూలు సమాఖ్య నూలు ధరలను పెంచినదని. ఇరవయ్యో నంబరు రు 20.75 లు ఉండేది రు 22.75 లకు పెంచడం జరిగింది. నలభయ్యో నంబరు నూలు రు 28.75 లు ఉండేది 33 రూపాయలదాకా పెంచారు. బ్లాకుమార్కెట్టు సామాన్యమైన విషయం. కోఆపరేటివు సొసైటీలలో లేని మగ్గాలు గలవారు, చేనేత వృత్తిమీద బ్రతికేవారు ఎట్లా కొనగలరు ? . వారిగురించి ఆలోచిస్తే నివారణోపాయాలు కనిపిస్తవి. బ్లాకుమార్కెట్టు వ్యవహారం చూస్తే 7 రూపాయలనుంచి 9 రూపాయలు పుచ్చుకుంటారు. మగ్గాలు తీసుకువచ్చి చేర్పించకపోవడం, ప్రోత్సాహం యివ్వలేకపోవడం, అలాట్‌మెంటు ఖర్చు పెట్టలేకపోవడం బాధాకరమైన విషయాలు. రంగుల రసాయనాల దిగుమతులను restrict చేశారు. కొంతవరకు national interest లో స్థానిక పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి restrict చేశారు. విపరీతంగా పన్నులుండడంవల్ల కో-ఆపరేటివ్వులో లేనివారు యిబ్బంది పడుతున్నారు. సర్చార్జి విధింపులో సహాయం చేయాలి. రంగుల విషయంలో కేంద్రానికి సిఫార్సు చేయాలి. బంగారు కంట్రోలు ఆర్డరువల్ల జరీ ఉపయోగించేవారికి యిబ్బంది కలుగుతోంది. మొత్తం దేశానికి నష్టంకాని పరిస్థితిలో ఎంతవరకు relaxation చేయవలసి వుంటుందో ఆలోచన

చేయాలి. అయిదు నయాపైసల రిబేటును అపుచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలుస్తోంది. మొత్తం పరిశ్రమను దృష్టిలో పెట్టుకుంటే రిబేటు అపుచేస్తే బట్ట ఎక్కడ ఉంటుంది, కొనేవారు ఉంటారా అనే ప్రశ్న వస్తుంది. దగ్గరదగ్గర రెండుకోట్ల రూపాయల విలువగల బట్ట ఖర్చు కాకుండా డిపోలలో ఉన్నట్లు తెలుస్తోంది. రిబేటును ఉపసంహరించాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలి. లేక పోతే చేనేతపరిశ్రమ దెబ్బతింటుంది. కార్మికుల స్థితిగతులు తారుమారు అవుతాయి. వారికి బంగారుపనివారల స్థితి, గార్ పనివారల స్థితి ఏర్పడుతుంది. అది రాకుండా చూడాలి. హైదరాబాదుకు సంబంధించినది ఒకటి, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి నది ఒకటి, రెండు కో ఆపరేటివు సొసైటీల సెంట్రల్ ఆర్గనైజేషన్సు ఉన్నాయి. వాటిని కలుపుతామని చెప్పడమే కాని కలపడం జరిగినట్లు లేదు. దానికి కారణం తెలియదు. దానిమీద చిన్న miniature యుద్ధం జరిగింది. రెండు సొసైటీలను చక్కపరచి వెంటనే ఏకీకరణ చేయడం ప్రభుత్వంయొక్క ధర్మం. Handloom Board కి సంబంధించినంతవరకు మరొక విషయం ఉంది. అనేక కార్పొరేషన్లు, అడ్వయిజరీ కమిటీలు పుడుతున్నాయి. పూర్వం అనుకుంటూ వుండేవారం. ఎస్టేట్లు, జమీనులు ఉన్నాయి. అవి పోయాయని క్రొత్త పొలిటికల్ ఎస్టేట్లు పుట్టాయి. ఒక్కొక్క కార్పొరేషను ఒక పొలిటికలు ఎస్టేటు. Handloom Board ఉంది. అది ఒక పొలిటికలు ఎస్టేటు. ఇతరబంధుత్వంకంటె రాజకీయ బంధువులను దృష్టిలో పెట్టుకొని ఒక ఎస్టేటు మానేజరుక్రింద తయారై పరిస్థితులు తారుమారు చేస్తూ వ్యక్తిగతమైన రాజకీయాలలో ముంచి ప్రజలకు దుర్భరమయిన పరిస్థితులు కల్పిస్తు న్నారు. అది ఉండకూడదు. అపోజిషనుకి స్థానం ఉండాలి. Handloom Board లో అపోజిషనుకి కాస్త పని కల్పించారు. ఈసారి తీసివేస్తున్నారు. Constructive గా చూడాలి. పరిస్థితులను చక్కపరచడానికి వారికోసమయినాసరే అపోజిషను సభ్యు లకు స్థానంవుండి వ్యవహారం చేయాలి. చేనేతవారి ఆర్థిక పరిస్థితిని పరిశీలనచేసి దాదాపు ఒక పుష్కరం దాటిపోయింది. ఒకసారి పరిశీలన జరపవలసిన అవసరము ఉన్నది. పెద్ద పరిశ్రమలలో ఆంధ్రప్రజల బ్రతుకు అమావాస్యలాగ కనిపిస్తోంది. ఏవిధముగా చూచినా వెనుకబడి ఉన్నాము. విద్యుచ్ఛక్తిలో వెనుకబడి ఉన్నాము. పరిశ్రమలలో వెనుకబడి ఉన్నాము. ఏదో దేశానికి కావలసినది పండిపడేసేది మినహా యిస్తే అన్నిటిలో మనమే వెనుకపడి ఉన్నాం. Per capita income ఆంధ్రలో తక్కువ. ఈ పరిస్థితి అధోగతిలోకి రావడానికి బాధ్యత అంతా కేంద్రానిది కాదు. 50% కేంద్రానిది. 50% ఆంధ్రప్రభుత్వానిది అని చెప్పక తప్పదు. ఎన్ని సర్వేలు చేశాము, ఎన్ని బయటపెట్టాము, ఎన్ని కేంద్రానికి పంపించాము, ఎన్ని press చేశాము ? అది చేయనంతకాలం మన తప్పు 50% ఉంటుంది. అదికూడా ఒకసారి

ఆత్మపరీక్ష చేసుకుంటేనే పరిశ్రమలు వస్తాయి. ఒక పిప్పయార్డుని, పాగా టూల్సుని తీసివేస్తే కేంద్రం చేసినది ఏమీ కనిపించడంలేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం ఎంత వెనుకబడి ఉన్నామో తెలుస్తుంది. ఉపాధ్యక్షులయిన వారు ఒక సూచన చేశారు. దేశంలో వెనుకబడి ఉన్న ప్రాంతాన్ని పెద్యూల్డు ఏరియాగా డిక్లేరుచేసి పరిశ్రమలను అక్కడ పెట్టాలి. అది ఆంధ్రదేశమే కానక్కర లేదు. దేశంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉన్నదో లెక్క వేసుకొని అది index గా క్రొత్త పరిశ్రమలను ఆ రాష్ట్రానికి divert చేయవలసిన అవసరముంది. అప్పుడే ఆంధ్రరాష్ట్రానికి అవకాశం కలుగుతుంది. దానికి బాగా ఒత్తిడి చేయవలసిన అవసర ముంది. ఆంధ్ర పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాలంటే ఒక సూచనకూడా ఉంది. ఈ విషయంలో ఆంధ్రులు ఎక్కడ ఉన్నప్పటికీ సమగ్రంగా ఆలోచించి శక్తిని ప్రదర్శించి ఆంధ్రరాష్ట్ర పురోభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి ఆలోచిస్తున్నారా అంటే కొన్ని అపస్వరాలు, అపశృతులు వినిపిస్తున్నవి. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రులే నష్టం చేస్తున్నారనేది స్పష్టం. రాష్ట్రాన్ని పరిపాలించే కాంగ్రెసుప్రభుత్వం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం విషయాలను ఆలోచించాలి. ఆంధ్ర నాయకత్వం, కాంగ్రెసు నాయకత్వం ఒకే త్రాటిమీద నిలిచి ఆలోచనచేస్తే పరిశ్రమలు వస్తాయి. అందరూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే అపోజిషనులో ఉన్న వారు మాత్రమే చెబుతున్నారనుకోనక్కరలేదు. మంత్రిగారిని బలపరుస్తున్నానని చెప్పి పూర్తిఅయిన విమర్శ వారు చేస్తారు. బలపరుస్తున్నామని చెప్పకుండా విమర్శ చేస్తాము. ఈ విషయంలో అందరికీ ఏకీభావమే. పోలిక చెబుతాను. ప్రతిపక్ష సభ్యులు గులాబిపూలు విసురుతారు. ముండ్లు గుచ్చుకుంటాయి. ప్రభుత్వసభ్యులు ముద్దబంతిపూలు విసురుతారు. నా విమర్శ ఒక్క మంత్రిగారికి సంబంధించినదే కాదు. ఈ charge మొత్తం ప్రభుత్వంపైన, కాంగ్రెసు పార్టీ యొక్క ప్రభుత్వం పైన చేస్తున్నాం. అందుచేత దీర్ఘంగా ఆలోచించి తగిన ప్రాతిపదికను నిర్మించి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని సూచనలను స్వీకరించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

పరిశ్రమల మంత్రి (డాక్టర్ యమ్. యన్. లక్ష్మీనరసయ్య) : అధ్యక్ష మహాశయా, ఈ రెండు రోజులు పరిశ్రమల పద్దుపైన జరిగిన చర్చల్లో 22 మంది పాల్గొన్నారు. అందరు మన రాష్ట్రములో పరిశ్రమల విషయములో ఏవిధంగా వెనుక పడి వున్నదీ దృష్టిలో పెట్టుకొని కొన్ని సలహాలు ఇచ్చారు. వారికి ధన్యవాదాలు. మన రాష్ట్రములో పరిశ్రమలు అభివృద్ధి కావాలని సభ్యులకు ఎంత శ్రద్ధ వున్నదో అంతకన్న ఎక్కువగా ప్రభుత్వానికి వున్నదని మనవి చేస్తున్నాను. మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూసుకొంటే మన రాష్ట్రము వెనుకపడివున్నమాట నిజమే. మన

కన్న ఈ రంగములో కొన్ని కొన్ని రాష్ట్రాలు వెనుకపడి వున్నవనేమాట గుర్తు వుంచుకోవాలని మనవి చేస్తున్నాను. అందుచేత దీనితో సంతృప్తి చెందాలనికాదు. పారిశ్రామికముగా మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి చర్యలు తీసుకోవాలి. ఈ విషయములో ప్రభుత్వము తగు శ్రద్ధ వహిస్తున్నదని చెబుతున్నాను. మన రాష్ట్రప్రజలు ముందునుంచి పరిశ్రమల విషయములో అంత శ్రద్ధ వహించలేదు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని ముందుకు పోయినాము. వ్యవసాయ రంగములో అన్నిరాష్ట్రాలకన్న ముందంజ వేశాము కాని దానితో సంతృప్తి పడాలనికాదు. దానితోపాటు పారిశ్రామిక రంగాన్ని కూడ ముందుకు తీసుకొని పోవాలి. వ్యవసాయముమీదనే ఏ రాష్ట్రము అయినా అభివృద్ధి చెందుతుంది అని నమ్మేవాణ్ని నేను కాను. పరిశ్రమలుకూడ అభివృద్ధి చెందితే బాగుంటుంది. పరిశ్రమలను పల్లెటూళ్ళలో పెట్టాలని చాలమంది చెప్పారు. పెద్ద పరిశ్రమలు పల్లెటూళ్లలో పెట్టడం సాధ్యముకాదు. చిన్న పరిశ్రమలను గ్రామాలలో పెడితే అక్కడి ప్రజల ఆర్థికపరిస్థితి బాగుపడుతుంది కనుక ఈ విషయాన్ని దృష్టిలోపెట్టుకొని ముందుకు పోతున్నాము. ఇండస్ట్రీస్ పద్దుకు తక్కువ డబ్బు కేటాయించారు అని కొంతమంది చెప్పారు. రెండవ ప్రణాళికలో 7 కోట్లు ఖర్చు పెట్టుకొన్నాము. 3 వ ప్రణాళికలో 19 కోట్లు కేటాయించుకొన్నాము. ప్రతి ప్లానులోనే కాకుండా ప్రతి సంవత్సరము ముందుకు పోతున్నామని చెబుతున్నాను. కొన్ని అవాంతర పరిస్థితులవల్ల ఈ సంవత్సరము కొంత తగ్గించుకోవలసి వచ్చినదని సభ్యులందరికి తెలుసు. ఈ 5 సంవత్సరాల కాలములో ఈ మొత్తము ఖర్చుపెడతాము అనే ఆశ మాకు వుంది. ముందు అందరు సభ్యులు చెప్పిన Common points ని deal చేస్తూ తరువాత individual points ని deal చేస్తాను. Industrialists మన రాష్ట్రానికి వస్తే ప్రభుత్వమువారు వారికి ఏమీ ప్రోత్సాహము ఇవ్వడంలేదని విశ్వనాథం గారు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, కె. వి. నారాయణరెడ్డిగారు చెప్పారు. మద్రాసులో ఒక సభలో మాట్లాడుతూ కొంతమందిని అడిగాను, ఆంధ్రలో పరిశ్రమలు ఏమీ పెట్టరేమిటి అని విశ్వనాథంగారు అన్నపుడు ఆంధ్రకు వస్తే పలకరించరు, ప్రోత్సాహము ఇవ్వరు. ఏ విధముగా ఆంధ్రకు రావాలి అని అన్నారని అన్నారు. అది సత్యముకాదని మనవి చేస్తున్నాను. కావలసిన అన్ని సౌకర్యాలు కలుగచేయడానికి సిద్ధముగా వున్నాము. పెద్ద పారిశ్రామికవేత్తలు గాని, చిన్న పారిశ్రామికవేత్తలు గాని వచ్చి ఇక్కడ పరిశ్రమలను స్థాపనచేస్తాము అంటే అన్ని సౌకర్యాలు కలుగచేస్తున్నాము. నేను Small industries deal చేస్తున్నాను కాబట్టి చిన్న పారిశ్రామికవేత్తలు వచ్చినా — అన్ని చేయకపోయినా — వారి కష్టనిష్టురాలు విని మాట్లాడి పంపించే ధోరణి నాది అని నామట్టుకు సంబంధించినంత

వరకు చెబుతున్నాను. పెద్దవారు వస్తే ఇంకా ఎక్కువ మర్యాద చేయవలసి వుంటుంది. ఒకవేళ మా ఆఫీసర్లు సరిగా మాట్లాడడములేదని నా దృష్టికి తెస్తే వారి మీద తప్పక చర్య తీసుకొంటాను అని మనవి చేస్తున్నాను. బయటనుంచి ఎవరయినా వచ్చి పరిశ్రమలు పెట్టడానికి land, water, power కావాలని అంటే వారితో మాట్లాడి వారిని సంతృప్తిపరచాలని మా ఆఫీసర్లకు చెపుతున్నాను. నామట్టుకు నేను సగౌరవముగా ఆదరించి చేయవలసిన విధముగా చేస్తున్నాను; చేయగలము అని చెబుతున్నాను. బొంబాయి రాష్ట్రముగాని, మద్రాసు రాష్ట్రముగాని ముందంజ వేసినది. మనము చాల వెనుకపడివున్నాము అని అన్నారు. 2 వ ప్రణాళిక కాలములో సెంట్రల్ ప్రాజక్టులకోసము మన రాష్ట్రములో 18.7 కోట్లు ఖర్చు పెట్టడము జరిగినదని మిగిలిన రాష్ట్రాలలో రు. 50, 60 కోట్లు ఖర్చు పెట్టారు అని కె. వి. నారాయణరెడ్డిగారు చెప్పారు. నేను ఇంతాక మనవిచేసినట్లు మనము ఇటీవలనే industrial minded అయినాము. మద్రాసులోను, బొంబాయిలోను ఎన్నో సంవత్సరాలుగా ఇండస్ట్రీలు అక్కడ వున్నవి. మనము ఏవిధముగా అభివృద్ధి చెందుతున్నామో అలాగే వారుకూడ మనతోపాటు ముందుకు పోతారు కనుక అక్కడ ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టవలసి వుంటుంది. కేంద్రము మన రాష్ట్రములో ఎక్కువ ఖర్చు పెట్టడములేదని చెప్పారు. అది వాస్తవము కాదని చెబుతున్నాను. ఒక phased plan వుంటుంది. ఆయా రాష్ట్రాలలో వున్న resources ని బట్టి సెంటరు ఖర్చు పెడుతుంది. స్టేటులో అయినా ఏ జిల్లాలో పెడితే బాగుంటుంది? Employment potentiality ని గమనించి కేంద్రము స్థాపన చేస్తుంది. మనకుకూడ ఇప్పుడు chance వచ్చినది. ఇప్పుడు 2 పెద్ద ప్రాజక్టులు వస్తున్నవి. (1) Heavy Electricals, (2) సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, ఇది 10 కోట్లకుపైన పెట్టుబడి కలిగిన ప్రాజక్టు. Heavy Electricals కి రు. 80 కోట్లకు పైగా అంచనా వేస్తున్నాము. రు. 40, 50 కోట్లకు పైగా పోతుందేమో అనిపిస్తోంది. ఎందుకంటే 100 మెగా వాట్సు తయారుచేయాలని స్కీము వుంది. ఈ రెండు ప్రాజక్టులు ప్రారంభమైన తరువాత 40,000 నుండికి employment దొరికే అవకాశము వుంది. Heavy Electricals విషయము ఎంతో తీవ్రముగా మాట్లాడుతారని అనుకొన్నాను. ప్రభుత్వము తీసుకొన్న చర్యవల్ల సంతృప్తి కలిగింది అనే అనుకొంటున్నాను. ఏది అయినప్పటికి కొంత చెప్పక తప్పదు. Heavy Electricals గురించి కొంత అందోళన జరిగిన విషయం అందరకూ తెలుసు, దానికి కారణము లేకపోలేదు. కేంద్రప్రభుత్వంవారు తీసికొన్న కొన్ని చర్యలవల్ల ఈ ప్రాజెక్టు పోతుందా ఏమో అన్న అనుమానం ప్రభుత్వానికికూడ కల్గింది. ఆ Heavy Electricals లో వుండేవారిని retrench చేశారు. వారిని మళ్ళా తీసికోవాలని విశ్వనాధంగారు చెప్పారు. విశ్వ

సాధంగారికి నేను మనవిచేసేది ఎవరినీ retrench చేయలేదని. అసలు పత్రికలకు కాని, పత్రికాశ్వానికి కాని ఈ point మీదనే — Heavy Electricals లో వున్న officers ను revert చేయాలని, retrench చేయాలని ఒక order రావటంవల్ల నే-అనుమానం కల్గింది. ఈ సమయంలో ఆంధ్రపత్రికలు సహకరించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. Press కూడా నాకు సహకరించింది. Local Press కాకుండా బైట రాష్ట్రాలలో వున్న Press కూడా మనకు బాగా సహకరించింది. 'ఆంధ్రులకు అన్యాయం జరుగుతున్నది, ఈ ప్రాజెక్టు ఆంధ్రులకు రావాలి, వారు లేక లేక ఆశించిన ఈ ఒక్క ప్రాజెక్టుకూడా లేకపోవటం చాలా శోచనీయం' అని బైట Press కూడా వ్రాసింది. ఇక్కడి ప్రజలు చూపిన శ్రద్ధకు, Press వారు చూపించిన సానుభూతికి, నేను ఆంధ్రప్రజానీకానికి, Press కు, గౌరవసభ్యులకు నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. ఈ ప్రాజెక్టు పోలేదు. తక్షణం మన ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రధానమంత్రిగారికి వ్రాయటం, represent చేయటం, కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యంగారు ఇక్కడకు రావటం మీ అందరకూ తెలిసిందే. వారు అక్కడకు వెళ్లారు. నేనూ వారివెంట వున్నాను. ఈ ఆందోళన ఎందుకు వచ్చిందని వారు అడిగితే revert చేయమన్నారు కనుక ఈ అనుమానం, ఆందోళన వచ్చాయని చెప్పగానే తక్షణమే వారు ఎడ్మినిస్ట్రేటర్ ను పిలచి 'ఎందుకు revert చేస్తున్నారు, దానివల్ల లేనిపోని అనుమానాలు వస్తున్నాయి, revert కాని, retrench కాని చేయవలసిన అవసరంలేదు, పని లేకపోయినా కొంతకాలంవరకు వేరేదైనా పని ఇవ్వండి కాని retrench కాని, revert గాని చేయవద్దు' అని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు నిర్ణీతకాలంలో కావాలి, నేను జూన్ 20 కో లేక జులై 1 లోపు వస్తాను, అప్పుడు ఇక్కడ కట్టబోతున్న ఇన్‌స్టిట్యూట్ ను ఇనాగరేట్ చేస్తాను' అని చెప్పారాయన. దీనివల్ల జెకొస్లవేకియావారికి కూడ ఆందోళన కల్గింది. 'మేము అన్నీ చేయటానికి సిద్ధంగా వున్నాము. '0' పాయింట్ నుండి తీసుకొని '100' మెగావాట్స్ టర్బైన్స్ తయారు చేయటానికి మేము సిద్ధంగా వున్నామని జెకొస్లవేకియా ఎంబాసిడర్ అన్నారు. ఈ విషయంలో స్వయంగా మాట్లాడాలని మొన్న 15 రోజులక్రిందట నేను ఢిల్లీ వెళ్ళి సుబ్రహ్మణ్యంగారివి వారి ఇంటివద్ద కల్సుకొన్నాను. ఈ విషయం గురించి మాట్లాడితే ఇదంతా సరిగానే వుంది. దీని గురించి ఆందోళన పడవలసిన అవసరంలేదని వారు చెప్పారు. సరిగా ఆ సమయానికే జెకొస్లవేకియానుండి స్వామినాథన్ గారుకూడా వచ్చారు. వారు approve చేశారు, agreement అయింది, అనుకొన్న కాలంలో పని సక్రమంగా జరుగుతుందని వారు చెప్పారు. కనుక ఇది సంతోషించవలసిన విషయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Establishment లో మార్పు రాలేదంటే మేము ఒప్పుకోంటాము కాని వెనుక ఏదీ లేదంటే అది సరికాదు. పూర్తిగా ఇక్కడ్నుంచి మార్చాలని ప్రయత్నం చేశారు. కావలసిన కుట్ర జరిగింది. కాని ప్రభుత్వం, ప్రజలు సరైన time కు హెచ్చరికగా వుండి ప్రవర్తించటంవల్ల దానిని నిలువుకొన్నాము కాని ముందు మార్చాలనే ప్రయత్నం జరిగినమాట నిజం.

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య : ఏమైనా ఆ ప్రాజెక్టు మనకు వచ్చింది. దానికి సంతోషం. సింథటిక్ ప్రాజెక్టు విషయంలో ఇబ్బంది లేదు. పని చురుగ్గా సాగుతున్నది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తిఅయితే 20, 30 వేలమందికి ఉద్యోగాలు రావటానికి, వందలకొలది అనుబంధమైన పరిశ్రమలు రావటానికి ఎంతో అవకాశం వుంది. అక్కడ 'లియాజ్' అనేవారిని officer గా వేసి అనుబంధ పరిశ్రమలు రావటానికి వీలుంటుందేమోనని సంప్రదింపులు జరుపుతున్నాము. కొంత మంది ఇండస్ట్రియలిస్ట్స్ వస్తున్నారు. Industries పెట్టుకొంటామని వస్తున్నవారికి తగిన సహాయం చేస్తూనేవున్నాము. విశ్వనాథంగారు లైటునుండి వచ్చేవారికి incentives ఇవ్వటం లేదంటున్నారు. అలా వచ్చినవారికి land ఇవ్వటంలేదు, water కష్టంగా వుంది, power కష్టంగా వుందని చెప్పాము. అవన్నీ మనసులో పెట్టుకొని ఆలోచించాము. Power shortage వున్న సంగతి అందరకూ తెలిసిందే. కాని ఎవరైనా వచ్చి industries పెట్టుకోవాలంటే అది ఒక్క నెలలోనూ, ఒక్క సంవత్సరంలోనూ అయ్యేదికాదు. 3, 4 సంవత్సరాలు పడుతుంది. 3, 4 సంవత్సరాలలో power ఇస్తాము అని చెప్పాము, మొన్నీమధ్య ఒకరు వస్తే చెప్పాము. మీ factory ని complete చేసుకొండి, అది తయారయ్యేలోపల మీకు power ఇస్తాము అని. Land difficulty వస్తుందేమోనని గమనించి నెలరోజుల క్రిందటే కాబినెట్‌లో డిస్కస్‌చేసి, డెసిషన్ తీసుకొని ఉప్పల దగ్గర industries కొరకు 700 ఎకరాలు ఎక్వైర్ చేశాము. అదిగాక సనత్‌నగర్‌లో 700 ఎకరాలు వుంది. మౌలాలిలో 200, 300 ఎకరాలు వుంది. ఇంకా ఇండస్ట్రియలిస్ట్స్ వచ్చి మాకింకా స్థలం కావాలన్నా ఎక్కడవున్నా ఎక్వైర్ చేసి ఇచ్చి industries ను develop చేయటానికి మేము సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. Water supply కి మంజీరా scheme వుంది. అది పూర్తి అయ్యేలోపలనే industries కు water supply చేయటానికి అవకాశం వుంది. ఈ విధంగా మేము incentives ఇస్తూనే వున్నాము. ఇక ఎమర్జన్సీవల్ల Plan లో కొంత cut అయినమాట వాస్తవమే. అన్ని రంగాలలోనూ కొంత cut చేసుకొన్నాము, కాని defence purpose కు అనుకూలమైనవాటికి ఏమీ cut చేయలేదు. అవసరమైతే ఎక్కువ చేస్తున్నాము. Defence కు కావలసిన articles తయారు చేసేవారికి ప్రోత్సాహం ఇవ్వటానికి

మేము ప్రయత్నం చేస్తున్నాము. Local Products కు ఏమి incentives ఇస్తున్నారని అడిగారు. ఈ facilities కాకుండా, బయటరాష్ట్రాలనుండి వచ్చే వస్తువుల కంటే 5% to 10% Price Preference ఇస్తుంటే మొన్ననే officers ను పిలిచి, అది చాలదు, చిన్న చిన్న industries పెట్టుకొనేవారికై, ఆ articles పై 15% ఇవ్వాలని, Co-operative basis పై నడిపించేవారికి 20% కూడా ఇవ్వాలని ఆదేశాలిచ్చాను. Central Purchase Department Director గారికి అదేవిధంగా చెప్పాను. మన రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించాలనుకొనేవారికి, అభివృద్ధి చేసుకోవాలనుకొనేవారికి, కావలసిన సహాయాలన్నీ చేస్తున్నాము. Industries విషయంలో ప్రజలు నుుందుకు రావటంలేదు, వారికేదైనా అనుకూలం కల్గిస్తే ఇండస్ట్రియలిస్ట్‌లు ముందుకువస్తారనే ఉద్దేశంతో industrial estate ను స్థాపించటం జరిగింది. బెజవాడలో, సనత్‌నగర్‌లో, వరంగల్లులో, విశాఖపట్టణంలో, నంద్యాలలో, సామర్లకోటలో గవర్నమెంటుతరపున conventional industrial estatesను కట్టించాము. కట్టించి అక్కడ సౌకర్యాలు కలుగచేస్తున్నాము. Buildings తయారు చేశాము. మిషినరికి అప్పులు ఇస్తాము, పెట్టుకొంటే power ఇస్తామని చెబితే చాలమంది ఇండస్ట్రియలిస్ట్స్ ముందుకు వస్తున్నారు. ముందు డబ్బు పెట్టేవారు కనుక ఏమవుతుందో అని, పెట్టినడబ్బు వస్తుందో రాదో అనే అనుమానంతో కొంత జంకుతారు. ఆ అనుమానాలు పోగొట్టటానికే మేము సౌకర్యాలు కలుగచేస్తామని చెప్పాము. వీటిలో వున్న ఇబ్బందులగురించి విశ్వనాథంగారు చెప్పారు. వైజాగ్‌లో వున్న industrial estate లో వున్న ఇబ్బందులను మనసులో వుంచుకొని చెప్పారనుకొంటున్నాను. వారికి సంబంధించినవారు అక్కడ industrial unit పెట్టుకొన్నారని తెలిసింది. అక్కడ కొన్ని ఇబ్బందులున్నమాట వాస్తవమే. Raw material లో మన position ఏమిటో మనకు తెలుసు. మనం సప్లయి చేయలేకపోతున్నామనే నా ఆందోళన. నేను officers తో, directors తో తదితర ఇంజనీర్లతో చర్చిస్తూ వుంటాను. Industrial estate పెట్టుకొంటే డబ్బున్నవారు తాము సంపాదించిన డబ్బంతా తెచ్చి దానిలో పెడితే, యింకా అప్పులు చేసుకొని డబ్బు పెడితే వారికి కావలసిన సౌకర్యాలు మనం కలుగచేయకపోతే ఎలా అని మేము ఆలోచిస్తూ వుంటాము. కాని మన చేతికి మించిన విషయాలలో మనం కొంత చేయలేకపోతున్నాము. ముఖ్యంగా మనం raw material అంతగా supply చేయడంలేదు. అందులో raw material మనదగ్గర లేదు. మనం అది చాలావరకు విదేశాలనుండి తెప్పించుకోవాలి. దానికి foreign exchange difficulty ఒకటి ఉన్నది. అందులో ముఖ్యంగా ఈ emergency లో foreign exchange ఎక్కువగా కావలసి యుంటుంది. మనకు local గా దొరికే indigenous material full

production లోకి రాలేదు. పెద్ద పెద్ద factories అంతగా లేవు మనదగ్గర. ఉన్న దానిలోనే సర్దుబాటుచేసి వారికి ఏదో కొద్దికొద్దిగా చాలి చాలకుండా మాత్రమే పెడుతున్నాము. మరి వాటిలో లాభము రాకపోయినా నష్టం రాకుండా ఉంటే చాలు అనేటటువంటి దృష్టితో పెట్టుకొని చేస్తున్నాము. తరువాత ఈ electricity rates అపరిమితంగా పెంచినారని, revised tariff మరీ పెరిగిందని, చిన్న చిన్న industrialists కు చాలా భారమవుతుందని విశ్వనాథంగారు చెప్పారు. నిజంగానే ఆ rates ఎక్కువగా ఉన్నాయి. అయితే మనము ఒక విషయం గమనించాలి. ఈ Electricity Board ను commercial basis మీద నడిపించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశము. కనుక అందులో లాభము రాకపోయినా కనీసం నష్టం రాకూడదు. కాని ఇప్పుడు నష్టం వస్తున్నది. అందుకుగాను rates అన్ని రంగాలలోను కొంచెం పెంచారు. కాని small scale industries విషయంలో వారికి ఎక్కువ భారము కలిగించకూడదనే విషయం ప్రభుత్వము ఆలోచన చేస్తున్నారు. వారికి subsidy ఇవ్వాలనేటటువంటి serious గా ఆలోచిస్తున్నామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ విషయం గురించి officers తో కూడా మాట్లాడుతున్నాను. తరువాత ఈ పరిశ్రమల విషయంలో చాలమంది ఒక నిందకూడా ఆపాదిస్తున్నారు. సిటీ చుట్టుపట్లనే ఇవి పెడుతున్నారు. జిల్లాలలో గాని, జిల్లా కేంద్రాలలో గాని పెట్టడంలేదు, పల్లెటూళ్లగతి ఏమికావాలని. నిజమే, జిల్లా కేంద్రాలలో కూడా కొన్ని కొన్ని పెద్ద industries పెట్టుకొంటే బాగుంటుందని, దానికి plan వేస్తున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్రతి జిల్లాలోకూడా కొంత land, 500 ఎకరాలు, 800 ఎకరాలు, ఈ విధంగా reserve చేసి పెట్టుకొంటున్నాము. సుబ్రహ్మణ్యంగారుకూడా అదే చెప్పిపోయినారు. దానికి కావలసినటువంటి ఇతర సౌకర్యాలుకూడా, water supply గాని, power గాని పెట్టుకొంటే, ఎవరయినా industrialists ముందుకు వచ్చినప్పుడు, మీరు హైదరాబాదులో పెట్టుకొంటారా, జిల్లాలలో పెట్టుకొంటారా, సిటీలో అయితే ఈ సౌకర్యాలు ఉన్నాయి. జిల్లాలలో అయితే ఈ యీ ప్రాంతాలలో ఈ యీ సౌకర్యాలు ఉన్నాయి, అని వారికి చెప్పగలిగినట్లయితే, వారికి కొన్ని సౌకర్యాలు సిద్ధంచేసిపెట్టి వారు వచ్చినప్పుడు తక్షణమే వారికి అవి అందజేసినట్లయితే వారు ఆ యా చోట్ల పరిశ్రమలు పెట్టుకోనేదానికి వీలుగా ఉంటుందని, ఈ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. తరువాత చిన్న చిన్న industries కు పనికి వచ్చేటటువంటి industrial alcohol మీద fees పెంచాలని చేశాము. కాని, ఈ industrial alcohol వల్ల పనిచేసేటటువంటి చిన్న చిన్న

industrialists అంతాకూడా కొంత ఆందోళన చేస్తున్నారు. ఈ fees గనుక పెంచినట్లయితే, గిట్టుబాటు కాదని, పూర్తిగా fees లేకుండా

*(Mr. Speaker in the Chair.)*

చేస్తేనే బాగుంటుందని లేకపోతే చిన్నచిన్న industrialists బాగా దెబ్బ తింటారని, అంతేగాక ఇతర రాష్ట్రాలతోటి compete చేయడానికి వీలుండదనే complaint కూడా చేసినారు. నేను ఈ విషయం మా ఆఫీసర్లచేత examine చేయించినాను. అంతేకాకుండా Cabinet లో కూడా చర్చ చేసినాము. అప్పుడు నేను చెప్పాను, ఈవిధంగా ఈ fees ఎక్కువ చేసినట్లయితే industrialists అంతా బాగా దెబ్బతినిపోతారు, వీరికి నిజంగా మాఫీ అయినా చేయాలి, లేక తగ్గిస్తే 5, 6 నయాపైసాలు పెట్టితే బాగుంటుందని మొత్తానికి అది తక్కువ చేయాలని అనుకున్నాము. అది ఎంత తగ్గించాలనే విషయం ఆలోచన చేయడానికి ఒక కమిటీ వేసినాము. అంతే కాకుండా, ఈ small industries కు incentive ఇచ్చేందుకు గాను, ఈ industries అన్నీ కేవలం ప్రభుత్వంనుంచే నడిపిస్తే నడవవేమో, దానిని Corporations చేస్తే, వారు time బాగా ఇచ్చి, జాగ్రత్తగా ఈ industries ను బాగా అభివృద్ధి చేస్తారనేటటువంటి దృష్టితో మేము మూడు కార్పొరేషన్లను ఏర్పాటుచేసినాము—Andhra Pradesh Industrial Development Corporation, Small Scale Industrial Development Corporation, Mining Corporation – అని మూడు Corporations ను పెట్టినాము. దానివల్ల పని చురుకుగా జరుగుతున్నది. వారు అప్పులు ఇవ్వడమే కాకుండా equity participation అనేదే కాకుండా, స్వయంగాకూడా కొన్ని industries కూడా పెట్టాలనేటటువంటి ఉద్దేశం ఉన్నదని చెప్పుతున్నాను. తరువాత ఆంధ్ర పేపర్ మిల్సు, రాజమండ్రి, దీంట్లో నష్టం వస్తున్నదని, సరిగా పని చేయడంలేదని అన్నారు నష్టం వచ్చినమాట వాస్తవమే. అది ఎప్పుడో చాలాకాలముక్రిందట స్థాపించినటువంటి మిల్లు అది. అందులో పాత machinery ఉన్నది. దాంట్లో Craft paper, Coarse paper తయారు చేస్తున్నారు, fine paper తయారు కావడంలేదు. అందుకని కొత్త machinery తెచ్చి కొత్తపద్ధతులలో చేయాలని సుమారు ఏడు కోట్లు ఖర్చుపెట్టేటటువంటి పథకాన్ని తయారుచేసినాము. ఇప్పుడు రెండుకోట్లకు పైగా machinery కూడా రాజమండ్రికి వచ్చింది. ఈ machinery విషయంలో జాగ్రత్త వహించడంలేదు. ఈ వచ్చిన కొత్త machinery ఎండకు, వానకు గురి అవుతున్నది, చెడిపోతున్నదని దానికి తగిన ఏర్పాట్లు చేయలేదని కొందరు సభ్యులు ఇదివరలో complaint చేసినారు. మరి ఆ కొత్త machinery ఒకేసారి డబ్బాలు డబ్బాలుగా వచ్చిపడితే,

ఒకేసారి దానిని చక్కబెట్టవలెనంటే కష్టంగా ఉండినది. ఇప్పుడు అన్నీ సరిగా పెట్టినాము. విరిగిపోయిన packets అన్నీ విప్పి లోపల ఉన్నటువంటి delicate machinery దెబ్బతినకుండా చూడడం జరిగింది. అంతేకాకుండా అక్కడ ఒక I. A. S. officer ను కూడా వేసినాము. General గా officers ను ఇక్కడే వేస్తున్నారు, work spots లో వేయడంలేదని complaint ఉన్నది. అందుకని ఒక officer ను అక్కడ వేయడం జరిగింది. వారు 1st April నుంచి అక్కడ ఉండి పని చేస్తారు. ఎందుకంటే, మార్చి ఆఖరువరకు, అతని బిడ్డల చదువుగురించి ఇబ్బంది ఉండడంవల్ల, ఏప్రిల్ 15 వ తేదీకి వారు అక్కడికి పోతారు. అక్కడే work spot లో ఉండి పని చేస్తారు. ఇప్పుడు రాజమండ్రి పేపరుమిల్లులో stock అంతా నిలబడిపోయిందని అన్నారు దీనికి ఒక Agent ను appoint చేసి ఆరు నెలలలోపల అదంతా clear చేసేటట్లు ఒక agreement ఏర్పాటైంది అది జరిగితే, నిజంగా అంత నష్టం రాదేమో. ఇదివరకు కొన్ని లక్షల stock నిలబడి ఉండడంవల్ల, కొంత నష్టము వచ్చింది. అది clear అయినతరువాత, ఏమీ నష్టం ఉండదు. తరువాత కొత్త machinery తో కొత్త మిల్లు ఎక్కడ పెట్టాలని, రాజమండ్రి పేపరుమిల్లు వద్దే పెట్టవలెనా, లేక ధవళేశ్వరంవద్ద పెట్టవలెనా అనేటటువంటి తగాదా ఉండెను ఇప్పుడు ఒక నిర్ణయానికి వచ్చినాము, ఆ పాతమిల్లు ప్రక్కనే పెట్టాలని. దాని కొరకు అక్కడ 30, 40 ఎకరాలు మేము acquire చేశాము. అటువంటి ఉద్దేశం తోనే పని సాగుతూ ఉన్నది మరి, 2, 3 సంవత్సరాల లోపల ఆ పని complete అయి, కొత్త machinery ని erect చేస్తే, అప్పుడు పని బాగా సాగుతూ లాభముగా ఉంటుందనేటటువంటి ఆశ ప్రభుత్వానికి ఉన్నది. తరువాత వెంకటేశ్వర పేపరుమిల్లు విషయం, చెప్పారు. ఎందుకు ఈ Straw Board Mill ను అమ్ముతున్నారు, మనమే పెట్టుకొంటే బాగుంటుందని అన్నారు కాని ముఖ్యంగా గౌరవసభ్యులు విశ్వనాథంగారు దానిని అమ్మివేయాలన్నారు. ఆ ప్రకారంగానే దానిని అమ్ముతున్నాము. కాని, ఇదేమిటయ్యా మద్రాసువారికి అమ్ముతున్నారని మహమ్మద్ ఇస్మాయిల్‌గారు అన్నారు. అమ్ముతున్నప్పుడు, ఎవరికి అమ్మితేనేమి ? వారు మద్రాసువారైతేనేమి, బొంబాయివారైతేనేమి, ఆంధ్రులైతేనేమి, ఎవరికి అమ్మినప్పటికి మేము ఒక condition తో అమ్ముతున్నాము. ఈ machinery ఇక్కడనుంచి తీసుకుపోకూడదని, తిరుపతిలోనే, అదే factory లోనే కొత్త machinery తో పని start చేయాలని, ఒక agreement పెట్టుకొంటున్నాము. తరువాత సింగరేణి కాలియరీస్‌లో విషయం ఉన్నది, South India లో బాగా పనిచేస్తున్నటువంటి బొగ్గుగనులలోకల్లా అవి పెద్దది. సింగరేణి కాలరీస్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఆజంజాహి మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ ఎప్పుడూ యీ సిటీలోనే

ఉంటారు; వారు వర్క్ స్పాట్ మీద ఉంటే బాగుంటుందికదా అని విశ్వనాథంగారు, మరికొందరు గౌరవసభ్యులు అన్నారు. వారు సిటీలో ఉంటే బ్యాంకింగ్ ఫెసిలిటీస్, మార్కెటింగ్ ఫెసిలిటీస్ కొంత హెచ్చు ఉండేమాట వాస్తవము అయినప్పటికీ, వారు వర్క్ స్పాట్ మీద ఉంటే బాగా పని జరుగుతుందని, బ్యాంకింగ్ ఫెసిలిటీస్, మార్కెటింగ్ ఫెసిలిటీస్ టెలిఫోనుమీద మాట్లాడుకోవచ్చునని నేనుకూడ అనుకొంటున్నాను. ఇక్కడ సిటీలో కూర్చున్న మేనేజింగ్ డైరెక్టర్స్‌ను వర్క్ స్పాట్ మీదకు పంపించిన బాగా చురుకుగా పని జరుగుతుందని నామటుకు నాకు ఆలోచన ఉన్నదని మనవిచేస్తున్నాను. కాబట్టి దానినిగురించి తప్పకుండా ఆలోచన చేస్తామని మనవిచేస్తున్నాను. మన నిజాం సుగర్ ఫ్యాక్టరీ సౌత్ ఈస్ట్ ఏషియాలోకెల్ల పెద్ద ఫ్యాక్టరీ. ఆ ఫ్యాక్టరీలో ప్రొడక్షన్ పెరిగినా లాభం తక్కువగా వస్తున్నదని కొందరు గౌరవ సభ్యులు చెప్పినారు. దానికి కొంత కారణం ఉంది. ఆ ఫ్యాక్టరీలో కొంత స్లంప్ వచ్చినది. అందువల్ల కొంత నష్టం వస్తున్నదేమోనని అనుకొంటున్నాను. మేనేజింగ్ డైరెక్టర్ పోయి అక్కడ ఉంటే కొంత లాభంవస్తుందేమోననే ఆలోచన నాకు ఉన్నదని మనవిచేస్తున్నాను. అజంజాహి మిల్స్‌లో షేర్స్ వేరే మార్కెట్‌లో కూడ ఎడ్వర్‌టైజ్ చేస్తున్నారని విశ్వనాథంగారు అన్నారు. మనం బొంబాయి షేర్‌మార్కెట్‌లో చెబుతూనే ఉంటాము. కాటన్ డిఫికల్టీవల్ల కొంత పని కుంటుపడుతున్నదని చెబుతున్నాను. ఇదివరకు దీనిని ప్రయివేటువారు మేనేజ్ చేస్తున్నారు, ఇప్పుడు దానిని మెరుగు చేయాలనే ఉద్దేశ్యంతో ఒక గవర్నమెంట్ ఆఫీసర్‌ను వేశాము. ఇకమీదట అది మెరుగుకావచ్చుననే ఆశ నాకు ఉంది. ఆల్విన్ మెటల్‌వర్క్స్‌లో మనకు 49.57 పర్సంట్ షేర్స్ ఉన్నా అక్కడ మనకు కంట్రోలు లేదని, 96.6 పర్సెంట్ షేర్స్ మనకు ఉన్న అజంజాహి మిల్స్‌లో మనకు కంట్రోలు ఉన్నదని — దానికి కారణమేమిటని కొందరు అడిగినారు. అజంజాహిమిల్స్‌లో మనకు 96 పర్సెంట్ షేర్స్ ఉండటమేగాక, వారికి మనం లోన్స్ ఇచ్చాము. గ్యారంటీ ఇచ్చాము. వారికి మనం డబ్బు దండిగా ఇచ్చాము. అందుకనీ మనచేతిలో దాని కంట్రోలు పెట్టుకొన్నాము. ప్రభుత్వం తరపున మేనేజింగ్ డైరక్టర్‌ను ఒకరిని పెట్టుకోమని అక్కడి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కోరినందువల్లనే దాని కంట్రోలును మన చేతిలో పెట్టుకొన్నాము. ఆల్విన్ మెటల్‌వర్క్స్‌లో మనకు 49 పర్సంట్ షేర్స్ ఉన్నప్పటికీ, వారికి మనం వేరే అదనంగా లోన్స్‌గాని, గ్యారంటీగాని ఇవ్వలేదు గనుక, దాని కంట్రోలు వారిచేతిలో ఉన్నది. ఏమైనా, ఆ ఇండస్ట్రీ మన రాష్ట్రంలో ఉన్నది. హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీకి మొన్ననే కొత్త మిషన్ ప్రారంభమైంది. మొన్ననే సుబ్రహ్మణ్యంగారు వచ్చి దానిని ప్రారంభం చేసినారు. అది ఇప్పుడే ప్రొడక్షన్ ప్రారంభిస్తున్నది. మనకు

ఫర్టిలైజర్స్ కావాలి. ఫర్టిలైజర్స్‌కు మనకు డిమాండ్ ఉంది. బహుశా అది బాగా నడుస్తుందనే ఆశ ప్రభుత్వానికి ఉంది. ప్రాగా టూల్స్ సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇచ్చిన తర్వాత కొంత ఇంప్రూవ్ అయినది. కాని మనం ఆశించినంత ఇంప్రూవ్‌మెంట్ కాలేదని నేనుకూడ అనుకొంటున్నాను. మన స్టేటుగవర్నమెంట్ చేతిలో ఉంటే బాగా నడవడంలేదు; సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇస్తే, వారు బాగా డబ్బు పెట్టి బాగా ఇంప్రూవ్ చేస్తారనే ఉద్దేశ్యంతో అది వారికి ఇచ్చాము. కాని అది మనం ఆశించినంతగా ఇంప్రూవ్‌మెంట్ కాలేదు. ప్రాగాటూల్స్‌కు ఎక్స్‌పేన్షన్ స్కీముకు మౌలాలీలో 800 ఎకరాలు ఇస్తే వాపసు చేసినారని, ఎక్స్‌పేన్షన్ స్కీము లేనట్లు తెలుస్తున్నదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అన్నారు. అది సరైందికాదు. వారు 800 ఎకరాలు అడిగింది వాస్తవమే. మేము ఇచ్చినాము. ఎక్స్‌పేన్షన్ స్కీముకు ఆ స్థలం చాలదని, సనత్‌నగర్‌లో సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ ప్రక్కన-రైల్వేలైను ప్రక్కన స్థలం ఇమ్మనమని అడిగినారు. కూకట్‌పల్లి దగ్గర స్థలం అడిగినారు. ఆ స్థలం వారికి ఇచ్చినాము. విశ్వనాథంగారు మాట్లాడుతూ ప్రాగాటూల్స్‌లో 80 మందిని రిట్రెంచ్ చేసినారన్నారు. వారు చెప్పినతర్వాత, నేను టెలిఫోన్‌లో వారిని అడిగి తెలుసుకొన్నాను. 25 మందిని రిట్రెంచ్ చేసిన మాట వాస్తవమే. కాని, వారు అక్కడి రికగ్నైజ్డ్ లేబర్ యూనియన్‌యొక్క కన్‌సెంట్‌తో చేసినట్లు కనబడుతున్నది. అక్కడ ఓవర్ స్టాఫ్ ఉంది. అయినప్పటికీ, రిట్రెంచ్ చేయబడినవారిని ఇతరచోట్ల ఎబ్‌సార్బ్ చేసే ఆలోచన ఉన్నది. ఇప్పటికే కొంతమందిని ఎబ్‌సార్బ్ చేసినారు. రిట్రెంచ్ చేయబడినవారు పర్మనెంట్ ఎంప్లాయీస్. వారిని శాశ్వతంగా రిట్రెంచ్ చేస్తే వారి గతి ఏమవుతుంది? వారిని ఇతర చోట్ల ఎబ్‌సార్బ్ చేయటానికి ప్రయత్నం జరుగుతుందని మనవిచేస్తున్నాను. టాజ్ గ్లాస్‌ఫ్యాక్టరీ గురించి చెబుతూ, 50 లక్షలు ఖరీదుచేసే ఫ్యాక్టరీ 14 లక్షలకు అమ్మివేశారన్నారు. ప్రభుత్వం దానిని కొనాలనే ఉద్దేశ్యంతో – ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసుకొని దానిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో దానికి వేల్యూ ఎక్స్‌పర్ట్స్‌తో ఎస్టిమేట్ వేయించాము. మేముకూడ బిడ్‌కు పంపాము. అదంతా పాత మెషినరీ; అది పనికివచ్చేదికాదు. అది తీసుకొన్న పెద్దమనిషి, దానిపైన ఇంకా ఎన్నో లక్షల రూపాయలు పెట్టవలసివుంది. ఆయన నష్టపడతాడనే మాట కూడ ఉంది. కొత్త మెషినరీ కొనాలి. మేము దాని వేల్యూ కట్టిస్తే – అది 10 లక్షలకంటె ఎక్కువ విలువ చేయలేదు. అందువల్ల దానిని విడిచిపెట్టాము. అది పోయినందువల్ల మనకు బాధ లేదు. మన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ హంగేరియన్ కొలాబరేషన్‌తో ఇంకో గ్లాస్‌ఫ్యాక్టరీ పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. మనం ఒకటికాదు, రెండు పెట్టుకొందాము, మూడు పెట్టుకొందాము. అందులో దోషం లేదు. మనం ప్రయివేట్ ఎంటర్‌ప్రయిజ్‌నుకూడ

ఎంకరేజ్ చేయాలి. అన్నీ మనమే కాజేస్తే ప్రయివేట్ ఎంటర్‌ప్రయిజ్ ఎక్కడ ఉంటుంది? ప్రయివేట్ ఎంటర్‌ప్రైజ్‌కుకూడ అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మనం ఇటువంటివి వారికి వదలిపెడుతున్నాము. స్టీల్ ప్లాంట్ గురించి చెప్పినారు. సెంట్రల్ సెక్టార్‌లో ఒక పెద్ద స్టీల్ ప్లాంట్ వైజాగ్‌లో పెట్టాలనే ప్రోగ్రామ్ ఉంది. అక్కడ వాటర్ ఉందా? ఎలక్ట్రిసిటీ ఏవిధంగా దొరికే అవకాశం ఉంది?- మొదలైన వివరాలన్నీ ఇన్‌వెస్టిగేషన్ జరుగుతున్నది. అది నాలుగవ ప్లానులో పెట్టాలని అనుకొంటున్నారు. అది చాలా పెద్ద స్కీము. జమ్‌షెడ్‌పూర్ కన్నా పెద్ద స్టీల్ ప్లాంట్. 120 కోట్ల ఖర్చుతో రెండున్నర మిలియన్ టన్నులు ప్రొడ్యూస్ చేసే స్టీల్ ప్లాంట్ పెట్టాలనుకొంటున్నారు. అది వస్తే మన ఆంధ్రుల అదృష్టం అనుకోవాలి. బహుశా వస్తుందని నేను ఆశిస్తున్నాను. మొన్న సుబ్రహ్మణ్యంగారు వచ్చినపుడు వారు ఈ విషయం చెప్పినారు. 4 వ ప్లానులో వచ్చే స్టీల్ ప్లాంట్ ఆంధ్రకు ఇస్తామని, వైజాగ్‌లో పెడతామని—దానికి తగిన లాండ్ వసతి, నీటివసతి, వగైరా చూడమని వారు చెప్పిన తక్షణమే ఆఫీసర్స్‌ను పిలిచి, అక్కడ నీటిపదుపాయం, స్థలం వగైరాలను గురించి చర్చించి, వెంటనే కేంద్రప్రభుత్వంవారికి రిప్లయి వ్రాశాము. లాండ్ ఇస్తామని, వాటర్ ఇస్తామని, కావలసిన ఎలక్ట్రిసిటీ ఇస్తామని వారికి వ్రాశాము. వ్రాయటమేగాక, నేను 15 రోజులక్రితం ఢిల్లీ వెళ్ళినపుడు నేను వారితో స్వయంగా మాట్లాడాను. ఆ లాండ్ గురించి, వాటర్ గురించి మేము పంపిన పేపర్స్ అందినవా, అని అడిగాను. అవి వచ్చాయన్నారు. ఆ స్టీల్ ప్లాంట్ తప్పకుండా వైజాగ్‌కు వస్తుందని వారు గట్టిగా చెప్పారు. పెద్దమనుష్యులు చెప్పినపుడు నమ్మాలి. అది వస్తుందని మనం ఆశ పెట్టుకోవాలి. అటామిక్ పవర్ స్టేషన్ మనకు వచ్చేది మద్రాసుకు పోయిందన్నారు. ఇంకో పవర్ స్టేషన్ పెట్టాలనే ఆలోచన కేంద్రానికి ఉన్నది. అది మనకు కావాలని వ్రాస్తున్నాము. దాని విషయంలో మేము ఆశ విడవలేదు. రెండవది పెడతారన్నారు; ఆ రెండవదైనా మన రాష్ట్రంలో పెట్టాలని వ్రాశాము. అది వచ్చేవరకు వ్రాయవలసివుంటుందని అనుకొంటాను. ఈ plan లో Cement Factories కు గాని, Spinning mills కు గాని ఎన్నో licences దొరికినాయి. ఇక్కడనుంచి Central Government కు జిల్లాల వారిగా recommend చేసినాము. అన్ని industries కేంద్రంలో పెట్టుకుంటున్నారు. హైదరాబాద్ చుట్టూ పెట్టుకుంటున్నారు. లేకపోతే విజయవాడ చుట్టూ పెట్టుకుంటున్నారు అని కాకుండా ప్రతి District కు ఒక్కొక్కటిచొప్పున recommend చేసినాము. 18 spinning mills private sector లో యిచ్చినాము. Private వాళ్ళను encourage చేయడంలేదు అని గౌరవసభ్యులంతా అన్నారు. 18 mills వస్తున్నాయి. వాళ్ళను encourage చేయకపోతే యింకేమి ఉన్నది. అంతా మేమే

పెట్టాలనికాదు. పెద్దపెద్ద industries ప్రైవేటువాళ్లకు యిస్తున్నాము. 18 mills recommend చేసినాము. Sanction అయి licences దొరికినాయి. కొంతమంది అప్పుడే తయారీలో ఉన్నారు. కొంతమంది land తీసుకున్నారు. కొంతమంది advertise చేసినారు. Companies float చేసినారు. ఈ 18 spinning mills వచ్చినట్లయితే ఎంతో బాగా ఉంటుంది. నరసారెడ్డిగారు చెప్పినారు అదిలాబాద్‌లో ఉన్న spinning mills ను యింకెక్కడికో మార్చాలి అని owner అనుకుంటున్నాడు, మార్చనివ్వవద్దు అని. మార్చవద్దని చెప్పడమేకాదు, మార్చడానికి వీలు లేదని ఖచ్చితంగా వ్రాశాము. మేము permission యివ్వము అనికూడ చెప్పినాము. అదిలాబాద్ అడవిప్రాంతం, backward area. ముఖ్యంగా backward area ను develop చేయాలనే దృష్టితోనే మేము అక్కడ యిచ్చినాము. స్పష్టంగా చెప్పడమే కాకుండా change చేయడానికి వీలులేదని, అక్కడనే పెట్టాలని వ్రాతమూలకంగా యిచ్చినాము. వారుకూడ అక్కడనే ప్రయత్నం చేస్తున్నారు. Land వగైరా తీసుకున్నారు. అక్కడ కొంతమందితో నేనే స్వయంగా చెప్పినాను. మీకు industry వస్తుంది, వీరికి సహాయం చేయండి అని చెప్పినాను. ఆవిధంగానే జరుగుతున్నది. ఒక్క అదిలాబాద్ విషయమే కాదు. ఏ spinning mill ఏ జిల్లాకు మేము sanction చేసినామో, వారెవరైనా ఎక్కడికైనా మార్చుకుంటాము అంటే మార్చుకోడానికి వీలులేదని, permission యివ్వమని చెబుతున్నాను. Small scale industries విషయం చెప్పితాను. Industrial estates పెట్టినాము. Industrial estate లో కూడ outside చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకుంటాము అంటే తగిన సౌకర్యాలు చేస్తూనే ఉన్నాము. ఈమధ్య Power shortage వచ్చినది. దానికి Industrial estate లో క్రొత్త క్రొత్త units start చేసినట్లయితే power యివ్వవద్దు అనేది ఒకటి ఉండేది. మన ముఖ్యమంత్రిగారు officials ను పిలిచి ఒక conference పెట్టుకొని, యిది ఏమి అన్యాయం, Industrial estates మనం పెట్టి మన unit లో వారు వచ్చి start చేస్తాము అంటే improve అయ్యేవరకు ఆగండి అని చెప్పడం న్యాయంకాదు, Priority Committee ఏదైతే scrutinise చేయాలో ఆ scrutiny committee కి పోనివ్వవద్దు. అక్కడ ఉండే units లో ఎవరైనా క్రొత్త industries పెట్టుకుంటామంటే తప్పకుండా power యివ్వాలనే order యివ్వబడింది. ఇటువంటి యిబ్బందులన్నీ తొలగించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. ఇప్పుడున్న Industrial estates అన్నీ బాగానే నడుస్తున్నాయి. విశ్వనాథంగారు చెప్పినట్లు ఏదో ఒక industrial estate లో కొంత యిబ్బంది ఉంటే ఉండవచ్చు. అటువంటి యిబ్బందులను తొలగించాలి. Industrial estates ఉండే officers కు courtesy లేదు, sympathy లేదు అని చెప్పినారు. అటువంటివి

మా దృష్టికితెస్తే తక్షణమే ఆ industrial estate నుంచి ఆ officer ను transfer చేయడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నది. నామటుకు నేను చెబుతున్నాను. Sympathy లేదు, cruel గా treat చేస్తున్నాడు, mannerless గా ఉన్నాడు అనే విషయాన్ని నా దృష్టికితెస్తే తప్పకుండా అక్కడనుంచి officer ను తక్షణమే transfer చేస్తానని హామీ యిస్తున్నాను. Industries లో Regional imbalance పోగొట్టుకోవాలని అనుకుంటున్నాము. Central Government కూడ Madras లో గాని, మహారాష్ట్రలోగాని, U. P. లోగాని, బీహార్ లోగాని పెడుతున్నారు. అన్ని states లో పెట్టడంలేదు. అక్కడకూడ imbalance ఉన్నది. మొట్టమొదట మన State లో imbalance తీసివేసుకున్న తరువాత Central Government వారిని అడగడం న్యాయం. మనం తీసివేసుకోకుండా Central Government వారిపైన నింద వేస్తే బాగా ఉండదు. ముఖ్యంగా Backward Districts లో industries ను బాగా అభివృద్ధి చేయాలి. అనంతపురం మొదలైన జిల్లాలు వర్షపాతం లేకుండా కరువు కాటకాలతో బాధపడుతూ ఉంటాయి. అటువంటి ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే దృష్టి మనకే కాదు, Central Government కు కూడ ఉన్నది కేంద్ర ప్రభుత్వం తరఫునుండి మూడు industrial pilot projects ఈ సంవత్సరం మనకు sanction చేసినారు. ఈ pilot projects ఎక్కడ పెట్టమంటారు అని మమ్మల్ని అడిగినారు. మేము ఒక నిర్ణయానికి వచ్చి ఆదేశం [illegible]. ముఖ్యంగా కరువు కాటకాలకు గురి అయిన జిల్లాలు అనంతపురం, నల్లగొండ మొదలైన జిల్లాలలో ఈ 3 projects పెట్టాలని suggest చేసినాము. 20 లక్షల రూపాయలు ఒక్కొక్క ప్రాజెక్టుకు కేటాయించబడ్డది. చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని బాగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఖాదీబోర్డు విషయం విశ్వనాథంగారు తదితర పెద్దలు చెప్పినారు. ఖాదీబోర్డు ఎట్లా నడుస్తున్నది? దీనికి audit లేదు అన్నారు. Audit ఉన్నది నేను తరువాత చెబుతాను. అన్నీ వ్రాసి పెట్టుకున్నాను. ఏమైనప్పటికీ ఖాదీని బాగా improve చేయాలి. ఖాదీబోర్డు తరఫు నుంచి కొన్ని చిన్నచిన్న పరిశ్రమలుఉన్నాయి. ఖాదీప్రోగ్రామ్ అంతా పల్లెటూళ్ళల్లో ఉంటుంది పల్లెటూరిప్రజలకు బాగా అనుకూలంగాఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇదంతా చేస్తున్నాము. Leather industry విషయం కొంతమంది చెప్పినారు. రామారావు గారుచెప్పినారు, వారే Advisory Board కు Chairman గా ఉన్నారు వారు ఎందుకు మాట్లాడినారో ఆశ్చర్యం కలిగింది. వారే Vice-Chairman గా ఉండి యిదంతా నడిపిస్తున్నారు. నేను Minister గా, Chairman గా ఉన్నప్పటికీ కార్యకలాపా లన్నీ వారే నడిపిస్తున్నారు. Adhoc Board ఉంటే అది తీసివేసి Advisory Board వేసి బాగా నడిపించాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. తక్షణం 11 లక్షల రూపా

యలు sanction చేసినాము. Financial year end అవుతున్నది కనుక దీనికి డబ్బు ఖర్చుపెట్టాలి, లేకపోతే ఖర్చు కానట్లుగా lapse అవుతుందేమోనసే భయంతో sanction చేసినాము. కొన్ని schemes తీసుకున్నాము. ఏలూరులో ఉన్న leather industry కే చాల డబ్బు ఖర్చు పెడుతున్నాము. ఈ సంవత్సరం బాగా డబ్బు కేటాయించినాము. Industrial Estates లో ఈ సంవత్సరం Co-operative Industrial Estates అనేవి క్రొత్తగా పెట్టబోతున్నాము. దానికి sanction కూడ అయిపోయింది. ఇది క్రొత్తపద్ధతి ఏ రాష్ట్రంలోలేదు. నేను మొన్న మద్రాసుపోయి నప్పుడు అక్కడి Industries Minister తో చర్చించినాను. ఇది మంచి పద్ధతి, మేము కూడ start చేయాలని land acquire చేసినాము అని చెప్పినారు. Bombay లో కూడ ఒకటి start చేస్తున్నట్లున్నది. ఇది క్రొత్త scheme. Co-operative Industrial Estate అనేది సనత్‌నగర్ దగ్గర start చేయబోతున్నాము. క్రొత్త పద్ధతులపైన సహకారోద్యమాన్ని బాగా మీదికి తీసుకుపోవాలి అన్నప్పుడు Industrial field లో కూడ యిటువంటిది చేస్తే బాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. శ్రీ నారాయణరెడ్డిగారు ఒక clear policy లేదు అని చెప్పినారు. Book లో 38 వ పేజీలో last paragraph చదివి చెప్పినారు. 'It should however, not be forgotten that the real progress and prosperity of the people would depend more on the development of medium and small scale industries than on major industries. Government have therefore decided to take every possible step to foster and encourage growth of medium and small scale industries in the State in particular.' ఈ sentence ను తీసుకొని పెద్ద industries కు ప్రాముఖ్యత యివ్వడంలేదు. ఏమైనా medium industries గురించే మాట్లాడుతున్నారని చెప్పినారు. దాని అర్థం అదికాదు. మన రాష్ట్రంలో చిన్నచిన్న వాళ్లు చాలమంది ఉన్నారు. 50 వేలు, లక్ష, 2 లక్షలు, రు. 4 లక్షలు పెట్టుబడి పెట్టేవారు ఎక్కువ ఉంటారు. కనుక వీళ్ళకు సౌకర్యం కలుగచేయడానికి చిన్న చిన్న పరిశ్రమలు, medium industries బాగా అభివృద్ధి చేయాలనే దృష్టితప్ప large industries వద్దనికాదు, ఒకరు చెప్పినారు. Chief Minister కూడ అదేవిధంగా చెబుతారు. చీఫ్ మినిస్టర్ గారికి large industries మీద నమ్మకం లేదా ? అన్నారు. అది కాదు. అపార్థం చేసుకుంటు న్నారు. ప్రభుత్వానికి ఒక policy తప్పకుండా ఉండాలి. ఇదే policy. Large industries తప్పకుండా encourage చేస్తాము. Private enterprise ను కూడ encourage చేస్తాము. రాష్ట్రంలో 10 మంది కోటీశ్వరులకు 10 industries యిస్తే అంతా 10 మంది చేతులలోనే ఉంటుంది. రాష్ట్రంలో చిన్నతరహావాళ్ళు చాల

మంది ఉన్నారు. 1000 మంది చిన్నవాళ్లు ఉంటే వీళ్ళు అభివృద్ధి చెందుతారనే దృష్టితోనే medium industries, small scale industries encourage చేస్తున్నాము గాని, Chief Minister గాని, ప్రభుత్వంగాని large industries కు వ్యతిరేకంగా ఉన్నది అనేటటువంటిది...

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: దేనికి priority యిస్తారు? మన కాన్‌సెన్‌ట్రేషన్ దేనిపైన వుంటుంది?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య: అందరిపైన వుంటుంది. కోటీశ్వరులే కాదు, పేదవారుకూడ దేశమంతటా వున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసు. అందరినీ అభివృద్ధిలోనికి తీసుకురావలయుననే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. భారీ పరిశ్రమలవలెనే చిన్నపరిశ్రమల అభివృద్ధికి కూడ ప్రభుత్వం యితోధికంగా కృషి చేస్తుందని మనవి జేస్తున్నాను.

అధ్యక్షమహాశయా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికిగాను ఉద్దేశించబడిన మరొక చిన్న స్కీముగూర్చి మనవిజేస్తాను. పదిలక్షల రూపాయిలతో ప్రయోగాత్మకంగా ఒక స్కీము అమలుజరపవలయునని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఇది చిన్న చిన్న వారికి అనేకమందికి చాల సహాయకారిగా వుండగలదని ఆశిస్తున్నాను. దీనికి పదిలక్షల రూపాయిలు అవుతుందని అంచనా వేశారు.

అలాగే బీదవారికి సహాయం జరిగేందుకుగాను ముస్లిం వక్ఫుబోర్డుకు లక్షాయాభై వేలు యిస్తున్నాం వారుకూడ కొన్ని పరిశ్రమలను స్థాపిస్తున్నారు. నేను కూడ వెళ్ళి చూశాను. చిన్నవి అయినప్పటికి, చక్కగా పనిచేస్తున్నవి. ఐ.సి.యస్. డబ్ల్యు. వారికి కూడ కొంత డబ్బు యిస్తున్నాం. వారుకూడ కొంతవరకు చేస్తారని ఉద్దేశం. ఈ సమయంలో గోల్డ్‌స్మిత్స్ పరిస్థితి కూడ ఆలోచించవలసి యున్నది. పాపం, వారిది చాలా విచారకరమైన పరిస్థితి. ఈ అవాంతరపరిస్థితివలన వారికి చాలా దెబ్బతగిలినది. గోల్డు కంట్రోలువలన ఎవరూ నొమ్ములు చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో వారికి వృత్తి లేకుండాపోయింది. ముఖ్యమంత్రిగారు వారి మీటింగుకు వెళ్ళి వెంటనే ఎనౌన్స్ చేశారు. దీనిలోనుండి రెండున్నరలక్షల రూపాయిలతో ఒక స్కీము తయారుజేసి వారి నిరుద్యోగము పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక్కసారి వారి నిరుద్యోగము తీరడం కష్టంకావచ్చును. కాని, వారికి సహాయం చేసే ఉద్దేశముతోనే రెండున్నర లక్షల రూపాయిలు కేటాయించాముని, ఆ స్కీము తప్పక అమలుజరుగుతుందని మనవిజేస్తున్నాను.

పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు లార్జ్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ఎంకరేజ్ చేయడంలేదన్నారు. మరి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎందుకు ఏర్పాటు చేశామో ఒకసారి ఆలోచించవలసినదిగా వారిని కోరుతున్నాను. లార్జ్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ఇంప్రూవ్ చేయడానికే యిది ఏర్పాటయింది. అది అందుకు అవసరమైన కృషిని చేస్తున్నదని మనవిచేస్తున్నాను. మీడియం అండ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గూర్చి మరొక విషయంకూడ చెప్పారు. మెరీన్ డీసెల్‌ఫ్యాక్టరీ వెళ్ళిపోయింది అన్నారు. అందులో మా ప్రయత్నలోపమేమీ లేదని మనవి చేస్తున్నాను. అది డిఫెన్సు డిపార్టుమెంటుకు సంబంధించినది. డిఫెన్సు డిపార్టుమెంటువారు ఏ స్థలములో దానిని ఏర్పాటుచేస్తే లాభదాయకమనుకుంటారో అక్కడనే ఏర్పాటు చేస్తారు. అందులో మన ప్రయత్నలోపమేమీ జరగలేదని మరొకసారి తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇది పోతేపోయింది. డిఫెన్సు డిపార్టుమెంటు ఇంకా ఏవైనా నిర్మించదలచుకుంటే వాటిని ఆంధ్రప్రదేశములో నిర్మించడానికి ప్రయత్నించవలసినదిగా వారికి వ్రాయడం జరిగింది. ఆ విధంగా మన ముఖ్యమంత్రిగారు డిఫెన్సు మంత్రిగారికి వ్రాశారు. దానినిగూడ గమనించవలసినదిగా సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: హెవీ ఆటోమొబైల్స్?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య: వాటి విషయంలో కూడా వ్రాస్తున్నాం. 'ఆఫీసర్సు అంతా హైదరాబాదులోనే కూర్చుంటున్నారు' అన్నారు సింగరేణి కాలరీస్, నిజాం షుగర్ ఫ్యాక్టరీస్ డైరెక్టర్సును యిక్కడనుండి తరలించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు ఆఫీసర్సు సిట్టింగ్ ఫీజు తీసుకోవడం గూర్చికూడ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. ఏ ఆఫీసర్ కూడ పాతిక రూపాయిలకు మించి తీసుకోవద్దని పెట్టాము. మిగతాది ప్రభుత్వానికే వచ్చేస్తుంది. అదికూడ వారు బాగా చదువుకొని ఆ సమావేశాలకు వెడతారనే ఉద్దేశముతో యివ్వడం జరుగుతున్నది. మిగతాది వారు ప్రభుత్వానికే జమ కడతారు. ఇంకొక విషయంకూడ వారు చెప్పారు. పూర్వం మనకు మూడు టెక్స్టయిల్ మిల్స్ వున్నాయి. ఇప్పుడు రెండే అయిపోయినవి అన్నారు. రాష్ట్రాల విభజనవలన ఒక మిల్లు మహారాష్ట్రకు వెళ్ళినది. ఆజంజాహి మిల్లు, డి. బి. ఆర్. మిల్లు, ఉస్మాన్‌షాహిమిల్లు మొత్తం మూడు యిదివరకు వుండేవి. నేనింతకుముందు చెప్పినట్లుగా రాష్ట్ర పునర్విభజనవలన ఒక మిల్లు మహారాష్ట్రకు వెళ్ళినది.

ప్రింటింగ్ ప్రెస్‌లో ఓవర్ స్టాఫ్ వున్నదన్నారు. నిజమే. ఒక ఇబ్బందివచ్చింది. రెండు రాష్ట్రాలు విలీనం కావడంవలన మొత్తం అక్కడి, యిక్కడి ఆఫీసర్స్ కలిపి అంతమంది అయినారు. అందులో కొంతమంది రిటైరైనతరువాత యీ యిబ్బంది తొలగుతుందని మనవి జేస్తున్నాను.

జి. సి. కొండయ్యగారు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ సర్వే చేశారా ? అన్నారు. చేశామని మనవి జేస్తున్నాను. టెక్నో ఎకనామిక్ సర్వే అనే పుస్తకాన్ని ప్రింట్ కూడ చేసి కొంతమంది యం.పి.లకు, ప్రెస్‌కు యివ్వబడింది. కొంతమంది యం.యల్.ఏ.లకు కూడా ఆ కాపీలు యివ్వబడ్డాయి. ఎక్‌స్ట్రా కాపీలు లేకపోవడం వలన అంతమందికీ యివ్వడం సాధ్యపడలేదు. అది చాలా పెద్ద వాల్యూమ్. ప్రింట్ చేయడం కష్టం. కొన్ని కాపీలు లైబ్రరీలో పెడుతున్నాము. గౌరవ సభ్యులు ఆ సర్వేకు సంబంధించిన వివరాలు పరిశీలించవచ్చునని మనవి జేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ : శాసనమండలి సభ్యులకు యిచ్చారు. మాకు ఇవ్వలేదు.

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య : జి. సి. కొండయ్యగారు యింకొక విషయాన్ని కూడా ప్రస్తావించారు. సిమెంటు కోటాలు తగ్గించివేశారు. నేఫాలో రోడ్లు వేస్తున్నారా ? అని అడిగారు. నేఫాలో యుద్ధం జరుగుతూ వుంటే డిఫెన్సు కార్యక్రమాలు విరివిగా జరగవలసిన అవసరముంటుంది. అందుకు సిమెంటు, ఐరన్ అవసరం చాలా వుంది. అందువలన పబ్లిక్‌కు కొంత యిబ్బంది దీనివలన ఏర్పడుతుందని మనవి జేస్తున్నాను.

నాగభూషణరావుగారు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ సర్వే జరిపి, ప్రతి సంవత్సరం నాలుగు జిల్లాలను పారిశ్రామికవంతం చేసుకుంటూ వెళ్ళమన్నారు. సర్వే జరిగిందని, అన్ని జిల్లాలనుగూర్చి ఆలోచించామని మనవి జేస్తున్నాను. అజం జాహి మిల్లుగూర్చి చెప్పారు. ఇంకొక విషయంకూడ వారు చెప్పారు. లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్‌ను తయారు జేసుకొనడానికి ట్రెయినింగ్ కోర్సులను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయమన్నారు. ప్రత్యేకంగా ఏ రాష్ట్రంలోకూడ అటువంటి ఇన్‌స్టిట్యూట్స్ లేవు. అక్కడక్కడ యూనివర్శిటీలలో యీ కోర్సులున్నాయి. మన ఆంధ్ర యూనివర్శిటీలో వుంది. ఆ కోర్సు పాస్ అయిన తరువాత లేబర్ ఆఫీసర్స్‌గా వెళ్ళడానికి అవకాశముంటుందని మనవి జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : 5 నిమిషాలలో ముగించండి.

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య : మంచిది. రామగోపాలరెడ్డిగారు సినిమాలుగాని, హోటల్సుగాని పెట్టడానికి మనవారు ముందుకు వస్తారుగాని పరిశ్రమలు పెట్టడానికి ముందుకురారు అన్నారు. సినిమా హాలు పెట్టిన మరుసటిదినం నుండే గిరాకీ బాగా వుంటుంది. ఇండస్ట్రీలు పెట్టితే 2-3 సంవత్సరాల తరువాత గాని లాభం రాదు. హోటళ్ళకు, సినిమాలకు గిరాకీ ఎక్కువగా వుండి తొందరగా లాభాలు వస్తాయి. రామగోపాలరెడ్డిగారు ప్రజలు సినిమాలు, హోటళ్లు ఎక్కువగా పెట్టకుండా పరిశ్రమలు స్థాపించునట్లు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

రామచంద్రరావు కల్యాణిగారు కొన్ని మామూలు విషయాలు చెప్పారు. వారు ప్రత్యేకంగా పవర్ లూమ్స్ గురించి చెప్పారు. మొన్న అశోక్ మెహతా ఆధ్వర్యాన ఒక పవర్ లూమ్ కమిషను వచ్చింది. ఈ విషయం ఆలోచనలో వుంది. హాండ్ లూమ్స్‌కు బదులు పవర్ లూమ్స్ పెట్టితే వీరికి దెబ్బ తగులుతుందా అనేదికూడ వుంది. మహారాష్ట్ర, మైసూరులలో పవర్ లూమ్స్ వున్నాయి. నారాయణఖేడ్ - బార్డర్ తాలూకాలో అక్కడ పవర్ లూమ్స్‌తో తయారుచేసిన బట్ట తెచ్చి చౌకగా అమ్మడంవల్ల యిక్కడివాటికి గిరాకీ లేకుండా పోతున్నది, యిబ్బంది వున్నది. పాలసీలో ఏమైనా మార్పు చేయాలా అనేదికూడ ఆలోచనలోవుంది. మేము యింకా ఒక నిర్ణయానికి రాలేదు. ఇన్ని సంవత్సరాల నుంచి హాండ్ లూమ్స్ అభివృద్ధిచేయాలి, వారి ఆర్థికపరిస్థితి బాగుచేయాలి అని ఎంత ప్రయత్నం చేసినా ఏవరేజి చూస్తే నెలకు 30-40 రూపాయల ఆదాయంకంటె ఎక్కువ రావడంలేదు. పవర్ లూమ్స్‌తో పనిచేసేవారికి సుమారు నెలకు నూట ఇరవై రూపాయలు గిడుతోంది. ఏకదమ్మున కాకపోయినా ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ వేసుకొని పవర్ లూమ్స్‌ను ఇంట్రడ్యూస్ చేయాలనే ఆలోచన వుంది. అన్ని గ్రామాలలోను పవర్ లూమ్స్ పెట్టాలంటేకూడ సాధ్యం కాదు. పవర్ కావాలి. మనకు గ్రామాలలో పవరు లేదు. పవర్ లూమ్ సొసైటీలు ఫారం చేసి ఇతరుల కివ్వకుండా పది, ఇరవై మంది వీవర్స్‌కు యిస్తే బాగుంటుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగవుతుంది అనే ఆలోచనకూడ వుంది కాని ఇంతవరకు ఏమీ నిర్ణయం మాత్రం తీసుకోలేదని చెబుతున్నాను. జె. ఎల్. ఎన్. చౌదరిగారు ఆంధ్ర తెలంగాణాలలోని అనేక్కు సొసైటీలను అమాల్గమేట్ చేయాలన్నారు. ఆ ప్రయత్నం కూడ జరుగుతోంది. కృష్ణంరాజబహదూర్‌గారు చెప్పారు. సత్యనారాయణగారు సింగరేణి విషయం చెప్పారు. శ్రీరామమూర్తిగారు గూడూరు సిరిమిక్ ఫ్యాక్టరీ లాభంగా లేదన్నారు. అక్కడ ఇన్సులేటర్స్ తయారు చేస్తున్నాము కనుక లాభం రాలేదు. ఇప్పుడు ఆ ప్రోగ్రామ్ తీసేశాము, శానిటరీ ఫిటింగ్స్ మాత్రమే తయారు చేస్తు

న్నాము కనుక ఇప్పుడు లాభం రావచ్చునని చెబుతున్నాను. గున్నయ్యగారు వారి జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీ, జూట్ ఫ్యాక్టరీ — అన్ని ఫ్యాక్టరీలుకూడ పెట్టమన్నారు. వాస్తవంగానే పెట్టాలి. అది వెనుకబడిన జిల్లా. ఒకేసారి అన్నీ పెట్టాలంటే సాధ్యం కాదు. కనుక, నిదానంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. నారాయణరెడ్డిగారు ఇండియన్ ఎయిర్ లైన్ కార్పొరేషను వర్కుషాపు తీసేశారని ఏదో చెప్పారు. మన ప్రతినిధి అహమద్ మొహిద్దీన్‌గారు సెంటరులో వున్నారు, వారు యీ విషయం చూచుకుంటారనుకుంటాను. నారాయణరెడ్డి గారిట్లా అన్నారని నేను వ్రాస్తాను, వారు చూస్తారు అనుకుంటున్నాను. పి. నరసారెడ్డిగారు తెలంగాణా రీజినలు కమిటీనుంచి డబ్బు యిస్తే ఇండస్ట్రియల్ ఎస్టేటుకు ఖర్చు కాలేదన్నారు. నిజమే, ఖర్చు కాలేదు. డబ్బు యిచ్చినా, తగినంత స్టాఫ్— ప్లాను చేయడానికి ఇంజనీర్లు లేనందువల్ల యిబ్బంది కలిగింది. క్రిందటి సంవత్సరం మిగిలిన డబ్బు, యీ సంవత్సరంలో వచ్చిన డబ్బు కూడ తప్పకుండా యిప్పుడు ఖర్చు చేస్తామని చెబుతున్నాను. పూల సుబ్బయ్యగారు మార్కాపూరులో స్లేట్ ఫ్యాక్టరీ విషయం చెప్పారు. అక్కడ పని జరుగుతోంది. ఉవాసీగారు నాలుగింట మూడవవంతు డబ్బు—వాక్ఫ బోర్డుది — ఖర్చు కాలేదన్నారు. అది వాస్తవం కాదు. అంతాకూడ ఖర్చయిందని చెబుతున్నాను. కాకాని వెంకటరత్నంగారు ఫర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు యివ్వాలన్నారు. ఆ నిర్ణయం తీసుకున్నట్లుగా నాకు జ్ఞాపకం వుంది. మైనింగ్ కార్పొరేషను కంట్రాక్టులు పిలిచి యిస్తున్నారన్నారు. అదేమీ లేదు. వెంకన్నగారు మాట్లాడారు. సర్వేశ్వరరావుగారు లెదర్ పరిశ్రమను ఏలూరులో అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ లెదర్ ఇండస్ట్రీకి బాగా అవకాశం వుంది. వారు కాకులు, గద్దలులా లెక్కలు వేస్తున్నారన్నారు. కాని మనం మనుషులం. ఇక్కడ కాకులు, గద్దలు లేవు. మనుషులు తయారుచేసిన లెక్కలు సరిగానే వుంటాయని చెబుతున్నాను. సభ్యులంతా బాగా మాట్లాడారు. ఈ కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని యీ డిమాండును ఆమోదించవలసిందిగా ప్రార్థిస్తూ, సమయం యిచ్చిన మీకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

**శ్రీ వంకా సత్యనారాయణ :** స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విషయంలో — పశ్చిమగోదావరి జిల్లా అజ్జరంలో కంచర పరిశ్రమ, పెనుగొండలో ట్రింక్ అండ్ బకెట్ ఇండస్ట్రి వున్నది. వారికి కోటాలివ్వడంలో యిబ్బంది వున్నది, అక్కడ వేలకొలది వర్కర్స్ పని చేస్తున్నారు. ఇత్తడి, ఇనుము అందేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. సీతారామయ్య : కేంద్రప్రభుత్వంవారు కరువుకాటకాలున్న ప్రాంతాలలో మూడు పైలట్ ప్రాజెక్టులక్రింద ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ప్రారంభించాలని రాష్ట్రమునకు తెలియచేసిందని చెప్పారు. చిత్తూరుజిల్లా పశ్చిమభాగాన మదనపల్లి, పుంగనూరు, వాయిల్పాడు తాలూకాలలో ఏలాంటి పరిశ్రమలుకూడ లేవు. తూర్పు భాగంలో కొన్ని ఇండస్ట్రియల్ ఎస్టేట్సు పెట్టారు. ఈ మూడు ప్రాజెక్టులలో ఒకటైనా మదనపల్లిలో ప్రారంభించటానికి మంత్రిగారు యోచన చేస్తారా?

శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి : మంత్రిగారు పవర్ లూమ్స్ విషయంలో ఏమి నిర్ణయం తీసుకున్నారో చెప్పలేదు. అశోకమెహతా కమిటీకూడ వచ్చింది. వారికి ఏమి చెప్పారోకూడ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : ప్రయివేటు ఎస్టేటుకు సంబంధించి ఏలూరులో నీటిసప్లయిలేక యిబ్బంది పడుతున్నారు. లెక్కల విషయంలో అది నేను చెప్పినది కాదు. వారు ఏర్పాటుచేసిన ఇకోనో ఎకనమిక్ సర్వేవారు, ప్రొఫెసరు రామనాథంగారు కూడ యీ లెక్కలు డిఫెక్టివ్‌గా వున్నాయని స్పష్టంగా ఆ పుస్తకంలో చెప్పారు.

శ్రీ పి. సత్యనారాయణ : ప్రాగాటూల్సులో 20 మంది పనివారిని రిట్రెంచ్ చేయడం విషయంలో కార్మికసంఘం ఒప్పుకున్నదని అగ్రిమెంటు ఉన్నదని అన్నారు. అది నిజంకాదు. డిసెంబరులో మానేజిమెంటుకు వర్కర్లకు జరిగిన ఒప్పందానికి భిన్నంగా ఈ రిట్రెంచిమెంటు జరిగింది. దానిపై లేబరు కమిషనరుగారి సంతకంకూడా ఉంది. ఈ విషయం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యర్. రామగోపాలరెడ్డి : హైదరాబాదు కెమికల్ ఫర్టిలైజర్సు బోధన్‌వారికి లోభం రెండువేలు, కమిషన్ రెండులక్షలు ఇచ్చారని దానిని కేన్సిల్ చేసి డైరక్టుగా అమ్మాలని మనవిచేశాను. దానినిగురించి చెప్పగలరా?

శ్రీ జి. సి. వెంకన్న : అనంతపురంజిల్లా ఉరవకొండలో Co-operative Cotton Growers' mill రెండుసంవత్సరాలక్రితం రిజిష్టర్ అయినదని విన్నాము. దానినిగురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ కాశాని వెంకటరత్నం : Police Flying Squad iron ore లారీలను పట్టుకున్న సందర్భంలో 5 టన్నులు అని వ్రాసినచోట 7 టన్నులున్నట్లు తెలుస్తోంది. అదనంగా ఉన్నసరుకు ఏమవుతున్నది? Enquiry చేయిస్తే బయటపడుతుంది.

శ్రీ వి. వి. కృష్ణంరాజ బహదూర్ : నిన్న నేను మాట్లాడుతూ textiles తరువాత ప్రధానమైన sugar industry లో molasses control చేయడం ప్రధానమైనసమస్యఅని లక్షలాది కుటుంబాలకు సౌకర్యాలు చేయవలసిఉంటుందనిచెప్పాను. మంత్రిగారు నాపేరు mention చేశారుకాని ఆవిషయమై ఏమీ చెప్పలేదు.

శ్రీ కె. శీతయ్యగుప్త : సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేటులో industrialists కోటా దొరక్క బాధపడుతున్నారు. గవర్నమెంటు కోటా ఇచ్చినా raw material చిక్కడంలేదు. స్పెషల్ ఆఫీసరును ఏర్పాటుచేసి అయినా తొందరగా వచ్చేటట్లు శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Capital investments కు ఇచ్చిన వాటిలో road transport కూడా ఉంది. Heavy Electricals కు 28 లక్షలు చూపించారు. అది మనం ఖర్చుచేస్తున్నామా ? లేక సెంట్రల్ గవర్నమెంటు ఖర్చు చేస్తున్నదా ? అది సెంట్రల్ గవర్నమెంటు ప్రాజెక్టు కాదా ?

డాక్టర్ ఎమ్.ఎన్. లక్ష్మీనరసయ్య : అధ్యక్షా, Raw materials విషయంలో shortage ఉందని నాకు తెలుసును. మన ఆఫీసరును అక్కడపెట్టి శీఘ్రంగా వచ్చేటట్లు చేయాలని అన్నారు. మన Director of Controlled Commodities పెడుతూనేఉంటాడు. అక్కడకు పోయి లైసెన్సుల విషయంలో ప్రయత్నం చేస్తూనేఉంటాడు. కాని చాలామంది industrialists ఉంటారుకాబట్టి ప్రయారటీ ప్రకారం ఇస్తూంటారు. శీఘ్రంగా రావడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. పైలట్ ప్రాజెక్టు చిత్తూరుజిల్లాలో పెట్టాలని అన్నారు. ఈసంవత్సరం కూడే ఇచ్చారు మరల ఇస్తూంటారు. వెనుకబడిన జిల్లాలకు కరువుప్రాంతాలకు ఇవ్వాలని ఉద్దేశంకాబట్టి చిత్తూరుజిల్లాకుకూడా వస్తుందనే మనవి చేస్తున్నాము. ఇపుడు ఇవ్వలేదుకాని తరువాత రావచ్చును. పవర్‌లూమ్సు విషయంలో మేము ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోనలేదు. Weavers కు అనుకూలంగా వుండాలనే మా ఉద్దేశం. అందరిని cousult చేసి నిర్ణయం తీసుకుంటాము. ఏలూరు ఇండస్ట్రియల్ ఎస్టేటులో water supply లేదని అన్నారు. రెండుసార్లు పోయాను. చెరువుబావులవల్ల water supply చేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు ఉన్నది. ప్రాగాటూల్సు విషయంలో consult చేసారని అన్నాను కాని consent ఉందని కాదు. Consult చేశారని వారి రిపోర్టులో వుంది. మన ఆటమోబయిల్సులోవున్న కంపెనీకాదు. ఏమైనావుంటే మన ఉపాధ్యక్షులుకూడా అక్కడ డైరక్టరుగా ఉన్నారుకాబట్టి వారికి చెబుతాను చూచుకోవాలని. గోధన్ ఫర్టిలైజర్లలో రెండులక్షల రూపాయలు కమిషన్ ఇస్తున్నారని చెప్పారు.

అది పాతకాలం అగ్రిమెంటు time అయిపోతోంది. అయిపోయిన తరువాత review చేయవలసివస్తుంది. ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్‌లోనికి వెళ్ళిందికనుక అపుడు ఆలోచిస్తాము. కమీషన్ ఎందుకు, కంపెనీ తరఫున ఎందుకు distribute చేయకూడదనే ఆలోచన నాకూఉంది. అనంతపురం జిల్లాలోని Cotton Growers Mill గురించి కనుక్కొని చెబుతాను Off hand గా చెప్ప లేను. కాకాని వెంకటరత్నంగారు చెప్పినట్లు, 5 టన్నులు అనిఉంటే 7 టన్నులు ఈ విధంగా ఎక్కువ పోతున్నట్లు మాకూ తెలిసింది. కొన్ని పట్టుకున్నారు. లారీవాళ్ళను ప్రాసిక్యూట్ చేశారు. Fine పడింది. అదంతా ఎక్కడకుపోయింది, మిగతావారిని ఏమిచేయాలనేది ఉంది. ఆలోచనచేసి తగుచర్యలు తీసుకుంటామని చెబుతున్నాను. కృష్ణంరాజు బహదూర్‌గారు మోలాసెస్‌గురించి చెప్పారు. ఆ విషయమై details కనుక్కుంటాను. Heavy Electricals కు ఖర్చు కేంద్రమే పెడుతోంది. అయినప్పటికి land, water supply ఇటువంటివి కొన్ని మనం పెట్టవలసివుంది. ప్రాజెక్టుఖర్చు కేంద్రమే భరించినా ఇటువంటిఖర్చు మనమే చేయవలసివుంది.

## *Demand No. XXIV. — Industries Rs.* 1,72,48,100.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

నెల్లూరు జిల్లా దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి తాలూకాలు చాలా వెనుక బడిన తాలూకాలు. ఈ తాలూకాలలో కనీసము చిన్న పరిశ్రమలు 'ఇటుక, అగ్గి పెట్టెలు, చాపలు మొదలైన' నెలకొల్పకపోవు విధానమును విమర్శించుట.

The cut motion was negatived

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

చేనేతకార్మికులు, నిరుద్యోగమువల్లను, అధిక నూలుధరలవల్లను, రసాయనిక రంగుల ధరలవల్ల, తయారు అయిన బట్టలు అమ్ముడుపోనందువల్లను, మిల్లులలో పోటీపడలేక నానా యిబ్బందులకు, నిత్యవస్తువులకు లోనగుతుంటే ప్రభుత్వము వారి జీవనోపాధికి తగు చర్యలు తీసుకోనందుకు.

The cut motion was negatived

Smt. A. Kamala Devi pressed for a division.

The House divided: Ayes-32 Noes-94 Neutrals-Nil

The cut motion was negatived

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries. by Rs. 100/-

For not allotting 50% of the Coal quota to the Guntur District Tobacco Growers and Consumers Cooperative Society Limited to be supplied to the Tobacco barns in Guntur District.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

సింగరేణి కాలరీస్ కంపెనీ హెడ్డాఫీసును హైదరాబాదు నుండి కొత్తగూడెముకు తరలించుటద్వారా దుబారా నరికట్టుటకు పూనుకొనని ప్రభుత్వ చర్యను విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100.

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో ఆముదపు మిల్లు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి యింతవరకు పని ఆరంభించకపోవడం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100.

దేవరకొండ తాలూకాలో కుమ్మరి పనివారల పారిశ్రామిక సహకార సంఘము ఏర్పాటుచేసి 8 సంవత్సరాలు గతించినప్పటికి కార్మికులకు గ్రాంటు ధోర కకపోవటం గురించి చర్చించుటకు గాను.

The cut motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 1,72,48,100 for Handicrafts Advisory Board by Rs. 100/-

పని విధానము గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

భువనగిరి, వాడపల్లి స్థలాల్లో సిమ్మెంటు ఫ్యాక్టరీ ఎర్రవెళ్ళిలో గాజుల ఫ్యాక్టరీ మరియు దేవరకొండలో ఆముదాల ఫ్యాక్టరీ నిర్మాణం జరుపుటలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

కాటేజ్ ఇండస్ట్రీస్ మరియు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పని విధానమును గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

ఎక్స్పోర్టు సెక్షను పేరుతో హైదరాబాదు ఎంపోరియమ్‌లో పనిచేయు యూనిటు గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్‌లో తోళ్ళ పరిశ్రమను అభివృద్ధి చేయుటకుగాను, గౌరవనీయులైన నాయుడమ్మగారి అధ్యక్షతన ఒక హైపవర్ కమిటి సమగ్రమైన ఒక మాస్టర్ ప్లాను ప్రభుత్వానికి సమర్పించి దాదాపు సొల్గు సంవత్సరాలు నడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ప్లాను ప్రకారంగా కార్యక్రమము నడిపించనందులకు.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

For not providing a heavy industry in the district of Kareem Nagar to meet unemployment among the Agriculture labour.

The cut motions were negatived

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100.

ఆంధ్రలో పరిశ్రమాభివృద్ధి ఆశాజనకంగా లేనందున.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

To urge the Government to examine the proposals to locate 1. Paper Industry and 2. Pig Iron Factory in Kurnool District in view of the availability of large quantities of raw materials.

To reduce the allotment of Rs. 1,72,48,100 for Industries by Rs. 100/-

The urge the Government to organise and locate a Cooperative Sugar Factory in Nandyal Taluk in Kurnool District.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

To discuss the failure of the Government to secure the location of the Nuclear Thermal Station at Sreesailam in the State.

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

To impress upon the Government to start an industrial school at Sattenapalli.

The cut motions were negatived

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 1,72,48,100/- for Industries by Rs. 100/-

To criticise the Government for not providing sufficient funds for the Industries and reducing the amount.

The cut motion was negatived

Sri Vavilala Gopalakrishnayya pressed for a division

The House divided : Ayes- 33; Noes- 96.

The cut motion was negatived

*Mr. Speaker :* The question is

"That the Government be granted a sum not exceeding Rs. 1,72,48,100 under Demand No. XXIV- Industries"

The motion was adopted and the Grant made.

*Mr. Speaker :* The question is.

"That the Government be granted a sum not exceeding Rs. 3,66,57,700 under Demand No. XLV- Capital Outlay on Industrial Development"

The motion was adopted and the Grant made

*Demand No. III - Taxes on Vehicles - Rs. 1,06,99,100.*

*Demand No. XXVI - Labour and Employment*
*Rs. 31,76,000*

*The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy )* Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,06,99,100 under Demand No. III- Taxes on Vehicles"

"That the Government be granted a sum not exceeding Rs. 31,76,000 under Demand No. XXVI- Labour and Employment"

*Mr. Speaker :* Motions moved.

శ్రీ బి. వి. గురుమూర్తి : అధ్యక్షా, ఈ రెండు డిమాండులకు సంబంధించిన వివరాలు, సాధించిన విజయాలు, ప్రభుత్వంయొక్క విధానాలు, కార్యకలాపాలు, స్పష్టముగా సమగ్రముగా అచ్చువేసిన *పుస్తకాలుద్వారా సభ్యులకు అందజేయబడ్డాయి. వారు తమ అభిప్రాయములను ఇచ్చినతరువాత సంతృప్తికరమయిన జవాబు యివ్వడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య · Cut motions move చేసేముందు ఒక point of order ను raise చేస్తున్నాను. Industries లో మోటారు ట్రాన్సుపోర్టుగురించి వివరాలు యివ్వలేదు. డైరెక్టుగా డిమాండ్సులో లేవు Indirect గా ప్లాను ప్రాజెక్టులలో యిచ్చిననాటిలో వుంది. ఇప్పుడు డైరెక్టుగా స్పీచిలో క్లియరుగా నేషనలైజ్డు ట్రాన్సుపోర్టుగురించి వివరాలు ఇచ్చారు. బడ్జెటులో వాటికి సంబంధించిన వివరాలు ఇవ్వకుండా vote చేయాలన్నా cut motion యివ్వాలన్నా చర్చచేయాలన్నా వీలుకాకుండాఉంది.

శ్రీ బి. వి. గురుమూర్తి : అధ్యక్షా, R. T. C. కి సంబంధించిన Capital Outlay ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుక్రింద మూవు చేయటం, వోటుతీసుకోవడం కూడా జరిగింది. బిజినెస్ అడ్వయిజరీకమిటీలో సెటిలు అయినది. ఏ డిమాండు ఎప్పుడు ఎవరు ప్రవేశపెట్టాలో నిర్ణయించినతరువాత మరల పాయింట్ ఆఫ్ ఆర్డరు raise చేయడం సమంజసము కాదనుకుంటాను. R. T. C. కి సంబంధించిన cut motions యిదివరకే move చేయబడ్డాయి. వాటికి సంబంధించినంతవరకు వివరాలు నాదగ్గర ఉన్నాయి. మరల డిమాండుపై మాట్లాడేటప్పుడు ఇంకా ఏదయినా భోగట్టా కావాలంటే యివ్వడానికి సిద్ధముగా ఉన్నాను. ఇది టెక్నికలుగా objectionable point కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నామనవి ఇది. R. T. C. కి ఎంత ఇచ్చారనేది బడ్జెటు డిమాండులో యివ్వలేదు. III Five year plan schemes లో Appendix లో యిచ్చారు. వోటు చేస్తున్నది బడ్జెటుకిగాని appendix కి కాదు. Lump sum amount లో involve చేశారు. Minister of Industries యొక్క note లో ట్రాన్సుపోర్టు విషయం లేదు. ట్రాన్సుపోర్టు వారిది కాదనే తెలుస్తుంది.

---

*Vide appendix.

పాతస్కీములు వెతుక్కుంటే 212 వ పేజీలో ప్రత్యేకంగా mention చేశారు. అంతదూరంగా వెళ్లవలసిన అవసరం ఏముంది. R. T. C. గురించి, పాలసీగురించి చివర చెప్పినందుకు మంత్రిగారికి thanks చెప్పాలి. వారు చెప్పినది కరెక్ట్. ఇండస్ట్రీక్రింద వచ్చేసింది. ఆ amount industrial undertakings లో పేపరు మిల్సు, గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీగురించి వివరాలు ఇచ్చారు. అంతతప్ప ఇది లేదు. R. T. C. కి సంబంధించిన బడ్జెటు, లాభనష్టాలు గురించి యివ్వలేదు. Industrial undertakings తీసుకున్నప్పటికీ 40 వేల పై చిల్లర ప్రభుత్వం పెట్టుబడి పెడుతున్నది. 60 వేల రూపాయలు ఇండస్ట్రీస్ ద్వారా ఇచ్చాము. రోడ్డు ట్రాన్సుపోర్టు గురించి చర్చిస్తున్నప్పుడు వివరాలుండాలి. డిమాండులు పెట్టవలసినచోట పెట్టలేదు. తమదృష్టికి తెస్తున్నాను. చివర పేజీలో nationalization గురించి చెప్పారు. అందుకు ధన్యవాదాలు. వివరాలు ఇవ్వకపోతే ఎట్లా అవుతుంది.? తమరు help చేయాలి. Point of order raise చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : గోపాలకృష్ణయ్యగారు note చేసినదే నేను చెప్ప బోతున్నాను. ఈ మోస్తరుగా industries లో దీనిని include చేయడమువల్ల House కి చాల నష్టము వస్తోంది. "మేము ఇదివరకు ఎందుకు చూసుకోలేదు" అని తమరు అడగవచ్చు. పుస్తకము ఇదివరకే అచ్చు అయిపోయినది. డిమాండ్సును వారు అచ్చు వేయించేశారు. గవర్నరుగారు అవన్నీ fix చేయించేశారు. Fix చేసినట్లుగా notification ఇచ్చేశారు. Transport Minister move చేస్తారని అను కొన్నాము. వారు move చేయాలేదు. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా Industries Minister ఈ విషయమును ఎత్తుకోలేదు. అసలు Transport industries క్రింద ఇందులో include చేయడంవల్ల అనుకొంటున్నారే గాని transport industries క్రింద రావడము అనేది ఆశ్చర్యకరమయిన విషయము కాబట్టి ఇటు పైన అయినా transport ను ఇందులోనుంచి separate చేసే పద్ధతి చూడవలసి దని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker :* Please make a note of it hereafter.

*Sri B. V. Gurumurthy :* We have got the Administration Report. It has been already laid on the Table of the House. And the audited accounts also have been laid on the Table, Sir.

*Mr. Speaker :* Any how, you please make a note.

Now the hon. Members may move their cut motions in respect of Demands No. III and XXVI.

*Demand III – Taxes on Vehicles - Rs. 1,06,99,100/-*

*Sri. Jinna Malla Reddy* : I beg to move :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To discuss the tax structure on Vehicles and the transport policy of the Government

*Mr. Speaker* : Cut motion moved.

*Sri S. Vemayya*: I beg to move :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxies on Vehicles by Rs. 100/-

To discuss the go slow policy of the Government regarding nationalisation of Bus transport in the State.

*Mr. Speaker :* Cut motion moved

*Sri N. Venkata Swamy :* I beg to move:

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles. by Rs. 100-/

For not running the R. T. C. buses at scheduled timings in Guntur District.

To reduce the allotment of Rs 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

For not opening R.T.C. depots at Chilakaluripet and Ponnur in Guntur District.

*Mr. Speaker* : Cut motions moved.

*Sri N. Mohan Rao :* I beg to move

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ప్రయివేటు సర్వీసు బస్సులు నడుచు త్రోవలను మెయిన్‌టైన్ చేయకపోవటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

మోటారు బండ్లపై పన్ను పెంచటం కారణంగా ప్రయివేటు సర్వీసు బస్సులు సంఖ్య తగ్గిపోవటం, ప్రయాణ చార్జీలు పెరగటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్.టి.సి, డిపోలున్నచోట, వర్కుషాపులున్నచోట, స్టాపుకు కావాల్సిన ఇండ్ల వసతి కల్పించకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్.టి.సి. బస్సులు షెడ్యూల్డు వేళకు బయలుదేరని కారణంగ ప్రయాణీకులకు జరుగుతున్న ఇబ్బందుల చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సులు ఆగు స్థలాల్లో జిల్లా, తాలూకా కేంద్రాల్లో కూడా ప్యాసింజర్సు షెల్టర్సు నిర్మాణం జరుపకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సుల సంఖ్యను పెంచని కారణంగ జరుగుతువున్న ఓవర్ లోడ్‌కు డ్రైవర్సు, కండక్టర్సు కారణమని శిక్షించు పద్ధతిని నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సుల సంఖ్య ప్రయాణికుల ఒత్తిడిని బట్టి బస్సుల సంఖ్యను హెచ్చకపోవటం గురించి చర్చించుటకు.

*Sri Vavilala Gopalakrihnayya*: I beg to move

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes and Vehicles by Rs. 100/-

To critisise the working of the A. P. State Road Transport Corporation in cancelling the journeys, delaying buses, for not providing any shelters and privacy arrangements at the important bus stations in Guntur, Krishna and West Godavari bus stops, making the passengers stand in the hot sun and heavy rains, and not providing work to the drivers and conductors and making them wait for hours together at the bus depot, at the same time complain short of staff and allowing the buss to be kept on the way for repairs and machanical adjustments.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To impress upon to exempt the R.T.C. buses from over load restiction of the bus routes, and timings when they are giving additional convenience to the passengers as it is a Government concern and instruct the police, Road traffic staff not to obstruct and charge them.

*Mr. Speaker* : Cut motions moved.

*Demand XXVI—Rs. 31,76,000/-*

*LABOUR AND EMPLOYMENT*

*Sri S. Chinna Appala Naidu:* I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

To point out the alarming increase of unemployment among the economically weaker sections of the population in the rural or urban areas, by Rs. 100/-

*Mr. Speaker*: Cut motion moved.

*Sri S. Vemayya*: I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికుల కనీస వేతనములు ప్రస్తుత కాలమునకు అనుగుణ్యాంగా నిర్ణయించక వున్నటువంటి ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రములో వ్యవసాయ కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనములను అమలుపరచుటకు తగు సిబ్బందిని ఏర్పాటు చేయనటువంటి ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to show employment to the Goldsmiths from unemployment arising out of Gold Control Order.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు, నిర్ణయించుటలో, సమాన పనికి సమాన వేతనము - అను - సూత్రమును - అనుసరించని ప్రభుత్వ విధానము చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

కార్మికుల-వేతనాలు జీవిత అవసర వస్తువుల ధరలతో పోటీ పడలేకను, గృహ- ఆరోగ్య, విద్య, విశ్రాంతి, ఇన్సూరెన్సు, ప్రావిడెంటు ఫండు, సెలవు సౌకర్యములు తగురీతిగ సరిదిద్దని ప్రభుత్వపు విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to disburse the compensation to the mica mine workers of the following cases for which managements have paid the money.

(1) case 10/59 Kovur. Penchelaiah Rs. 2016/-

(2) „ 76/59 Patnam Jayaramaiah Rs. 453-60

(3) „ 171/59 Kothapalli Lakshmaiah Rs. 735/-

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to pass decrees in the following solicosis cases of compensation

(1) case No. 87/60 Gundala China Venkataiah Mica Mine worker

(2) „ 154/59 Gunjee Penchelamma „ „ Nellore district

To reduce the allotment of Rs, 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to authorise collector of Nellore to collect the compensation in the following mica mine workers in Nellore district.

| | | | |
|---|---|---|---|
| (a) | Case 152/61 | Palli Eswaraiah | Rs. 1776/- |
| (2) | „ 205/60 | Yaturu Siddiah | Rs. 630/- |
| (3) | „ 83/59 | Ch. Penchalu | Rs. 1008/- |
| (4) | „ 204/60 | T. Burreyya | Rs. 1764/- |
| (5) | „ 158/59 | N. Ramaraju | Rs. 1490/- |
| (6) | „ 89/60 | Narra Subbaiah | Rs. 1,196/- |

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to implement the payment of Minimum wages to the Meenakshi Sundaram mica mine works, Nellore dt. and urge on Govt. to take immediate action against the management in the matter.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Government to expedite the following cases of Silicosis of Nellore dt. (1) S. Ankaiah (2) M. Buddiah (3) M. Pandiah (4) Ch. China Venkatiah (5) Y. Penchialaiah.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government to arrest the unemployment and under employment that is prevalent in the State now.

To reduce the allotment of Rs. 31,76,000 Labour and Employment.

For abnormal delays in payment of Compensation to the workers for which awards were passed and authorisations were given to the Revenue Officials.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

To urge on the Government to expedite the sanctioning of the Provident fund to the Mica Mines workers Gudur, Nellore district, whose applications are pending.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

To urge on the Government [to pay the Provident Fund to the Ceramic Factory workers of Nellore Town, Nellore district.

Mr. *Speaker*: Cut motions moved.

*Sri N. Mohan Rao:* I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో పనిచేయు ఉద్యోగులకు, చెంపరకి మేస్త్రీలకు, ఇతర వర్కు చార్జెడు ఉద్యోగులకు ప్రాజెక్టు అలవెన్సు మరియు హౌసింగు అలవెన్సు ఇప్పించకపోవటం గురించి చర్చించుటకుగాను.

*Mr. Speaker:* Cut motion moved.

*Sri S. R. Datla*: I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లాలో స్టేటు బస్సు సర్వీసు అధ్వానంగా వున్నదని తెలిసి వుండి కూడ సదరు జిల్లాలోని ఆర్.టి.సి. బస్సులను సక్రమంగా నడిపించుటకుగాను ప్రభుత్వం తగు శ్రద్ధ వహించనందులకు.

*Mr. Speaker*: Cut motion moved.

*Sri N. Mohan Rao*: I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టాన్ని యింతవరకు రాష్ట్రి వ్యాపితంగా సమర్థవంతంగా అమలు జరపనందుకు చర్చించటానికిగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

నీటి వనరులు లేని తెలంగాణా ప్రాంతములో వ్యవసాయానికై విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 31.76,000/- for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయానికై సప్లయి చేయు విద్యుచ్ఛక్తి ధరను పెంచటం గురించి నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 31,76,000/-

బీడి పరిశ్రమలో యింతవరకు కనీస వేతనాల చట్టాన్ని అమలు పర్చటానికి పూనుకోనందుకుగాను

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Empolyment by Rs. 100/-

మినిమమ్ వేజెస్ ప్రభుత్వ రంగాల్లో ప్రకటించినప్పటికి అమలు జరపక పోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచి రాష్ట్ర వ్యవసాయం మరియు పారిశ్రామిక అవసరాలు తీర్చుకొనుటకుగాను నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం పెడ్తూవున్న అడ్డంకులను, అవరోధాలను అధిగమించుటలో రాష్ట్ర ప్రభుత్వం విఫలత చెందటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

కేంద్ర ప్రభుత్వం మోటారు వర్కర్సు సౌకర్యార్థమై చేసిన చట్టాన్ని ఆంధ్ర ప్రభుత్వం వర్తింపచేస్తూ ప్రకటించినప్పటికి అమలు జరుపుటకు అవసరమైన స్టాఫ్ నియామకం చేయకపోవటం గురించి చర్చించుటకుగాను.

*Mr. Speater* : Cut motions moved.

*Sri N. Srinivasa Reddy*: I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ లోని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించుటకు వేసిన కమిటీ యిచ్చిన సూచనలను ప్రభుత్వము సూత్రప్రాయంగా అంగీకరించినా అట్టి ఆర్డరును అమలు జరుపకుండా నిర్లక్ష్యాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరి చర్చించుటకు.

Mr. *Speaker :* Cut motion moved.

*Sri Kangala Butchaiah*: I beg to move.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

For not considering the demand of the coal-miners in Singareni Collieries for payment of conveyance allowance in cases where the mines are not provided with housing at far off mines.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government in settling the Bonus dispute between the workers and employers in Allwyns Metal industry, Hyderabad.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

The failure of the Government in settling the dispute between the workers and employers in the Beedi Industry where the emplovers are resorting to delaying tactics in implementing the minimum wage committee recommendations by way of going to High Court.

*Mr. Speaker*: Cut motions moved.

*Sri A. Sarveswara Rao* : I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

I.N.T.U.C. యూనియన్‌ల ప్రయోజనాలను మాత్రమే కాపాడుతున్నందుకు, నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ వున్నందుకు.

*Mr. Speaker* : Cut motion moved:

*Sri D. Seetharamaiah* : I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To urge the Government to instruct all the District Employment Exchange Officers to Register the Goldsmiths and to help them secure employment as a top priority.

*Mr. Speaker* : Cut motion moved.

*Sri Vavilala Gopala Krishnayya* : I beg to move:

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To criticise the Government for not having any scheme to releive the unemployment in the educated young men in particular and all sections in general.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To Criticise the Government in delaying and delaying implementing the Awards in Labour disputes.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To criticise the Government in showing discrimination, nepotism and favouritism in recommanding the candidates for Employment from the Employment Exchange.

*Mr. Speaker*: Cut motions moved.

శ్రీ కె. నాగయ్య : అధ్యక్షా, లేబరు డిమాండు చిన్నది అయినప్పటికి అత్యవసర పరిస్థితులదృష్ట్యా దీనికి చాల ప్రాముఖ్యము వున్నదని అనుకొంటున్నాను.

(*Sri K. Punnaiah in the Chair.*)

కేంద్రప్రభుత్వ మంత్రి గుల్జారీలాల్‌నందా త్రైపక్ష సమావేశము ఏర్పాటుచేసి యజమానులను, కార్మికులను పిలిచారు, దేశరక్షణ కృషిలో ఉత్పత్తిని ఎక్కువ చేయవలసిన అవసరాన్ని గురించి చెప్పారు. Industrial Truce Resolution ను అమలులో పెట్టాలని అందరు అంగీకరించారు. ఈ పరిస్థితులలో కార్మికులు, యజమానులు వారి కోరికలను restrain చేసుకోవాలని, ఉత్పత్తిని పెంచుకోవాలని, ఉభయులమధ్య ఓర్పు, సహనము చేకూర్చి సాధ్యమయినంతవరకు శాంతి పరిస్థితులను ఏర్పాటు చేయాలని నొక్కిచెప్పడము జరిగినది. కార్మికులు ఈ తీర్మానాన్ని అమలులో పెట్టారని అభిప్రాయపడుతున్నాను. కార్మికులు రక్షణనిధికి ఎక్కువగా డబ్బు ఇచ్చారు. అనేక పరిశ్రమలలో అనేకమంది కార్మికులు రోజు వేతనము ఇవ్వడము జరిగినది. కార్మికులు తమ బాధ్యతను గుర్తించేటట్లుగా తీర్మానములు చేసినది. ప్రాగాటూల్సు కార్మికులు ముందు దేశరక్షణ నిధిని ఇచ్చి మిగిలిన కార్మికులకు ఆదర్శప్రాయులైనారు. వీరు రూ. 40,000/- ఇవ్వడము జరిగింది. బోధన్ కార్మికులు 4½ లక్షలు ఇచ్చారు. సింగరేణి కార్మికులు 7½ లక్షలు రక్షణనిధికి ఇచ్చి ఎనలేని త్యాగము చేశారు. సింగరేణి కార్మికులు ఆదివారాలు పనిచేసి ఉత్పత్తిని పెంచడము జరిగినది. ఈ 4 మాసాల కాలములో ఎక్కడా సమ్మెలు జరుగలేదు అంటే కార్మికులకు grievances లేవు అని కాదు. వారికి చాల grievances వున్నవి. ఎన్ని వున్నప్పటికి దేశరక్షణకు కృషి చేస్తున్నారు. యజమానులవైపు నుంచి provocation వచ్చినప్పటికి సమ్మెలు చేయకుండా ప్రశాంతపరిస్థితులు కాపాడుతూ వచ్చారు. దేశభక్తితో ఇంత కృషిచేస్తున్న కార్మికులకు ఏమి జరిగింది అంటే బెల్లంపల్లి కార్మికులు — వీరుకూడ సింగరేణి కార్మికులలో ఒక భాగమే—ముగ్గురిని arrest చేయడము జరిగింది. దేశరక్షణ నిధికి వ్యతిరేకముగా ప్రచారం చేస్తున్నారనే నెపముతో ముగ్గురిని arrest చేశారు. అది వాస్తవముకాదు. వీరు National Defence Fund కి డబ్బు ఇచ్చారు. ఇంకా ఇవ్వడానికి సిద్ధముగా వున్నారు. ఈ emergency ఎంతకాలము సాగుతుంది. ఎన్నాళ్ళు ఈ నిధికి విరాళాలు

ఇవ్వాలి" అని విసుగువచ్చి కొంత ప్రకటించి వుండవచ్చు. వారిని convince చేయ వచ్చుకదా. వారికి చెపితే ఒప్పుకొన్నారు. ఇటు ప్రభుత్వము అటు యజమానులు చెప్పవలసినది పోయి; అంతకుముందు వున్న వాతావరణానికి అంతరాయం కలిగే విధముగా ముగ్గురిని arrest చేసి కార్మికులలో ఉద్రిక్తత తీసుకొనిరావడము జరిగింది. దాన్నిగురించి యూనియన్ కార్యకర్తలు మేనేజిమెంటుకి, ప్రభుత్వానికి represent చేశారు. దానిమీద ఏ చర్య తీసుకోక వారిని అట్లాగే వుంచడము జరిగింది. ఈ రకంగా వారిని అరెస్టుచేయటం దారుణమైన విషయం. వారు ఎంతో దేశభక్తితో దేశరక్షణనిధికి డబ్బు ఇచ్చారు. ఏదో కొంత అసంతృప్తి వెలిబుచ్చినంత మాత్రాన దేశరక్షణ నిబంధనక్రింద త్యాగంచేసిన కార్మికులను అరెస్టు చేయటం మొదలుపెడితే industries సక్రమంగా నడుస్తాయనే అభిప్రాయంలేదు.

శ్రీ బి. వి. గురుమూర్తి : ఇది ఏ industry లో జరిగింది ?

శ్రీ కె. నాగయ్య : బెల్లంపల్లి బొగ్గుగని.

ఇక. ఈ ఎమర్జన్సీ కాలంలోనే కాకినాడలో రామదాస్ ట్రాన్స్‌పోర్టు కంపెనిలోని కార్మికులు బైట ఎక్కడో తగాదా పడ్డారు అని దానిలోని 7గురిని డిస్మిస్ చేశారు. 9 గురిని సస్పెండ్ చేశారు. అక్కడ యూనియన్ కార్యకర్తలు, సెక్రటరి, ప్రెసిడెంట్ అంతా వున్నారు. ఆ transport చాలా ముఖ్యమైనది. అటువంటిచోట్ల పరిస్థితి ప్రశాంతంగా కాపాడటం పోయి వారిని అరెస్టు చేయటం జరిగింది. అరెస్టు చేసినందువల్ల కార్మికులు రెచ్చిపోతారనే భయంతో యూనియన్ "దేశరక్షణ దృష్ట్యా సమ్మెలు చేయటానికి వీలులేదు, ఏవైనా సమస్యలుంటే శాంతి యుతంగా పరిష్కరించుకోవాలి, సమ్మె వగైరా కార్యక్రమాలకు దోహదం ఇవ్వ రాదు" అని కరపత్రాలు వేయించింది. దానిని అవకాశంగా తీసికొని 'ఎమర్జన్సీ'ని దుర్వినియోగ పర్చటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో రీజినల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసరు ఇచ్చిన సలహానుకూడ తిరస్కరించటం జరిగింది. అలాగే బందరులో ఆంధ్రా సైంటిఫిక్ కంపెనిలోని కార్మికులు అధికోత్పత్తి సాధించటానికి ఆదివారం నాడు పనిచేసి ఆ over time wage ని Defence fund కు ఇవ్వమని కోరారు. కాని అక్కడి management over time కు ఇచ్చే double wages ఇవ్వకుండా ఆ రెండో వేతనం ఇటు ప్రభుత్వానికి గాని, అటు ఆ కార్మికులకు గాని ఇవ్వలేదు. మీరు ఆదివారంనాడు పని చేయవలసిన అవసరం లేదని మేనేజిమెంట్‌వారు చెప్పారు. అయినా ఆ మేనేజిమెంటును ఏమీచేయలేని పరిస్థితివుంది. కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఆరు పరిశ్రమలను డిఫెన్స్ పరిశ్రమలుగా ప్రకటించినట్లు తెలు స్తోంది. వాటిలో ఆంధ్రా సైంటిఫిక్ కంపెని ఒకటి. కాని దానికి సంబంధించినంత

వరకు ప్రభుత్వం ఎక్కువ చర్యలు తీసికోక, మేనేజిమెంట్ మోసం చేస్తున్నప్పటికీ దానిని ఏమిచేయ లేదని తెలుస్తున్నది. ఆదోనిలో రాయలసీమ మిల్స్‌లో ఒక ఒడంబడిక వుంటేది. A.I.T.U.C. కొన్ని తరగతుల basic pay రూ 27.62 N.P. వుండాలని ఒడంబడిక చేసుకొంటే I.N.T.U.C. వారు ఆ తరగతులకు 26 రూపాయలు ఇస్తే చాలునని ఒడంబడిక చేసుకొన్నారు. కార్మికులు ఎంతో అసంతృప్తి చెందినా ప్రభుత్వం ఏమీచేయ లేక ఉదాసీనత వహించి వుంది. అలాగే మాచ్‌ఖండ్‌లో ఎలక్ట్రిసిటీ కార్మికులకు ప్రాజెక్టు ఎలవెన్స్ అని ఇచ్చేవారు. ఎమర్జన్సి వచ్చిందని ఈ ఎలవెన్స్‌ను ఇవ్వకుండా ఆపారు. అక్కడ ఆంద్రిక్తత వచ్చినతరువాత, pay తీసికొనటానికి నిరాకరించిన తరువాత మళ్ళీ ఇవ్వటం జరిగింది. ఇప్పటికీకూడా ఒరిస్సా ప్రభుత్వం cut చేయలేదు. ఎమర్జన్సిని గుర్తించి దేశం మొత్తంమీద అత్యావసర పరిస్థితిని గుర్తించి దేశభక్తిలో ముందుకువచ్చి పనిచేస్తున్నారు. కాని ఆ ఎమర్జన్సిని అవకాశంగా తీసికొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారు.

స్టేట్ ఇంప్లిమెంటేషన్ మెషినరికి సంబంధించి కొంత పని చేశామన్నారు. ఎంతవరకు పని జరిగిందో రెండు మూడు సంఘటనలు చెబుతాను.

శ్రీ వి. వి. గురుమూర్తి: అధ్యక్షా, వారి ఉపన్యాసం స్పష్టంగా వినబడటం లేదు. కొంచెం మైక్ ను use చేయమనండి.

శ్రీ కె. నాగయ్య: శ్రీకాకుళంలో కోయన రాములు అనే bus driver కన్సిలియేషన్ ప్రొసీడింగ్స్ పూర్తిచేశాడు. తరువాత అది ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కు రిఫర్ చేయబడింది. ఇది పది సంవత్సరాలక్రింద జరిగింది. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ లో ఎవార్డ్ ఇచ్చారు. Reinstatement with back pay అని ఎవార్డ్ ఇచ్చారు. అప్పుడు ఆ owner లేబర్ ఎపిలేట్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేశారు. అక్కడ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఎవార్డును కన్‌ఫరమ్ చేస్తూ judgement ఇవ్వటం జరిగింది. మళ్ళీ High Court కు అప్పీలు చేస్తే అక్కడకూడ కన్ఫర్మ్ చేయటం జరిగింది. మళ్ళీ High Court లో Full Bench కావాలని అప్పీలు చేస్తే Full Bench కూడా driver కు favourable గా డెసిషన్ ఇవ్వటం జరిగింది. 4 వేల రూపాయలకు ఎవార్డ్ implement చేయాలని గవర్నమెంటు జిల్లా కలెక్టరుకు ఆదేశాలిచ్చింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్, తహసిల్దారు చాలా జాప్యం చేశారు. తరువాత ఎంతో పట్టుపట్టిన తరువాత ఆ యజమాని మునిసిఫ్ కోర్టులో టైమ్ బార్ అయిందని, కనుక ఇవ్వటానికి వీలులేదని అప్పీలుచేస్తే మునిసిఫ్ కోర్టులో టైమ్ బార్ అయినదనే judgement ఇవ్వటం జరిగింది. టైమ్ బార్ కావటానికి కారణం ఎవార్డ్ అమలులో పెట్టకపోవటానికి అక్కడి ఆఫీసర్లే

కారణం. 10 సంవత్సరాలపాటు కోర్టులచుట్టూ తిరిగినా ఏమీ చేయలేని పరిస్థితి కల్గితే అతను బజార్లలో అడుక్కుతినే పరిస్థితిలో పడ్డాడు. అందువల్ల ఇప్పటికైనా ఏదో విధంగా implement చేయటానికి certificate ఇప్పించి ఎవార్డ్‌ను తిరగతోడి ఆ manager నుండి ఇప్పించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అని అడుగుతున్నాను. ఈ సందర్భంలో బెజవాడలో సుదర్శనం కంపెనీ ఉన్నది. ఆ workers అట్లాగే ఈ Industrial Tribunal కు పోవడం, వాళ్ళుకూడా award ఇవ్వడం, ఆ award ఇచ్చినతరువాత మళ్ళీ appeal కు పోవడం, High Court లో మళ్ళీ confirm చేయడం, మళ్ళీ వచ్చిన తరువాత, ఆయన ఆ award ను implement చేయడానికి నిరాకరించడం జరిగింది. ఆ తరువాత ఆ కంపెనీ close చేసినారు, ఆ యజమానికూడా చనిపోయినారు, కొన్ని వేల రూపాయలు అందులో నష్టము వచ్చింది. ఆ workers కు implementation విషయం ఏదైనా అమలులో పెట్టడానికి, వాళ్లు దాన్నిగురించి representation చేయలేని పరిస్థితి ఏర్పడింది. అట్లాగే గుంటూరులో ఒక బీడి ఫ్యాక్టరీ ఉన్నది. ఆ బీడి ఫ్యాక్టరీ యజమాని Factories Act నుంచి తప్పించుకోవడంకోసం, ఆ factory ని తొమ్మిది భాగాలుగా చేసి ఒక్కొక్కదాంట్లో 9 మందిని, 10 మందిని పెట్టి, ఆ విధంగా చేయడం జరిగింది. అది "హస్తం బీడి ఫ్యాక్టరీ". ఆ Factory లో షేక్ ఫరీద్, అబ్దుల్ రహ్మాన్ అనే ఇద్దరు కార్మికులను *arrest* చేయడం జరిగింది. *గుంటూరు Labour Court లో conciliation* కు అది refer చేయడం అయింది. వాళ్ళు "reinstatement with back wages" అని award ఇవ్వడం జరిగింది. మళ్ళీ ఆయన High Court లో appeal చేసుకోవడం జరిగింది. ఇప్పటికి దాదాపు 2, 3 సంవత్సరాలు జరిగిపోయినా, ఈనాటికి దానికి అతీ గతీ లేకుండా ఉన్నది. బీడి కార్మికులు, రోజుకు రెండు రూపాయలు సంపాదించుకోనేటటువంటివారు. ఈ award implement కాకపోవడంవల్ల అది High Courtలో ఉన్నందువల్ల అక్కడ లాయర్లకు వీరు డబ్బు ఇచ్చుకోలేరు. ఆ తరువాత ఆయన Full Bench కు పోతాడేమో తెలియదు. ఈ పరిస్థితులలో ఆ కార్మికులను ప్రభుత్వం రక్షించలేనటువంటి పరిస్థితిలో ఉన్నదంటే, ఈ implementation machinery ఏరకంగా పనిచేస్తుందో మాకు అర్థం కావడంలేదు. అట్లాగే Andhra Scientific Companyకి సంబంధించిన award ను కొంత భాగము అమలులో పెట్టారు, కొంతభాగము అమలులో పెట్టలేదు. ఆ awardలో ఒక కార్మికుడినిగురించి "reinstatement with back wages" అని ఉంటే, అతనిని reinstate చేశారు గాని, అత

నికి రావలసినది రాకుండా చేశారు. ఈనాటికికూడా అతనికి ఇవ్వవలసిన డబ్బు ఇవ్వ లేదు. ఈ రోజుకుకూడా వారు ఏమి చేయలేనిస్థితిలో ఉన్నారు అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇక ఈ Wage Board decisions చూస్తే, మాచెర్ల Cement Factory ఒకటి ఉన్నది. రెండవది వుయ్యూరు Sugar Factory విషయంలో ఈ Wage Board decisions నూటిగా ఉన్నప్పుడు అమలు పెట్టరు. తగాదా ఏమీ లేనపుడు వాళ్ళు కాస్త తెలివిగా చేశారు. అంతకుపూర్వము కొన్ని classify చేశారు, అంతకు పూర్వము మాచెర్ల సిమెంటు fectory లో పనిచేసేటటువంటి కార్మికులకు ఒక classification ఉన్నదన్నమాట, అయితే ఈ Wage Board రావటంతోటి అంతకు పూర్వముఉన్న ఆ classiffication ను మార్చి, అంతకు పూర్వము ఉన్నటువంటివారిని ఇంకా తక్కువ class లో వేసి, Wage Board లో ఉండేటటువంటి సౌకర్యాలు వారు పొందకుండా చేశారు. ఆ విషయం అనేకసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినప్పటికినీ, ఆ Company management మీద ఆ machinery ఏమీ చేయలేకపోయినది. ఆ సమస్య అట్లాగే ఉన్నది. అందులో 42 మంది oilmen వున్నారు. వీరు అందరు అంతకుముందు semi-scales క్రింద classify చేయబడిఉండేవారు, కాని ఈ Wage Board decisions రావడంతోటి వారిని unskilled workers గా వేసి వాళ్ళకు ఈ Wage Board నుంచి రావలసిన సౌకర్యాలు, లాభము, పొందనివ్వకుండా చేశారు. ఆ decisions ఏమీ ఆ machinery implement చేయలేకపోయింది. అట్లాగే recognition of unions విషయం ఉన్నది. సరే, 2, 3 Unions ఉన్నచోట దానికి ఒక procedure ఉన్నది. వాళ్ళను verify చేయడం అది బాగానేఉన్నది. కొంత ఆలస్యమైన ఇబ్బందిలేదు. అనేక Unions ఆంధ్ర దేశములో, ఒకే single Union గా ఉండి చాలాబలంగా ఉన్నప్పటికికూడా, ఎన్నోసార్లు దానివిషయం ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినప్పటికికూడా, వాటిని గుర్తించలేకుండాపోయింది. ఉదాహరణకు గుంటూరు జౌనులో ఒక Union ఉన్నది, అది 13 వేల సభ్యత్వము ఉన్నటువంటిది, చాలా పెద్ద Union. దీనికి రెండవ Union ఏదీ పోటీలేదు. అయినప్పటికి అది గుర్తింపబడలేదు. ఆ Union బలమువల్ల ఎప్పుడైనా పోతే వాళ్ళను మాట్లాడడం తప్పితే మామూలుగా ప్రభుత్వము చెప్పేవిధంగా దానిని గుర్తించడం అనేది లేకుండాపోయింది. అట్లాగ Jute మిల్లులోకూడా చాలా బలమైన సంఘం ఉన్నది. దాని విషయంకూడా ఎన్నోమార్లు చెప్పుకొన్నప్పటికీకూడా అదికూడా గుర్తింపబడలేదు. రెండు Unions ఉన్నచోట ఒంగోలులో Tobacco Workers Union ఒకటి, N. T. C. Labour Union అని ఉన్నది. ఆ Union ను verify చేశారు. దానిని గుర్తించాలని recommend చేశారు. ఆ విధంగా recommend చేసినతరువాత మళ్ళీ,

ఆ యూనియన్‌ను గుర్తించ నవసరంలేదు అవేండని దానిని abeyance లో పెట్టారు. ఆవిధంగా ఎందుకు చేయవలసివచ్చిందో అర్థంకావడంలేదు. అపుడు I. N. T. C. విషయంలో ఒక తగాదా వచ్చింది. ఏదో ఒక obejection వచ్చిందని, కాబట్టి దానిని verify చేసినతరువాత, ఒక అభిప్రాయానికి వచ్చి దానిని ఆపవలసిందని ''ఆదేశం వచ్చిందని' అన్నారు. ఎక్కడనుంచి ఆదేశం వచ్చిందో తెలియదు. ఈరోజువరకుకూడా దానిని అట్లాగె ఆపి ఉంచడం జరిగింది అట్లాగె National Tobacco Company Labour Union ఉన్నది. దాంట్లో Guntur Branch తీసుకొన్నట్లయితే దాంట్లో చాలా సభ్యత్వం ఉన్నది. దానిని verify చేశారు. ఆ Union ను గుర్తించవచ్చునని recommend చేయడంకూడా జరిగింది, అక్కడ ఇంకొక Union వున్నది. ఆ రెండవ Union కు అసలు registration కూడ cancel అయిపోయింది. దానికి సభ్యత్వంకూడ లేదు. అయినప్పటికికూడా ఆ defect దానినే గుర్తిస్తూ, ఎక్కువ సభ్యత్వం ఉన్నటువంటి పెద్ద Union గుర్తించడంలేదన్నమాట. ప్రభుత్వము ఈవిధంగా discretion use చేయడం జరుగుతుంది తప్పితే ఆ Union ను గుర్తించడంలేదు. కనీసం ఈ emergency time లో నైనా, ఆపని చేయలేకుండా పోయిందని చాలా విచారిస్తున్నాను, అట్లాగే Joint Negotiating Committees వున్నాయి. Two Tire Negotiating Committees వున్నాయి. అవి Budget లో తీసుకువచ్చారు వాటిని ఏర్పాటుచేసుకుంటామని. కాని, Medical Department గాని, Municipalities గాని, జిల్లాపరిషత్తులుగాని, ప్రభుత్వ సంస్థలుగాని వీటిని Labour Department పిలిచినప్పుడు: summon చేసినప్పుడు వారురావడంలేదు. Commissioner ను address చేస్తే అతను పోడు, Health Officer ను పొమ్మండు. అతడు పోడు పోకపోయినప్పటికి, వాళ్ళు అక్కడచేసే పనిలేదు. అటువంటప్పుడు ఈ Two Tier Negotiating Committees యొక్క అవసరం వున్నది. ఆంధ్రదేశం మొత్తంమీద ఎక్కడైనా పీరు సమావేశం చేసి వీలు ఉన్నదా, ఏమైనా సమస్యలు వీరిముందుకు వస్తే వాటిని పరిష్కారం చేయడం జరిగిందాఅంటె జరగలేదని మనవి చేస్తున్నాను. ఇవి ఏర్పాటుచేసి సంవత్సరం అయిపోయినప్పటికికూడా, ఇప్పటికికూడ ఏదో మేము ప్రయత్నం చేస్తున్నాము అనిచెప్పడం తప్పితే దానివల్ల ఏమీప్రయోజనంజరగలేదు. అనేమంత్రి కార్మికులకు ఉపన్యాసములు ఇవ్వడమేగాని, వారికి ఏవిధంగాను వారికి సహాకరించే పద్ధతిగాని; వారి సమస్యలు పరిష్కరించే విధానముగాని లేదు.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను.

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్స్ టాక్సేషన్‌యాక్టు — సమగ్రమైనయాక్టు - తమ చేతిమీదుగా పాస్ చేసినందుకు, దానికి సంబంధించిన రూల్సు ఫ్రేమ్‌చేసి ప్రచురించినందుకు — మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఎడ్వయిజరీ కమిటీ వారు సూచించినప్రకారం యీ రివిజన్ ఆఫ్ జోనల్ పర్మిట్‌సిస్టం అంగీకరించి నందుకుకూడా వారిని ప్రత్యేకించి అభినందిస్తున్నాను. డ్రయివింగ్ ఎక్స్‌పీరియన్స్ మూడుసంవత్సరాలు మినిమమ్ ఉండాలన్న నిబంధన తీసివేయటం చాలా ఆందోళనకరంగా నాకువుంది. ఈనాడు లారీలు నడుపుతున్న పద్ధతి - దానివేగం చూస్తుంటే — ప్రజలు ఎంత ఆందోళన చెందుతున్నారో యీ మంత్రిగారికికూడా తెలిసేవుంటుంది. గత నాలుగైదుఏళ్లలో ఎన్నోసార్లు బెజవాడనుండి హైదరాబాదు వస్తున్నదారిలో - లారీలు బోల్తాపడివుండటం కల్వర్ట్సకో, వంతెనలకో గ్రుద్దుకొని ప్రక్కకు తిరిగిపోయి ఉండటం, సామాను చెల్లాచెదరైపోయి భీతావహామైన పరిస్థితులుండటం — మనం చూస్తూనేఉన్నాము — 5, 6 టన్నులు కెపాసిటీగల లారీలో 10 టన్నులు బరువువేసి — అతివేగంగా లారీలు - వెడల్పుతక్కువవున్న రోడ్లమీద వెడుతుంటే — అలారీలు రోడ్‌నే తీసుకుపోతున్నవా ? — అనేటట్లు పరిసితి వున్నదని తెలియచేస్తున్నాను. లారీలు నడకొండలవలె పోతున్నాయి. ఈ సంఘటనలు గురించి యీమధ్య ఆంధ్రప్రభ మొదలైన పత్రికలు ఎడిటోరియల్స్‌కూడా వ్రాసివున్నారు. ఎందరో తల్లులు బిడ్డలకు. బిడ్డలు తల్లులకు భార్యలు భర్తలకు, భర్తలు భార్యలకు ఒకే మైలుదూరంలో — దూరమైపోయిన విషాద సంఘటనలెన్నో మనం యీనాడు రోడ్స్‌పై చూస్తున్నాము. దానికి రెమిడీ నా కనుపించడంలేదు. ఈనాడు రోడ్స వెడల్పు చేయవలసిన బాధ్యత హైవేస్ డిపార్టుమెంట్ మీదకూడా ఉంది. ఈ లారీలు అతివేగంగా నడపటం, రాత్రిళ్ళు నడపటం, వారు వారి స్వాధీనంలో ఉండనివేళలో నడపటంవల్ల - అనేక ప్రమాదాలు — విషాదసంఘటనలు ఏర్పడుతున్నవి - " మాకు heavy work ఇచ్చారు, మేం తక్కువవ్యవధిలో ఎక్కువదూరం కవర్ చేయవలసిఉన్నదని " అ లారీడ్రైవర్స్ చెప్పటం జరుగుతున్నది - ఈ లారీల విషయంలో ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి, ఇంతకన్నా వేగంగా పోకూడదని — లారీల వేగానికి పరిమితి పెడితేతప్ప యీ భీతావహామైన పరిస్థితి నుండి ప్రజానీకం తప్పించుకోవటం దుర్భరం అవుతుంది — రోడ్ మీదకు వెళ్ళిన మనిషి తిరిగి సవ్యంగా ఇంటికివచ్చే పరిస్థితి కల్పించుకోవాలంటే — అతడు ఆ చిన్నరోడ్స్‌పై ఎంతో వైదొలగి, ప్రక్కకు వెళ్ళాలి; వెడల్పు అసలే తక్కువవున్న ఆ రోడ్స్‌ప్రక్కన గట్టలు ఉంటూఉంటాయి. ఇల్లాంటి పరిస్థితిలో— వెడల్పు తక్కువవున్న రోడ్లమీద యీ లారీలు, R. T. C, బస్సులు అతివేగంగా వస్తూవుంటే — ప్రజలు తప్పుకోవాలంటే — ఎంతకష్టంగా వుంటుందో ఆలో

చించండి — ఇటువంటి ప్రమాదపరిస్థితులు ఉంటగా. డ్రైవింగ్ ఎక్స్‌పీరియన్స్ మినిమమ్ 3 సం॥లు వుండాలనే నిబంధన తీసివేసి లైసెన్సుపొందిన మరుక్షణమే వారు లారీలునడిపేపరిస్థితి కల్పిస్తే — అక్కడ రోడ్లమీదనడిచే ప్రజలపరిస్థితి ఏవిధంగావుంటుందో నేను ఊహించలేకుండావున్నాను. ఈనాడు R. T. C. బస్సులు ఎన్నో సరైన కండిషన్స్‌లో లేక అనేక డిపోలలో పడివున్నవి - షెడ్స్ ఉన్నచోట ఎన్నిబస్సులు సరైన కండిషన్స్ లేక పడివున్నవో మాకు కన బడడంలేదుగాని — షెడ్స్‌లేని గుడివాడ మొదలైనచోట్ల—సరియైనకండిషన్స్‌లో లేకుండా అనేక బస్సులు అక్కడ పడివున్నవి— ఏదోఒకరోడ్‌మీద ఎప్పుడూ ఏదో ఒకటి చెడిపోయిన బస్సు కనిపిస్తూనే వుంటుంది - కృష్ణా జిల్లాలో దాదాపు రెండు సంవత్సరాలు నేను కేవలం బస్సులలోనే ప్రయాణం చేయట జరి గింది. నేను రోడ్ ట్రాన్స్‌పోర్టు జాతీయం చేయటానికి వ్యతిరేకిని కాదు. ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులు, ప్రజల ఇబ్బందులు, వాస్తవికత మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. బస్సు కండక్టర్స్ ప్యాసింజర్స్‌పట్ల ఎంత అలక్ష్యంగా ఉంటున్నారో గమనించండి — నేను బస్సు కండక్టర్‌ను విమర్శించటానికి పూనుకోవ టంలేదు. అక్కడ పరిస్థితులు ఎట్లా ఉన్నవో మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. అక్కడి కండక్టర్స్ ప్యాసింజర్స్ ఎడల ఎంత అలక్ష్యంగా ప్రవర్తిస్తున్నారో ఒక ఉదాహరణ చెబుతాను—వృద్ధురాలు ఒకామె ఒక టికెట్ కావాలని కండక్టర్‌కు ఒక రూపాయి ఇచ్చింది. ఒక టికెట్ మిగతా చిల్లర అతడు ఆ వృద్ధురాలికి ఇచ్చిఉన్నాడు. ఆ బస్సు లోనే నేను ట్రావెల్ చేస్తున్నాను—ఆవృద్ధురాలు టికెట్‌ధర ఎంత అని ఆ కండక్టర్‌ను అడిగింది—ఆ కండక్టర్ ఎంతో నిర్లక్ష్యంతో ఇచ్చిన డబ్బులుబట్టి చూసుకోమన్నాడు- ఆకండక్టర్ ఎంతడబ్బు తిరిగిఇచ్చాడో తెలిపితే—టికెట్ ఎంతో ఆమె తెలుసుకొనేది- టికెట్ ఎంతో చెబితే—తనకు వచ్చిన చిల్లర ఎంతో ఆమెకు తెలిసేది-ఇంత పెద్దసమా ధానమైనాచెప్పటానికి అతనుసిద్ధపడ్డాడుగాని-టికెట్‌ధర ఇంతఅని కాని-లేదా-తాను చిల్లరడబ్బులు ఇచ్చింది ఇంత అనిగాని—అతనిచేత జవాబు తెప్పించుకోటానికి మేము నోచుకోలేదు. అనేక సందర్భాలలో బస్సులు ఎంతో ఖాళీగా ఉన్నప్పటికీ, స్టేజెస్ దగ్గర ఆగకుండా అతివేగంగా వెడుతూ వుంటాయి. బస్సులు స్టేజెస్‌లో ఆపాలని వారికి అనిపించదు. నేను ఎక్స్‌ప్రెస్ బస్సుల సంగతి చెప్పటంలేదు. మామూలు పాసింజర్ బస్సులోపల ఖాళీ ఉన్నప్పటికీ - బస్సు స్టార్టుఅయిన కొద్ది నిముషాలకే— బస్సు ఆపమని చేయి ఎత్తినప్పటికీ - బస్సు ఆపకుండా, ఖాళీగానే బస్సు వెళ్ళటం జరుగుతున్నది. టికెట్ కొనగానే బస్సులోపల ప్రవేశించటం ఒక భయానకమైన దృశ్యము. క్యూకు ఇంకా మనవాళ్లు అలవాటుపడలేదు. బస్సులోపలకు ప్రవేశించ టానికి ఎంతో తోపిడి ఉంది. బస్సులోపలికి వెళ్ళి కూర్చున్నతర్వాత, కొంతమంది బుద్ధిమంతులు టికెట్‌ఇచ్చే పద్ధతి ఉంది. ఆ తోపిడిలో ఎవరికి బలం ఉంటుందో వారు

బస్సు ఎక్కటానికి అవకాశాలుంటున్నవి. అదృష్టవశాత్తు తక్కువమంది పాసింజర్స్ వుంటే బాధలేదు. ఇక స్త్రీల విషయం చెప్పనక్కరలేదు 2 బస్సులు, 3 బస్సులు దాటిపోతూనే ఉంటాయిగాని—వారు ఎక్కే వీలుండదు. వారు అయోమయ పరిస్థితిలో ఉంటారు. నేను ఒకసారి 3 గంటలు గుడివాడ బస్సు డిపోలో బస్సుకొరకు wait చేయడం జరిగింది. నన్ను ఎరిగినవారు M.L.A. గా నన్ను బస్సులో ఎక్కించటానికి ప్రయత్నిస్తే-నేను శాసనసభ్యుడుగా బస్సులో ఎక్కను, నేను ఒక పౌరుడుగా బస్సులో ఎక్కవలసిందేనని చెప్పి—నేను 2, 3 గంటలు గుడివాడ బస్సు స్టాండ్‌లో ఉండిపోవటం తటస్థించింది. సామాను విషయంలో పోర్టర్స్ లేనిచోట్ల పాసింజర్స్ చాలా అవస్థ పడుతున్నారు. స్టేజిలో బస్సు ఆగుతుంది. ప్యాసింజర్స్ సామాను బస్సుపైన ఉంటుంది - అది దించాలి. ప్యాసింజర్స్ దించలేరు. పోర్టర్ లేనిచోట సామాను ఎక్కించటానికి, దించటానికి కూడా కండక్టర్ సహాయపడవలసిందిగా ఆదేశించబడినాడని బస్సులలో వ్రాయబడి ఉన్నది. ఆదేశించబడినాడు - అన్నమాట 100 కి 90 చోట్ల చెరిపివేయబడింది. ఆదేశింపబడినావుకదా-ఎందుకు సహాయపడవని పాసింజర్స్ అడుగుతారేమోనని " ఆదేశించబడినాడు " అన్నది చెరిపివేయబడి ఉంటుంది. ఒకరకమైన యూనిఫారమ్‌లో ఉన్న యీ డ్రైవర్స్, కండక్టర్స్ విధులు కొన్ని ఇదివరకే పరిమితమై ఉన్నవి - అన్న పరిస్థితి ఉన్నప్పుడు వారిని మేము కోరటమూ సమంజసంకాదు. ఒకవేళ కోరినాకూడ ప్రయోజనం లేని పరిస్థితులున్నవి. మీరు ఎంత ఆదేశించినా, కండక్టర్ ఏమీ సహాయం చేయడు. అది వాస్తవమైన విషయము. ప్రయివేట్ అపరేటర్స్ ప్రతి బస్సులో కండక్టర్‌కు సహాయకారిగా ఒక వర్కర్‌ను ఉంచుతూ ఉండేవారు. మనం ఇంకా ప్రజలకు ఎక్కువ సదుపాయాలు చేయాలనే ఉద్దేశంతో యీ బస్సులు నడుపుతున్నాము. కాబట్టి ప్రతి బస్సులో సామాను దించటానికి, బస్సుపైన వేయటానికి ఒకవర్కర్‌ను-కండక్టర్‌కు జతగా ఉండేటట్లు వేయవలసిందిగా కోరుతున్నాను. ఆ వర్కరుకు కాకీ యూనిఫారమ్ ఇవ్వవద్దు. కాకీ యూనిఫారమ్ ఇస్తే—అతను తాను పోలీసు కానిస్టేబుల్ రాంక్ అనుకొంటాడు. పోర్టర్‌కు ఇచ్చే బ్లూ యూనిఫారమ్ ఇవ్వండి. అతడు కండక్టర్‌కు సహాయపడేటట్లుగా ఆదేశాలివ్వండి. బస్సులలో సరిగా క్లినింగ్ లేదు. బస్సులలో సిగరెట్ పీకలు, వేరుసెనగ తొక్కలు రానురాను పెరిగి, బస్సు గమ్యస్థానం చేరేసరికి చాలా ఎక్కువగా ఉండటం జరుగుతున్నది. బస్సు బయలు దేరే స్థలంలోకూడా, ఆ బస్సులో సిగరెట్ పీకలు, వేరుసెనగ తొక్కలు అట్లాగే ఉంచటం ఎందుకో నేను ఊహించలేకుండా ఉన్నాను. ఉదయం బస్సుడిపోకు బస్సు వచ్చినవెంటనే క్లిన్‌చేసి పెట్టాలి. అది తప్పనిసరిగా పాటించాలి. బస్సుల రాకపోకలలో చాలా డిలే అవుతున్నది. కొన్ని పరిస్థితులలో ఇది అనివార్యము కావచ్చును. కాని బస్సు **start** అయ్యేటప్పుడే **delay.** ఉదయం 4½ గం॥కు బస్సు బయలుదేర

వలసివుండగా-5, 5½ గంటలవరకు కూడా బస్సుకొరకు wait చేయవలసిన పరిస్థితి అనేక సందర్భాలలో చూస్తున్నాము. కారణం - ఆ బస్సు - డిపోకే ఆలస్యంగా వచ్చింది అంటారు. ఆ బస్సులు కరెక్ట్ టైమ్‌కే ఖచ్చితంగా బయలుదేరేటట్లు ప్రభుత్వం ఆదేశించాలని మనవిచేస్తున్నాను. ప్రయాణీకులకు కలుగుతున్న యిబ్బందులన్నీ తొలగించవలసిందిగా కోరుతున్నాను. ఎన్నో బస్సులు దారిలో ఆగిపోతూ ఉండడం, mechanical side మాకేమి సంబంధంలేదు అని Conductor అంటూ ఉండడం, mechanic వచ్చేలోపల యితర బస్సులలో ఎక్కించుకోడానికి Conductors ప్రయత్నించకపోవడం-ఎవరో బుద్ధిమంతులు ఉంటే ప్రయత్నం చేస్తారు. వారిని గురించి నేను మాట్లాడడంలేదు – జరుగుతూ ఉంది. దారిలో oil కారిపోయినా, machine trouble యిచ్చినా, చిన్నదైనా conductor నాకేమి సంబంధంలేదు, driver నాకేమి సంబంధంలేదు, స్వల్పమైన mistakes ను rectify చేసుకోడానికి కావలసిన సామగ్రి మాదగ్గర లేదు అంటూ ఉంటారు. oil కారిపోవడం, tyre burst కావడం యిటువంటివి జరుగుతూ ఉంటాయి. మళ్ళీ యింకో బస్సు ఎక్కాలంటే ఎన్నో గంటలు అక్కడ ఉండవలసివస్తుంది. అందులో రాత్రిపూట ప్రయాణం చేసేటప్పుడు, యింక బస్సులు రావు అనే పరిస్థితుల్లో ఎందరో ప్రయాణికులు రోడ్లపైన చాల హేయమైన పరిస్థితిలో బాధపడుతూ ఉన్నారు. జాతీయం చేసిన విధానాన్ని విమర్శించినామని అనుకోకండి. ఆ విధానాన్ని అంగీకరిస్తున్నాము. ప్రజలయొక్క సొమ్ముతో పూర్వం ఉన్న పరిస్థితులకన్న మెరుగుపరచాలి అనే గొప్ప ప్రయత్నం మనం చేసుకుంటూ వుండేటప్పుడు సాధ్యమైనంతవరకు హెచ్చు వసుపాయాలు ప్రయాణీకులకు కలుగజేయడం మన విధి అని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. లారీల విషయంలో తగు శ్రద్ధ వహించి drastic step తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. కార్మికుల విషయంలో సమ్మెల సంఖ్య పెరుగుదల సూచించినప్పటికీ వాస్తవంగా నష్టమైన పని, దినాల సంఖ్య చాల తగ్గిపోయిందని మంత్రిగారు వ్రాసివున్నారు. చాల సంతోషం. ఇదివరకు 49 సమ్మెలు జరిగి, లక్ష పైచిలుకు దినములు నష్టం అయినప్పటికి ఈ సంవత్సరం 65 సమ్మెలు జరిగి 71 దినాలే నష్టం అయింది అంటే చాల ముదావహమైన విషయం. 8 సందర్భాలలో యజమానులను కూడ prosecute చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులు యిచ్చినది అంటే కేవలం కార్మికుల పక్షపాతము కాదు, యజమానుల పక్షపాతము కాదు అనడానికి ప్రబలమైన నిదర్శనం. Employment Exchange విషయంలో ఒకమాట చెప్పదలచుకున్నాను. వాటి విషయంలో ఒక విమర్శ వున్నది. ఏదో try చేస్తే ఆ పేరులు వచ్చేస్తాయనే విషయం సర్వత్రా వ్యాపించి యున్నది. అట్లా కాకుండా ఆ merit ను బట్టిగాని లేక వారు దాఖలుచేసిన కాలనిర్ణయాన్ని బట్టిగాని

ఆ priority లో యిచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. కార్మికు లకు సహకార సంఘాలు పెట్టడం, యింకా అనేక సదుపాయములు కార్మికులకు కల్పించడం చాల ముదావహం. ఈ అవకాశం యిచ్చినందుకు వారికి నా కృతజ్ఞత తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, Employment exchange కి సంబంధించి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఎవరికైన permanent basis పైన Centre నుంచిగాని, మరో State నుంచిగాని మన State కు ఉద్యోగస్థుణ్ణి తెచ్చు కున్నట్లయితే ఆ post యిక్కడ abolish చేసినట్లయితే తిరిగి దినికి equivalent post create చేయాలి గాని అటువంటివాళ్లను మధ్యన వదలివేయడం మంచిది అనదు. Labour department అయినా, ఏ department అయినా యిటువంటి కేసులు చూడవలసిందని మనవి చేసుకుంటున్నాను. Working journalists విష యమై రెండు మాటలు చెప్పదలచుకున్నాను. ఇప్పుడు పరిస్థితులు చాల మారి నాయి. కనుక వారికి Second Wage Board ను తప్పకుండా ఏర్పాటు చేయవల సిందని State Government, Central Government ను కోరాలి. News papers ను reclassify చేయడం చాల అవసరం. ఇదివరకు Wage Committee లో అవిధమైన recommendation చేయడం జరిగింది. అందుచేత reclassification కోసం గవర్నమెంటు ఏర్పాట్లు చేయవలసినదని మనవిచేస్తున్నాను. News papers close చేసినప్పుడు, closure date వరకు ఉన్న dues అన్నీ paper management యిచ్చే మోస్తరుగా చేయాలి. లేకపోయినట్లయితే వాళ్ళపైన కఠినచర్య తీసుకొని ఆ డబ్బు వసూలు చేసుకునేందుకు అధికారం తీసుకొనే మోస్తరుగా పద్ధతులు కొన్ని ఏర్పాటు చేసుకోవాలి అని నేను మనవి చేస్తున్నాను. ఇదివరకు రెండు పత్రి కలలో యిటువంటి సంఘటనలు జరిగినప్పుడు మన Labour Department అట్టే ఆ విషయమై ఏమి కలుగజేసుకోలేదు. ఇటుపైన ఎప్పుడైన ఏపైన papers close అయిపోయినట్లయితే closure date వరకు వాళ్ళ జీతాలు అన్నీ వాళ్ళకు అందే విధానాన్ని, compulsory గా management యిచ్చే పద్ధతిని చూడవలసిందని మనవిచేస్తున్నాను. Wage Committee recommendations అమలు జరపడంలో disputes వచ్చినట్లయితే ప్రతిచోట ఈ paper ఎవరు edit చేస్తున్నారు అనే question లేకుండా, పార్టీ affiliation లేకుండా Wage Committee recommen-dations నిష్కర్షగా అమలు జరపడంకోసం ఏర్పాటు చేయవలసి యున్నది. Labour Minister అనేవారు బాగా pro-labour bias అనేటటువంటిది ఉండాలి. Labour Minister కు, మిగిలిన Ministers కు దెబ్బలాటే రావాలి. కేవలం

labour కోసం ఈయన ఉన్నారు అనే కీర్తి తెచ్చుకుంటే చాల మంచిది. గవర్న మెంటుకు మంచిది అవుతుంది, అందరికి మంచిది అవుతుంది.

శ్రీ బి. వి. గురుమూర్తి: Anti-labour గా ఉన్నానని ఏమైన ఉన్నదా?

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మిమ్మల్ని గురించి నేనేమి అనలేదు. Central Government లో జరిగిన ఉదంతం చెపుతాను. Bank employees విషయంలో మిగిలిన గవర్నమెంటు వ్యతిరేకం అయితే Labour Minister resign చేయవలసి వచ్చింది. మీకందరికి జ్ఞాపకం ఉండే ఉంటుంది. కొన్ని సంవత్సరాలక్రిందట గిరిగారు Labour పక్షాన ఉండి మిగిలిన Cabinet ఒప్పుకోకపోతే resignation పెట్టారు. ఆ మోస్తరుగా labour bias ఉన్నదనే కీర్తి రావాలి. అటువంటి కీర్తి వారికి కూడ రావాలని మనవి చేస్తున్నాను.

*Sri R. Dasaratharama Reddy:* Mr. Speaker, Sir, the State Government appointed about two years ago Anantharamakrishnan Committee and requested for a Report about the working of this State Road Tarnsport undertaking. The said Committee has submitted its Report about two years ago and has pointed out several defects that have been existing in the working of this State Transport and it has also suggested several ways in which improvements can be made. It has also stated that there was a large leakage in the earning of the revenue by the State Transport and for that purpose, they have suggested several measures. Though it is more than two years since the Committee has submitted its Report, we do not find any appreciable improvement in the working of the State Transport or in the revenues that it has been able to realise during these two years.

We find that the Corporation has submitted a return of income-tax and it is shown that the income that it has realised from each bus is only six hundred rupees. We find that the private Transport undertakings are submitting their accounts and they show an annual income ranging from Rs. 8000 to 9000 on each bus. And therefore, it is necessary that the Government should

make an upto-date investigation into the earnings made by the State Transport and see that it approaches the income that is realised by the private transport undertakings.

*(Mr. Deputy Speaker in the chair)*

I am glad that the Government has been able to secure the services of a very able officer a -- retired officer who is known for his ability and integrity -- and I am sure that in course of time the said Officer will be able to rectify the defects to a large extent. When the said officer was touring the districts, I am told, several representations have been made by several passengers that the services are very inefficient, that they are not running to time and that they are not regular. I also learn that in Bhimavaram there are 53 buses. About eight months ago there was a report in the Indian Express stating that only one bus was on the road and again about two weeks back there were only four buses on the road. This is a serious irregularity which must be rectified and there will be no excuse if out of 53 buses there are only three or four buses on the road on any particular date.

I am glad in regard to the chorum that was recently fixed. The Membership was itself four for the District Committees. All the four people had to attend the meeting and if one was absent, the meeting could not be held and no work could be transacted. I am glad that an amendment has been made recently and has been published on the 28th February, 1963.

In regard to Section 44 (2) there is a proviso which states that in case where the State Government desires there can be one member for these bodies. This proviso was introduced some years ago and subsequently the Central Act itself was amended in the year 1956 according to which there must be a minimum of three members for

these bodies. Inspite of the same the proviso still exists and it is repugnant to the provisions of the Constitution and it is therefore necessary that this should be removed from the Statute Book.

I thank you, Sir, for giving me this opportunity.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ): అధ్యక్షా, మన లేబర్ శాఖా మంత్రిగారు యిచ్చిన రెండు నోట్‌లను చదివితే అందులో ప్రధానమైనలోపం ఒకటి కనబడుతుంది. గత సమావేశములో వారు ఒక విషయాన్ని చెప్పారు. ఇప్పుడు యిందులోనుండి దానిని పూర్తిగా మినహాయించారు. అది ఎందువలన జరిగినదో నాకు అర్థం కావడంలేదు. నూటికి యిరవై రెండు శాతం ఆంధ్ర ప్రాంతములో వ్యవసాయకూలీలుగా నున్నవారికి మినిమమ్ వేజస్ నిర్ణయించ డానికిగాను గతంలో మనం ఒక కమిటీని నియమించాము. వారు చాలకష్టపడి రాష్ట్రమంతటా పర్యటించి ఒక రిపోర్టును సబ్‌మిట్ చేశారు. వారు చేసిన రికమెండేషన్స్‌ను అమలు నచ్చినంతమేరకైనా అమలుజరపటానికి ప్రభుత్వం ఇంత వరకు స్టాఫ్‌ను నియమించలేదు. గత సమావేశములో వీటిని తప్పక అమలుజరుపు తామని చెప్పారు. మనదేశములో వ్యవసాయము ముఖ్యమైన పరిశ్రమ అనే విషయం మీకు యీ సందర్భములో నేను ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు. ఇందులో వ్యవసాయకూలీలు చాల యిబ్బందులకు గురి అవుతున్నారు. వారి యిబ్బందులను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వముపై వున్నదని మనవి చేస్తున్నాను. గత సమావేశములో అమలుజరుపుతామనికూడ యింతవరకు అందులకు ఎటువంటిచర్యలు తీసుకొనకపోవడం చాల విచారకరమైన విషయం. అదేవిధముగ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్టు వున్నది. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతములలో యీశాసనము వేరువేరుగా నున్నది. రెంటిని ఇంటిగ్రేట్ అనేక సార్లు చెప్పారు. ఒకసారి దీనికిసంబంధించిన ఒక ప్రకటనకూడ చేశారు. తిరిగి ఉప సంహరించుకున్నారు. ఇది రెండుప్రాంతములలో సక్రమముగా, ఒకేవిధముగ అమలుజరపకపోవడం వలన అనేక యిబ్బందులు ఆచరణలో వస్తున్నవి. ఇంటిగ్రేడ్ చేయడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం యింతవరకు తీసుకో లేదు. మూడవ ప్రణాళికలో దీనికిసంబంధించిన స్టాఫ్‌ను నియమించటానికి అవ కాశమున్నప్పటికి, ఎమర్జెన్సీ పేరుతో ఆపుచేశారు. ఇది చాలా విచార కరమైన విషయము. ఈ అత్యవసర పరిస్థితిలోనే దీని అవసరము ఎక్కువగా వున్నదనే విషయం మరువరాదు. 1962 సంవత్సరంనుండి మోటార్ వెహికిల్స్ ఆక్టు అమలులోనికి వచ్చినది. కాని నేటివరకు దానికి

సంబంధించిన రూల్సు తయారుకాలేదు. చట్టాలు చేసుకుంటున్నాము, అన్నీ చేసుకుంటున్నాము. కాని వాటిని సక్రమంగా అమలుజరపడానికి వచ్చేటప్పటికి మాత్రం ఏళ్ళూ పూళ్ళూ పడుతున్నది. ఈ విషయంలో తగు శ్రద్ధవహించి శాసనాలను తగు శీఘ్రముగా అమలుజరపడానికి ప్రయత్నించవలసినదిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బస్సుల నేషనలైజేషన్‌ను బలపరచినవారు కూడ ఆచరణలో వస్తున్న కొన్నిలోపాలను చూసి దీనిని ఏవగించుకోనడం జరుగుతున్నది. నేషనలైజేషన్ అవసరం లేదన్నవారు దానిని ఎత్తివేయమని తిరిగి ప్రెస్ చేస్తున్నారు. వాస్తవానికి నేషనలైజేషన్‌లో ఏమీ తప్పులేదు. ఇందులో కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తాను. వాటినిగనుక ప్రభుత్వం సరిజేసినట్లయితే నేషనలైజేషన్ తప్పక వుపయోగకరంగా అవుతుందని చెబుతున్నాను. ఇందులో లాభాలు తక్కువగా వున్నాయి, ప్రయాణీకులకు సౌకర్యాలు తక్కువగా వున్నాయి, ప్రయాణాలు యిబ్బందికరంగా తయారైనవి, బ్రేక్‌డౌన్స్ ఎక్కువ అవుతున్నవి: సకాలంలో ప్రయాణాలు జరగడంలేదు? వీటన్నింటికి కారణమేమిటి? దీనికి కొంతమంది సభ్యులు డ్రైవర్లుది లోపమని, కండక్టర్లుది లోపమని చెబుతున్నారు. అదిమాత్రం వాస్తవంకాదు. సెంట్రల్ వర్కుషాపు హైదరాబాదులో ఏర్పాటుచేశారు. కృష్ణా, గుంటూరు, గోదావరిజిల్లాలలో ఎక్కడ బ్రేక్‌డౌన్‌వచ్చినా దానిని హైదరాబాదువరకు తీసుకురావాలి. దీనిఫలన చాలా ఆలస్యం అవుతున్నది. మూడు రీజియన్స్‌కు సంబంధించి ఎక్కడ బ్రేక్‌డౌన్ జరిగినా హైదరాబాదువరకు దానిని తీసుకురావలయుననడం వలన యీ యిబ్బంది కలుగుతున్నది. ఆ యా రిజియన్స్‌కు దగ్గరలో యీ వర్కుషాపులనుగనుక ఏర్పాటుచేస్తే ఈ యిబ్బంది తొలగుతుందని మనవిజేస్తున్నాను, తరువాత, స్పేర్‌పార్ట్స్ విషయములో కూడ కొంత కుంభకోణం జరుగుతున్నది. మనకొక స్టోర్సు వున్నది. అందులో కొన్ని లక్షల విలువచేసే సరుకు వున్నది. కాని, అదంతా అవసరానికి పనికివచ్చే సరుకు మాత్రం కాదు. నావద్ద ఆ స్టోర్సుకు సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్ వుంది. ఇందులో ఇంజనీరింగు పార్ట్సుకంటె నాన్‌ఇంజనీరింగు పార్ట్సు ఎక్కువగా వున్నాయి. అవి కొనేప్పుడు ఆఫీసర్సుకు అందులో కొంత కమిషన్ ఇస్తారు. దానికిగాను మనవారు ఆ వస్తువులు పనికివచ్చేదీ, లేనిదీ చూడకుండా కొనివేస్తూ వుంటారు. మన మోటర్ వెహికిల్స్ ఆక్టుప్రకారం ప్రతిబస్సుకు ఒక స్పేర్‌టైర్ వుండాలనివుంది. టైర్ యిస్తున్నారుగాని, దానిని బిగించడానికి అవసరమైన వస్తువులను మాత్రం సప్లయ్ చేయడంలేదు. కనీసం జాకీకూడా సప్లయ్ చేయడంలేదు. అవేమీ స్టోర్సులోలేవు, కొనేప్పుడు మాత్రం కాగితంపై వుంటాయి. ఆ తరువాత కనబడవు. అవసరమైనప్పుడు వెంటనే యీ వస్తువులను కొనేందుకు

లోకల్ ఫర్ చేజ్ కొరకు ఆయిదువందలనుండి పదివేలవరకు పర్మిషన్ యివ్వడం జరిగింది. దీనిలో చాలా మోసం జరుగుతున్నది. స్పేర్ పార్ట్స్ చాలవరకు బొంబాయినుండి ఇలకత్తానుండి తెప్పించుకొనవలసివస్తున్నది. లోకల్ ఫర్ చేజ్ అనేటప్పటికి అన్ని నాన్ ఇంజినీరింగుపార్ట్స్ దొరుకుతున్నవి. దీనివలన చాలా దుబారా జరుగుతున్నది. కొన్ని కంపెనీలు విజయవాడ, గుంటూరు, హైదరాబాదులలో వున్నాయి. వారికిగనుక శాస్త్రముందుగా ఆర్డరు యిచ్చినట్లయితే మనకు కావలసిన వస్తువులను వారు తప్పక సరఫరా చేయగలరు. అలాగాకుండా నాన్ ఇంజినీరింగ్ పార్ట్స్ తీసుకుంటూ వుండడంవలన పదిహేను రోజులకే అవి పోయి ఆ డబ్బులంతా దుర్వినియోగమవుతున్నది. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక అజమాయిషి వుంచవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. పదరోజులు ముందుగా నోటీసుగనుక యిస్తే విజయవాడ, గుంటూరు, హైదరాబాదు కంపెనీలవారే మనకు కావలసిన వస్తువులను సరఫరా చేయగలరు. ఆ విధంగా ఆలోచించవలసినదిగా మరొకసారి కోరుతున్నాను.

బ్రేక్ డౌన్స్ ఎక్కువగా జరుగుతున్నాయనేదానికి మంత్రిగారు వర్కర్స్ ఎక్కువగా సెలవు పెడుతున్నారని అందువలన కొంత యిబ్బంది కలుగుతున్నదని, మొదలైన కారణాలు చెప్పారు. వీరి సెలవులకు సంబంధించి ఫ్రేమ్ చేసిన రూల్సులోనే కొంత అనామలీవుంది. దానిని ముందుగమనించాలి. తెలంగాణాలో వర్కర్సుకు 24 ఎర్న్ లీవ్, 15 కాజువల్ లీవ్, మొత్తం 39 రోజులు లీవ్ వుంది. ఆంధ్రప్రాంతములో 38 ఎర్న్ లీవ్, 15 కాజువల్ లీవ్ మొత్తం వుంది. ఈవిధమైన తేడా యీ రెండు ప్రాంతాలలో వుండి, వారు ఆ లీవ్ ను వాడుకొంటున్నప్పుడు బస్సులను నడపడానికి స్టాఫ్ చాలడంలేదు. స్టాఫ్ అవసరమైన స్టాఫ్ ను పెంచుతూ యీ అనామలీని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.

ఇంక బస్సుఇబ్బందులు చాలావున్నాయి. మూడు దశలలో యీ బస్సులను బాగుచేస్తూవుంటారు. బస్సు ట్రిప్పుకు బయలుదేరేముందు మొదటిచార్టు ప్రకారం గాలి, నీరు వుందా లేదా అనేది చూస్తారు. రెండవ చార్టుప్రకారం నట్లు, మొదలైన వస్తువులన్నీ సరిగా వున్నదీ లేనిదీ చూస్తారు. మూడవ చార్ట్ ప్రకారం ఆయిల్ సక్రమంగా చాలినంత వుందీలేనిదీ చూసి, పోస్తారు. ఈ మూడుదశలలో సక్రమంగా జరిగితే ఫారిన్ అసెంబ్లింగ్ అయితే 75 వేలమైళ్ళు, ఇండియన్ అసెంబ్లింగ్ అయితే 45 వేలమైళ్లువస్తుంది. ఇవి సక్రమంగాజరగకపోతే ఈబ్రేక్ డౌన్స్ వస్తూవుంటాయి. ఈ విషయంలో చాలా సీరియస్ గా చూడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా మరికొన్ని ప్రధానమైన విషయాలు

వున్నాయి. వాటిని యీ సందర్భంలో మంత్రిగారి దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తాను.

ఎ.పి.జడ్. 2119 బెజవాడ వెహికిల్‌ను మూడు మాసాలు వర్క్‌షాపులో బాగుచేయించారు. అది తీసుకువచ్చి లైనులో పెట్టారు. 9-40 కి బెజవాడలో బయలుదేరి జగ్గయ్యపేట వచ్చేసరికి సరిగా 11.40 అయింది. సరిగ్గా అక్కడకు వచ్చేటప్పటికి యాక్సిల్ బోల్ట్ ఊడిపోయి చక్రం దొర్లిపోయింది. ఫస్ట్ ట్రిప్ అయినాక ఓవర్‌రాయిలింగుకు వచ్చింది. బాగుచేశారు. బాగుచేసి తెచ్చిన మొదటిరోజునే బెజవాడనుంచి జగ్గయ్యపేటవరకు వచ్చేటప్పటికి చక్రం ఊడిపోయింది. ఈ లోపం డ్రైవరిదా ? డ్రైవరు చాల తెలివైనవాడు కాబట్టి యాక్సిడెంటు జరగకుండా పోయింది. జనం బ్రతికి బయటపడ్డారు. 1104 వ నంబరు బస్సు కొవ్వూరు డిపోలోనిది నడుస్తుండగానే తాళ్ళపూడి వచ్చేటప్పటికి డైనమో ఊడిపోయింది. ఛార్టు ఒకటి, ఛార్టు రెండు, ఛార్టు 3—ఇటువంటివన్నీ సరిగా చకప్ చేయకపోవడంవల్ల అట్లా జరుగుతోంది. ప్రయాణీకులు యిబ్బంది పడుతున్నారు. రెవిన్యూ నష్టం జరగడమే గాకుండ ప్రమాదాలుకూడ సంభవిస్తున్నాయి. అదే డిపోలోని 2267 బస్సు రేడియేటర్ ఊడిపోయింది. నేనీమధ్య మావూరికి వెళ్లాను. దారిలో తాడేపల్లిగూడెం బస్సు-1022 నంబరుగల బస్సులో ప్రయాణం చేస్తున్నాను. అందులో బస్ టావ్‌న యాస్‌బెస్టాస్‌తో ఒకటి వుంది. నాకంటె పొడవుగావున్న ఒక రాజుగారు లేవడంతోటే అది తగిలి కదిలింది. అందులోనుంచి ఒకవేయి తేనెటీగలు బయటకు వచ్చాయి. మొత్తం ప్రయాణీకులంతా సడెన్‌గా దిగిపోవలసివచ్చింది. అది డిపోకు ఓవరాయిలింగుకు వచ్చి మూడు మాసాలైందిట. డిపోలో బాగుచేసినప్పుడు సక్రమమైన చకింగ్ లేదన్నమాట. ఛార్టులు ఒకటి, రెండు, మూడు — ఇవన్నీ సక్రమంగా చూచినట్లయితే ప్రమాదాలు చాలవరకు రాకుండా వుంటాయని మనవిచేస్తున్నాను. కండక్టర్స్ రఫ్‌గా హేండిల్ చేస్తున్నారని కొంతమంది చెబుతున్నారు. జనరల్‌గా ప్రయాణీకులయెడల మంచితనంగానే వుండాలని వారి యూనియన్ ఒక స్లోగను తీసుకుంది. లంచగొండితనం గురించి యూనియన్‌కూడ వ్యతిరేకిస్తోంది. కృష్ణా, గుంటూరు, విజయవాడలలో రిక్రూటింగ్ జరిగినప్పుడు ఆపరేటింగ్ మెకానికల్ ఇంజనీరుగారు తీసుకోవడంలో 60 పర్సంటు మాత్రమే వచ్చారు. మన జీతాలు తక్కువ కావడంవల్ల కావలసినంతమంది రావడంలేదు, మిగతా 40 మందిని వారు వేరే తీసుకోవలసివచ్చింది. వారు ఇన్‌ఎక్స్‌పీరియన్స్‌డ్ పీపుల్. అట్లా చేర్చుకొన్న వారికి ప్రమోషనులిచ్చారు. వారే ఇప్పుడు మెకానిక్స్, ఏమి చేతకానివారుగా తయారవుతున్నారు. బస్సును బాగుచేయడం కోసం వర్క్‌షాపుకు పంపితే వెళ్ళిన కండిషనులోనే బయటకు రావడం జరుగుతోంది. మనకు మెకానికల్ సైడున కొంత

లోటు వున్నది. వీటిని సరిచేస్తే బస్సులు సక్రమంగా వుండడానికి వీలవుతుంది. ప్రయివేటు ఓనర్సు బస్సులు నడిపేటప్పుడు సైడు కండక్టరుకూడ వుండేవాడు. అతను సామానులు వేయడం, తీయడం చేస్తుండేవాడు. ఇప్పుడు యీ కండక్టరు టికెట్స్ యిస్యూ చేయాలి, డబ్బు జాగ్రతగా వుంచుకోవాలి, తేడా వస్తే అతని ఉద్యోగం పోతుంది. అందువల్ల, కార్పొరేషనువారు సైడు కండక్టరునుకూడ వేస్తే ప్రయాణీకులు అణా, బేడ యిచ్చి సామానులు దింపించుకోవడం, వేయించుకోవడం చేసుకుంటారు. ప్రతి బస్సుకుకూడ ఒక సైడు కండక్టరును ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. షెడ్సు విషయంకూడ ఆలోచించాలి.

శ్రీ జి. వెంకటేశ్వరులు (జగ్గయ్యపేట): అధ్యక్షా, కార్మిక మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మా జగ్గయ్యపేటలో బస్ డిపో ఏర్పాటు చేశారు. ఆ డిపోదగ్గర బస్ స్టాండింగు ఏర్పాటు చేయాలని డిపోద్వారా ఆదేశాలు వచ్చాయి. గ్రామానికి బస్సు డిపోకు 6 ఫర్లాంగుల దూరం వుంటుంది. బస్సు స్టాండు దూరంగావుంటే రాకపోకలు చేసేవారికి యిబ్బందిగా వుంటుంది. పెద్దవారు, ఆడవారు ప్రయాణాలు చేస్తుంటారు. ప్రొద్దుపోతే దొంగభయంకూడ వుంటోంది. అందువల్ల లోగడనుంచేవున్న బస్ స్టాండునే ఖాయంచేసి అక్కడే వుంచవలసిందిగా కోరుతున్నాను. జగ్గయ్యపేట బస్సుడిపోలో 26 బస్సులు మాత్రమే వున్నాయి. బస్సు స్టాండులో పదిహేను, ఇరవై మంది జనం వుండిపోతున్నారు. చాల యిబ్బంది కలుగుతోంది. కనీసం యింకొక నాలుగు బస్సులైనా పెంచి, 30 బస్సులను టైము ప్రకారం నడిపించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. నేను బందరునుంచి ఒకరోజున ప్రయాణం చేస్తుంటే 6 ఫర్లాంగులు వెళ్ళేసరికి బస్సు ఆగిపోయింది. అందులో 30—40 మంది ప్రయాణీకులున్నారు. చాల యిబ్బంది పడ్డారు. ఆ తరువాత బస్సు వచ్చిందనుకోండి, డిపోనుంచి మెకానిక్ చేతిలోంచి బస్సు వచ్చేటప్పుడే మంచి కండిషనులో వుండేటట్లు చేస్తే యిట్టి యిబ్బందులుండవు. జగ్గయ్యపేటనుంచి నాగార్జునసాగరుకు, జగ్గయ్యపేటనుంచి ఖమ్మంమెట్టుకు బస్సులు ఏర్పాటు చేయాలి. జగ్గయ్యపేట బిజినెస్‌కు కూడలి స్థలంగా వుంది. హైదరాబాదునుంచి బందరుకు రోడ్డు 210 మైళ్లు వుంది. ఈ 210 మైళ్ళ పొడవులోను 115 మైళ్ళవరకు తెలంగాణా వుంది. తెలంగాణా ఏరియాలో ప్రతి స్టేజివద్ద షెడ్స్ వున్నాయి. పాలేరునుంచి బందరుకు 95 మైళ్ళు. అక్కడ ఒక స్టేజివద్దకూడ షెడ్స్ లేవు. ప్రయాణీకులు షెడ్స్ లేకపోవడంవల్ల గాలికి, ఎండకు, వర్షానికి బాధపడుతున్నారు. నాలుగు సిమెంటు రేకులతో ప్రతి స్టేజివద్ద ఒక షెడ్డు ఏర్పాటుచేస్తే అనుకూలంగా వుంటుంది. రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారు స్టేజీలవద్ద షెడ్సు కట్టించి, టైం ప్రకారం బస్సులు నడిచే ఏర్పాటు చేయాలని

కోరుతూ యీ అవకాశం యిచ్చిన మీకు హృదయపూర్వక నమస్కారములు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు): అధ్యక్షమహాశయా, మన కార్మికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండుమీద నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. సంఘంలో సమానత్వం, ముఖ్యంగా ఆర్థిక సమానత్వం ఏర్పరచడానికి ప్రయత్నిస్తా మని అనేక తీర్మానాలు, ఉపన్యాసాలు జరుగుతున్నాయి. కాని నిజమైన ఆర్థిక సమానత్వం నెలకొల్పడానికి యీ రాష్ట్రంలోనే కాదు, యీ దేశంలో కూడ పటుత్వమైన చర్య ఏమీ జరగలేదని చెప్పకతప్పదు. ఏ రంగంలో చూచినా ఎంతో అసంతృప్తి, ఆందోళన వున్నాయి. దీనికిగల ప్రత్యేక కారణాలను ప్రభుత్వం పరిశీలించి ఆ అసంతృప్తిని పోగొట్టడానికి ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను. పరిశ్రమాభి వృద్ధి జరగాలి. కార్మికుడు బాగున్ననాడే పరిశ్రమ బాగుంటుంది. ఉత్పత్తి ఎక్కువ చేయాలని సూచిస్తుంటారు. పేదకార్మికుడు బాగుపడిననాడే పరిశ్రమకూడ అభివృద్ధి చెందుతుందనే ఆలోచన తక్కువగా వుంది. కార్మికకుటుంబాలలో ఆర్థికస్థిమితమును కలుగజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం క్రింద పనిచేసేవారు, ప్రయివేటు రంగంలో పనిచేసేవారు అనే తారతమ్యం లేకుండా అందరు కార్మికులను జిల్లాలవారీగా లెక్కలువేసి వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు ఎట్లావున్నవో రిపోర్టు తయారు చేయించి దానిని అనుసరించి వారికి సుఖం, సంతోషం కలిగించేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. Private owners కార్మికుల శక్తిసామర్థ్యాలను exploit చేస్తున్నారనే విషయం అందరికి తెలిసినదే. ప్రతి రంగంలో ఈ విషయం కండ్లారా చూస్తూనేవున్నాము. ఇకమీదట నైనా పేదకార్మికుల కష్టసుఖాలను విని తీర్చడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. మోటారు కార్మికులు, హోటలు కార్మికులు, బీడీ కార్మికులు, లక్షలాది కార్మికులున్నారు. మోటారు కార్మికులకు సంబంధించి Minimum Wages Act క్రింద ఒక్క విషయం ఉన్నది. ప్రయివేటు వోనర్లు Act క్రింద ఇవ్వవలసిన minimum wage కంటె తక్కువ ఇచ్చి ఎక్కువకు సంతకాలు పెట్టించుకుంటున్న సంగతి ప్రభుత్వానికి కార్మిక సంఘాలు అనేకసార్లు తెలియచేశాయి. మూడు సంవత్సరాల క్రితం చిత్తూరులో ఈ విషయమై ఆందోళనచేసి, strike చేసి ఈ లోపాన్ని ప్రభుత్వానికి తెలియచేశారు, ఆనాడు 77 మంది victimise అయినారు. Industrial tribunal లో మూడు సంవత్సరాలు, హైకోర్టులో రెండు సంవత్సరాలు తీసుకున్నారు. Justice delayed is justice denied అనేది గుర్తుంచుకోవాలి. ప్రతి జిలా హెడ్ క్వార్టర్సుతోను లేబర్ సమస్యలను తక్షణం తీర్చడానికి ఒక జుడిషియల్ ఆఫీసరుక్రింద లేబరు కోర్టులను నిర్ణయిస్తే labour disputes ఎప్పటికప్పుడు

తీర్చవచ్చు. ఏమైనా అప్పీలు పోవలసివుంటే decision implement చేసినతరువాత నే ప్రవేటు వోనరుకు అప్పీలుకు పోయే అవకాశం కల్పి స్తే బాగుంటుంది. ఈనాటి living index, price level అనుసరించి ప్రతి కార్మికునికి కనీసవేతనం రూ 100 లు నిర్ణయించాలి. అందుకు తగిన చర్యలను ఈ నాలుగు సంవత్సరాలలో తీసుకొని ఈ ప్రభుత్వ కాలంలోనే కనీసవేతనం రూ 100 లకు పెంచేటట్లు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కంపల్సరీ బోనసు స్కీములున్నాయి. కంపెనీ ఎంత లాభాలు పొందుతున్నా taxes, surcharges కట్టడానికైనా ఇష్టపడతారు కాని కష్టపడే పేదవానికి బోనసు ఇవ్వడానికి మాత్రం ఒప్పుకోవడంలేదు. లేబరు డిపార్టుమెంటు వారు investigate చేయించి లాభాలను అనుసరించి బోనసులు ఇస్తున్నారో లేదో ఒక రిపోర్టు తయారు చేయాలని కోరుతున్నాను. కార్మికులుండే నివాస స్థలాలకు House rent allowance ఇప్పించాలని కోరుతున్నాను. రవాణాశాఖలో పనిచేసే కార్మికులకు, బీడీవర్కర్లకు, ఫ్యాక్టరీవర్కర్లకు compulsory periodical medical check up ఏర్పాటు చేయాలి. వారి heart, lungs పాడై పోయే అవకాశం ఉంది కనుక ఆ విధంగా మెడికల్ check up ఉండడం అవసరం. Co-operative Transport society లకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు, దానిని యమ్. వి. యాక్టు సెక్షన్ 47(f) లో చేర్చారు. పుత్తూరులో, చిత్తూరులో రెండు సంవత్సరాల క్రితం 92 వేల రూపాయలతో సహకారసంఘంక్రింద ఒక సొసైటీ స్థాపించి సుందరం మోటార్సువద్ద రెండు బస్సులు కొనుక్కొని ఎన్ని అప్లికేషన్లు పేసినా ఈనాటికి ఒక చిన్న short distance రూటు అయినా ఇప్పించకుండా వుండడం చాలా శోచనీయమని ప్రభుత్వానికి తెలియచేయక తప్పదు. గ్రామంనుంచి గ్రామంపోయే చిన్న రూటునైనా పేదకార్మికులకు ఇస్తే వారి కుటుంబాలకు సహాయం చేసినవారవుతారు. First aid certificate మెడికల్ ఆఫీసరు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం సూచించాలని తెలియచేస్తున్నాను. Courtesy weeks జరిపిస్తూంటారు. Courtesy మాటలతో రాదు. కడుపు నిండి మనస్సు సంతోషంగా వుంటే courtesy అలవాటు అయిపోతుంది. మాటలతో కాకుండా ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. బీడీ కార్మికులకు మద్రాసు రాష్ట్రంలో ఫ్యాక్టరీయాక్టు apply చేశారు. ఈ రాష్ట్రంలో లేదు. అందుచేత అనేకమంది మద్రాసు రాష్ట్రంనుంచి ఇక్కడ బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలోని బ్రాంచీలకుకూడా ఆ చట్టం అమలు చేయాలని మనవిచేస్తున్నాను.

شری ٹی - انجیا (مشیرآباد) - مسٹر اسپیکر سر - ہمارے لیبر منسٹر صاحب نے جو ڈیمانڈ پیش کیا ہے میں اسکی پوری تائید کرتا ہوں - ایک سال سے ہم دیکھ رہے ہیں کہ مزدوروں کے مسائل پر ہمارے لیبر منسٹر صاحب اور انکا ڈپارٹمنٹ کافی توجہ دے رہا ہے اور ممکنہ سہولتیں بہم پہنچائی جا رہی ہیں - ڈسپیوٹس سٹل کئے جا رہے ہیں اسلئے ہمیں لیبر منسٹر صاحب کے بارے میں پورا وشواس ہے کہ آئندہ بھی وہ اسیطرح مزدوروں کی مدد کرتے رہینگے - لیکن پرائیویٹ انڈسٹریز میں ہم دیکھ رہے ہیں کہ مینیجمنٹ کا رویہ اب بھی اوسی طرح چل رہا ہے - چار مہینے پہلے سرپور پیپر ملز کی پوری فیکٹری بند تھی - ان مزدوروں کو جو دس دس سال سے وہاں کام کر رہے ہیں برلا کا مینیجمنٹ فیکٹری کو بند کر کے مزدوروں کو ستا رہا ہے - سنٹرل منسٹر اور گرو مورتی صاحب کی طرف سے آربیٹریٹرس کے بارے میں فیصلہ ہوا - پرائیویٹ انڈسٹریز میں ہم دیکھ رہے ہیں کہ نیشنل ایمرجنسی کی آڑ لیکر فائدہ اٹھانے کی کوشش کیجا رہی ہے - وہ چاہتے ہیں کہ ایسے وقت میں مزدور گڑبڑ نہیں کر سکتے اسلئے ناجائز فائدہ اٹھانے کی کوشش کیجا رہی ہے - ورکرس کو ڈسمس کیا جا رہا ہے جس سے مزدوروں میں بیچینی پھیلی ہوئی ہے - یہی حال شوگر فیکٹری کا ہے ورکرس نیشنل ڈیفنس فنڈ میں چندہ دے رہے ہیں - پروڈکشن میں اضافہ کی کوشش کر رہے ہیں لیکن مینیجمنٹ کا یہ حال ہے کہ وہ اپنی پرانی پالیسی پر چل رہا ہے - پراگرس میں جیسا کہ لیبر منسٹر

صاحب کو معلوم ہے ورکرمں کو رٹیرنیچ کیا جا رہا ہے حالانکہ یہ وہ زمانہ ہے کہ ورکرمں کو زیادہ سے زیادہ روزگار ملنا چاہئے ۔ گورنمنٹ کی جانب سے مینیجمنٹ کو یہ جتا دیا جانا چاہئے کہ رٹیرنچمنٹ کی پالیسی چلنے والی نہیں ہے ۔ پرائیوٹ اور پبلک سکٹار میں ہم برلا سےھو یا ٹاٹا سے لڑ سکتے ہیں مگر گورنمنٹ کے ڈپارٹمنٹ سے نہیں لڑ سکتے الکٹر یسٹی بورڈ اور آر ۔ ٹی ۔ سی میں بڑے بڑے آفیسرس بٹھا لیے جا رہے ہیں ۔ برلا یا ٹاٹا کے مینیجمنٹ کو ہم جھکا سکتے ہیں لیکن گورنمنٹ سکٹار میں ہم کچھہ نہیں کر سکتے ۔ وہاں کمپنسیشن بھی نہیں ملتا ہے ۔ آر ۔ ٹی ۔ سی میں معمولی کنڈکٹر ریٹرنیچ کر دئے جاتے ہیں ۔ سال دو سال پانچ سال کے ملازم ہونے پر بھی آج ۸۰ آدمی کو ڈسمس کرلے ہیں اور کل ۸۰ آدمی کو بھرتی کرلے ہیں اسطرح کی ڈکٹیٹر شپ ان دونوں ڈپارٹمنٹ میں ہے ۔ الکٹر یسٹی میں کافی منافع ہونے کے باوجود وہاں کے ورکرمں کو آجتک بونس نہیں دیا گیا ہے ۔ آلوین ۔ اسپستامس اور سرپور میں بونس ملتا ہے ۔ میں نہیں سمجھہ سکا کہ ایسی صورت میں آر ۔ ٹی ۔ سی اور الکٹر یسٹی میں بونس کیوں نہیں دیا جاتا ۔ جب کارپوریشن بن گیا ہے تو بونس ملنا چاہئے ۔ لیبر ڈپارٹمنٹ کی طرف سے اسکی کوشش کرنی چاہئے کہ کوا پریٹیو سکٹار میں کام کرنے والے مزدوروں سے بھی کوا پریشن کیا جا ئے تا کہ جو ظلم وزیادتی کیجا رہی ہے اسکا خاتمہ ہو ۔ دیکھنا چاہئے کہ کوا پریٹیو سکٹار میں کام کرنے والے مزدوروں کی آج کیا حالت ہے ۔ انہیں نہ مینیمم ویجس ملتے ہیں اور

نہ دوسری فیسیلیٹیز ہیں ۔ اسلئے ڈپارٹمنٹ اس بات کی کوشش کرے کہ کوآپریٹیو ورکرس کو زیادہ فائدہ پہنچے ۔ اسپننگ مل کے مزدوروں کو بھی کسیطرح کی سہولت نہیں مل رہی ہے ۔ منسٹر صاحب سے توقع ہے کہ وہ انہیں منیمم ویجس اور دوسری فیسیلیٹیز مہیا کرنے کی جانب توجہ کرینگے ۔

کنٹراکٹ لیبر سسٹم کے تعلق سے میں کہونگا کہ یہہ سسٹم ختم ہونا چاہئے ۔ ہم دیکھتے رہتے ہیں کہ ناگرجونا ساگر میں اور بعض دوسری جگہ کنٹراکٹ لیبر کو رکھا گیا ہے ۔ معلوم نہیں کہ اس سے کیا فائدہ ہے ۔ اور کیا فیسیلیٹیز ہیں ۔ گانٹہ وریا کسی پراجکٹ میں کام کرنے والے انسان نہیں ہیں ؟ ہماری گورنمنٹ کا کام ہے کہ ان مزدوروں کے اسٹینڈرڈ کو بھی بڑھانے کی طرف توجہ کرے ۔ میری خواہش ہے کہ آئندہ اپریل سے اس سال کنٹراکٹ لیبر سسٹم برخاست کردیا جائے ۔ مجھے امید ہے کہ اسکی کوشش لیبر منسٹر صاحب کرینگے ۔

پارٹیسپیشن ان مینیجمنٹ کے تعلق سے میں کہونگا کہ ورکرس کو اسکا موقع دیا جانا چاہئے کہ وہ مینیجمنٹ کے ساتھہ کام کریں ۔ کسی مینیجمنٹ کی جانب سے اسطرف قدم نہ اٹھایا جائے تو گورنمنٹ کی جانب سے اسکی کوشش کرنی چاہئے ۔ ورکرس کی جانب سے بار بار یہہ تیقن کیا جا رہا ہے ۔ مینیجمنٹ پر کئی چارجس ہیں ۔ کئی شکایتیں ہیں ۔ پرائیویٹ مینیجمنٹ میں جو کمپنیاں چل رہی ہیں ان میں مینیجمنٹ کے رشتہ دار کام کررہے ہیں ۔ اسبستامس ۔

آؤٹ - اور سرپلس میں ورکرس کو باہر سے لا کر بھرتی
کیا گیا ہے - مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ
گورنمنٹ نے اسبارے میں کوئی ایکشن نہیں لیا -
مینیجمنٹ جب اسطرح کے ناجائز فائدے اٹھانے کی
کوشش کرتا ہے تو چاہئے کہ گورنمنٹ اسے توجہ
دلائے - کیا یہاں کلرکس اور اکاؤنٹنٹس نہیں مل سکتے
تھے جو باہر کے لوگوں کو لانے کی کوشش کیگئی -
گورنمنٹ کو اس معاملہ میں سوچنا چاہئے - ان
امور پر توجہ دلانے کے تعلق سے ہم لیبر ڈپارٹمنٹ
میں جاتیں تو وہ کہتا ہے کہ ہم سے تعلق نہیں ہے اور
انڈسٹریز ڈپارٹمنٹ میں جاتیں تو وہ کہتے ہیں کہ
ہم سے تعلق نہیں ہے - لیبر ڈپارٹمنٹ الگ ہے اور
انڈسٹریز ڈپارٹمنٹ الگ - مزدوروں کی مانگ
کو اسطرح دبانے کی کوشش کیجاتی ہے - جب اس
قسم کی تکالیف حکومت کے سامنے لائیجاتیں تو مزدوروں
کی مدد کرنی چاہئے - لیبر ویلفیر سنٹرس کی وجہ
سے ورکرس کافی فائدہ اٹھا رہے ہیں اسلئے ایسے
سنٹرس بہت سے کھولنا چاہئے کیونکہ ورکرس کو
اسکی وجہ سے اچھے مواقع مل رہے ہیں -

لیبر منسٹر صاحب کی رپورٹ میں لیگل ایڈ کے بارے
میں کچھ نہیں کہا گیا - ورکرس کی مالی حالت اس
قابل نہیں ہوتی کہ وہ اپنے کیس میں پیروی کرنے
کیلئے بمبئی یا کلکتہ سے کسی لائر کو بلائیں اسلئے
ورکرس کو فری لیگل ایڈ ملنی چاہئے اسطرح ورکرس
کی قانونی امداد کیجانی چاہئے (گھنٹی بجائی گئی)
اتنا کہتے ہوئے چونکہ وقت ختم ہوگیا ہے میں اپنی
تقریر ختم کرتا ہوں -

శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్): అధ్యక్షా, లేబర్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన లేబరు డిమాండు అభివృద్ధి సూచకంగా కనబడుతున్నప్పటికీ లేబరు డిపార్టుమెంటు అభివృద్ధి చేయవలసినది ఎంతో ఉందని మీద్వారా వారికి మనవిచేసుకుంటున్నాను. సాధారణంగా లేబరు అంటే ప్రజాస్వామ్యంలో ఇంకా దానికి గుర్తింపు రాలేదనే సంగతి చెప్పదలచుకొన్నాను. లేబరు అభివృద్ధి ఎంత చేయాలో అంత జరగడంలేదని చెప్పడానికి విచారపడుతున్నాను. సాధారణంగా ఏ పరిశ్రమలు చూసినా, ఏ వ్యవహారం చూసినా, ఎవరు ఏ పనిచేసినా లేబరు లేనిదే ఆ పని జరగదని తెలుసును, కాబట్టి లేబరు వ్యవహారాలలో యిప్పుడు చేస్తున్న శాసనాలను పరిశీలించి పరిస్థితిని మెరుగు చేయాలి. ఈ సందర్భంలో నాకంటె ముందు మాట్లాడిన అంజయ్యగారి అభిప్రాయాలను బలపరుస్తున్నాను. ఆజంజాహి మిల్లు ఉంది. అక్కడ 5 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆజంజాహి ముఖ్యమైన textile మిల్లు. ఇద్దరు ముగ్గురు లేబరు లీడర్లను కట్టుకొని 1959 లో retrench చేశారు. 5 సంవత్సరాల అగ్రిమెంటు ఉన్నప్పటికీ సంవత్సరం దాటకమునుపే ఒక లీడరును కట్టుకొని 400 మంది కార్మికులను retrench చేశారు. 5 సంవత్సరాల అగ్రిమెంటు వుండగా మరల ఒక అగ్రిమెంటుచేసుకొని మరల 400 మంది retrench చేయడము principle కి వ్యతిరేకమయినా కార్మికులు భరించారు. Wage Board principle ప్రకారము చేయవలసిన మార్పులు జరగలేదు. 57 లక్షల రూపాయల మెషినరీకి ఒక సంవత్సరములో 27 లక్షల రూపాయలు spare parts కొరకు ఖర్చుపెట్టినట్లు balance sheet లో వేశారు. ఒక సంవత్సరము 27 లక్షలు spare parts కొరకు ఖర్చుపెడితే 2 సంవత్సరాలలో spare parts కొరకు ఖర్చుపెట్టే మొత్తముతో కొత్త మెషినరీ వస్తుంది. ఒక్క spare part కన్పించదు. ఇది అంతా బోనసు ఎగకొట్టడానికి చూపించారు తప్ప మరొకటికాదు. N. D. F. collection అక్టోబరులో ప్రారంభమయినది. వీళ్లు జనవరిలో donate చేశారు. గత సెప్టెంబరు వరకు వున్న balance sheet లో రూ 30,000/- include చేశారు. ఇది హాస్యాస్పదమయిన విషయము. నూతనముగా వచ్చిన డైరెక్టరు భగవాన్‌దాసుగారు సంతకము చేశారు. వారు ఒకసారి చూస్తే తెలిసేది. కార్మికులకు రావలసిన wages విషయములో పెట్టే ఇబ్బంది అంతా ఇంతా కాదు. జపాను మెషినరీని తెప్పిస్తాము. ఒక్కొక్క మెషినరీమీద ఒక్కొక్క మనిషి పనిచేస్తాడు. 18 మందిని retrench చేస్తాము అని మరల చెబుతున్నారు. క్రొత్త మెషినరీ తెప్పిస్తే బొంబాయిలో ఎట్లా కొత్తగా sheds వేసి కొత్త మెషినరీని introduce చేస్తారో అట్లా చేసుకొడానికి ఏమీ అభ్యంతరము లేదు. 18 మంది చేసేపని ఒక్కమనిషి చేస్తాడు అని చెప్పడము హాస్యాస్పదముగా వుంది. దీనిని లేబరు మినిష్టరుగారు విచారణచేసి

retrench చేయకుండా కొత్త మెషినరీని ప్రవేశపెట్టేటట్లు చూడాలని కోరుతున్నాను. Textile Mills లో టి. బి. వ్యాధి బాగా వస్తున్నది. బిసోసిస్ అనే పత్తి పార్టికిల్సువల్ల టి. బి. వస్తున్నది. టి. బి. అందరికి సాధారణముగా వుంటుంది అని డాక్టర్సు చెబుతూవుంటారు. ప్రతి మనిషికి వుండవచ్చు. బిసోసిన్‌వల్ల ఈ టి. బి. ఎక్కువ అయి వందలాది కార్మికులు affect అయి తమ ఆరోగ్యపరిస్థితి బాగులేక ఉద్యోగాలు లేకుండా పోతున్నారు. అది control లో పెట్టాలని కోరుతున్నాను. ఆజంజాహి మిల్సులో Consumers' Co-operative Society పెట్టాలని ప్రభుత్వము తీర్మానము చేసుకొన్నది. 8 నెలలయినప్పటికి వారికి అనుమతి ఇవ్వలేదు. Credit Society లేదు. Canteen చాల అధ్వాన్నముగా వుంది. దానిమీద రూ 50,000/- ఖర్చు పెడుతున్నాము అని balance sheet లో చూపించారు. ఇది చాల విచారకరమయిన విషయం. లేబరు డిపార్టుమెంటు, మినిష్టరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ అత్యవసర పరిస్థితులలో ప్రత్యక్షచర్యలు తీసుకోలేక ప్రభుత్వముతో సహకరిస్తూ సహాయము చేస్తుందని ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం 8 నెలలు బోనసు ఇచ్చే అవకాశము వుంటే 15 రోజులు బోనసు ఇచ్చి, మిగిలినది ఎగకొడుతున్నారు. దీని విషయములో 8 నెలలనుంచి పోరాటము జరుగుతోంది. ఇంతవరకు తీర్పు చెప్పలేదు. వరంగల్లు నగరములో 10 మైళ్ళ పొడవున ఒక బస్సు రూటు వుంది. వేలాది జనము చుట్టుప్రక్కల వుంటారు. ఇంకొక బస్సు రూటు అక్కడ లేదు. వరంగల్లునుంచి రంపాయిపేటవరకు, వరంగల్లునుంచి పోర్టు ఏరియావరకు, industrial colony వరకు కొత్తగా బస్సు రూట్సు వేయాలి కాని ఈ ఒక్క రూటు ఆఫీసులకు పోవడానికి అక్కరకు వస్తుంది కాని ప్రజల తిరుగుడుకు అక్కరకు రావడములేదు. R.T.D. బస్సులను నగరమంతా తిరిగేటట్లు చేయాలి లేకపోతే Private Companies కి అవకాశమివ్వాలి. అసలు ఈ emergencyలో nationalisation ఆపితే బాగుంటుంది. బాగా పనిచేస్తున్న Private Companies కి ఇచ్చి ఈ ధనాన్ని industrial expansion కొరకు ఖర్చుపెడితే బాగుంటుంది. కర్నూలులో ఒక కో-ఆపరేటివ్ సొసైటి వున్నదని, ఆ సొసైటి 5 బస్సులు కొన్నదని panel లో కర్నూలు లేకపోయినప్పటికి అకస్మాత్తుగా కర్నూలు జిల్లాలో R.T.D. Buses ని ప్రవేశపెట్టడమువల్ల ఈ కో-ఆపరేటివ్ సొసైటి ఇబ్బంది పడుతుందనుకొంటాను. ఆ అప్పు తీరేవరకు కొంత అవకాశమయినా ఇవ్వాలి. లేకపోతే ఆ అప్పు తీరేవిధముగా అయినా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, రెండు డిమాండ్సును కలిపి ప్రవేశపెట్టారు. మనరాష్ట్రములో unemployment పెరిగిపోతున్నది. దానికి ఏమి పరిష్కారము చూపుతున్నారో తెలియదు. Labour exchanges లోని

అంకెలు తీసుకొంటున్నాము అని కొన్ని లెక్కలు ఇచ్చారు. 26,000 మందికి employment చూపించినాముఅని అన్నారు. 1,18,000 మంది live list లో వున్నారు. ఎన్నాళ్ళకు లాభములేక, వీరి దయరాక, వీరి మొహమాటాలు పడలేక, వీరి కాళ్ళు పట్టుకోలేక 1,68,000 మంది వెళ్లిపోయినారని వారిచ్చిన అంకెలనుబట్టి తెలుస్తున్నది. మొత్తము live list లో వుండవలసినవారు 2,88,000 మంది అయితే 26,000 మంది ఉద్యోగాలు ఇచ్చారు. అంటే 10% ఎక్కువ యివ్వలేదని తెలుస్తున్నది, తక్కినవారిగతి ఏమిఅయింది. ఎంతుకు పోతున్నారో ఆలోచించారా అని అడుగుతున్నాను. వ్యవసాయ కూలీలకు minimum wages నిర్ణయించారు. దానిని అమలుపరచడానికి రెవెన్యూ డిపార్టుమెంటుకు ఇచ్చాము అని అన్నారు. వారిని అడిగితే వారికి ఏమీ తెలియదన్నారు. వీరిని అడిగితే వారికియిచ్చాము అని అంటున్నారు. ఎవరికి సంబంధము లేకుండాపోడానది. Minimum Wages Act క్రింద wages నిర్ణయముచేసి schedule ప్రకారము జి. ఓ. ఇచ్చారు. ఆ జి. ఓ. ని అమలుజరుపుతున్నాము అని అన్నారు. వాటికి సంబంధించి ఎక్కడయినా అమలుజరుగుతున్నదా అని అడుగుతున్నాము. Labour disputes వస్తే గవర్నమెంటుకు వ్రాసుకొంటున్నారు. ఆఫీసర్లు ముందు చెప్పాలి. పెద్దవ్యాపారస్థులు వచ్చి కూర్చుంటారు. ఆఫీసర్లు పైకి రానివ్వరు. ఒకవేళ అదృష్టవశాత్తు వచ్చిందే అనుకోండి మంత్రిగారు దయతలచి అవార్డుకు పంపిస్తారే అనుకోండి. ఆ అవార్డు ఏమయిపోతుందో తెలియదు. పొరపాటున ఒక అవార్డు విషయములో శ్రద్ధతీసుకొని ప్రభుత్వానికి వ్రాస్తూ వచ్చాను. ఆ అవార్డ్‌ను ఇంతవరకు. implement చేయలేదు. మళ్ళీ వాళ్ళు అడిగితే వారిలోనే కలవమంటున్నారు. ఎక్కడ కలవాలి. గంగలో కలవాలి. సంవత్సరానికొకసారి ఫ్యాక్టరీ చెయ్యి మారిపోతున్నది. ఇంతవరకు implement చేయలేదు. కాగితాలు పంపించారు. క్రిందివారిని అడిగితే చెప్పరు. Award Implementation Committee అన్నారు. Techinical difficulty వల్ల ఈ అవార్డ్ నిరర్థకమవునతున్నది. Road Transport Authority విషయం వుంది. Break Inspector ఎవరిచేతుల్లో వుంటారో తెలియదు. ఎన్నడయినా కారు చెడినదేమో చూచిన ఆఫీసరు వున్నాడాఅని అడుగుతున్నాను. ప్రతికారు, లారీ రు. 100/- లు ఇస్తే కార్కు లైసెన్సు ఇచ్చేస్తారు. Permits ఇచ్చేటప్పుడు బస్సుకు breaks వున్నవా లేదా అని ఆలోచించేది లేదు. Private owners cars వున్నవి. ఆ cars ఏపూట ఎక్కడ పడిపోతాయో తెలియదు. వాటన్నింటికి clearance ఇస్తారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. ఇప్పుడు R. T. C. చాల active గా వుంది. లంచాలు దొరకవు. పోలీసువాడువచ్చి కండక్టరును ఏడిపించివాడే. R. T. O. వచ్చి బస్సును ఆపేవాడే. Coordination ఎక్కడాలేదు.

ఎప్పుడయితే nationalisation చేశామో అప్పుడు cases తగ్గించాలి. అయితే యింకొక ప్రమాదము వుంది. ఇవికూడ పెట్టకపోతే బస్సులునడిపేటట్లు లేరు. Timings వున్నవా లేదాఅని అడుగుతున్నారుగనుక ఒకపూట కాకపోతే ఒకపూటఅయిదా బస్సులు నడుపుతున్నారు. ఒక technician వుంటే Road Transport Corporation కి బాగుంటుందని ముందు వేశారు. ఆయన అధ్వాన్నంగా చేశాడని ఆయనను తీసేసి I. A. S. ఏడ్మినిస్ట్రేటివ్ అధారిటీ ఒకరు వుండాలన్నారు. ఆయనమీదకూడా విశ్వాసం పోయింది. మిలిటరీవారిని పట్టు పట్టుకొచ్చాము. మిలటరీవారు దేశాన్ని రక్షించటానికి పనికివస్తారుకాని ఎడ్మినిస్ట్రేషన్‌లోకి వారిని తీసుకువస్తే ఎట్లాజరుగుతుంది ? గుంటూరు bus stand లో నిలబడితే — ఒక్క గుంటూరేకాదు, అన్నిఊళ్ళను సమతుల్యంగానే చూస్తున్నారు — బస్సు సరైన time కు వస్తుందో రాదో తెలియదు. పశిపిల్లలను చేతుల్లోపెట్టుకొని ఎండకు మాడుతూవుంటారు. ప్రైవేటు ఓనర్స్ వుండగా ఎండలు లేవాఅంటే వున్నాయికాని అప్పుడు time ప్రకారం బస్సులు పోయేవి కాబట్టి ఎండబాధ వుండేదికాదు. ఇప్పుడు ఏబస్సు ఎప్పుడు వస్తుందో తెలియదు. Wait చేసిచేసి బస్ వచ్చేటప్పటికి ఆ wrestling లో పెద్దపెద్ద యోధులుకూడా గెలవలేరు. అడవాళ్ళు గెలవటానికి వీలులేదు. చెపితే వినేనారు లేరు. నేరం కండక్టర్లమీద డ్రైవర్లమీగ పెడతారు ? డ్రైవర్, కండక్టర్ ఏమిచేస్తారు, చెడిపోయిన బస్ఇస్తే క్లీనర్లకుకూడా పనికిరానివారిని మెకానిక్‌గా వేస్తారు. బస్‌డిపో దాటితే చాలు, ఆపిదప ఆబస్‌చెడినా అతనిబాధ్యత కాదు. బస్ ఎక్కడ చెడిపోతుందో తెలియదు. ప్రయాణీకులు రానుపోను రు 2—00 లు తీసుకొని బైలుదేరుతాడు. ఈతోగా బస్‌చెడితే రెండోబస్ ఎక్కితే అక్కడ మళ్లీ టిక్కెట్టు తీసికోవాలి. అలా ఒక ప్రయాణీకుడు తిండిలేకుండా రెండురోజులు ప్రయాణంచేసినసంగతి నాకుతెలుసు. కావాలంటే పేర్లతోసహా చెబుతాను. ఈ ఆఫీసర్లకు చిన్నకార్లుఇవ్వకుండా వారిని ఈ R. T. C. బస్సులలో వెళ్ళమంటే వారు ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చి వెళ్ళిపోతారు. నేనువెడితే నాకు సీటు ఇస్తారుగాని నాకుకాదు సీటుకావసిలంది. నేను ఎవరిప్రతినిధినో ఆ చివరి వాడికి సీటు వస్తేనే లాభంవుంటుంది. నాగభూషణరావుగారు మేలికమైన సిద్ధాంతాన్ని లేవదీశారు, నేషనలైజెషన్ ఆపేయమని. అది చెప్పటానికి మేము సిద్ధంగా లేము. నేషనలైజేషన్ చేయమని చెబితే గ్రామాలలో తన్నులుతినాలి. అయినా మేము ఇక్కడ బడ్జెటులో దీనిగురించే మాట్లాడటానికి వీలులేదు. రాజుగారి పెద్దభార్య పతివ్రత. రెండవభార్యసంగతి మాట్లాడటానికి మనకు తెలియదు. Transport ను మేము ముట్టుకోటానికి వీరాలేదు. దానికి కావలసిన ఏర్పాట్లు

ఏమీ లేవు. ఎవరికి కాని బిడ్డ ఎక్కిఎక్కి ఏడ్చినట్లు మేము, ప్రయాణీకులు ఏడ్వవలసివస్తున్నది. నేను మనవిచేసేది బస్సులు సరైన time కు నడిచేటట్లు చేయండిఅని. అలా చేయకపోతే ఇదివరకువలె బస్సులు నడవవు, కొంతమందివే తీసుకువెడతాము, 5 గంటలు దాటితే మీరు తిరిగి వెళ్ళిపోండి' అని చెప్పండి. అలా చెప్పకపోతే వారికి wait చేసి wait చేసి విసుగుపుడుతుంది. బస్ ఎక్కుతుంటే దొంగతనాలు ఎన్ని జరుగుతున్నాయో చెప్పలేము. మగవాళ్ళ జేబులలో డబ్బులు కొట్టేస్తున్నారు. అడవాళ్ళ జేబులలో డబ్బులు కాజేస్తున్నారు.

ఒక గౌరవసభ్యుడు : అడవాళ్ళకు జేబులు ఎక్కడ వుంటాయి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అడవారికి జేబులు ఎక్కడవున్నాయో తెలియకపోతే తెలుసుకోమనండి. మమ్ములను, ప్రయాణీకులను ఈ దీనస్థితినుండి రక్షించమని ప్రభుత్వాన్ని, దేవుడ్ని కోరవలసివస్తున్నదని చెబుతూ శెలవు తీసికొంటున్నాను.

شری ۔ یم ۔ یم ھاشم (آصف نگر) — جناب صدر ۔ آنریبل لیبر منسٹر صاحب نے جو ڈیمانڈ پیش کئے ھیں میں اونکی تائید کرتے ھوئے منسٹر صاحب کی توجہ میں اوس مزدور کی حالت کو لانا چاھتا ھوں جس کے بارے میں ایوان میں کافی چرچا ھوئی ۔ سارے کے سارے ممبروں نے ھمدردی کا اظہار کیا لیکن اوسکے مسائل حل کرنے کی طرف کوئی توجہ نہیں کرتا ۔ دوسرے جو مزدور ھیں اون کو ھر قسم کی سہولتیں دیجاتی ھیں ۔ اون کے لئے انشورنس کا انتظام کیا جاتا ھے ۔ اون مزدوروں اور مینیجمنٹ کے درمیان لڑائی ھوتی ھے اون مزدورن سے ھمدردی کیجاتی ھے ۔ اور اون کے حق میں تصفیہ کروانے کی کوشش کیجاتی ھے ۔ اوسکے لئے قانون بھی بنایا جاتا ھے ۔ لیکن آج آندھرا پردیش کے شہر حیدرآباد میں ایک ایسا بیکس لاچار اور مجبور مزدور بھی ھے جو اپنی جان پر کھیل کر رکشا چلاتا ھے ۔ اوسکے متعلق کوئی توجہ نہیں کیجاتی ۔ اوسمیں شک نہیں کہ رکشا والوں کی کوآپریٹیور

بنانے سے متعلق یہاں پر چرچا ہوتی ہے ۔ مگر یہ ایک پیچیدہ مسئلہ ہے ۔ چونکہ اوسکے لئے محنت کا اور کوئی ذریعہ نہیں ملتا اس لئے وہ مجبور ہوکر رکشا چلاتا ہے ۔ ایسی صورت میں اگر ہم اوس سے کہیں کہ تم سو ڈیڑھ سو روپیہ خرچ کر کے کوآپریٹیوز میں شریک ہو جاؤ تو یہ اوسکے لئے نا ممکن بات ہوگی ۔ اگر وہ مر بھی جائے تو سو ڈیڑھ سو روپیہ کہیں سے پیدا نہیں کر سکتا ۔ جو لوگ سرمایہ دار ہیں وہ کوآپریٹیوز بنا سکتے ہیں ۔ لیکن ایک بیکس اور لاچار مزدور کسطرح کوآپریٹیوز بنا سکتا ہے ۔ آندھرا پردیش میں رکشا کی وجہ سے سرمایہ داروں کو ایک اچھا ذریعہ مل گیا ہے ۔ یہ لوگ سو سو دو دو سو رکشا اپنے پاس رکھتے ہیں اوس میں زیادہ سے زیادہ انویسٹ کرتے ہیں اور اوس غریب رکشا والے کا استحصال کرتے ہیں ۔ رکشا والے کو سوا روپیہ ڈیڑھ روپیہ دیتے ہیں ۔ باقی آمدنی خود رکھہ لیتے ہیں ۔ اسکا نتیجہ یہ ہوتا ہے کہ رکشا والا قبرستان چلا جاتا ہے ۔ اس لئے میں یہ عرض کرونگا کہ کوئی نہ کوئی مد نکال کر ان لوگوں کی مدد کرنا چاہئے ۔ ان کے لئے حکومت اپنی طرف سے کوآپریٹیوز بنا کر اوسکو ایک شکل دیکر اس مسئلہ کا حل نکالے تو مناسب ہے ۔ دوسری چیز یہ ہے کہ ان کے بچوں کی تعلیم کا انتظام کیا جائے اسکولس قائم کئے جائیں اور دواخانے قائم کئے جائیں ۔ ایک اور اہم چیز یہ ہے کہ پولس کے جوان اور جمعدار ان رکشا والوں کے ساتھہ کتے بلیوں کی طرح کا جو سلوک کرتے ہیں اون سے بچایا جائے ۔ یہ لوگ لیبر کمشنر کے پاس نہیں جا سکتے ۔ انہیں خود اپنی کمائی کے پیسے دیکر اپنی جان چھڑانا پڑتا ہے ۔ یہاں اسمبلی میں بڑی تقریریں ہوتی ہیں ۔ لئے لئے بیروزگاروں کے تعلق سے تجاویز پیش ہوتی ہیں ۔ لیکن ان لوگوں کے مسئلہ کا حل نہیں نکالا جاتا ۔ ہم چاہیں تو ان کی مشکلات دور کر سکتے ھیں ۔ ۱۰ لاکھہ روپیہ صرف کیے, بیروزگاری دور کرنے

کے لئے جو منظور کئے گئے ہیں اون کو حاصل کیا جا کر امپلائمنٹ اکسچینج کا ایک بورڈ بنا یا جائے اور ان کی کوا پریٹیوز بنائی جائیں ۔

مزدوروں کی ٹریننگ کا جو انتظام کیا گیا وہ بہت اچھی چیز ہے ۔ یہ بات ظاہر ہیکہ جب تک مزدور جاہل اور غیر تعلیم یافتہ رہیگا اوس وقت تک لوگ اوسکا اکسپلائیٹیشن کرتے رہینگے ۔ اس لئے یہ ضروری ہے کہ اوسکے ایجوکیشن کا انتظام کیا جائے اور اوسکی ٹریننگ کا انتظام کیا جائے ۔ لیکن اس سلسلہ میں میرا سجیشن یہ ہے کہ بجائے دو دو تین تین مزدوروں کو ٹریننگ دینے کے انکی کافی تعداد کو ٹریننگ دیجائے ۔ دوسری چیز یہ ہے کہ نیشنل ڈیفنس فنڈ میں مزدور خود بھوکے رہ کر ۔ اکسٹرا دنوں میں کام کر کے چندہ دیتے ہیں ۔ جب مزدور اس طرح چندہ دے سکتے ہیں تو کوئی وجہ نہیں کہ مینیجمنٹ بھی اسمیں کافی حصہ نہ لے ۔

శ్రీ కాకాని వెంకటరత్నం (పుయ్యూరు): అధ్యక్షా, కార్మికశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. 1958 వ సంవత్సరం క్రిష్ణాజిల్లాలో మోటారురవాణ nationalise చేశారు. అప్పుడు చెప్పినటువంటి మాటలుచూస్తే స్వర్గము ఊడిపడేటట్లుగా ఈనాడు ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని, ఈ కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలు చాలా పాపము చేసుకొన్నాయా అనిపిస్తుంది. అక్కడ passengers ఎన్ని బాధలు పడుతున్నారో ఇంతకు ముందు మాట్లాడినటువంటి గౌరవనీయ సభ్యులు చెప్పారు. నిజంగా ఈనాడు వేసవి కాలంలో పసిపిల్లలతో గంటలకొలది ఎండలో బస్సుస్టాపులవద్ద passengers నిలబడవలసివస్తున్నది అంటే చాలా ఘోరంగా కనిపిస్తుంది. వివాహానికి వెళ్ళేవారు, వివాహానికి బయలుదేరితే, ఆ వివాహం అయిన మరునాడు వెళ్ళవలసిందే తప్ప, సమయానికి మాత్రం ఎప్పుడుకూడా చేరలేదు. ఏదో ఒకనాడో, 15 రోజులో, కొంత కాలము బాధపడవలసివస్తే పడవచ్చును గాని, ఎల్లకాలము, సంవత్సరములకొలది ఈ విధంగా ప్రజలు బాధపడవలసివస్తే వారి గతి ఏమిటి? ఇక దానికి గత్యంతరం లేదా: వేరే ఏమైనా మార్గం లేదా అని అడుగుతున్నాను. దీనిని గనుక ఆలోచించకపోయినట్లయితే, ఇదే స్థితిలో ఉంటే, ఈ nationalisation ఎందుకు వచ్చిందా అని అనుకోక తప్పదు. అక్కడే కాకుండా ఇంకా ఇతర జిల్లాలకుకూడా

దీనిని extend చేయాలని చెప్పుతున్నారు. దీనివల్ల ప్రజలు ఇన్ని బాధలు పడవలసి వస్తున్నప్పుడు, దీనిని ప్రవేశపెట్టడం ఎందుకు, ఇతర జిల్లాలకు కూడా దీనిని extend చేయడం ఎందుకని అడుగుతున్నాను. ఇక దీని పరిపాలన విషయంలో ఇది corporations తోను, directors తోను ఏదో పరిపాలన చేస్తామంటున్నారు. ఆ పని system తోనే, ఆ నిజాం నాటి system తోనే పరిపాలన జరుగుతున్నది గాని ఈనాటికీ కొంచెమైనా మార్పు లేదు. ఈవిధంగా ప్రజలను బాధపెట్టడానికే ఈ విధానాన్ని అనుసరిస్తున్నారా? ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిజంగా ఇటువంటిదానిని మార్చడానికి ఏమైనా ప్రయత్నం చేశారా? అవసరమైతే ఇంకా రెండు కోట్లు ఖర్చు పెట్టండి. లేదా, డబ్బు చాలకపోతే, ఈ nationalisation ఎందుకు చేయాలి. Nationalisation కావాలి అని అనుకొన్నప్పుడు, ప్రజలు దానివల్ల సుఖపడలేదని అనుకొన్నాము. కాని ఈనాడు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో చూడండి. రోడ్లమీద ప్రజలు గుంపులు గుంపులుగా బస్సులకొరకు కాచుకొని ఉండడం చూస్తున్నాము బస్సులు చాలడం లేదు, ఉన్న బస్సులు చెడిపోతూ ఉంటే వాటిని బాగుచేసే మార్గంలేదు. వాటికి workshops ఈనాటికి లేవు. Nationalise చేసి అయిదు సంవత్సరాలు అయినా, బెజవాడలో ఈనాటికి workshop అనేది లేకుండా ఉన్నది. ఏ బస్సులు చెడిపోయినా ఇక్కడ హైదరాబాదుకు వచ్చి, ఇక్కడే చేయాలి. ఇక్కడ ఉన్నటువంటి system ఈవేళదికాదు. ఇది ఎప్పుడో నిజాం పుట్టిననాడు ఉన్నటువంటి system. ఈప్రకారంగానే ఈనాటికి జరుగుతూ వుంటే, సంస్కరణలు అనేది లేకపోతే, ఎల్లప్పుడూ ఈ బాధలు పడవలసిందేనా! అనేకమంది ఆ బస్సులు దొరకవు అనే కారణంతో, నిస్పృహతో. నిరాశతో, రిక్షాలు పెట్టుకొని, రెండెద్దుల బండ్లు పెట్టుకొని పోవలసి వస్తున్నది. ప్రజలు ఈ విధంగా బాధలు పడుతున్నారు కనుక ప్రభుత్వంవారు ఈ విషయాన్ని serious గా ఆలోచించి ఆ Corporation కు సరియైన directions ఇవ్వవలసిందని మనవి చేస్తున్నాను. తరువాత ఇప్పుడు standing passengers కు అవకాశము ఇచ్చారు. అదిమాత్రము చాలా సంతోషము. కాని, ఈ heavy driving licences ఎవరికి పడితే వారికి ఇస్తున్నారు. ఇది చెప్పుతున్నానంటే, కార్మికులంటే, మాకు ఇష్టములేక చెప్పడంలేదు. కాని ఈనాడు వందలకొలది Lorry accidents జరుగుతున్నాయి. ఎందుకంటే, experience లేనివాళ్లకుకూడా ఈ heavy vehicles driving licences ఇవ్వడం జరుగుతున్నది. ఇక్కడ తెలంగాణాలో 50 రూపాయలు ఇస్తే, లైసెన్సు దొరుకుతుందని, కృష్ణా, గోదావరి జిల్లాల నుంచికూడా ఇక్కడికివచ్చి లైసెన్సులు తీసుకొంటున్నారు. ఈ licence అక్కడ ఇచ్చినా, ఇక్కడ ఇచ్చినా, experience ఉంటేనే ఇవ్వాలి గాని లేకపోతే accidents పెరిగిపోతాయి. చాలామంది మనుష్యులు చనిపోతున్నారు, బండ్లు విరిగిపోతు

న్నాయి ఎద్దులు చచ్చిపోతున్నాయి. అటువంటప్పుడు అంత తేలికగా licence ఇచ్చేస్తే ఎలా చెప్పండి ? కనుక ఈ విషయం జాగ్రత్తగా చూడవలసి యున్నది. రెండవది, హైదరాబాదులో office work shop లో ఏమి జరుగుతుందని చూస్తే, ఈ Corporation వ్యవహారం చాలా అన్యాయంగా ఉన్నది. ఏదో మార్పు చేసివా రని అన్నారు. కాని, ప్రజలకు దాని రుచి ఇంకా ఏమీ దొరకలేదు. కనుక ఈ లోపాలన్నిటిని సరిదిద్ది, ఇంకా ఎక్కువగా బస్సులను వేసి ప్రజల సౌకర్యమును చూడవలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటస్వామి : అధ్యక్షా, గుంటూరు జిల్లాలో మోటారు ట్రాన్సు పోర్టు జాతీయం చేసినప్పటినుంచి కలిగిన ఇబ్బందుల గురించి గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. ఇంకా కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరంకూడా ఉన్నది. ఎందు కంటే, గత రెండు సంవత్సరాలనుంచి చూస్తున్నాము. ఏదో ఇది ఇంకా బాల్య దశలో ఉన్నది, efficient గా పెరుగుతుందని మేము అనుకొంటూఉంటే, inefficiency మాత్రమే పెరగడం జరిగింది. ఇప్పుడు దీనికి matinee service అని ప్రజలు నామకరణం చేసినారు ఎందుకంటే, 12, 1 గంట తరువాత ఇక ఈ bus stops దగ్గర ఉండి, ప్రయాణం చేస్తామనేటటువంటి ఆశ పోయింది. ప్రొద్దున 6, 7 గంటల నుంచి, మధ్యాహ్నం 1 గంటవరకు, ఆ లోపల బస్సు దొరికితే దొరికినట్లు లేకుంటే లేదు. ఆలోపల దొరకకపోతే, ఇక మరునాడు బస్సుస్టాండుకు రావడంతప్ప, 1 గంట తరువాత బస్సుస్టాండులో ఉండడం మాత్రం చాలా అనవసరము. కేవలం ఎండ కోసమో, లేక దొంగలకోసమో ఉండడంతప్ప మరేమి ప్రయోజనం లేదు. అని చాలా నిస్పృహతో, నిరాశతో ప్రజలు వెనుకకు పోతున్నారు. మేము ఆ ప్రయాణీకుల మధ్య ఉండడము సంభవించినప్పుడు మేము M.L.As. అని చెప్పుకోడానికి భయంగా ఉంటుంది. వర్షాకాలంలో 3, 4 నెలలు రోడ్లు పోయినందువలన బస్సులు తిరగలేదన్నారు. కాని ఆ తరువాతకూడా బస్సులు తిరగడంలేదు. ఇప్పుడేమిటంటే, lights లేవంటున్నారు. ఒకటి, రెండు బస్సులకు lights లేకపోతే లేకపోవచ్చు గాని, అన్ని బస్సులకు లేవనడమంటే, అది అర్థం కావడంలేదు. అనేకసార్లు ఈ విషయం గురించి చెప్పినా, దానిని గురించి పట్టించుకొనేవాళ్ళు లేరు. కనీసం పెద్దవాళ్లు కాక పోతే, చిన్నవాళ్ళదగ్గరకైనా పోతే, ఏదైనా కిలకం దొరుకుతుందేమో అని ఆ Controller వాళ్ళను అడిగితే, వాళ్లు మమ్ములను ఏమి చెప్పమంటారండి అంటారు. ఎందుకంటే, వాళ్ళకుకూడా విసుగుబుట్టిపోతుంది. వారు ఏమని సమాధానం ఇవ్వగలరు ? అక్కడ complaint పుస్తకంలో వ్రాస్తామంటే, దానికికూడా మనుష్యులు queue లో నిలబడివుంటారు. ఆ complaint book కు value లేకుండా పోయింది. కనుక ఈ R.T.D. ని, ప్రజలు ఎంతమాత్రం గౌరవిస్తున్నారో ఆలోచించు

కోవాలి. ఈ విషపరిణామాలు గురించి మంత్రిగారికి మేముకూడా వ్రాశాము. మనము socialistic pattern of society ని నిర్మించుకోవాలని అంటున్నప్పుడు, నిజంగా దానికి గోతులు త్రవ్వడానికి మనం ఏమైనా ప్రయత్నం చేస్తున్నామా అని అనిపిస్తున్నది. కనుక, pre-thinking అనేది ముఖ్యంగా కావాలి. కనుక ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించవలసిందని కోరుతున్నాను. దీనితోపాటు మొదట, దీనిని మొదలుపెట్టినప్పుడు, అనేకమంది non-technical people ను, leading Lords అని వారికి ముఖ్యమైన పెద్ద posts అన్నీ ఇచ్చారు. అందులో 40 per cent వారి ఇష్టంవచ్చినవాళ్ళను non-technical men ను, వేసుకోవడం జరిగింది. వారు కావలసిన mechanics ను select చేసుకోవలసివచ్చినప్పుడు, ఆ select చేసేవారు technical men కానప్పుడు, ఈ mechanics ను, technical men ను select చేయడమనేది చాలా హాస్యాస్పదంగా ఉన్నది. నిజంగా ఈ బస్సులు break down కావడం, lights చెడిపోతే సరిచేసుకొనే పరిస్థితులుకూడా లేకపోవడం, చాలా విచారకరము. Dynamo చెడిపోతే, recherging చేసుకోలేని పరిస్థితిలో R.T.D. ఉన్నదంటే, చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి. తరువాత Communication and transport కూడా కలపవలసిన అవసరం వున్నది. గుంటూరు జిల్లాలో బాపట్ల తాలూకాలో M.L.A. లు కలిసి ఒక మహజరు ఇచ్చాము. ప్రధానంగా ఈవేళ ఒక విషయం discussion కు వచ్చింది. అయిదు టన్నులకంటె ఎక్కువ load నడవ కూడదంటే, 7 టన్నులు వేస్తున్నారు అనేది ఇప్పుడు మరి 10 టన్నులకు లారీలకు permits ఇస్తున్నారని మంత్రిగారు చెప్పారు. కాని. నిజంగా దింట్లోకూడా black market మదిం చేసి 15 టన్నులవరకు load వేసుకొని పోతూవుంటే, మరి ఈ రోడ్లు ఎట్లా maintain అవుతాయి? కనుక. ఈ communications కు, roads కు, మరి ఈ transport ఇవి ఒకదానికొకటి అనుసరించుకొని వుండవలసి యుంటుంది. కనుక ఈ రెండింటికి వేరువేరుగా ఇద్దరు మంత్రులు కాకుండా, ఈ రెండు port folios ను ఒకే మంత్రికి అప్పజెప్పినట్లయితే, ఈ రెండింటికి అవినాభావ సంబంధం వుంటుంది. రెండిటికి co-ordination వుంటుంది. ఈ విషయం గురించి ప్రభుత్వము ఆలోచించవలెనని కోరుతున్నాను. అట్లాగే, కడపదుర్రు, ఇని కల్లు, బాపట్ల బస్సులు ఇంతవరకు తిరగడంలేదు. వర్షాలు తగ్గిపోయినాకూడా. ఏదో 1, 2 token buses వస్తున్నాయి తప్ప, regular గా రావడంలేదు. ఇటువంటి దురవస్థ వున్నది. ప్రభుత్వము తప్పనిసరిగా దీనిని serious గా ఆలోచించవలెనని కోరుతున్నాను.

1-30 P. M. The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 21st March, 1963.

## అనుబంధం

### మోటారు బండ్ల పద్దును గురించి కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి గారి వివరణ

అధ్యక్షా,

బండ్ల పన్నులకు సంబంధించిన 3 వ నెంబరు పద్దును ప్రతిపాదిస్తున్నాను.

ఈ పద్దుక్రింద 1963-64 సంవత్సరానికి బడ్జెటు అంచనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి—

| | | |
|---|---|---|
| మంజూరు చేసిన గ్రాంటు | ... | రూ. 1,06,99,100 |
| చార్జిచేసిన మొత్తం | ... | రూ. 19,12,300 |
| 3వ పద్దు క్రింద వెరశి మొత్తం | ... | రూ. 1,26,11,400 |

రాష్ట్రంలో మోటారు బండ్ల పరిపాలనా యంత్రాంగానికి ఈ దిగువ చట్టాలను వాటి క్రింద చేసిన నియమాలను అమలు జరపటానికి అయ్యే వ్యయంకోసం ఈ గ్రాంటు వుద్దేశించబడింది—

(1) 1931 ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) మోటారుబండ్ల పన్ను చట్టం.

(2) 1955 ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతపు) మోటారుబండ్ల పన్ను చట్టం.

(3) 1952 ఆంధ్ర ప్రదేశ్ మోటారుబండ్ల (ప్రయాణీకుల సరకుల పన్ను) చట్టం.

ఈ పద్దు క్రింద దిగువ తెలిపిన ఖర్చులుంటాయి—

| | |
|---|---|
| 12/11 (ఎ) వసూలు ఖర్చులు | రూ. ——— |
| 12/11 (బి) మోటారుబండ్ల తనిఖీ | రూ. 2,15,000 |
| 12/11 (సి) స్థానిక సంస్థలకు పరిహారం | రూ. 1,13,75,200 |
| 12/11 (డి) ఇతర ఖర్చులు | రూ. 10,15,400 |

12/11 (ఇ) 29/28 పోలీసు అన్న పెద్ద పద్దు

| | | |
|---|---|---|
| నుంచి బదిలీ | రూ. | 5,800 |
| నికర మొత్తం | రూ. | 1,26,11,400 |

ఇక ఈ పద్దుకు సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను వివరిస్తాను.

సిబ్బంది పరిస్థితి

రాజధానిలోను; జిల్లాలలోను మోటారు బండ్ల చట్టాల నిర్వహణకోసం ఎక్కువ సిబ్బందిని నియమించవలసివచ్చింది. పన్నులు వసూలుచేయటానికి, మోటారు బండ్లు తనిఖీ చేయటానికి కూడా కొంత సిబ్బంది వుంది. ట్రాన్సుపోర్టు కమీషనరు ఈ శాఖకు అధిపతి. ఆయనకు ఒక కార్యదర్శి, ఐదుగురు సహాయ కార్యదర్శులు సహాయకులుగా ఉన్నారు. హైదరాబాదులో ఒకరు: కాకినాడలో ఒకరు, కడపలో ఒకరు మొత్తం ముగ్గురు డిప్యూటీ ట్రాన్సుపోర్టు కమీషనర్లు ఉన్నారు. ఆంధ్ర ప్రాంతంలో జిల్లాకొకరు చొప్పున, తెలంగాణా ప్రాంతానికి నలుగురు మొత్తం 15 మంది ఆర్.టి.ఓ.లు ఉన్నారు. తెలంగాణా ప్రాంతంలోని నలుగురు ఆర్.టి.ఓ.ల ప్రధాన కార్యస్థానాలు వరంగల్లు, నిజామాబాదు, కరీంనగరు, నల్గొండలలో ఉన్నాయి. హైదరాబాదు జిల్లాలోను, హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోను, లైసెన్సుల జారీకి, రిజిస్ట్రేషనుకు సంబంధించిన పనిని 15—1—1962 నుంచి పోలీసు శాఖనుంచి తీసికోవటం జరిగింది. ఇప్పుడీ పనిని హైదరాబాదు ప్రాంతీయ రవాణా అధికారవర్గం కార్యదర్శి చూస్తున్నారు. హైదరాబాదులోని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనరు కూడ వారే. వీరికి తోడు వివిధ కార్యాలయాలలోని మినిస్టీరియల్ సిబ్బందికాక ముగ్గురు ప్రాంతీయ మోటారుబండ్ల ఇనస్పెక్టర్లు, 81 మంది మోటారుబండ్ల ఇనస్పెక్టర్లు, 22 మంది అసిస్టెంటు మోటారుబండ్ల ఇనస్పెక్టర్లు ఉన్నారు.

ఈ శాఖకు సాలీనా పన్నుల రూపంలో రు. 3,85,00,000 లు. పర్మిట్లు, సర్టిఫికెట్లు, లైసెన్సులు మొదలైనవి జారీచేయడానికి పునరుద్ధరించడానికిగాను యజమానుల నుంచి రుసుముల రూపంలో రు. 45,00,000 ల రాబడి లభిస్తున్నది. సాలీనా మొత్తం రాబడి రు. 4,30,00,000 లు కాగా యావత్తు సిబ్బందికి అయ్యే ఖర్చు రు. 10,11,982 లు. ఈ ఖర్చు మొత్తం రాబడిలో రెండు శాతం మాత్రమే.

## స్థానిక సంస్థలకు పరిహారం

మోటారుబండ్లపై పన్నుల మూలంగా లభించే నికరపు రాబడిలో అధిక భాగం స్థానిక సంస్థలకు చెల్లించబడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలో మోటారుబండ్లకు లైసెన్సులు మంజూరు చేసినందుకు వసూలు చేసే రుసుముల మూలంగాను, మోటారుబండ్లపై సుంకాలు విధించడం మూలంగాను లభించే ఆదాయం పోవడం వల్ల పరిహారంగా వాటికి ఈ మొత్తం చెల్లించబడుతున్నది. ఇందుకోసం 1963-64 బడ్జెటు అంచనాలలో రు. 19 లక్షల మొత్తం కేటాయించబడింది. 1963-64 లో రాష్ట్రమందలి పంచాయతీ సమితులకు రు. 91,85,400 ల మొత్తం, జిల్లా పరిషత్తులకు రు. 8,89,800 ల మొత్తం సహాయక గ్రాంటుగా మంజూరు చేయడం జరిగింది. ఈ మొత్తాలు ప్రతి పంచాయతీ సమితికి, జిల్లా పరిషత్తుకు జనాభాలో తల ఒక్కింటికి 30 నయాపైసల చొప్పున లెక్క కట్టబడ్డాయి. 1959 లో గత జనాభా లెక్కలను బట్టి ఈ మొత్తాలను నిర్ణయించడం జరిగింది.

## పన్నుల విధానం

ప్రస్తుతం మన రాష్ట్రంలో మోటారుబండ్లపై పన్ను విధించడానికి సంబంధించి మూడు చట్టాలు అమల్లో ఉన్నాయి. అవి—

1. 1931, ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) మోటారుబండ్ల పన్ను చట్టం (1931 లో 3 వ చట్టం)-ఇది ఆంధ్ర ప్రాంతానికి వర్తిస్తుంది.

2. 1955, ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతపు) మోటారుబండ్ల పన్ను చట్టం (1955 లో 6 వ చట్టం)-ఇది తెలంగాణా ప్రాంతానికి వర్తిస్తుంది.

3. 1952, ఆంధ్ర ప్రదేశ్ మోటారుబండ్ల (ప్రయాణీకుల, సరకుల పన్ను) చట్టం-ఇది రాష్ట్రమంతటికీ వర్తిస్తుంది.

అంటే రాష్ట్రమంతటా మోటారుబండ్ల పన్ను విధింపుకు సంబంధించి ఒకే విధమైన శాసనం లేదన్నమాట. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని రేట్లలో బాగా వ్యత్యాసాలున్నాయి. 1952 ఆంధ్రప్రదేశ్ మోటారుబండ్ల (ప్రయాణీకుల, సరకులపన్ను) చట్టంక్రింద విధించే పన్నులతోసహా ప్రత్యక్ష పరోక్ష పన్నులన్నిటినీ కలిపి, ఇందుకు సంబంధించిన శాసనాన్ని క్రోడీకరించి సవరించడంద్వారా రాష్ట్రమంతటికీ ఒకే శాసనం అమలులో ఉండేటట్లు చేసే నిమిత్తం ఇటీవలే 1963, ఆంధ్రప్రదేశ్ మోటారు బండ్లపన్ను చట్టం చేయబడింది. 1963 ఏప్రిలు ఒకటవ తేదీనుంచి దీన్ని అమలులోకి తేవాలని సంకల్పం. భారతదేశంలో ఇలాంటిశాసనం

చేసింది బహుశా మనదే మొట్టమొదటి రాష్ట్రమౌతుంది. 1963 ఏప్రిలు ఒకటవ తేదీనుంచి రాష్ట్రమంతటా ఒకే ఒకచట్టం అమలులో ఉంటుంది. ప్రస్తుతం యజమానులు మోటారుబండ్ల పన్ను, సర్ఛార్జి అని రెండురకాల పన్నులు చెల్లిస్తున్నారు. 1963 ఏప్రెలు ఒకటవ తేదీనుంచి మోటారుబండ్లపన్ను అని ఒకేఒకపన్ను చెల్లిస్తే సరిపోతుంది.

## అంతరాష్ట్ర రవాణా

అంతర్రాష్ట్ర మార్గాలలో రవాణాబండ్లునడిపే యజమానులకు పన్నుల విషయంలో కొంత మినహాయింపు చూపేనిమిత్తం ఒకేదశలో పన్ను విధించడం ప్రాతిపదికగా పొరుగురాష్ట్రాలతో పరస్పరం తగు ఏర్పాట్లు చేసికోవడం జరిగింది. 1939, మోటారుబండ్లచట్టం 57 (3) విభాగం ననుసరించి ఇతరరాష్ట్రాల రవాణా అధికారుల సంతకాలుకూడా పొందవలసివుంది. ఇదెంతో ప్రయాసతో కూడిన పని కావడంవల్ల దీనికి యిటీవలే స్వస్తిచెప్పడం జరిగింది.

## స్టాండింగు పాసింజర్లు

ప్రయాణీకుల వత్తిడి అధికమవుతుండడం వల్లా, ప్రస్తుత అపాంతర పరిస్థితిలో అదనపు బండ్లను ప్రవేశపెట్టడం కష్టమైనందువల్లా రాష్ట్రమందలి ఆంధ్ర ప్రాంతంలో నడిచే స్టేజి క్యారేజీలలో నిలబడి ప్రయాణం చేయటానికి అనుమతించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఆ ప్రకారంగా ఉత్తరువులు కూడా జారీచేసింది. తెలంగాణా ప్రాంతంలో ఈ విధానం యింతకుపూర్వమే అమలులో వుంది.

## డ్రయివింగు లైసెన్సుల జారీ

రాష్ట్రంలో ఖారీ మోటారుబండ్ల డ్రయివింగు లైసెన్సు మంజూరు చేయడానికి కనీసం మూడు సంవత్సరాల డ్రయివింగు అనుభవం వుండాలని లోగడ నిర్బంధం వుండేది, దీనివల్ల డ్రయివర్లకు ఎంతో యిబ్బంది కలుగుచున్నదనీ డ్రయివింగు లైసెన్సు మంజూరుచేయటానికి కనీసానుభవం అంత వుండాలని పొరుగురాష్ట్రాలు పట్టుబట్టడంలేదని విజ్ఞప్తులు చేసుకోబడ్డాయి. కనుకమనరాష్ట్రం కూడా ఇతర రాష్ట్రాలతోపాటే పోవాలని ప్రభుత్వం నిశ్చయించి, పై నిర్బంధాన్ని తొలగించింది.

## పబ్లికు క్యారీయర్ల విషయంలో జోనలు పర్మిటు విధానం సవరింపు

రాష్ట్రంలోని జోనులకు పబ్లికు క్యారియరు పర్మిట్లు మంజూరు చేయటానికి సంబంధించిన విధానాన్ని సవరించాలని రాష్ట్ర రవాణా సలహాసంఘం 1962 ఆగష్టు 6వ తేదీనాటి సమావేశంలో సిఫార్సు చేసింది. ప్రభుత్వం ఈ సిఫార్సును ఆమోదించింది. దీన్ని అనుసరించి సొంతజిల్లాకు సంబంధించిన ప్రాంతీయ రవాణా అధికారవర్గం ప్రయిమరీ పర్మిటును జారిచేస్తుంది. ఈ పర్మిటు సొంతజిల్లాతో సహా వెంబడెంబడివున్న ఆరు జిల్లాలలో చెల్లుబడి అవుతుంది. దరఖాస్తుదారులు తమ కిష్టమైన జిల్లాలను ఎంచుకోవచ్చును. ఆంధ్రప్రాంతంలోని బండ్ల యజమానులు ప్రయమరీ పర్మిటు జారీకోసం ఇష్టమైతే తెలంగాణా జిల్లాలనుకూడా ఎంచుకోవచ్చును. అదేవిధంగా తెలంగాణాప్రాంతంలోని బండ్ల యజమానులుకూడా ఆంధ్ర ప్రాంతంలోని ఏ జిల్లాలనైనా ఎంచుకోవచ్చును. అయితే అలాంటి సందర్భాలలో ఈ పర్మిటు జారీచేయబడనున్న జిల్లాల కనిష్టసంఖ్య 6 కు మించరాదు. అయితే దరఖాస్తుదారులు తెలంగాణా జిల్లాలనుమాత్రమే ఎంచుకొన్నట్లయితే తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రాంతీయ రవాణా అధికార వర్గాలు తెలంగాణా జోను మొత్తానికి పర్మిట్లను జారీ చేయవచ్చును.

## రాష్ట్రరవాణా అధికారవర్గం, ప్రాంతీయ రవాణా అధికారవర్గాలు జరిపే సమావేశాలకు నిర్ణయించిన కోరం

రాష్ట్రంలోని రవాణా అధికారవర్గాల కార్యకలాపాలను త్వరితపరిచేటందుకు, ఆ అధికారవర్గాల కార్యకలాపాల కోరం లేకపోవడంవల్ల వాయిదా పడకుండా చూసేటందుకు ప్రభుత్వంవారు మోటారుబండ్ల నియమావళిలో వాటి సమావేశాలకు కోరంను ఏర్పాటుచేశారు. అది ఈ క్రిందివిధంగా వుంటుంది.

రాష్ట్రరవాణా అధికారవర్గం సమావేశానికి కోరం ముగ్గురు. (మొత్తం నలుగురు సభ్యులుంటారు). వారిలో ఒకరు దానికి అధ్యక్షులు.

హైదరాబాదులోని ప్రాంతీయ రవాణా అనధికారవర్గం సమావేశానికి కోరం ఐదుగురు. (మొత్తం ఏడుగురు సభ్యులుంటారు) వారిలో ఒకరు దానికి అధ్యక్షులు. మిగిలిన ఏ యితర ప్రాంతీయ రవాణా అధికారవర్గం సమావేశానికైనా కోరం ముగ్గురు. (మొత్తం నలుగురు సభ్యులుంటారు) వారిలో ఒకరు దానికి అధ్యక్షులు.

### ఫ్లైయింగ్ స్క్వాడులు

మోటారుబండ్లపన్ను ఎగవేతను అరికట్టడానికిగాను మోటారుబండ్ల చట్ట పునిబంధనలను, ఆ చట్టంక్రింద చేసిన నియమాలను కట్టుదిట్టంగా అమలు పరచడంకోసం ప్రభుత్వంవారు రెండు ఫ్లైయింగ్ స్క్వాడులను ఏర్పాటుచేశారు. వీటిని పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారు. వీటి హెడ్‌క్వార్టర్సు హైదరాబాదు, విజయవాడలలో వున్నాయి.

### మోటారుబండ్ల నియమాల ఏకీకరణ

1940 మదరాసు మోటారుబండ్ల నియమావళి ఆంధ్రప్రాంతంలోను, 1956 హైదరాబాదు మోటారుబండ్ల నియమావళి తెలంగాణా ప్రాంతంలోను అమలులో వున్నాయి. మోటారుబండ్ల నియమాలన్నీ ఒకేవిధంగా ఉండేట్లు చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వంవారు ఈరెండురకాల నియమాలను పరిశీలించారు. ఏకీకృతం చేసిన నియమాల ముసాయిదా 15-11-62 వ తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించడం జరిగింది. ఈ ముసాయిదా నియమాలపై ప్రజలనుంచి అందినఆక్షేపణలు సూచనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఏకీకృతంచేసిన ఈ ముసాయిదా నియమాలు ఆమోదం పొందినమీద రాష్ట్రమొత్తంమీద ఒకేరకమయిన నియమాలుంటాయి.

### హైదరాబాదులోని ప్రాంతీయ రవాణా అధికారవర్గం

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోను, హైదరాబాదు జిల్లాలోను రవాణాబండ్లకు లైసెన్సులు జారీచేసేపనిని రవాణాశాఖ 1962, జనవరి 15 వ తేదీనుంచి సిటీపోలీసుశాఖనుంచి స్వీకరించింది. అప్పటినుంచి రిజిష్టరయిన బండ్లసంఖ్య, పన్నుల వసూళ్ళు బాగా పెరిగాయి. శాఖలోని ఫీల్డుసిబ్బంది జరిపిన అవిరళకృషి, పన్ను ఎగవేసి తప్పించుకొని తిరగలేమని ప్రజలు గ్రహించడమూ ఇందుకు కారణాలు.

### జాతీయీకరణ

1932 లో అప్పటి హైదరాబాదు ప్రభుత్వం తమ రైల్వేశాఖ నిర్వహణ క్రింద బస్సు రవాణా సర్వీసుల జాతీయీకరణ ప్రారంభించింది. ఫెడరలు, ఫైనాన్షియల్ ఇంటిగ్రేషను జరిగినతర్వాత రాష్ట్రి రైల్వేని కేంద్రప్రభుత్వంవారు స్వాధీనం చేసికొని ఇండియన్ రైల్వేస్‌తో కలిపివేశారు. అప్పుడు రాష్ట్రప్రభుత్వం

వారు రోడ్డురవాణా శాఖను స్వాధీనం చేసుకొన్నారు. 1958 రాష్ట్రపునర్వ్యవస్థీకరణ చట్టంక్రింద హైదరాబాద్ రాష్ట్రం మూడు భాగాలుగా విభజింపబడే సమయానికి జిల్లాలలో బండ్లుపోయే మార్గాలు. మరికొన్ని ఇతరసర్వీసులు మినహా మొత్తం రాష్ట్రంలోని బస్సురవాణాసర్వీసుల జాతీయీకరణ జరిగింది. కనుక ఆంధ్రప్రదేశ రాష్ట్రం పర్పడేనాటికి, తెలంగాణా ప్రాంతంలోని సర్వీసులు జాతీయం చేయబడివున్నాయి. కేంద్రప్రభుత్వము, ప్రణాళికా సంఘము నిర్ణయించిన విధానానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ ప్రభుత్వంవారు 11-1-1958 లగాయితు ఆంధ్రప్రదేశ రోడ్డు రవాణా కార్పొరేషను నెలకొల్పి రాష్ట్ర రవాణాశాఖ నిర్వహణ బాధ్యతను దానికి అప్పగించారు. కార్పొరేషను తన సర్వీసులను కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలకు విస్తరింపజేసింది. ప్రభుత్వం ఆమోదించిన పథకాలను పురస్కరించుకొని కర్నూలుజిల్లాలోని కొన్ని సర్వీసులను స్వాధీనం చేసుకోవాలని కార్పొరేషను ఉద్దేశిస్తున్నది.

*Statmente of Sri B. V. Gurumoorthy, Minister for Labour and Transport on the Demand for Grants for Taxes on Vehicles.*

Mr. Speaker Sir, I rise to move the Demand No. III concerning the O.T. Taxes on Vehicles.

The Budget Estimates for 1963-64 under this Demand are as follows :--

| | Rs. |
|---|---|
| Demand for grant (voted) ... ... | 1,06,99,100 |
| Total of sums (charged) ... ... | 19,12,300 |
| Gross Total under Demand-III ... | 1,26,11,400 |

The expenditure under the above grant is intended to meet the cost of the machinery for running Motor Vehicles Administration in this State and to enforce the following Acts and the Rules made thereunder :--

1. The Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931.

2. The Andhra Pradesh (Telangana Area) Motor Vehicles Taxation Act, 1955.

3. The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952.

The various items of expenditure under the above demand are as follows :—

| | Rs. |
|---|---|
| 12/11 (a) Charges of collection ... | -- |
| 12/11 (b) Inspection of Motor Vehicles. | 2,15,000 |
| 12/11 (c) Compensation to Local Bodies | 1,13,75,200 |
| 12/11 (d) Other charges ... ... | 10,15,400 |
| 12/11 (e) Transfer from Major Head 29/23-Police ... ... | 5,800 |
| Gross Total ... | 1,26,11,400 |

I shall now deal with some of the important features underlying the Demand.

*STAFF POSITION.*

A large staff has to be employed for the Administration of Motor Vehicles Acts both at the Headquarters and in the Muffasal. Besides the above, some staff is also employed on the collection of taxes and some on the inspection of Motor Vehicles. The Transport Commissioner is the Head of the Department and he is assisted by a Secretary, and five Assistant Secretaries. There are three Deputy Transport Commissioners, one at Hyderabad and two with headquarters at Kakinada and Cuddapah. There are 15 R.T.Os., one for each district in the Andhra area of this State and four in the Telangana districts with headquarters at Warangal, Nizamabad, Karimnagar and Nalgonda. The work relating to issue of licences and registration in the Hyderabad district and the twin cities of

Hyderabad and Secunderabad was taken over from the Police Department from 15 January 1962 and Secretary R.T.A., Hyderabad (who is also the Deputy Transport Commissioner, Hyderabad) is looking after this work. Besides, there are three Regional Motor Vehicles Inspectors 31 Motor Vehicles Inspectors and 22 Assistant Motor Vehicles Inspectors in addition to the Ministerial staff employed in various offices.

The annual revenue of the Department by way of Taxes is Rs. 3,85,00,000 and Rs. 45,00,000 by way of fees collected from the operators owards issue and renewal of permits, certificates and licences etc. As against the total revenue of Rs. 4,30,00,000 the annual expenditure on the entire establishment of the Department is Rs. 10,11,982 which comes to only 2 per cent of the total revenue.

*COMPENSATION TO LOCAL BODIES.*

Out of the net receipts of the taxes on motor vehicles, a large slice is made over to the local bodies in the Andhra area to compensate them for the loss of income from fees on licences granted to motor vehicles and for loss of income from levy of tolls on motor vehicles. A sum of Rs. 19 lakhs has been provided for this purpose in the Budget Estimates for 1963-64. For the Panchayat Samithis and Zilla Parishads in the State, a sum of Rs. 91,35,400 and Rs. 3,39,800 respectively has been provided as Grants-in-Aid during 1963-64. These amounts are worked out at the rate of 30 nP. per head of population to each Panchayat Samithi and Zilla Parishad. This .basis was fixed in 1959 with reference to the latest census figures.

*TAXATION POLICY.*

There are at present three Motor Vehicles Taxation Acts in this State ;–

1. The Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act 3 of 1931)--Applicable to the Andhra area.

2. The Andhra Pradesh (Telangana Area) Motor Vehicles Taxation Act, 1955 (Act 6 of 1955)—Applicable to the Telangana area.

3. The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952—Applicable to the entire State :

There is thus no uniform law relating to the levy of tax on motor vehicles in the whole of the State of Andhra Pradesh and the rates of taxes in the Andhra area and the Telangana area vary considerably. With a view to combine the various taxes, both direct and indirect including the tax levied under the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 and to introduce a unified system of taxation applicable to the whole of the State by consolidating and amending the law in that regard, the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 has been enacted recently and it is proposed to be brought into force with effect from 1st April 1963. This is probably the first State in India to make such enactment. Thus from 1st April 1963, there will be only one Motor Vehicles Taxation Act. Now the operators are required to pay two kinds of taxes, *viz.*, Motor Vehicles Tax and Surcharge. From 1st April 1963 they will have to pay only one tax, namely Motor Vehicles Tax.

*INTER—STATE TRAFFIC.*

With a view to give tax relief to the operators of transport vehicles plying on the inter-State routes, reciprocal arrangements have been made with the neighbouring States on the basis of single point Taxation. The procedure prescribed under section 57 (3) of the Motor Vehicles Act,

1939 has been dispensed with recently so as to avoid the cumbersome procedure for obtaining countersignature from the transport Authorities of other States.

*STANDING PASSENGERS.*

With a view to cope with the increasing traffic and in view of the difficulties in putting additional vehicles on the road during the present Emergency, Government decided that standing passengers be allowed in the Stage Carriages plying in the Andhra region of the State also (this is already allowed in the Telangana region of the State) and orders were issued accordingly.

*ISSUE OF DRIVING LICENCES.*

Hitherto, three years minimum driving experience was insisted for granting driving licences for Heavy Motor Vehicles in this state. As it was represented that this is causing hardship to the drivers and as the other neighbouring States are not insisting on such minimum experience for granting driving licences, the Government decided that this State should also fall in line with other States and removed the aforesaid restriction accordingly.

*REVISION OF ZONAL PERMIT SYSTEM FOR PUBLIC CARRIERS.*

The State Transport Advisory Committee in its meeting held on 6th August 1962 *inter-alia* recommended modification in the policy regarding the grant of public carrier permits for Zones in the State. The Government have accepted this recommendation. According to this revised policy, the R.T.A. of the Home District will issue the primary permit valid for six contiguous districts including the Home District. The choice to select the districts is left to the applicants. The operators of Andhra region may choose any of the Telangana districts also for the issue of primary permit at their option. In the same way, the operators of Telangana region may also choose any of the

districts in Andhra region provided the maximum number of districts for which the permit is to be issued in such cases does not exceed six districts. But permits can be issued for the entire Telangana zone by the R.T.As. of the Telangana area, if the applicants choose Telangana districts only.

*FIXATION OF QUORUM FOR S.T.A. & R.T.As.*

With a view to expedite the transaction of busines by the Transport Authorities in the State and with a view to avoid postponement of transaction of business by such authorities for want of quorum, the Government have since provided in the Motor Vehicles Rules quorum for the meetings of the S.T.A and R.T.As. as follows:—

The quorum for a meeting of the S.T.A. shall be three members (total number being four) of whom one shall be its Chairman·

The quorum for a meeting of the R.T.A., Hyderabad shall be *five* members (total number being seven) of whom one shall be its Chairman.

The quorum for a meeting of any other R.T.A., shall be three members (total number being four) of whom one shall be its Chairman.

*FLYING SQUADS.*

With a view to prevent motor vehicles tax evasion and to effectively enforce the provisions of the Motor Vehicles Act and the Rules made thereunder, the Government have constituted two Flying Squads manned by Police Officials with headquarters at Hyderabad and Vijayawada.

*INTEGRATION OF MOTOR VEHICLES RULES*

The Madras Vehicles Rules, 1940 and the Hyderabad Motor Vehicles Rules, 1956 are in force in the Andhra and Telangana regions of the State respectively. In order to

achieve uniformity in the Motor Vehicles Rules, the Government have examined the two sets of Motor Vehicles Rules and the draft integrated Motor Vehicles Rules were published in Andhra Pradesh Gazette, dated 15th November 1962. The objections and suggestions on the draft intergrated Motor Vehicles Rules received from the public are under consideration of the Government. After cofirmation of the integrated rules, there will be only one set of rules throughout the State.

*R.T.A., HYDERABAD*

The work of licensing of Transport vehicles in the twin cities of Hyderabad and Secunderabad and the Hyderabad district has been taken over by the Transport Department from the City Police with effect from 15th January 1962. Since then there has been remarkable increase in the number of vehicles registered and the amount of tax collected. The increase in the number of vehicles and the increase in the amount of tax collected is due to the strenous efforts made by the field staff in the Department and due to general awareness of the public that they cannot evade payment of tax and escape detection.

*NATIONALISATION.*

A beginning to nationalise bus transport services was made in 1932 by the then Government of Hyderabad State under the aegis of their Railway Department. After the Federal and Financial Integration, under which the State Railways had been taken over by the Government of India and merged with the Indian Railways, the State Government took over the Management of the Road Transport Department. By the time, the Hyderabad State was trifurcated under the States Reorganisation Act, 1956, barring the services on carttracks in the districts and a few others, the bus passenger transport services in the entire State were nationlised. Thus on the formation of the State of Andhra Pradesh, the services in the Telangana

regoin of the State were already nationalised. With a viewt fall in line with the declared policy of the Government of India and the Planning Commission, the Government of Andhra Pradesh established the Andhra Pradesh State Road Transport Corporation with effect from 11th January 1958, and entrusted the Management of the State Road Transport Department to the Corporation on and from that date. The Corporation extended its services to the Krishna, West Godavari and Guntur districts. The Corporation proposes to take over some services in the Kurnool district in pursuance of the schemes approved by the Government.

*కార్మిక, ఫ్యాక్టరీల ఉద్యోగవసతుల శాఖల గ్రాంట్లకు సంబంధించిన డిమాండుపై*
*కార్మిక, రవాణా శాఖల మంత్రి*

### శ్రీ బి. వి. గురుమూర్తిగారి వివరణ

కార్మిక, ఫ్యాక్టరీల. ఉద్యోగ వసతులశాఖలకు సంబంధించిన XXVI వ డిమాండును నేను ప్రతిపాదిస్తున్నాను.

1962–63 సంవత్సరంలో సవరించిన అంచనాలు రూ. 33.33 లక్షలు ఉండగా 1963–64 సంవత్సరానికి బడ్జెటు అంచనాలలో రూ. 31-76 లక్షలు మొత్తం కేటాయింపు జరిగింది. 1963–64 లో అమలు జరుపవలసిన ప్రణాళికా పథకాలకోసం చేసిన రూ. 3.70 లక్షల కేటాయింపుకూడ ఈ డిమాండులో చేరివున్నది.

కార్మికుల శ్రేయస్సుకై అనేక రీతులలో ఈ శాఖలు కృషి చేస్తున్నాయి. ప్రస్తుత జాతీయ అత్యావసర పరిస్థితిలో కార్మికుల బాధ్యతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. పారిశ్రామిక ఒప్పందాన్ని పాటించడానికి, అత్యావసర పరిస్థితిని తట్టుకోడానికై సర్వయత్నాలు చేయడానికిగాను యజమానులకు, కార్మికులకు సంబంధించిన అఖిల భారత సంస్థలు ఒక తీర్మానాన్ని ఆమోదించాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రణాళికా బద్ధంగాను, సత్వరంగాను, దేశంలో పారిశ్రామికాభివృద్ధిని సాధించవలసిన ప్రస్తుత తరుణంలో కార్మికశాఖకున్న ప్రాముఖ్యతనుగురించి దానికప్పగించబడిన గురుతరపాత్రను గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. పారిశ్రామిక పురోభివృద్ధికి దోహదంచేసే పారిశ్రామికశాంతిని

నిర్వహించి పరిరక్షించవలసిన గురుతర బాధ్యతలన్నీ ప్రధానంగా ఈ శాఖమీదనే ఉన్నాయి. పని స్థితిగతులు, మంచి వేతనాలు, ఉత్తమ ఉద్యోగావకాశాలకు సంబంధించిన విషయంలో కార్మికులకు న్యాయాన్ని చేకూర్చే ఉద్దేశ్యంతో చేసిన వివిధ శాసనాలన్నింటినీ ఈశాఖ అమలు పరుస్తున్నది.

ప్రణాళికా పథకాలన్నీ చాలవరకు సిబ్బందిని పటిష్ఠం చేయడం, కార్మిక సంక్షేమం, కార్మికుల విద్యకోసం ఉద్దేశించబడినాయి.

కార్మిక, ఫ్యాక్టరీల, ఉద్యోగవసతుల శాఖలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన కార్యకలాపాలను గురించి ఇప్పుడు నేను వివరిస్తాను.

## పారిశ్రామిక సంబంధాలు

పారిశ్రామిక వివాదాలను మరింత త్వరితంగాను సమర్థవంతంగాను పరిష్కరించే ఉద్దేశ్యంతో కార్మికశాఖకు చెందిన సామరస్య యంత్రాంగాన్ని, మరో ముగ్గురు ప్రాంతీయ అసిస్టెంటు లేబరు కమీషనర్లను, ముగ్గురు లేబరు ఆఫీసర్లను నియమించడంద్వారా పటిష్ఠంచేయడం జరిగింది. ఈ సంవత్సరం సామరస్యాన్ని సాధించడానికై చేపట్టిన 256 వివాదాలలో దాదాపు 125 వివాదాలను ఈ యంత్రాంగం పరిష్కరించింది. తీర్పుకోసం 79 కేసులను పారిశ్రామిక ట్రిబ్యునలుకు, కార్మిక న్యాయస్థానాలకు పంపించడం జరిగింది. 4 కేసులలో తమంత తాము మధ్యవర్తిత్వానికి పార్టీలు ఒప్పుకున్నారు, నిరుడు 49 సమ్మెలు జరిగి 1,53,922½ పనిదినాలు నష్టంకాగా ఈ సంవత్సరం 65 సమ్మెలు జరిగి 71,671½ పనిదినాలు నష్టమయ్యాయి. సమ్మెల సంఖ్య పెరుగుదల చూపించినప్పటికీ వాస్తవంగా నష్టమయిన పని దినాలసంఖ్య మాత్రం బాగా తగ్గిపోయింది.

8 సందర్భాలలో గత్యంతరంలేక యజమానులను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువుచేసింది. అవార్డులను అమలుజరుపనందున ఏడు సందర్భాలలోను పనులసంఘాన్ని ఏర్పరచనందుకు ఒక సందర్భంలోను పైచర్య తీసుకోవడం జరిగింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక ఒప్పందం తీర్మానాన్ని కట్టుదిట్టంగా అమలు పరచేటందుకు అవసరమైన చర్యలన్నింటినీ ఈ శాఖవారు తీసుకున్నారు. ఈ విషయంలో కార్మికులు, యజమానులు ప్రవర్తించినతీరు ప్రోత్సాహకరంగా ఉన్నది. తీర్మానం ఆమోదించబడినతర్వాత ఏవో కొన్ని చిన్న చిన్న కేసులు మినహా సమ్మెలేవీ జరగలేదు. రాష్ట్రంలో కార్మికపరిస్థితి ఎంతో ప్రశాంతంగా ఉన్నది.

## అత్యవసరోత్పత్తి సంఘాలు

రాష్ట్రానికి ఒక అత్యవసరోత్పత్తి సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇందులో ప్రభుత్వ రెండవ కార్యదర్శి అధ్యక్షులు—కన్వీనరుగాను, పరిశ్రమలశాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి సభ్యులుగాను నియమించబడినారు. అవసరమైనప్పుడు లేబరు కమీషనరను, పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరక్టరును కోఆప్టు చేసుకోడానికికూడ వీలుకల్పించబడింది. పారిశ్రామికఒప్పందం తీర్మానంలోని మూడవ భాగాన్ని అమలుజరిగేటట్లు చూడడం, ఉత్పత్తిని అధికం చేయడానికి, ఖర్చును తగ్గించడానికి, దుబారాను మానుకోవడానికిగాను తగు చర్యలు పరిశీలించడం - ఇవి ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడంలోగల ఉద్దేశాలు. ఇంతవరకు ఈ రాష్ట్రం అత్యవసరోత్పత్తి సంఘసమావేశాలు రెండు జరిగాయి. ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రజారక్షణ సమితియొక్క ధరలు—ఉత్పత్తి ఉపసంఘంమధ్య, రాష్ట్ర అత్యవసరోత్పత్తి సంఘంమధ్య సన్నిహిత సంబంధం ఉండడం అవసరమని భావించినందువల్ల ప్రభుత్వం రెండవ కార్యదర్శిని. లేబరు కమీషనరును సదరు ఉపసంఘంతో సభ్యులుగానియమించింది.

కార్మికుల, యజమానుల ప్రతినిధులతో రాష్ట్రంలోని 82 పారిశ్రామిక సంస్థలలోకూడ ఈ అత్యవసరోత్పత్తి సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంఘాలు తరచు సమావేశాలను జరిపి ఉత్పత్తి అధికం చేయడానికి. ఖర్చులను, దుబారాను తగ్గించడానికిగల మార్గాలను అన్వేషిస్తాయి.

పారిశ్రామిక సంస్థలలో ఏర్పాటుచేసిన అత్యవసరోత్పత్తి సంఘాలు ఆ సంస్థలతో పనిచేస్తున్న కార్మికులకు కలిగే చిన్న చిన్న ఇబ్బందులన్నింటినీ పరిష్కరిస్తాయి. ఎందుకంటే ఈ చిన్న చిన్న యిబ్బందులు ఉత్పత్తికి హానికరంగా పరిణమించవచ్చు. కొన్ని యితర పరిశ్రమల విషయంలోకూడా ఇటువంటి 28 అత్యవసరోత్పత్తి సంఘాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నది.

## పారిశ్రామిక కార్మికులకోసం వాడకందార్ల సహకార సంఘాలు

రాష్ట్ర సహకార మంత్రులయొక్క గతవార్షికసమావేశంలో అంగీకరించిన విధంగా పారిశ్రామిక కార్మికులకోసం వాడకందార్ల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వం ఒక పథకాన్ని ప్రతిపాదించింది. చైనా దురాక్రమణమూలంగా ఏర్పడిన జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా కార్మికులకు సౌకర్యాలను కల్పించడానికి, ధరలను అదుపులో పెట్టడానికిగాను ఇటువంటి స్టోరులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎక్కువయింది. పారిశ్రామికసంస్థలలో ఇట్టి సంఘాలను ఏర్పాటుచేసే సమస్య అత్యవసర ప్రాతిపదికపై పరిష్కరింపబడు

తున్నది. ఇట్టి స్టోర్ల సక్రమనిర్వహణకుగాను కనీసం 250 మందయినా సభ్యులుగా ఉండడం అవసరమని భావించినందువల్ల 300 లేక అంతకుపైగా కార్మికులు పని చేస్తున్న పారిశ్రామిక సంస్థలలో వాడకందార్ల సహకారసంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. 300 కు తక్కువగా కార్మికులను నియమించినటువంటి పారిశ్రామిక సంస్థలుండే పారిశ్రామిక ఎస్టేట్లలో రెండులేక అంతకంటె ఎక్కువ సంస్థలను జోడించి వాటి కార్మికులకు ఒక వాడకందార్ల సహకారసంఘాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పథకాన్ననుసరించి వాటా మూలధనంక్రింద యజమానులు, కార్మికులుకూడ పెట్టుబడి పెట్టాలి.

యజమానులేమో అట్టి స్టోరుల నిర్వహణకుగాను సబ్సిడీలనివ్వాలి. రాష్ట్రంలోని పెద్దపెద్ద సంస్థలలో ఇదివరకటినుంచే 25 సహకారస్టోరులుపనిచేస్తున్నాయి. కొన్ని సంస్థలలో సహకార పరపతిసంఘాలు పనిచేస్తున్నాయి. సంఘాల, ఉప నియమాలను సవరణ చేయడంద్వారా వీటిని వాడకందార్లు-పరపతిసంఘాలుగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అట్టి సహకార పరపతిసంఘాలు పెద్దసంస్థలలో 16 ఉన్నాయి. భారతప్రభుత్వం సూచించిన పద్ధతుల ననుసరించి 44 సంస్థలలో సహకార పరపతి - వాడకందార్ల సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం కార్మికశాఖద్వారా ప్రస్తుతం ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1963 మార్చి ఆఖరునాటికి ఈ 44 పెద్దసంస్థలలో చాలావాటికి స్వంత వాడకందార్ల సహకారసంఘాలు ఉంటాయని ఆశింపబడుతున్నది.

## త్రైపాక్షిక సంఘాలు

మార్కెటు ప్రాంతాలలో పనిచేసే హమాలీల పని స్థితిగతులను గురించి విచారించడానికి ఏర్పాటుచేసిన సంఘంయొక్క సభ్యులలో ఒకరు విదేశాలకు వెళ్లిన కారణంగా ఈ సంఘంవారు సకాలంలో తమపనిని ప్రారంభించలేక పోయారు. ఇందువల్ల ఈసంఘపు కాలపరిమితి 1963 ఏప్రెల్ 6 వ తేదీవరకు పొడిగించబడింది.

రాష్ట్రంలో ఉన్న వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి కంట్రాక్టు కూలీల పనిస్థితిగతులను విచారించే నిమిత్తం ప్రభుత్వం మరోసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం తమపనిని త్వరలోనే ప్రారంభించగలదని ఆశించబడుతున్నది.

## రాష్ట్రనిర్వహణ యంత్రాంగం

ప్రధాన-కార్యస్థానంలో ఒక స్పెషలు ఆఫీసరు, ఆయనక్రింద పనిచేసే 6 గురు ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిబ్బంది ప్రగతి నిర్ణాయక, నిర్వహణ యంత్రాం

గంలో పనిచేస్తున్నారు. కార్మికులు, యజమానులు క్రమశిక్షణ నియమావళిని పాటించేటట్లు చూడడం, అవార్డులను, ఒడంబడికలను అమలుపరచడం — ఇవి ఈ సిబ్బంది యొక్క పనులు. ఇదివరకే ప్రభుత్వరంగంలో ఒకటి, ప్రయివేటురంగంలో ఒకటి ఏర్పాటుచేసిన రెండు రాష్ట్రస్థాయి ప్రగతి నిర్ణాయక, నిర్వహణసంఘాలు, గుంటూరు, విశాఖపట్టణం ప్రాంతాలకోసం ఏర్పాటుచేసిన రెండు స్థానికసంఘాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వరంగానికి సంబంధించిన రాష్ట్రస్థాయి సంఘం రెండు సార్లు, ప్రయివేటురంగానికి సంబంధించిన రాష్ట్రస్థాయిసంఘం ఒకసారి 1962—63 లో సమావేశమయ్యాయి.

1962—63 లో అవార్డులను, ఒడంబడికలను, అమలు జరపని కేసులు 58, క్రమశిక్షణ నియమావళిక్రింద పరిగణన పొందవలసిన కేసులు 9 దృష్టికి తేబడినాయి. రాష్ట్ర ప్రగతి నిర్ణాయక, నిర్వహణ యంత్రాంగం 28 కేసుల విషయంలో అవార్డులు, ఒడంబడికలు అమలు జరిపించింది. 8 కేసుల విషయంలో యూనియన్లు పరిగణన పొందేటట్లు చేయగలిగింది.

### వేతనాల సంఘం సిఫారసులు

సిమెంటు, పంచదార, గుడ్డల పరిశ్రమలకు సంబంధించి వేతనాల సంఘాలు చేసిన సిఫారసులను దాదాపు కార్మికులు సంతృప్తి చెందేటట్లుగా మేనేజిమెంట్లు అమలుపరిచాయి. దీనికి సంబంధించి జరిగిన లోటుపాట్లు గురించి వచ్చిన స్వల్పమైన ఫిర్యాదులను కొన్నింటిని కార్మిక సంఘాలవారు ప్రగతి నిర్ణాయక, నిర్వహణ సంఘంవారి దృష్టికి తేవటం జరిగింది. వీటిని విచారించడం జరుగుతున్నది. జనప నార వేతనాల సంఘంవారు చేసిన మధ్యాంతర సిఫార్సులను జనపనార మిల్లులన్నీ కూడ అమలు జరిపాయి.

### ప్రభుత్వ రంగంలో సమిష్టి సంప్రదింపుల సంఘం

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో సమిష్టి సంప్రదింపుల సంఘాన్ని (ఉభయ పక్షాలకు ప్రాతినిధ్యం వహించే సంప్రదింపుల సంఘం) ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. పబ్లిక్ వర్క్స్ శాఖ విషయంలో మాత్రం అలాంటి సంఘం ఏర్పడేవరకు కార్మికుల కష్ట నష్టాలను తీర్చటానికిగాను కమీషనరును, చీఫ్ ఇంజనీరు అప్పుడప్పుడు కలుసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, రాష్ట్రంలోని ఇతర పెద్ద పెద్ద మునిసిపాలిటీలు జాయింటు స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటుచేసే విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నాయి.

## ప్రవర్తన నియమావళి

కార్మిక సంఘాలలో అంతర్గతంగా వచ్చే తగాదాలను ప్రవర్తన నియమావళి ననుసరించి పరిష్కరించటానికిగాను ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

## కార్మికులకు నష్ట పరిహారం

1928 సంవత్సరపు కార్మికుల నష్ట పరిహార చట్టం క్రిందికి వచ్చే కార్మికులు, ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన 1962, కార్మికుల నష్ట పరిహార (సవరణ) చట్టంవల్ల మరింత లాభపడతారు. ఈ శాసనం మూలంగా పారిశ్రామిక కార్మికులకు ప్రమాదాల కారణంగాను లేదా వృత్తి విషయక వ్యాధుల కారణంగాను పని చేయలేని పరిస్థితిగాని లేదా మరణంగాని సంభవించిన సందర్భంలో వారికి చెల్లించవలసిన నష్టపరిహారం రేట్లు రెట్టింపు చేయబడినాయి. ఈ చట్టపు కార్యాలకుగాను ఈ చట్టం క్రిందికి ఎక్కువమంది కార్మికులను తీసుకొనివచ్చే వుద్దేశంతోను, వారికి కూడా ఈ సౌకర్యాలను కలుగజేసే వుద్దేశంతోను వేతనాల పరిమితిని నెలకు రు. 400ల నుంచి రు. 500లకు హెచ్చించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాంగనీసు, ఫాల్డిడాల్ ల మూలంగా సంభవించే విషపూరిత వ్యాధులను నష్టపరిహారం పొందవలసిన వ్యాధులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మాంగనీసు పరిశ్రమలోను, ఫాస్వరం క్రిమిసంహారక మందులను వుత్పత్తిచేసే పరిశ్రమలలోను పనిచేసే కార్మికులకు ఈ వ్యాధులు సంభవించిన సందర్భంలో వారు నష్టపరిహారం పొందటానికి అర్హులై వుంటారు.

1962 సంవత్సర కాలంలో మొత్తం 1,107 ప్రమాదాలు రిపోర్టు అయ్యాయి. అందులో చావు ప్రమాదాలు 336. మామూలు ప్రమాదాలు 771. కాగా 54 చావు ప్రమాదాల విషయంలోను, 44 మామూలు ప్రమాదాల విషయంలోను నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యత తమకు లేదని యజమానులు వాదించారు. 1961 ఆఖరుకు చావుప్రమాదాల కేసులు 61, మామూలు ప్రమాదాల కేసులు 78 వివాదావస్థలో వున్నాయి. మొత్తం చావు ప్రమాదాలు 115 లోను 72 కేసులు, మామూలు ప్రమాదాలు 122లోను 82 కేసులు ఈ సంవత్సర కాలంలో పరిష్కారమయ్యాయి. చనిపోయినవారి కుటుంబాలకు లేదా గాయపడ్డవారికి నష్టపరిహారం చెల్లించటానికిగాను రు. 6,24,292.03లు లభ్యమైంది. అందులో ఈ సంవత్సరం చావు కేసులగురించి రు. 4,43,824.61 న. పై.లు, మామూలు గాయపు కేసుల గురించి రు. 19,982.20లు చెల్లించడం జరిగింది. పోగా వంపకానికి రు. 1,70,485.22 న. పై.లు మొత్తం మిగిలింది.

## న్యాయ విషయాలలో సహాయం

ఆంధ్రప్రదేశ్ కార్మికుల నష్టపరిహారపు కమీషనరుముందు తమ కేసులను నడుపుకోవటంలో సహాయ పడటానికిగాను, ఈ సంవత్సరం ఆరు సందర్భాలలో ప్రభుత్వ ఖర్చుతోటి కార్మికులకు న్యాయ సహాయం అందజేయబడింది.

## కార్మిక సంఘాలు

భారత కార్మిక సంఘాల చట్టంక్రింద మన రాష్ట్రంలో మొత్తం 519 కార్మిక సంఘాలు ఈ సంవత్సరారంభంలో వున్నాయి. ఈ సంవత్సరంలో 109 సంఘాలు రద్దు చేయబడ్డాయి. క్రొత్తగా 108 సంఘాలు రిజిష్టరు అయ్యాయి. ఈ సంవత్సరాంతానికి మొత్తంమీద 518 రిజిష్టర్డు కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయి. 1962 ఆఖరునాటికి పనిచేస్తున్న రిజిష్టరు అయిన సంఘాలలో దాదాపు సగందాకా, 31-3-1962 తో అంతమయ్యే సంవత్సరానికి వార్షిక నివేదికలు అందజేశాయి. ఈ నివేదికలు పరిశీలనలో వున్నాయి.

## పారిశ్రామిక ఉద్యోగాల స్థాయీ ఉత్తరువులు

1946 సంవత్సరపు పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువులు) చట్టం క్రింద, 1962 సంవత్సరంలో సర్టిఫికేషనుకోసం 10 సంస్థలు ముసాయిదా స్థాయీ ఉత్తరువులను సమర్పించాయి. 1962 జనవరి ఒకటోతేదీనాటికి 27 ముసాయిదా స్థాయీ ఉత్తర్వులు సర్టిఫికేషను గురించి పెండింగులో ఉన్నాయి. అందులో ఆ సంవత్సరం 15 స్థాయీ ఉత్తరువులు సర్టిఫై చేయబడ్డాయి. పోగా సంవత్సరాంతానికి 22 సర్టిఫై చేయబడవలసి వున్నాయి. సర్టిఫై చేసిన స్థాయీ ఉత్తరువుల విషయంలో సవరణకోసం 9 కేసులు వచ్చాయి. అందులో మూడు పరిష్కారమయ్యాయి.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు సంబంధించిన సంస్థలకు స్థాయీ ఉత్తరువులను వర్తింపచేయడంలో ఏలాంటి తేడాగాని వుండరాదని ప్రభుత్వంవారు వుద్దేశిస్తున్నారని కూడా తెలియజేస్తున్నాను. అందుచేత, ప్రభుత్వ రంగంలోని సంస్థలు స్థాయీ ఉత్తరువులను వేటినీ రూపొందించ నవసరంలేదని నిర్దేశించే ఆంధ్రప్రాంతపు పాత మినహాయింపు ఉత్తరువును రద్దుచేయడం జరిగింది. దీనివల్ల ఉద్యోగుల సర్వీసు నిబంధనల విషయంలో స్థాయీ ఉత్తరువులను తయారు చేయడం, ప్రభుత్వ రంగానికి సంబంధించిన సంస్థలన్నిటికీ కూడ తప్పనిసరి అయింది.

1946, పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టాన్ని సవరించే విషయమై రాష్ట్ర కార్మిక సలహా బోర్డు చర్చించింది. ఈ విషయం గురించి పరిశీలించటానికి బోర్డువారు ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘం తన నివేదికను అందజేసింది. అది చేసిన సిఫార్సులను బోర్డువారు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

## కార్మిక సంక్షేమం

